# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
## LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

★★★

శుక్రవారం, 17 ఫిబ్రవరి, 2001

వాల్యూం -- I నంబరు -- 3

శకసంవత్సరము – 1922, మాఘం – 28

FRIDAY, THE 17TH FEBRUARY,2001
VOL-- I -- NO. 3
28 - Magh , 1922 - S.E.

#

శాసనసభ సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు – 500 004.

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. చంద్రశేఖరరావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ పి. రాములు |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | | శ్రీ ఆర్. భాస్కరన్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీమతి ఇందిరాగాంధి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

# అధికార నివేదిక

## ( నాల్గవ సమావేశము : మూడవ రోజు )
**శుక్రవారము, 17 ఫిబ్రవరి, 2001**
**సభ ఉ. 8 గం.30 ని. లకు ప్రారంభమైనది**
**( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )**

## విషయ సూచిక


1. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
2. జీరో అవర్
3. సంతాప ప్రతిపాదన
   మాజీ శాసనసభ్యులు శ్రీ మారుతి ఆదయ్య మృతి పట్ల

4. సభాసమక్షంలో ఉంచిన పత్రములు

5. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశములు

   1. ప్రకాశం మరియు కడప జిల్లాలోని కొన్ని గ్రామాలలో రాజకీయ కార్యకర్తలపై దౌర్జన్యాలను గురించి

   2. రాష్ట్రంలోని కార్పొరేట్ కళాశాలలలో విద్యార్థుల మరణాలకు సంబంధించి

6. ప్రభుత్వ దృష్టికి తెచ్చిన అత్యవసర ప్రజాప్రాముఖ్యం గల విషయం

   సోల్జర్ స్కాలర్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ విద్యార్థులను బి.ఇ.డి. పరీక్షకు అనుమతించడానికి సంబంధించి.

7. గవర్నరుగారి ప్రసంగం పట్ల ధన్యవాదాలు తెలిపే ప్రతిపాదనపై చర్చ

(కొనసాగింపు)

ccc

## నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రుప సమాధానములు

MADAM SEAKER: Q.No.620 is postponed at the request of the Member. Q.No.1257. Minister for Finance.

### **అన్ని పట్టణాలకు ట్విన్స్ ప్రాజెక్టు సౌకర్యాన్ని విస్తరింపచేయడం**

క్వశ్చన్ నంబర్ 12(1257)

సర్వశ్రీ పి.రఘునాథరెడ్డి (నల్లమడ), జి.బుచ్చయ్య చౌధరీ (రాజమండ్రి), జి.నగేష్(బోథ్), ఎన్.స్వామిదాస్(తిరువూరు), డి.శివరాం (కందుకూర్),డి.ఉమామహేశ్వరరావు(నందిగామ): గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ : ట్విన్స్ పథకాన్ని రాష్ట్రంలోని అన్ని పట్టణాలకు విస్తరించే ప్రతిపాదన ఉన్నదా?

ఆ : ఉంటే అది ఏ స్థాయిలో ఉన్నది?

ముఖ్య మంత్రి తరపున ఆర్థిక మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీ వై.రామకృష్ణుడు ):

అ : అవునండి.
ఆ: ట్విన్స్ పైలెట్ పథకాన్ని జంటనగరాలలో మొత్తం 18 కేంద్రాల ద్వారా అమలుపరచటానికి ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2000-2001)లో సన్నాహాలు జరిగాయి. అదే విధంగా ఇతర పట్టణాలలో మరియు నగరాలలో ఇటువంటి సౌకర్యాలు రాబోయే ఆర్థిక సంవత్సరంలో అందించటానికి ప్రణాళిక సిద్ధమయింది.

శ్రీ జి. నగేష్ : అధ్యక్షా, ఈనాడు రాష్ట్ర వ్యాపంగా, దేశ వ్యాప్తంగా, ప్రపంచ వ్యాప్తంగా ఐ.టి. రంగం ఎంతో అభివృద్ధి సాధిస్తున్న తరుణంలో మన రాష్ట్రంలో కూడ ట్విన్స్ ప్రాజెక్టును జంటనగరాల్లో ప్రారంభించారు. అయితే ఈ ప్రాజెక్టు ద్వారా ఏయే ప్రభుత్వ శాఖలతో అనుసంధానం చేసి ఎన్ని రకాల సేవలను అందిస్తున్నారు? ఈ ప్రాజెక్టును రాష్ట్ర వ్యాప్తంగా మండల, గ్రామీణ ప్రాంతాలకు ఎప్పటిలోగా విస్తరింప చేస్తారు? మరొకటి ఈ ప్రాజెక్టు వల్ల పేద బలహీన వర్గాల ప్రజలకు ఏ విధమైనటువంటి ఉపయోగాలు కలుగుతాయో తెలియచేయ వలసిందిగా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను

శ్రీ. ఎన్. చంద్రబాబునాయుడు : అధ్యక్షా, పాపం, అటు వైపు ఒక్క సురేష్‌రెడ్డిగారు, నాగేందర్‌గారు, ముగ్గురు, నల్గురు మాత్రమే ఉన్నారు.....

శ్రీ కె.ఆర్.సురేష్‌రెడ్డి (బాలకొండ): ప్రపోర్షనేట్‌గా ఉన్నాం .
శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : ప్రపోర్షనేట్‌గా అని చెప్పుకొని అవాస్తవాలు చెప్పుకోకూడదు.

శ్రీ డి.నాగేందర్(ఆసిఫ్‌నగర్) : మీరు మమ్మల్ని అంత బిజీగా ఉంచి పని అప్పజెప్పుతున్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : రేపు ఎలక్షన్స్ అయిపోతాయి. ఏమి పని ఉండదు గమ్మున కూర్చోవచ్చు.

శ్రీ. ఎన్.ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట): అక్కడ గమ్మున కూర్చోవడానికే వెళ్లారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : అక్కడ గమ్మున కూర్చోవడానికి వెళ్లితే ఎటువంటి ప్రాబ్లమ్ ఉండదు. గమ్మున కూర్చోవడానికి అసెంబ్లీని వదిలిపెట్టి అక్కడకు వెళ్లరు.

శ్రీ నోముల నరసింహయ్య (నక్రెకల్): ప్రజలే ఓట్లు వేసుకొంటే ఎవరు గమ్మున కూర్చోంటారో తెలుస్తుంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : ప్రజలు ఓట్లు వేయబట్టే మీకు రెండు సీట్లు అయినా వచ్చాయి. ప్రజలతో సంబంధాలు పెట్టుకొని, ప్రజలకు పనిచేస్తే, ఎప్పటికీ ఉంటాం . లేకపోతే మీరూ లేరూ, ఎవరూ ఉండరు. గుర్తు పెట్టుకోండి.

శ్రీ డి.నాగేందర్ : మమ్మల్ని అనకుండా మీకు అరగదు సార్.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : చేసే పనులు అట్లా ఉన్నాయి. మంచి పనిచేస్తే అభినందించే వాడిని . నాగేందర్‌గారూ మీకు తెలుసు-- అట్లా అరచిన వాళ్ల లాస్ట్ ఎలక్షన్స్‌లో ఏమయ్యారో . నేను ఎక్కువ చెప్పనక్కర్లేదు. నాగేందర్‌గారు అందుకే చాల జాగ్రత్తగా ఉంటున్నారు. దాంట్లో ఎటువంటి సందేహం లేదు. టోటల్‌గా ట్రాన్స్‌ఫార్మ్ అయిపోయారు.

SRI K.R. SURESH REDDY: That is the strategy.

SRI N. CHANDRABABU NAIDU: I am very happy. అధ్యక్షా, ఇది చాల ముఖ్యమైన ప్రశ్న . ప్రజలకు మెరుగైన సేవలు అందించడం కోసం ఏ విధంగా చేయాలని చెప్పి క్వశ్చన్ వేశారు. హైదరాబాద్‌లో ఎక్స్‌పరిమెంటల్‌గా ట్విన్స్ ప్రాజెక్టు క్రింద ఒక కౌంటర్ ఓపెన్ చేశాం . చాల సక్సెస్‌ఫుల్‌గా నడుస్తున్నది. ఇందులో మీరు చూస్తే, యుటిలిటీ పేమెంట్స్‌గాని, అదే మాదిరిగా ట్యాక్స్ పేమెంట్ గాని, అదే మాదిరిగా, స్టాట్యూటరీ క్రింద ఏమేమి సర్టిఫికేట్స్ ఇవ్వడానికి అవకాశం ఉందో వాటన్నింటిని జారీ చేయడం జరుగుతుంది ఈ కౌంటర్ ద్వారా . Electricity Bills, water and sewerage bills, property tax, registratin of birth, registration of death, issue of birth certificates, issue of death certificates and also encumberances certificates. These are various services which we are providing through computer. Permits and Licences are there. Trade licences are therre. Issue of learning licence, issue of renewal of driving licence in respect of transport vehicles. Registration of new vehicles in non-transport is there. If you see Procedure of transport department you find the details of several permits issued like market value assistance. ఇవే కాకుండా, facilitates like change of address and other particulars are also there in every department. If you give the details it will go to all the departments. Details like Transfer of ownership of non-transport vehicles are there. For eg., with regard to APSRTC bus tickets we are working with the Railways of the Government of India. In the case of flight reservation if somebody will go Delhi and if there is no return flight reservation and even if there is no train reservation he can avail bus service. That is like all integrated towards extension service.

అధ్యక్షా, ఈ ట్విన్స్ ప్రాజెక్టు ద్వారా 31-1-2001 నాటికి 57,689 ట్రాన్సాక్షన్స్ జరిగాయి. జనవరిలో అయితే పర్ డే 400 ట్రాన్సాక్షన్స్ జరిగాయి. టోటల్ కాస్ట్ ఆఫ్ పైలట్ ప్రాజెక్టు 90 లక్షల రూ.లు . అదే మాదిరిగా ఇక్కడ పనిచేసే సిబ్బంది-- 1400 మంది ఆపరేటర్స్, ఒక సీనియర్ ప్రోగ్రామర్, ఇద్దరు అకౌంటెంట్స్, ఒక అటెండరు, ఇద్దరు సెక్యూరిటీ గార్డ్స్, యావరేజ్ మంత్లీ ఎక్స్‌పెండేచర్ వచ్చి ఒక లక్ష రూపాయలు అవుతుంది టోటల్ కలెక్షన్స్ యాజ్ ఆఫ్ నౌ, 6.83 కోట్ల రూ.లు అయితే, అధ్యక్షా, టు స్టార్ట్ విత్ హైదరాబాద్‌లో 18 సెంటర్లు పెట్టి 150 కౌంటర్లు ఏర్పాటు చేయాలనుకున్నాం . వీటన్నింటిని 'బి.ఓ.టి.' పద్ధతిలో M/s. CMS RAM Informatics Hardware వాళ్లకే ఇచ్చాం . వాళ్లు హార్డ్‌వేర్ వర్క్ మేయిన్‌టేయిన్ చేస్తున్నారు. అదే మాదిరిగిగా ఇక్కడ మీరు చూస్తే, యుటిలిటీ పేమెంట్స్ 3.6 లక్షల వరకు ట్రాన్సాక్షన్స్ ఉంటాయి అనుకున్నాం . దీనిపైన రూ..4.75 పర్ ట్రాన్సాక్షన్‌కు ఖర్చు అవుతుంది. 3.6 లక్షల కన్నా ఎక్కువ ట్రాన్సాక్షన్స్ అయితే, రూ.3.95 అవుతుంది. అంటే నాలుగు రూపాయల కన్నా తక్కువతుంది. After 18 months it will be stabilished to Rs.3.95. ఇవే కాకుండా సేల్స్ ఆఫ్ టిక్కెట్స్ విషయానికి వస్తే, పర్ టికెట్ 8 రూ.లవుతుంది. In respect of e-mail payments it is Rs.20/- per transaction. అదే విధంగా అడిషనల్ సర్వీసెస్ – టెలిఫోన్ బిల్లుల చెల్లింపు, రిసీట్ ఆఫ్ పాస్‌పోర్టు అప్లికేషన్స్ వంటి సేవలను కూడ ఇక్కడ అందచేయడం జరుగుతున్నది. అయితే పూర్తి స్థాయిలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేసుకోవడానికి కొంత సమయం పడుతుంది. మిగతా సర్వీసులన్నీ కూడ ఏప్రిల్ నాటికి స్టార్ట్ అవుతాయి. 18 ప్లేసెస్ దగ్గర 150 కౌంటర్లు ఏర్పాటు చేయడం జరుగుతుంది.

ఉ.8.40

ఇది అయినాక చాలా మంది అడుగుతున్నారు. ఏ విధంగా చేయాలని. రాష్ట్రమంతా ఏమి చేయాలని అడుగుతున్నారు. మండలాల్లో ఏమి చేయాలని అడుగుతున్నారు. ఈ రోజు రాష్ట్రం మొత్తం చూస్తే 1100 మండలాల్లో కంప్యూటర్లు పెట్టాం.

1100 మండలాల్లో కంప్యూటర్లు పెట్టి ఇప్పటికే 77 మిలియన్స్, అంటే , 7.6 కోట్ల జనాభా యొక్క వివరాలను కంప్యూటర్లో పెట్టి, మల్టీపర్పస్ ఐడెంటిటీ కార్డ్సు కంప్లీట్ చేశాం. ఇవన్నీ ఏప్రిల్ కంటె ముందుగా చేయమంటున్నాం. వెరిఫికేషను అయినాక డాటా తీసుకుని, అన్ని సర్వీసులు మండల్ హెడ్‌క్వార్టర్సులో ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఇటీవల మండలాల్లో ఇంటర్‌నెట్ పెట్టడానికి అవకాశాలు వచ్చాయి. అన్ని మండలాల్లో ఎమ్మార్వో ఆఫీసుల్లో ఎక్కడైతే కంప్యూటర్స్ ఉన్నాయో, వాటికి ఎటాచ్డ్‌గా ఇంటర్‌నెట్ యాక్సెస్ ఇస్తున్నాము. ఆఫీసుకు పోయే పని లేకుండా, ఆ సర్వీసులను తీసుకునే అవకాశం ఉంటుంది. ఇంతే కాకుండా జిల్లా లెవెల్లో ఈరోజు చూస్తే కంప్యూటర్లు పెట్టి ఆన్‌లైన్ ట్రాన్స్‌మిషన్ జిల్లా నుంచి రాష్ట్రానికి 2 ఎంబి కెపాసిటీ మనం అప్‌డేట్ చేసుకున్నాం. మండల్ నుంచి జిల్లాకు as on today డెడికేటెడ్ లైన్సు లేవు. ఇన్‌ఫ్రాస్ట్రక్చరు కింద పెద్ద ఎత్తున రిలయెన్సు one tegabit to one pegabit per second పోతోంది. మనం జిల్లా వరకూ వీడియో కాన్ఫరెన్సు, డాటా ట్రాన్స్‌మిషన్ అంతా 2 ఎంబి, అంటే, 1000 ఎంబి కలిసి ఒక గిగాబైట్ అవుతుంది. 1000 గిగాబైట్స్ కలిసి ఒక టెర్రాబైట్ అవుతుంది. ఇది గాని రాష్ట్రం అంతా వస్తే వాళ్లు ఏది ఉపయోగించాలి, ఎప్పుడెప్పుడు ఏ విధంగా చేయాలి అనే దాని విషయంలో వాటిని ఉపయోగించుకోవడానికి లైన్సు ఎస్టాబ్లిష్ చేస్తున్నారు. ఇప్పటికే 2000 కిలోమీటర్లు కంప్లీట్ చేశారు. ఇంకా చేసుకోగలిగితే, ఆ కెపాసిటీ, ఆ బ్యాండ్ విడ్త్ ఉపయోగించుకుని హైస్కూల్సు, హాస్పటల్స్, ఆఫీసెస్ కనెక్టు చేసుకోగలిగితే ఆన్‌లైన్ కమ్యూనికేషనుతో చాలా ఎఫెక్టివ్‌గా ఉంటుంది. We are working out all these things through internet services. ఏదైతే మండలాల నుంచి జిల్లాకు వచ్చి, జిల్లా నుంచి స్టేట్‌కు వస్తుందో, దానిని ప్రతిరోజు ఇన్‌ఫర్మేషను అప్‌డేట్ చేసి స్టేట్ లెవెల్‌లో ఒక పోర్టల్‌ను ఎస్టాబ్లిష్ చేస్తున్నాము. ఇది కంబైండ్ పోర్టల్. ఇంతవరకూ ఇటువంటి పోర్టల్సును సింగపూర్ గవర్నమెంటు, అమెరికా గవర్నమెంటు చేశారు. డెవలప్డ్ కంట్రీస్‌లో రేర్‌గా కొన్ని కంట్రీస్‌లో చేశారు. ఈ విధంగా పోర్టల్ పెట్టి వాటి ద్వారా ఇంటిగ్రేటెడ్ సర్వీసెస్ చేయాలనుకుంటున్నాము. ఇప్పటికే కొన్ని డిపార్టుమెంట్సు కంప్యూటరైజ్ చేశారు. ఇంకా కొన్ని చేయాలి. 2001–2002 సంవత్సరంలో మాగ్జిమమ్ అన్నీ చేయాలనుకుంటున్నాము. ఆ విధంగా స్కీము పెట్టుకున్నాము. ఏ డిపార్టుమెంట్సు అయితే కంప్యూటరైజేషన్ కంప్లీట్ చేశారో అక్కడ పోర్టల్‌లో ఇంటిగ్రేట్ చేసి త్రూ ఇంటర్‌నెట్ సర్వీసెస్ పెడతాయి. ఒకసారి పోర్టల్‌లోకి వచ్చేక పోర్టల్ నుంచి నేరుగా ఇంటర్‌నెట్‌కి పెడుతుంది. ఇంటర్‌నెట్ ఎవరైనా పెట్టుకోవచ్చు. ఎమ్మెల్యేలు ఇంట్లో వుండి They can have all these services. లేకపోతే ఇక కమ్యూనిటీ ఇంటర్నెట్స్. ఈరోజు రిలయెన్సు అయితే 7,500 కమ్యూనిటీ ఇంటర్నెట్స్ పెడతామని వచ్చారు. మండల్ హెడ్‌క్వార్టర్సులో ఒకటి రెండు నెలల్లో 1100 ఇంటర్నెట్స్ వస్తున్నాయి. ఇది కాకుండా అన్ ఎంప్లాయిడ్ గ్రాడ్యుయేట్స్ గాని, ఎవరైనా గాని పెట్టుకుంటే, ఎక్కడ కావాలంటే అక్కడ ఇవ్వగలిగితే, కనెక్టివిటీ వుంటే ఆటోమేటిక్‌గా All services are available at that place.

రెండు విషయాలు మనం గుర్తుంచుకోవాలి. ఇప్పుడు ఏదైతే చెప్పామో ఇవి చాలా సర్వీసుల విషయంలో ఆఫీసుల వద్దకు పోయే పని లేకుండా నేరుగా పొందే పరిస్థితి వస్తుంది. ఆ విధంగా వచ్చినపుడు ఆఫీసులకు, సిటిజన్సుకు ఇంటర్‌ఫేస్ తగ్గుతుంది. కన్వీనియెంట్ అవుతుంది. వాళ్ల ఊరిలోనే వారికి సేవలందించే అవకాశం వస్తుంది. రెండవ విషయం ఏమిటంటే, పేమెంట్సు అన్నీ మళ్లీ మళ్లీ తిరిగే పని లేకుండా ఆటోమేటిక్ గా బ్యాంకు ద్వారా పే చేయడానికి ఆలోచిస్తున్నాము. ఆ వర్కు చేస్తున్నాము. కమర్షియల్ టాక్సెస్ వంటివి పే చేయాలన్నా, ఇంకా వేరేవి పే చెయ్యాలన్నా, యుటిలిటీ పేమెంటు ఇవ్వాలన్నా ఆటోమేటిక్‌గా బ్యాంకులో తీసుకునే విధంగా చేస్తున్నాము. అన్ని మునిసిపాలిటీలలో ఏర్పాటు చేసేలా ఆలోచిస్తున్నాము. ఆ విధంగా ఇంటిగ్రేటెడ్ సర్వీసెస్ ఇచ్చి, ఎప్పుడైతే ప్రభుత్వం వద్దకు తప్పకుండా వెళ్లవలసి వస్తుందో, అనగా రెగ్యులేటరీ కొన్ని వుంటాయో, అలాంటప్పుడు తప్ప, మిగిలిన సందర్భాలలో అవసరం లేదు. డ్రైవింగ్ లైసెన్సు వంటి వాటికి తప్పకుండా రావాలి వచ్చినప్పటికీ They want to test him. సాయంత్రం లోపున కంప్లీట్ చేసే పరిస్థితి ఏర్పాటు చేస్తున్నాము. ఈ విధంగా వేరియస్ సర్వీసెస్‌ను కంప్యూటరైజ్ చేయడం వల్ల ఎకౌంటబిలిటీ వస్తుంది. అంతే గాక బెటర్ సర్వీసెస్ వస్తాయి. ప్రజలకు హెరాస్‌మెంటు ఉండదు. మళ్లీ రావాల్సిన పని ఉండదు. అలాగే డూప్లికేషన్ ఆఫ్ వర్క్ ఉండదు. ఇది తగ్గే అవకాశం ఉంటుంది. ఈ విధంగా వేరియస్ అప్రోచెస్ తీసుకుని రాష్ట్రం అంతా ఒక యాక్షను ప్లాను తయారుచేసుకుంటున్నాం. వీలైనంత త్వరలో ఈ సర్వీసెస్ క్రింది స్థాయి వరకూ రీచ్

కావడానికి ఆలోచిస్తున్నాము. అయితే దీనికి మైండ్ సెట్ కావాలి. అందరూ మారాలి. దీనికి కొంత సమయం పడుతుంది అలవాటు కావాలి. అందుకనే, మొన్న మీరు చెప్పారు, ఎమ్మెల్యేలకు మా వాళ్లకు చెప్పాము. ట్రైనింగు పెట్టమన్నాము. ట్రైనింగు తీసుకుని ఎమ్మెల్యేలు 30 – 40 గంటలు వర్క్ చేయగలిగితే, మీరే ఆపరేట్ చేసుకోగల పరిస్థితి వస్తుంది. అది చేయమని మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాము. మీ సెక్రటరీ గారికి కూడా చెప్పాము. మీరు గాని ఇమీడియెట్‌గా ఓ.కె. అంటే సోమవారం నుంచి పెట్టడానికి అవకాశం ఉంటుంది. లాంగ్ సెషన్ ఉంటుంది కాబట్టి చాలా మంది మెంబర్సు ఈ ఫెసిలిటీని ఉపయోగించుకునే అవకాశం వస్తుంది. రెండవది, ప్రభుత్వోద్యోగులు 19 మంది ఎగ్జిక్యూటివ్సును మొన్న 6 నెలల ట్రైనింగుకు పంపించాము. మర్రి చెన్నారెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ రిసోర్సెస్ డెవలప్‌మెంట్‌లో హెచ్చార్డి ద్వారా రాష్ట్రంలోని 11 లక్షల మంది ఉద్యోగులలో లాస్ట్ కేటగిరీ అయిన అటెండర్సు, ప్యూన్సును తీసి వేస్తే, కంప్యూటర్ అవేర్‌నెస్ ఎవరికి ఇవ్వాలో వారికి టైంబౌండ్ పెట్టుకుని, సీనియర్ సెక్రటరీస్ నుంచి క్రింది స్థాయి వరకు ట్రైనింగ్ ప్రోగ్రామ్‌కు చార్ట్ ఇచ్చాము. ఇది హెచ్‌ఆర్‌డి ఇనిస్టిట్యూట్ కోఆర్డినేట్ చేస్తున్నారు. అది కూడా ఇంప్లిమెంట్ చేయబోతున్నాం. ఇవన్నీ పద్ధతి ప్రకారం చేయడానికి వేరియస్ యాస్పెక్ట్స్‌తో ముందుకు పోతున్నాం. అపోజిషన్ పార్టీల వారు ఇంటి దగ్గర గాని, ఇక్కడ గాని ఇన్‌ఫర్‌మేషను తీసుకునే అవకాశం ఉంది. అయితే కొన్ని డిపార్టుమెంట్సు ఇంకా పెర్ఫెక్షను పొందవలసిన అవసరం ఉంది. అది వచ్చేవరకు వదలిపెట్టం. తప్పకుండా చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి :– అధ్యక్షా, ఐ.టి. విషయానికొస్తే క్వశ్చనవరు వదలివేసి ముఖ్యమంత్రి గారు ఎంతో వివరంగా చెప్పారు. Normally confine to the subject అనేది చాలా సందర్భాలలో మీరు డైరెక్షను ఇవ్వడం జరుగుతోంది. ఈ ట్విన్స్ విషంలో Configuration of hardware to provide better facilities to the citizens అని ముఖ్యమంత్రి గారు చెప్పారు. గత కొన్ని మాసాల నుంచి దీనిలో 50 నుంచి 55 వేల వరకూ కన్స్యూమర్సు బెనిఫిట్ పొందారని అన్నారు. ట్విన్స్ ఫెసిలిటీలో ఉన్న ఇబ్బందుల గురించి ఫీడ్ తెలుసుకోవడానికి ఏదైనా సౌకర్యం ఉందా? దానిని పరిశీలించడానికి ఏదైనా ఒక అథారిటీ ఉందా? ఇది మొదటి ప్రశ్న. రెండవది, దీనిని సిటిజన్సు ఎవరైతే యాక్సెస్ చేస్తున్నారో వారికి ఏఏ ఫెసిలిటీస్ ఏఏ రంగాలలో క్రియేట్ చేస్తున్నారో అనేది గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పాలని మనవి చేస్తున్నాను. మూడవది, ఈ ఫెసిలిటీ కేవలం జంటనగరాలకే కాక రాష్ట్రవ్యాప్తంగా టేకప్ చేస్తున్నామని చెప్పారు. ఉదాహరణకి, ఎమ్మార్వో ఆఫీసులు ఈరోజు కంప్యూటరైజ్ చేసే కార్యక్రమాన్ని ఎంతో ఉత్సాహంతో స్టార్టు చేశారు. మీరు తీసుకున్న 1100 మండల కార్యాలయాల్లో Almost 70 per cent are not put to use. దీనిని యూజ్‌లోకి తీసుకురావడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు? ఎప్పటివరకూ తీసుకుంటారు? నా నియోజకవర్గంలో 4 మండలాలు తిరిగితే, ఒకచోట కంప్యూటరు ఆపరేట్ చేయడానికి ఆపరేటర్ లేడు. ఎమ్మార్వో భయం భయంగా చూస్తున్నాడు. మీరు చెప్పినట్టు మైండ్ సెట్ చేంజ్ కావాలి. మైండ్ సెట్ ఛేంజ్ అయ్యే వరకు అక్కడున్న కాన్ఫిగరేషన్ ఆఫ్ కంప్యూటర్స్ అవుట్ డేట్ అయ్యే పరిస్థితి ఉంది. సిటిజన్సుకు లేటెస్టు మెషినరీ సౌకర్యం కల్పించే అవకాశం కోల్పోయే పరిస్థితి, ప్రమాదం ఉంది. మీరు వెంటనే ఈ 1100 మండలాల్లో ఈ ఫెసిలిటీని ఎప్పటివరకూ పూర్తి చేస్తారు? దానికి తీసుకున్న చర్యలేమిటి?
ఉ.8 .50

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు కంప్యూటరైజేషన్ గురించి చాలా వివరంగా చెప్పారు . ఇందులో ఆఫీసర్స్ వారి దృష్టితో ఆలోచిసు న్నారు . ఇందుకుగాను ఈ శాసనసభ సమావేశాలు జరిగేప్పుడు మునిసిపాలిటీలు, మండల అధికారులతో ఒక సమావేశం ఏర్పాటుచేసి వారి కార్యాలయాలలో ఎటువంటి సదుపాయాలున్నాయో చెబితే, అందులో ఎటువంటి సమస్యలు ఉన్నాయి, వాటిని ఏవిధంగా ట్యాకిల్ చేయాలనేది మాకున్న అనుభవంతో చెప్పడానికి వీలుంటుంది . ప్రభుత్వ కార్యాలయాల్లో సాఫ్ట్‌వేర్ ప్రారంభించి ఇప్పటికి రెండు సంవత్సరాలయినా పర్‌ఫెక్షన్ మాత్రం రాలేదు . అన్ని మునిసిపాలిటీలకు పనివిధానం ఒకటే వుంటుంది కాబట్టి దీనిపై అనవసరమైన వ్యయం చేయకుండా ఒకేరకమయిన సాఫ్ట్‌వేర్ పెర్ఫాం చేస్తే చాలా అనుకూలంగా వుంటుంది . కాబట్టి ఆ సిస్టంను తెచ్చి పబ్లిక్ రిప్రజెంటేటివ్స్ కూర్చొని పర్‌ఫెక్ట్ చేస్తే

బాగుంటుందని మనవిచేస్తున్నాను . అదేవిధంగా ట్యాక్సులకు సంబంధించి మునిసిపాలిటీలలో బ్యాంకుల ద్వారా కట్టడానికి సిద్ధంగా వున్నారు . ఆ రకమయిన సిస్టం కావాలని ఎన్నోరోజులుగా అడుగుతున్నా ఇచ్చేవారు రాలేదు . మీదగ్గర నుండి దీనిని సప్లయి చేస్తారా ? అదేవిధంగా శాలరీస్ విషయంలో కూడా రిటైరయిన ఉద్యోగులకు రావలసింది కూడా నేరుగా బ్యాంకులకు వచ్చే విధంగా డెవలప్ చేయాలి . ఈ విధానాన్ని ఇంప్లిమెంట్ చేస్తారా ? అనేక శాఖలలో చెక్‌లు లేక నెట్ క్యాష్ తీసుకోవాలని ఇన్‌సిస్ట్ చేయడం జరుగుతోంది . ఇక 19 మంది ఆఫీసర్స్‌కు స్పెషల్ ట్రెనింగ్ బహుశా వారికి అహమ్మదాబాద్‌లో ఇచ్చి వుండవచ్చు . వారు పూర్తి చేసుకుని వచ్చిన తరువాత రిజయిన్ చేసి వెళ్లిపోయారని మాకున్న సమాచారం . ఈ విధంగా ట్రైనింగ్‌కు వెళ్లినవారు ఖచ్చితంగా ఇన్నిరోజులు డిపార్ట్‌మెంట్‌లో పనిచేయాలని ఒక సిస్టంను ఎవాల్వ్ చేయండి . చాలా సందర్భాలలో ఫారిన్ ట్రైనింగ్‌కు పంపి, వారు రాగానే ఆ ఎక్స్‌పీరియన్స్‌తో బయట జాబ్స్‌కు పోతే మనకు సమయం వృధా కావడం జరుగుతోంది . మరొకరికి ట్రైనింగ్ ఇవ్వాలంటే గవర్నమెంట్ సమయం వృధా అవుతుంది . విషయంలో ప్రభుత్వం తగుచర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను . క్రాస్ చెకింగ్ సిస్టంను కూడా డెవలప్ చేయాలని కోరుతున్నాను .

డా . జి. ఉమ(తెనాలి) ః అధ్యక్షా, ట్విన్‌సిటీస్‌లో ఈ ట్విన్ ప్రాజెక్టు ఒక ఫ్రెండ్లీ ప్రాజెక్టుగా ప్రారంభించడం జరిగింది . సామాన్య ప్రజానీకానికి ఎంతో ఉపయోగపడేవిధంగా రూపుదిద్దుకుంటుంది . ఎవరయితే అధికారులు ప్రాజెక్టులో పనిచేస్తున్నారో వారు టెక్నాలజీ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఏ విధంగా శిక్షణ అందిస్తున్నారు . ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అంటే కేవలం వ్యవసాయం రంగంలోనే కాకుండా ఈరోజు దక్షిణ భారతదేశంలోనే ఒక టెక్నాలజీ హబ్‌గా పేరురావడానికి అవకాశం కలిగించిన ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తూ, సాఫ్ట్‌వేర్ సంస్థలు కేవలం వ్యాపార దృ క్పథంతో పుట్టగొడుగుల్లాగా వస్తున్నాయి . వీటిమీద చట్టపరం గా హక్కు కల్పించి చర్య తీసుకోడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా అని మీద్వారా ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను .

శ్రీ నోముల నర్సింహయ్య ః ఈ ప్రాజెక్టు వలన వసున్న కంప్యూటర్ సౌకర్యాల ద్వారా కొన్ని తప్పులు రావడం వలన వేలరూపాయలు తేడా వచ్చే పరిస్థితి కలుగుతోంది . దీనిని సరిచేయడానికి అదనంగాస్పెషల్ ట్రెనింగ్ పొందినవారు ఉపయోగపడతారా ? ఇది రావడం వలన కీలకమయిన రంగాలయిన కమర్షియల్ ట్యాక్సెస్ వంటి ప్రభుత్వ సంస్థలమీద ప్రైవేటు యాజమాన్యాలకు గ్రిప్ రావడానికి అవకాశం ఉంది . ఇప్పుడు ఉన్న పరిస్థితులలో మ్యాన్‌పవర్ మీద పని జరుగుతోంది . మ్యాన్ పవర్ పూర్తిగా ప్రక్కకు పెడితే దానికి ప్రత్యామ్నాయంగా వారిని ఇంటికి పంపే పరిస్థితి ఏర్పడుతుంది . అందువలన ముఖ్యమంత్రిగారు దయచేసి దీనిపై వివరణ ఇవ్వాలని కోరుతున్నాను .

శ్రీ గద్దె బాబూరావు(చీపురుపల్లి) ః అధ్యక్షా, ట్విన్ ప్రాజెక్టు రాబోయేరోజులలో చాలా ముఖ్యమయిన అవసరంగా మారుతుంది . ప్రాజెక్టు పనితీరు, ఇతర రాష్ట్రాలలో ఇలాంటి ప్రాజెక్టులు ఉన్నాయా, ఉంటే మనకంటే ఎక్కువ ప్రగతి సాధించాయా లేదా అనే విషయం తెలుసుకుని వాటిని దృష్టిలో పెట్టుకుని ఇంకా సమర్థవంతంగా పనిచేయడానికి చర్యలు తీసుకుంటారా ?

డా. ఆర్ రవీంద్రనాథ రెడ్డి (అలంపూర్)ః అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు 10 నిముషాల సేపు చాలా చక్కగా చెప్పారు . నిజంగా చెప్పాలంటే నాకయితే ఒక్కముక్క కూడా అర్థం కాలేదు . వాస్తవంగా ఇక్కడ వున్నవారు తెలిసినట్లు నటిస్తున్నారేమోగానీ, ముఖ్యమంత్రిగారికి పర్‌ఫెక్ట్‌గా తెలుసు . మిగతావారికి తెలుసో లేదో నాకు తెలియదు . నాకయితే గ్రీక్, లాటిన్ మాదిరిగా వుంది . మీకు తెలిసిన దాంట్లో కనీసం 10 శాతమయినా నేర్చుకునే అవకాశం కల్పించండి . ఇది కంప్యూటర్స్ నుండి వారి ద్వారా ప్రాక్టికల్‌గా తెలుసుకోడానికి అవకాశం ఉంటుంది . కంప్యూటర్స్ గతంలో ఇస్తామని అన్నారు . కొత్తగా శాసనసభ్యులయిన వారికి కూడా ఇస్తే నేర్చుకుంటాము .

శ్రీ డి . నాగేందర్ ః  మేడమ్ స్పీకర్,  గౌరవ ముఖ్యమంత్రిగారు  ఈ కంప్యూటర్ రంగంతో  ఆంధ్రరాష్ట్రాన్ని  అన్నిదేశాల కంటే, రాష్ట్రాల కంటే  అగ్రస్థానంలో పెట్టాలని ప్రయత్నం చేస్తున్నారు .  దీనికి మనం ప్రత్యేకంగా  సత్యనారాయణ రావుగారిని అభినందించాలి .   వారు చాలా  ఇనీషియేట్ తీసుకున్నారు .  మన నగరంలో  ఈ పద్ధతిని ప్రవేశపెట్టింది వారే కాబట్టి వారిని తప్పకుండా అభినందించవలసి ఉంది .  అయితే ఈ కంప్యూటర్ ఇన్ఫర్మేషన్ మాత్రం మనకు కేవలం మూడు ఆఫీసులలోనే దొరుకుతోంది .  మునిసిపల్ కార్పొరేషన్ ,హైదరాబాదు,  మునిసిపల్ కమీషనర్,  ఎడిషనల్ కమీషనర్ గారి దగ్గర వుంది .  దీనిని ఫిజికల్‌గా డ్రైవింగ్ లైసెన్సులు తీసుకోవలసిన చోట్లు మినహాయించి, క్రింది స్థాయి నుండి అన్ని కార్యాలయాల్లో ప్రారంభించితే చాలా అనుకూలంగా ఉంటుంది .  ఇంతేకాక ముఖ్యంగా కరప్షన్ తగ్గే అవకాశం ఉంది .  అందువలన ముఖ్యమంత్రిగారు దీనిని ట్విన్ సిటీలోని  అన్ని కార్యాలయాల్లోను ప్రవేశపెడతారా ?   సత్యనారాయణ గారు ముఖ్యమంత్రిగారి మైండ్‌ను పూర్తిగా లీడ్ చేశారు .  ముఖ్యమంత్రిగారు కూడా వారి సర్వీసులను పూర్తిస్థాయిలో  ఉపయోగించుకుంటున్నారు .  వారి సర్వీసులు మాకు కూడా హైదరాబాదు, సికింద్రాబాద్ నగరాలలో ఉపయోగపడేలా చూడాలని కోరుతున్నాను .

SMT.R.SHOBHA: Madam Speaker, I am very happy to know that our Hon'ble Chief Minister is going to extend the "TWINS" facilities throughout Andhra Pradesh in the near future. So, I express my best compliments to him.

Madam Speaker, since there is an apprehension that employment is going to be reduced due to the extension of these services, through you I would like to know from our Hon'ble Chief Minister, as to how far it is to be justified.

ఉ.9.00

శ్రీ కె.గణపతి రావు ః  అధ్యక్షా,  గౌరవ ముఖ్యమంత్రిగారు ‘ట్విన్స్’ ప్రాజక్ట్ గురించి పూర్తి వివరణనిచ్చారు.  అయితే సామాన్య ప్రజానీకానికి ఈ ట్విన్స్ ప్రాజక్ట్  ఏ రకంగా ఉపయోగపడుతుందో తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు ః  అధ్యక్షా, సురేష్ రెడ్డిగారు మాట్లాడుతూ, ‘ట్విన్స్’ ప్రాజక్ట్ ఇంప్లిమెంటేషన్‌లో ఏమేమి ప్రాబ్లమ్స్ వస్తున్నాయి, దాని రిడ్రెసల్ కోసం ఏమి చేస్తారు, కంప్లయింట్స్ వుంటే ఏమి చేస్తారని అడిగారు.  దాని గురించి ఒక పి.డి.ని పెట్టాము.  మధుసూదన రావు గారనే ఒక ఐ.ఎ.ఎస్.ఆఫీసర్‌ను నియమించి, ఏ విధంగా దానిని సపోర్ట్ చేయాలి, ఫీడ్‌బాక్ ఏ విధంగా చేయాలి అనేది ఆలోచించి, కరెక్టివ్ మెజర్స్‌ను ఆలోచించి, ఆ విధంగా అన్ని చర్యలూ తీసుకుంటున్నాము.  దీని గురించి, ఇంతకంటె బెటర్‌గా మీరు ఏమైనా సలహాలు చెప్పగలిగితే, దాని గురించి ఆలోచిస్తాను.

అదే విధంగా ‘ఆన్‌లైన్’ గురించి చెప్పారు.  దీని గురించి కూడా నేను చెప్పాను.  ఒక యూనిఫైడ్ పోర్టల్ వస్తే, ఆటోమేటిక్‌గా ఆన్‌లైన్‌లో వచ్చేస్తాయి.  యాజ్ ఆన్ టుడే, డిపార్ట్‌మెంట్ నుంచి యాక్సెస్ పెట్టుకుని, డిపార్ట్‌మెంట్‌కు ఆన్‌లైన్ ఇస్తున్నాము.  పోర్టల్ వస్తే, ఇక్కడ  మనం పోర్టల్ పెట్టుకున్నట్లయితే, ఎవరైతే ఇళ్లలో ఇంటర్‌నెట్ పెట్టుకున్నారో, వారి ఇళ్లకు ఇన్‌ఫర్మేషన్ వెళ్లిపోయే అవకాశం వుంటుంది.  అది కూడా ఫైనలైజ్ అవుతుంది.

అదే విధంగా రవీంద్రనాథ్ రెడ్డిగారు ఒక మాట చెప్పారు.  ఇది ఒక పెద్ద మైండ్ సెట్.   ఎం.ఆర్.ఒ.ఆఫీసు తీసుకున్నట్లయితే, సుమారు 5000 మందికి ఇప్పటికి ట్రైనింగ్ ఇచ్చాము.  ఈ ప్రాజక్ట్‌ను లాంచ్ చేసే ముందే ట్రైనింగ్ ఇచ్చాము. ట్రైనింగ్ ఇవ్వకుండా కంప్యూటర్స్ పెట్టలేదు.  5000 మంది ఎంప్లాయీస్‌కు ట్రైనింగ్ ఇచ్చి క్యాష్ట్ సర్టిఫికెట్స్ ఇవ్వమంటే, 50,000

మందికి క్యాస్ట్ సర్టిఫికెట్స్ ఇచ్చారు. ల్యాండ్ రికార్డ్స్‌కు సంబంధించి 'అడంగల్' వంటి సర్టిఫికెట్స్ 'మే' నుంచి ఇవ్వాలని అనుకున్నాము. యూనిఫామ్ సాఫ్ట్‌వేర్‌ను ఎన్.ఐ.సి. వారు డవలప్ చేసారు. అవన్నీ మండలాలలో పెట్టాము.

బిగ్గెస్ట్ ప్రాబ్లమ్ ఎక్కడ వస్తోందంటే, రవీంద్రనాధ్ రెడ్డిగారు కంప్యూటర్‌ను నేర్చుకోలేరు కాని, వారి మనుమలు కాని, పిల్లలు కాని వుంటే, వారిని నేర్చుకోమంటే, 2 రోజులలో ఆపరేట్ చేయగలుగుతారు. మనం 40, 50 సంవత్సరాల తరువాత కొన్ని పద్ధతులను మార్చుకోవాలంటే చాలా కష్టం. నేను తప్పు పట్టడం లేదు కాని, కొన్ని అలవాటయిన తరువాత, వాటిని మానుకుని ఇంకొక అలవాటు చేసుకోవాలంటే కష్టం. అందుచేత ఎం.ఆర్.ఒ. ఆఫీసులో చాలా మంది కంప్యూటర్‌ను చూస్తే ఏదో ఒక పెద్ద భూతాన్ని చూసినట్లు చూస్తున్నారు. ఒకసారి నేర్చుకోగలిగితే ఎంత ఉపయోగపడుతుందో వారికి అర్థమవుతుంది. బట్ వుయ్ ఆర్ వెరీ క్లియర్ ఎవరినైతే ట్రైనింగ్‌కి పంపుతున్నామో వారు కంపల్సరీ నేర్చుకోవాలి. అందరూ కంప్యూటర్ అవేర్‌నెస్‌ను నేర్చుకోవలసిన అవసరం వుంది. ఈ రోజు ప్రపంచంలో వుండే ఇన్‌ఫర్మేషన్ అంతా మన దగ్గర పెట్టుకుని వేరే వారి దగ్గర డిపెండ్ కావలసిన అవసరం వస్తోంది.

నేను అందుకే చాలా సందర్భాలలో చెప్పాను. ఎం.ఎ.లు, పిహెచ్.డి.లు they are only half literates. If you want to become full literate, you should learn computer literature. ఎందుకంటే, ఏ ఇన్‌ఫర్మేషన్ కావాలన్నా, చాలా ఈజీగా దొరికేటపుడు దానిని ఉపయోగించుకోక పోతే చాలా నష్టపోతాము కాబట్టి అందరమూ కంప్యూటర్లను నేర్చుకోవాలి. అదే విధంగా ఇందాక రవీంద్రనాధ్ రెడ్డిగారు కోరినట్లుగా, కంప్యూటర్లను కొత్తవారికి ఇస్తున్నాము. మీరు నేర్చుకోకుండా మీకు ఇచ్చినట్లయితే మీరు చెడగొట్టుకుంటారని ఇవ్వడం లేదు. మీరు ముందర నేర్చుకోండి, మరుసటి రోజునే కంప్యూటర్‌ను తీసుకోవచ్చు. ఇది కూడా మీ మంచికే చేసాము.

కంప్యూటర్లన్నీ అవుట్ డేటెడ్ అయిపోతున్నాయని చెప్పారు. దీని మీద ఎప్పటినుంచో డిబేట్ చేస్తున్నాము. ప్రతిరోజూ కొత్త ఇన్నోవేషన్స్ వస్తున్నాయి. ఒకప్పుడు కంప్యూటర్లంటే చాలా పెద్ద సైజులో వచ్చేవి. ఈ రోజు ఏ విధంగా వస్తున్నాయో మీరు చూస్తున్నారు. రాను రాను ఇంకా స్మాల్ డివైజెస్ వస్తున్నాయి. ఒకే డివైజ్‌లో ఎన్నో యూజెస్ వస్తున్నాయి. సెల్ ఫోన్స్ కాని, ఇంటర్‌నెట్ కాని, ఫొటో కాని ఇలా అనేకం వస్తున్నాయి. ఫోన్‌లో ఫోటో చూసుకుంటూ మాట్లాడుకునే పరిస్థితికి వస్తున్నాము. So many areas are changing. కంప్యూటర్లన్నీ అవుట్ డేటెడ్ అయిపోయి, కొత్తవి వస్తే, వీటిని స్కూల్స్‌కు పంపించవచ్చు. అక్కడ కూడా వారు నేర్చుకునే అవకాశం వుంటుంది. కంప్యూటర్ హార్డ్‌వేర్ ఇన్వెస్ట్‌మెంట్ వేస్ట్ కాదు. We can use all this infrastructure in a big way in the schools also.

అదే విధంగా ఇంద్రసేనారెడ్డిగారు మాట్లాడుతూ ఒక మాట చెప్పారు. మునిసిపాలిటీలు అన్నిటిలోనూ సాఫ్ట్‌వేర్ పెట్టాలని అన్నారు. అన్నీ మేమే ఏర్పాటు చేస్తే, చాలా మందిలో ఇనీషియేటివ్ రాకుండా పోతోంది. Every Department has to take initiative. సత్యనారాయణ గారు 'కార్డ్' ప్రాజక్ట్ చేసారు. అక్కడ వుండే ఆఫీసర్స్ ఇన్‌వాల్వ్‌మెంట్ లేకపోతే, ఆయన చేసి బయటకు వచ్చిన తరువాత దానిని చెడగొడుతున్నారు కాబట్టి we are forcing every Department to adopt computerisation. మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి, విశాఖపట్నంలో వారు కంప్యూటరైజ్ చేసుకున్నారు. వారు ఒక మీటింగ్ పెట్టుకున్నారు, ఏ విధంగా దానిని ఆల్ డిపార్ట్‌మెంట్స్‌కు ఎక్స్‌టెండ్ చేయాలని సర్క్యులర్ చేస్తున్నారు. ఏవైతే బెస్ట్ మోడల్స్ వున్నాయో, బెస్ట్ సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామ్స్ వున్నాయో, అవన్నీ మునిసిపాలిటీలకు ఇస్తాము. దాని నుంచి ఫర్దర్‌గా, లోకల్‌గా ఎలా ఇంప్రూవ్ చేసుకోవాలనేది వారు ఆలోచిస్తే సరిపోతుంది. ఆ విధంగా ఎప్పటికప్పుడు చేస్తాము.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి : డిఫరెంట్ సాఫ్ట్‌వేర్ మోడల్స్ మీద డిమాన్‌స్ట్రేషన్ పెట్టి మా సజెషన్స్ ఇవ్వమంటే ఇస్తాము.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : అసెంబ్లీ రోజులలో, సాఫ్ట్‌వేర్‌లో ఏవైతే రెడీగా వున్నాయో, ఆ ప్రొడక్ట్స్ అన్నిటినీ ఇక్కడ ఎం.ఎల్.ఎ.లకు డిమాన్‌స్ట్రేట్ చేయమంటాను. మీరు చూసిన తరువాత సజెషన్స్ ఇవ్వండి. దానిని బేస్ చేసుకుని, మళ్లీ మాడిఫై చేసుకుని, they will implement it in toto. They will start the work also. బాంకు పేమెంట్స్‌కు సంబంధించి, బాంక్‌లలో కొంత రెసిస్టెన్స్ వుంది. బాంకులు కూడా పూర్తిగా కంప్యూటరైజ్ కాలేదు. వాటినన్నిటినీ కంప్యూటరైజ్ చేయడానికి కొన్ని ప్రాబ్లమ్స్ వున్నాయని చెబుతున్నారు. విశాఖపట్నంలో చేస్తున్నారు. 9 మునిసిపాలిటీలలో స్టార్ట్ చేసారు. యు.టి.ఐ. వారు మనకు అండర్‌టేకింగ్ ఇచ్చి, కమర్షియల్ టాక్సెస్‌కు సంబంధించిన కలెక్షన్స్ వారే కలెక్ట్ చేస్తామని అంటున్నారు. మనకు ఇవ్వవలసిన డబ్బులను ముందుగా పే చేసి, తరువాత డిమాండ్‌నుబట్టి వారే రీ–ఎంబర్స్ చేసుకుంటామని అంటున్నారు.

ఒక చోట కలెక్షన్ రావడానికి వారం రోజులో, 10 రోజులో టైమ్ పట్టి చాలా కష్టమవుతోంది. రేపు రాబోయే రోజులలో 24 గంటల లోపల కాని, 12 గంటల లోపల కాని 'ఆన్‌లైన్'లో పెట్టే పరిస్థితి వస్తుంది. దీనివల్ల చాలా ఇంటరెస్ట్ సేవ్ అయ్యే అవకాశం వుంది.

అదే విధంగా పెన్షన్స్ గురించి చెప్పారు. ఎప్పటినుంచో పెన్షన్లను బాంకుల ద్వారా ఇస్తున్నాము. ఇప్పుడు ఏ పెన్షనర్ కూడా పి.ఎ.ఒ.కు కాని, ట్రెజరీకి కాని వెళ్లే అవసరం లేదు. నేరుగా బాంకులో డబ్బు డిపాజిట్ అవుతుంది. He can take the money. సరిగ్గా ఫస్ట్ అంటే ఫస్ట్ తారీఖున అన్ని బాంకులలో డబ్బు జమ అవుతుంది. ఎప్పుడు కావాలంటే అప్పుడు వారు తీసుకోవచ్చు.

అదే విధంగా కొంతమంది ఇక్కడ ట్రైనింగ్ అయి బయటకు వెళ్లిపోతున్నారు, దీనివల్ల ప్రాబ్లమ్స్ వస్తున్నాయని కూడా అన్నారు. మొన్న 19 మందికి ట్రైనింగ్ ఇచ్చాము. రు.3.00 లక్షలకు, 10 సంవత్సరాలకు బాండ్ తీసుకున్నాము. కాబట్టి మీరు చెప్పిన పరిస్థితి రాదు. ఒకవేళ మీరు చెప్పినట్లుగా వారు బాగా ట్రైన్ అప్ అయిన తరువాత ప్రైవేటు కంపెనీలకు వెళ్లిపోతే, ఆ మేరకైనా కొంత ఎస్టాబ్లిష్‌మెంట్ తగ్గుతుంది. అది కూడా ఆలోచించుకోవాలి. మంచివారు వెళ్లిపోయిన తరువాత ఇంక మిగిలిన వారు మాత్రమే మనకు వుంటారు, దానిని ఏ విధంగా చేయాలని ఆలోచించి, అతి జాగ్రతగా అన్ని చర్యలూ తీసుకుంటాము.

తెనాలి ఎం.ఎల్.ఎ.గారు కంప్యూటర్ ఇన్‌స్టిట్యూషన్స్ 'మష్రూమ్స్'లాగ వస్తున్నాయి, క్వాలిటీ పడిపోతోందని చెప్పారు. ఈ రోజు 2, 3 ఆర్గనైజేషన్స్ బాగా పనిచేస్తున్నాయి. ఎన్.ఐ.ఐ.టి., 'ఆప్‌టెక్' బాగా పనిచేస్తున్నాయి. చాలా వరకు ఇంటర్నేషనల్‌గా కూడా పనిచేస్తున్నాయి. ప్రైవేట్ ఇన్‌స్టిట్యూషన్స్‌ను ఏ విధంగా రెగ్యులరైజ్ చేయాలనే దాని గురించి మేము వాచ్ చేస్తున్నాము. We will control this.

నర్సింహయ్య గారు పాపం, ఇంకా అదే మైండ్ సెట్‌లో వున్నారు. కంప్యూటర్‌లో పొరపాటున జీరో లు ఒకటి, రెండు ఎక్కువ పడిపోతే, చాలా ఎక్కువగా నష్టం జరుగుతుందని అన్నారు. కాని ఆ క్వశ్చన్ రాదు. టోటల్‌గా ఇన్‌ఫర్మేషన్‌ను మీరు ఫీడ్ చేస్తే అది కరెక్ట్‌గా వస్తుంది. మనుషులు కూడా తప్పులు చేస్తారు. మెషిన్‌కు కావలసిన ఇన్‌ఫర్మేషన్ సరిగా ఫీడ్ చేయవలసిన అవసరం వుంది. సరిగా ఫీడ్ చేస్తే, మెషిన్ తప్పులు చేయదు. ముందర మీరు కంప్యూటర్ నేర్చుకోండి. మీరు నేర్చుకుంటే, దేశం మొత్తం ముందుకు పోతుంది. వెస్ట్ బెంగాల్‌లో నేర్చుకుంటున్నారు కాని మీరు నేర్చుకోవడంలేదు. ముందర మీరు ఆ విషయం ఆలోచించుకోవాలి. కంప్యూటర్ వల్ల వచ్చే లాభం సి.పి.ఎం.ఆఫీస్‌కే రావాలి, బయట ప్రజలకు రాకూడదు. మన దగ్గరకు ప్రజలను తిప్పించుకునే పని తప్పిపోతుంది. నర్సింహయ్య గారిని క్యాస్ట్ సర్టిఫికెట్ ఇప్పించమంటే, తన దగ్గరకు

రమ్మంటాడు. కంప్యూటర్స్ డవలప్ అయిన తరువాత మీ దగ్గరకు ఎవరూ రారు. వారికి వారే సర్టిఫికెట్స్ తీసుకుంటే మీకు బాధ వేయవచ్చు కాని మీ ఇంట్లో ఇంటర్నెట్ వుంటే, మీరు తీసుకుని వారికి ఇవ్వవచ్చు.

ఇవన్నీ ప్రైవేట్ మేనేజ్మెంట్ అని చెబుతున్నారు. అది వాస్తవం కాదు. ఎక్కడ ఇంటర్‌నెట్ వుంటే అక్కడ ఇస్తున్నాము కాని ఇది ప్రైవేటు పరం చేయడం కాదు. అది వాస్తవం కాదు. ఎక్కడైనా ప్రభుత్వోద్యోగులను తీసివేస్తున్నారనిపిస్తే, దాని మీద ఆందోళన చేయాలని చూస్తున్నాడు తప్ప ఇంకొకటి కాదు. దీనివల్ల ఎక్కడా ఉద్యోగాలు తగ్గవు. నేను ఒకటే చెబుతున్నాను. మేము మెరుగైన సేవలను అందిస్తాము. టైమ్‌లో డెసిషన్ తీసుకోగలుగుతాము. అదే విధంగా రెవిన్యూ పెరుగుతుంది, ఎకనామిక్ యాక్టివిటీ పెరిగే అవకాశం వుంది. ఆ విధంగా అనేక లాభాలున్నాయి తప్ప ఎవరినీ ఉద్యోగాల నుంచి తీసివేసే పరిస్థితి రాదు.
ఉ.9.10

ఈ నాడు ఒక ఉదాహరణ చెబుతాను. హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్‌లో టోటల్‌గా కంప్యూటరైజ్ చేస్తే, అందులో సర్‌ప్లస్ స్టాఫ్ ఉంటె ఫీల్డ్‌కి పంపిచాము. ఇన్స్‌పెక్షన్స్‌కి పంపిస్తాము. ప్రాపర్టీ టాక్స్ కట్టడం లేదా, వాటర్ రేట్స్ పే చేయడం లేదా మొదలైనవన్నీ పరిశీలించడానికి ఫీల్డ్స్‌కి పంపడం జరుగుతోంది. కాబట్టి ఎవరినీ తీసివేయరు. అదే విధంగా, బాబూరావుగారు మాట్లాడుతూ, ఇతర రాష్ట్రాలలో ఇవన్నీ ఉన్నాయాఅని అన్నారు. మధ్యప్రదేశ్‌లో జ్ఞానదూత్‌అనే ప్రోగ్రామ్ పెట్టారు. 21 సెంటర్లలో డార్ జిల్లాలో పెట్టారు. ఎవరయినా, కాస్ట్ సర్టిఫికేట్ కావాలంటే ఆ 21 సెంటర్స్ నుండి యం.ఆర్.వో ఆఫీస్‌కి ఈమెయిల్ పంపుతారు. మీరు ఫలానా రోజు వచ్చి సర్టిఫికేట్ తీసుకువెళ్లండని అంటారు. ఆ విధంగా కొంతవరకూ చేశారు. ఇంత పెద్దఎత్తున మన దేశంలో ఎక్కడా జరగలేదు.

సింగపూర్‌లో టోటల్‌గా ప్రభుత్వం ఇచ్చే సర్వీసెస్‌గాని యుటిలిటి పెమెంట్స్‌గానీ అన్నీ ఎనలైజ్ చేశారు. మొన్ననే ఒక కాన్ఫరెన్స్‌లో మాట్లాడితే, 3,000 సర్వీసెస్ ఇవ్వవలసి వస్తే, 1,500 సర్వీసెస్ కంప్యూటర్ ద్వారా ఇస్తున్నారు. మిగతావాటికిగాను ఒక టైమ్‌బాండ్ ప్రోగ్రామ్ పెట్టుకొని ముందుకు పోతున్నారు. ఆ విధంగా డెవలప్డ్ కంట్రీస్‌లో చేశారు తప్ప మిగతా చోట్ల చేయలేదు. మొన్ననే 'దావోస్'లో ఒక మీటింగ్ పెట్టినప్పుడు నేనూ ఉన్నాను. సింగపూర్ పాల్గొంది. అమెరికా గవర్న మెంట్ నుండి రెండు, మూడు స్టేట్స్, బ్రిటన్ గవర్నమెంట్, మిగతా రెండు, మూడు దేశాలు పాల్గొన్నాయి. మేమంతా చర్చించినప్పుడు సింగపూర్ తరువాత మనమే చాలావరకు అడ్వాన్స్‌గా ఉన్నామని అన్నారు. ఇంకా అన్నీ వచ్చినట్లయితే మనమూ ముందుగా ఉంటాము.

సభ్యులు నాగేందర్‌గారు మాట్లాడుతూ, మొత్తం హైదరాబాదులో అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో కంప్యూటర్స్‌ని ప్రవేశపెడితే బాగా ఉంటుందనీ, కరప్షన్ తగ్గుతుందని అన్నారు. వాస్తవంగా ప్రజలు అధికారుల చుట్టూ, రాజకీయ నాయకుల చుట్టూ తిరిగే పద్ధతి తగ్గితే ఆటోమాటిక్‌గా చాలా బాగుంటుంది. ఇది ఉపయోగపడుతుంది. కార్డ్ ప్రాజెక్ట్‌ని సత్యనారాయణగారు బ్రహ్మాండంగా చేశారు. అది ప్రారంభించిన తరువాత నమ్మకం వచ్చింది. ఆ క్రెడిట్ అంతా అప్పుడు రెవెన్యూ మినిస్టర్‌గా ఉండి చేసిన ఇప్పటి హోమ్ మినిస్టర్‌గారికి ఇవ్వాలి. సత్యనారాయణగారు చాలా పర్‌ఫెక్ట్‌గా చేసి కంప్యూటరైజేషన్ అంతా పూర్తి చేశారు. దీనిని ఇంకొక స్టెప్ ముందుకు తీసుకువెళ్లాలని అనుకుంటున్నాము. నెట్‌వర్కింగ్ చేసి అవసరమయితే, ఏ ప్రాపర్టీని ఎక్కడయినా రిజిస్ట్రేషన్ చేసుకునేటట్లుగా అంటే పర్టికులర్ ప్లేస్‌లో ఉన్న ప్రాపర్టీని అక్కడే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కాదు. ఉదాహరణకి విశాఖపట్టణంలో ఉండే ప్రాపర్టీని హైదరాబాదులో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు, హైదరాబాదులో ఉండే ప్రాపర్టీని విశాఖపట్టణంలో చేసుకోవచ్చు. ఇదంతా నెట్‌వర్కింగ్ జరిగితే అవుతుంది. ఈ విధంగా ముందుకు పోతున్నాము. సత్యనారాయణగారు లీడ్ తీసుకుంటున్నారు. నా దగ్గర సుడాన్‌గారు అన్నీ కోఆర్డినేట్ చేస్తున్నారు. వీరందరి సహకారంతో మనము ముందుకు పోతున్నాము.

శ్రీ డి.నాగేందర్ః సదరు డిపార్ట్‌మెంట్‌లో ఉన్నవారిని ట్రైన్డ్‌గా చేస్తున్నారు. ఎందుకంటే వారికి ఆ సబ్జక్ట్‌లో నాలెడ్జ్ ఉంటుందికాబట్టి వారు పర్‌ఫెక్ట్‌గా చెయగలుగుతున్నారు. సత్యనారాయణరావుగారు ఆ డిపార్ట్‌మెంట్‌లో ఉన్నవారిని 19 మందిని ఆ సబ్జక్ట్ మీద టోటల్‌గా నాలెడ్జ్ ఉంటుందని ట్రైనింగ్‌కి పంపించామని అన్నారు. వారు మనతో కమిట్‌మెంట్‌గా ఉంటారో లేదో తెలియదు కాబట్టి ఏ డిపార్ట్‌మెంట్‌లో అయినా నాలెడ్జ్ బాగా ఉన్నవారిని సెలెక్ట్ చేసి ఆ విధంగా డిపార్ట్‌మెంట్‌వైజ్ ట్రైనింగ్ ఇస్తే ఇట్ విల్ ఫెచ్ అజ్.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః వారు చెప్పినట్లు ఆల్ డిపార్ట్‌మెంట్స్ చీఫ్ ఇన్ఫర్‌మేషన్ ఆఫీసర్స్‌కి ఇన్ఫర్‌మేషన్ టెక్నాలజి మొత్తం ట్రైనింగ్ ఇవ్వాలని అనుకున్నాము. 40 లేక 50 మందికి ఫస్ట్ స్టేజ్‌లో ఇవ్వాలనుకుంటే 19 మంది వెళ్లారు. మిగతా వారిని అక్కడికే పంపుతున్నాము. ఈ విధంగా ట్రైనింగ్ ఇచ్చి పంపిస్తున్నాము. యమ్.ఆర్.వో ఆఫీస్‌లలో కూడా 5,000 మందికి ట్రైనింగ్ ఇచ్చాము. ఆయా డిపార్ట్‌మెంట్స్‌లో అక్కడ పని చేసేవారికి ట్రైనింగ్ ఇచ్చాము. అక్కడే పని చెయమంటున్నాము. ఇంకా ప్రాబ్లమ్స్ ఉన్నాయి. సూపర్‌వైజ్ చేసే వార్ని మాత్రం అహమ్మదాబాద్ ఐఐయంకి, లీడింగ్ ఇన్స్‌ట్యూషన్స్‌కి పంపించి 6 నెలలు, 1 సంవత్సరము ట్రైనింగ్‌కి పంపిస్తున్నాము. మదనపల్లి యమ్.ఎల్.ఏగారు కొన్ని పోస్టులను ఏమయినా తీసివేస్తారాఅని అడిగారు. దీనివల్ల అసలు రిట్రెంచ్‌మెంట్ ఏమీ ఉండదు. అవకాశాలు పెరగడమేతప్ప మరొకటి కాదు. ఇన్ని చెప్పినా గణపతిరావుగారు ప్రజలకు ఎలా ఉపయోగపడుతుందనే డౌట్ ఎక్స్‌ప్రెస్ చేశారు. సామాన్య ప్రజానీకానికి ఇన్ఫర్‌మేషన్ టెక్నాలజీని అందచేయడమే ప్రభుత్వ ముఖ్యోద్దేశము. పేదవారికి దీనిని ఏ విధంగా అందించాలనే ఉద్దేశ్యంతోనే ముందుకు పోతున్నాము.

సర్టిఫికేట్స్ విషయం, యుటిలిటి పేమెంట్స్ మొదలయిన విషయాలకు సంబంధించి అన్ని సర్వీసెస్ పెట్టినట్లయితే, అన్నింటికి పేదవారు డబ్బులు ఇచ్చి పనులు చేయించుకునే అవసరం ఉండదు. దూర ప్రాంతాలకు తిరిగే పని ఉండదు. ఈనాడు ఏదయినా ఒక ఆఫీస్‌లో పని జరగాలంటే వారం రోజుల తరువాత రమ్మనడం జరుగుతుంది. ఒక ఉదాహరణ చెబుతాను. కార్డ్ ప్రాజెక్ట్ పెట్టనప్పుడు ఎన్‌కంబ్రెన్స్ సర్టిఫికేట్ తీసుకోవాలంటే ఎన్నో రోజులు పట్టేది. రిజిస్ట్రేషన్‌కి ఏడెనిమిడి రోజులు అయ్యేది. ఎంతో మందికి డబ్బులు ఇవ్వవలసి వచ్చేది. నెట్ వర్కింగ్ పెట్టిన తరువాత ఏ రిజిస్ట్రేషన్ కావాలన్నా అక్కడికి వెళితే టోకెన్ ఇస్తారు. ఈ సిస్టం ద్వారా అంతా సక్రమంగా జరిగిపోతోంది. ఎవరు మొదలు వస్తే వారికి మొదటగా రిజిస్ట్రేషన్ జరుగుతుంది. డాక్యుమెంట్ కూడా వారికే ముందుగా ఇవ్వాలి. వేరే వారికి ఇవ్వడానికి వీలు లేదు.తెలియకుండా మిస్‌యూజ్ చేసే అవకాశాలు వస్తున్నాయి. అందుకుగాను నెట్‌వర్కింగ్ పెడుతున్నాము.

నేను తమద్వారా యమ్.ఎల్.ఏలందరిని కోరేదేమంటే, మనము ముందుగా ఈమెయిల్ సర్వీస్ నేర్చుకున్నట్లయితే నియోజకవర్గంలోని ప్రజలకు చెప్పవచ్చు. ఆ విధంగా మెరుగయిన సేవలను వీలయినంతవరకూ అందించే అవకాశాలున్నాయి. నూటికి నూరు శాతమని చెప్పడం లేదు. మనలోనూ మైండ్ సెట్ మారాలి. ప్రజలూ అర్థం చేసుకోవాలి. ఎక్కడా డబ్బులు ఇచ్చే పరిస్థితి రాదు. అవినీతి లేకుండా చాలావరకు సర్వీసెస్ పొందే అవకాశాలు ఉన్నాయి. అన్నింటికన్నా ముఖ్యమయినది ఇన్ఫర్‌మేషన్. ప్రభుత్వానికి ఒక సరయిన ఇన్ఫర్‌మేషన్ ఉంటే సరయిన నిర్ణయం తీసుకునే అవకాశం వస్తుంది.

ఈ విధంగా వేరియస్ యాస్పెక్ట్స్‌లో ఆలోచిస్తున్నాము. ఈరోజు పెన్షన్‌గాని, లోన్‌గాని ఏదిఇవ్వాలన్నా రెకమెండేషన్ బేసిస్‌లో ఇష్టం వచ్చినట్లు పోతున్నాము. రేపు అన్ని ఊళ్లలో డాటా ఉండి ఎవరెవరికి ఇవ్వాలనేది టార్గెట్ పెట్టుకుంటే, ఎవరు రూల్స్‌ని అతిక్రమించినా వారిపై చర్య తీసుకునే అవకాశం వస్తుంది. ఉపయోగాలు బెటర్ టార్గెట్ గ్రూప్స్‌కి పోయే అవకాశాలు ఉన్నాయి. రెవెన్యూ కలెక్షన్ బెటర్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇంప్లిమెంటేషన్ బెటర్‌గా ఉంటుంది. ఇన్ని ఉపయోగాలు ఉన్నాయి. టెక్నాలజి మన ముందు ఉంది. దినదినానికి అభివృద్ధి చెందుతోంది. దీనిని ఎవరు ఎంత త్వరగా

ఉపయోగించుకుంటారో వారు అంత ముందుకు పోయే అవకాశం ఉంది. అది గుర్తు పెట్టుకోవాలి. ఆ విధంగా ముందుకు సాగాలి. మన యమ్.ఎల్.ఏలు ఆదర్శంగా ఉండాలంటే ముందుగా కంప్యూటరైజేషన్ అంతా నేర్చుకొని తమ తమ నియోజకవర్గాల్లో ఈ సర్వీసెస్‌ని అందించడం కోసం శ్రద్ధ తీసుకోవాలని ప్రతి ఒక్కరిని కోరుతున్నాను.

**బాలల చలన చిత్రాలకు సబ్సిడి**

ప్రశ్న నెం॥ 13 (1137 )

డా. కె. లక్ష్మణ్(ముషీరాబాద్): గౌరవనీయులయిన హోం, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

ఎ) రాష్ట్రంలో బాలల కోసం చలనచిత్రాల నిర్మాణం తగ్గిన విషయం వాస్తవమేనా?

బి) బాలల చలన చిత్రాల నిర్మాణంలో ప్రభుత్వం అందచేస్తున్న సహకారమేమిటి?

సి) బాలల చలన చిత్రాలను చూసేందుకు బాలలకు ఇస్తున్న రాయితీ ఏమిటి?

డి) రాష్ట్ర చలన చిత్రాభివృద్ధి సంస్థ, అంతర్జాతీయ స్థాయిలో బాలల చిత్రాలను నిర్మించాలని సంకల్పిస్తున్నదా?

ఇ) రాష్ట్ర ప్రభుత్వం, శనివారం, ఆదివారం రోజులలో థియేటర్లలో బాలల చలన చిత్రాలను తప్పనిసరిగా ప్రదర్శింపచెయాలని సంకల్పిస్తున్నదా?

**హోం, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి॥ ( శ్రీ టి. దేవేందర్‌గౌడ్):**

ఎ) లేదండి

బి) ప్రభుత్వం, రిలీజు ప్రింటుల తయారీ కోసం చిత్ర నిర్మాతలకు రూ.5.00 లక్షల నగదు సబ్సిడీని లాబొరేటరికి రూ.5.00లక్షల వరకూ పైకాన్ని నేరుగా అందచేస్తున్నది. ఉత్తమ చిత్రంగా ఎంపికయిన చిత్ర నిర్మాతకు రూ.10.00 లక్షలను అందచేస్తున్నది.

సి) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర, టి.వి , థియేటరు అభివృద్ధి సంస్థ, ముంబాయిలోని చిల్డ్రన్ ఫిల్మ్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ చిల్డ్రన్ ఫిల్మ్ సొసైటీ సహకారంతో పిల్లలు ఒక్కొక్కరి నుండి రూ.2.00 నామమాత్ర పైకం వసూలు చేస్తూ బాలల చలనచిత్రోత్సవాలను నిర్వహిస్తున్నది.

డి) లేదండి

ఇ) లేదండి

డా. కె.లక్ష్మణ్॥ బాలల చలన చిత్ర నిర్మాణ విషయంలో ప్రభుత్వం సబ్సిడీ కల్పించినందుకు నేను హృదయపూర్వక అభినందనలు తెలియచేస్తున్నాను. గతంలో 5 లక్షల రూపాయలు ఉండింది. అది పది లక్షలు చేశారు.

ఉ.9.20

వాస్తవంగా, బాలల చిత్రాల నిర్మాణాన్ని ఇంకా ప్రారంభించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నేడు కుటుంబ సభ్యులతో కలిసి సినిమా చూడలేని పరిస్థితులు ఉన్నాయి. సినిమాలో, క్రైమ్, వాయిలెన్స్, సెక్స్ ఎక్కువగా ఉంటుండడం వల్ల దాని ప్రభావము పిల్లలపై విపరీతంగా పడడం జరుగుతోంది. సాటిలైట్ ఛానల్స్ ద్వారా టీ.వీల్లో ప్రసారమౌతున్న కార్యక్రమాల పట్ల కూడా పిల్లలు ఆకర్షిత మవడం జరుగుతోంది. ఇటీవల కాలంలో కొన్ని సినిమాలు సెన్సారైన తరువాత కూడా సెన్సార్‌లో కట్ చేయబడిన సీన్స్‌ని అక్కడక్కడ చొప్పించి ప్రదర్శించడం జరుగుతోంది. ఇవ్విధంగా ప్రదర్శింపజేస్తున్న థియేటర్స్‌పై రెయిడ్ చేసి పట్టుకొని ప్రింట్స్‌ని సీజ్ చేయడం జరుగుతున్నప్పటికీ, కొందరు మళ్లీ మళ్లీ ఇవే పనులకు పాల్పడుతున్నారు. ఇటువంటి వారిపైన ప్రభుత్వము

కఠినమైన చర్యలు తీసుకోవాలి. అప్పుడే సెన్సార్‌షిప్‌కి అర్థం ఉంటుందని తెలియజేస్తున్నాను. 12వ బాలల చిత్రోత్సవాలను నిర్వహించుటకు పర్మనెంట్ వేదికగా హైదరాబాద్ నగరాన్ని గుర్తించడం జరిగింది. దుర్గం చెరువు దగ్గర ఒక సైట్‌ని ఎన్.ఎఫ్.డి.సి. గుర్తించి ఒక ఆడిటోరియంని నిర్మిస్తామని చెప్పడం జరిగింది. దీనికి గాను ప్రభుత్వం జి.ఓ. విడుదల చేసిందా ? 11వ బాలల చిత్రోత్సవం ముగింపు సందర్భముగా ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ 12వ బాలల చిత్రోత్సవానికల్లా థియేటర్‌ని నిర్మించి ఇవ్వడం జరుగుతుందని హామీ ఇవ్వడం జరిగింది. దానికనుగుణంగా ప్రభుత్వం చర్యలేమైనా తీసుకొంటోందా? బాలల చిత్ర నిర్మాతలకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వం సబ్సిడీని ఇస్తోంది. కానీ, థియేటర్స్ యాజమాన్యం రెండు రూపాయల టిక్కెట్టు కే ప్రదర్శించించడం వల్ల ఆ సొమ్ము కరెంటు ఛార్జీలకు కూడా గిట్టుబాటు కావడం లేదనీ, వారు బాలల చిత్రాలను ప్రదర్శించుటకు నిరాశక్తతను కనబరుస్తున్నారు. ప్రభుత్వం తరపున బాలల చిత్రాలను ప్రదర్శించడానికి థియేటర్స్ యాజమాన్యానికి ఏమైనా రాయితీలు కల్పించడానికి చర్యలు తీసుకొంటోందా తెలియజేయండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, బాలల చలన చిత్రాల ప్రొడక్షన్‌ని ఎంకరేజ్ చేయాలనే ఉద్దేశ్యముతో ప్రభుత్వము ఎప్పుడూ లేని విధంగా రూ. 10 లక్షల వరకు సబ్సిడీ ఇస్తోంది. ఉత్తమ చిత్రంగా ఎంపికైన చిత్ర నిర్మాతకు రూ. 10 లక్షలు అదనంగా ఇవ్వడం జరుగుతోంది. హైదరాబాద్‌లో ప్రతి రెండు సంవతసరాలకు చిల్డ్రన్ ఫిలిం సొసైటీ ఆఫ్ ఇండియా, ఎన్.డి.సి. వారితో కలిపి ఎ.పి. చిల్డ్రన్ సొసైటీ వారి ఆధ్వర్యములో ఈనాడు చిల్డ్రన్‌ఫిలిమ్ ఫెస్టివల్‌ని నిర్వహించడం జరుగుతోంది. వారు చెప్పినట్లుగా పిల్లలకు సపరేట్‌గా థియేటర్ కాంప్లెక్స్‌ని కట్టాలనే ఉద్ధేశ్యం ప్రభుత్వానికి మొదటి నుండి ఉన్నా, ల్యాండ్ సెటిల్ కాక పెండింగ్ ఉంది. జూబ్లీహిల్స్‌లో థియేటర్స్ నిర్మాణం జరుపుటకు జి.ఓ. జారీచేశాము. థియేటర్ యాజమాన్యముకి సౌకర్యాల గురించి అడిగారు. వారికి ప్రత్యేకముగా ఎంటర్టేన్‌మెంట్ ట్యాక్స్‌లో కొన్ని రాయితీలు ఉన్నాయి. వారికి సౌకర్యాలు కల్పిస్తూనే ఉన్నామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## గోదావరిఖనిలో మునిసిఫ్ కోర్టు స్థాపన

ప్రశ్ననెం.14 (1643) -ఎక్స్.

శ్రీ ఎమ్. నరసయ్య(మైడారం): గౌరవనీయులైన న్యాయ, కోర్టుల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

(ఎ) గోదావరిఖనిలో మున్సిఫ్ కోర్టును ఏర్పాటు చేయని మాట నిజమేనా ?

(బి) దానిని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఏవేని చర్యలు తీసుకుంటున్నాదా?

(సి) అయితే, దానిని ఎప్పుడు ఏర్పాటు చేస్తారు ?

**న్యాయ, కోర్టుల శాఖ మంత్రి (శ్రీ పి. చంద్రశేఖర్):**

(ఎ) అవునండి.

(బి) ఈ ప్రతిపాదనన పరిశీలనలో వున్నది.

(సి) అవునండి గోదావరి ఖనిలో ఫస్ట్‌క్లాస్ జూనియర్ సివిలు జడ్జి – జ్యుడిషియలు మేజిస్ట్రేటు కోర్టును ఏర్పాటు చేసే ప్రతిపాదనను హైకోర్టుతో సంప్రదించి ప్రభుత్వము పరిశీలిస్తున్నది ఆ కోర్టున ఏర్పాటు చేసే నిమిత్తం ఎటువంటి ఖచ్చితమైన కాల పరిమితిని సూచించడానికి సాధ్యపడదు.

MADAM SPEAKER: Question Nos.15 (1329) and 16 (1644) are postponed at the request of the Members.

## ఆంధ్రప్రదేశ్ ఉర్దూ అకాడమీ ఉద్యోగులకు ఉద్యోగ విరమణ వయస్సు పరిమితిని అమలు చేయకపోవుట

Q.No.17 (528)

Sarvasri Asaduddin Owaisi(Charminar), Akbaruddin Owaisi(Chandrayangutta), Mumtaz Ahmed Khan(Yakuthpura) and Syed Sajjad(Karwan),

Will the Minister for Municipal Administration and Minorities Welfare and Wakf be pleased to state:

(a) Whether it is a fact that the A.P.Urdu Academy is not following the superannuation age limit in the case of their employees; and

(b) if so, the reasons therefor?

**MINISTER FOR MUNICIPAL ADMINISTRATION, MINORITIES WELFARE AND WAKF (SRI N.MD.FAROOQ):**

(a) No, sir.
(b) Does not arise.

جناب سید سجاد- محترمہ اسپیکر صاحبہ آپ کے ذریعہ منسٹر صاحب کی توجہ مبذول کروانا چاہتا ھوں کہ اردو اسکولس کیلئے اردو اکیڈیمی کو گرانٹ دینے کا وعدہ کیا گیا تھا لیکن آج تک ایک پیسہ بھی اردو اکیڈمی کو نہیں ملا- اردو مدارس میں بہت ہی غریب طلباء تعلیم حاصل کرتے ہیں ان کو کوئی اسکالر شپ نہیں مل رہی ہے- وہاں پر کافی fraud ہو رہا ھے- اس کی انکوائری ھونا چاہئے - اردو اکیڈیمی میں اردو کتابوں کی چھپوائی نہیں ھو رہی ھے- منسٹر صاحب اس کی انکوائری کروائی جائے - اردو اکیڈیمی کو ایک کروڑ روپیے گرانٹ دینے کا وعدہ کیا گیا تھا لیکن آج تک ایک پیسہ بھی اکیڈیمی کو نہیں ملا- اردو اسکولس کو اکیڈیمی کے ذریعہ جو مدد کی جارہی ہے وہ صرف رولنگ پارٹی کے لوگ پیروی کر کے پیسہ حاصل کر رہے ہیں- جس کی وجہ سے غریب طلباء کو کوئی فائدہ حاصل نہیں ھو رہا ہے-

جناب این ایم فاروق- محترمہ اسپیکر صاحبہ سید سجاد صاحب غیر متعلقہ سوال پوچھ رہے ہیں اس سوال سے کوئی تعلق نہیں ھے- اردو اکیڈمی کے بجٹ کے تعلق سے پوچھ رہے ہیں- میں یہ بتانا چاہتا ہوں کہ اردو اکیڈیمی کے جانب سے تین کمپوٹر سنٹرس چل رہے ھیں- ملازمین کے تعلق سے جن کی عمر 58 سال سے متجاوز ہو چکی ہے وہ ابھی بھی کام کر رہے ہیں- اس تعلق سے میں انکوائری کرواؤنگا اور انکا تبادلہ کر دونگا-

---

MADAM SPEAKER: Question No.18 (665) is postponed at the request of the Member and Question No.19 (1949) is postponed at the request of the Minister.

## రాష్ట్రంలో గిరిజనులకు గురుకుల పాఠశాలలు

ప్రశ్న నెం. 20 (1939)

శ్రీ రమేష్ రాథోడ్(ఖానాపూర్), శ్రీమతి ఎస్. హైమవతి దేవి(శృంగవరపుకోట), సర్వ శ్రీ ఆర్.పి. భంజ్‌దేవ్(సాలూర్), ఎమ్. నరసయ్య, బి.జనార్దన్(చిన్నూరు), డి శివరామ్, కె.హరీశ్వర్ రెడ్డి(పరిగి): గౌరవనీయులైన గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

(ఎ) రాష్ట్రములో గురుకుల పాఠశాలలను ప్రత్యేకముగా పి.టి.జి. గిరిజనుల కోసం ఏర్పాటు చేసిన విషయం నిజమేనా?
(బి) అయితే, ఆ వివరాలేమిటి.
(సి) ఏదేని అట్టి పాఠశాలను అదిలాబాదు జిల్లా కేరమెరి మండల ప్రధాన కార్యస్థానములో కూడా నిర్వహిస్తున్నారా ?

**గిరిజన సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి ఎమ్. మణికుమారి )**

(ఎ) అవునండి. పది పాఠశాలలను ప్రత్యేకముగా పి.టి.జి. ల కోసం ఏర్పాటు చేయడమైనది.
(బి) రాష్ట్రములో పి.టి.జి. ల కోసం 10 నైవాసిక పాఠశాలలు ఉన్నాయి. అవి క్రింది ప్రాంతాలలో పనిచేస్తున్నాయి.
1. ఎర్రగొండపాలెం, ప్రకాశం జిల్లా 2. నాగార్జునసాగర్, గుంటూరు జిల్లా 3. మన్ననూరు, మహబూబ్‌నగర్ జిల్లా, 4.ఆసిఫాబాద్ వద్ద కేరిమెరి, అదిలాబాద్ జిల్లా 5. చింతూరు, ఖమ్మం జిల్లా. 6.మారేడుమిల్లి, తూర్పుగోదావరి జిల్లా. 7. అరకు, విశాఖపట్టణం జిల్లా 8. మల్లి, శ్రీకాకుళం జిల్లా. 9.భద్రగిరి (జి ), విజయనగరం జిల్లా. 10.నంద్యాల వద్ద మహానంది (జి), కర్నూలు జిల్లా.
(సి) లేదండి.

కెరిమెరి నైవాసిక పాఠశాలను 1986లో మంజూరు చేయడమైన. దీనిని మొదట్లో ఉట్నూరులో ప్రారంభించడమైనది. అయితే దీనిని 1992లో ఆసిఫాబాదుకు మార్చడమైనది. అప్పటి నుండి ఈ నైవాసిక పాఠశాల ఆసిఫాబాద్‌లో శాశ్వత భవనాలలోనే పనిచేస్తున్నది.

శ్రీమతి హైమవతి దేవి.శోభ:- అధ్యక్షా, రాష్ట్రములో పి.టి. జి. గురుకుల పాఠశాలల్లో ఎంత మంది బాల,బాలికలు విద్యనభ్యసిస్తున్నారు ? ఆసిఫాబాద్‌లోని కేరీమెరి పి.టి.జి. గురుకుల పాఠశాలలొ ఎంత మంది బాల,బాలికలు విద్యనభ్యసిస్తున్నారు ? పి.టి.జి. గిరిజనులలో కూడా కొన్ని ఉపకులాల వారికి మాత్రమే పాఠశాలలు ఏర్పాటు చేశారా ? ఏ జిల్లాలో పి.టి.జి. గిరిజనులు ఎక్కువగా ఉన్నారు ? పి.టి.జి. గిరిజనులు ఎక్కువగా ఉన్న జిల్లాలో ఈ పి.టి.జి. స్కూల్స్ పెట్టడానికి మీరేమైన ప్రతిపాదనలు చేస్తున్నారా ? ఎక్కువ మంది గిరిజనులు ఉన్న కేరీమెరి పి.టి.జి. గురుకుల పాఠశాలను తక్కువ మంది గిరిజనులు ఉన్న , మైదాన ప్రాంతమైన ఆసిఫాబాద్‌కి మార్చడానికి గల కారణమేమిటి ? గిరిజనులు ఎక్కువగా ఉన్న కెరిమెరి మండలానికి ఆ పాఠశాలను మార్చడానికి ప్రభుత్వమేమైనా ప్రయత్నం చేస్తుందా ? మంత్రిగారు సమాధానం చెప్పాలి.
ఉ.9.30

శ్రీమతి ఎమ్.మణి కుమారి :– గౌరవ సభ్యులు అడిగిన విధంగా ఆదిలాబాద్ జిల్లాలో ఛైర్మన్ గారి వద్ద సరైన వసతులు లేకపోవడం వల్ల ఆసిఫాబాద్‌కు మార్చడం జరిగింది. అదేవిధంగా పి.టి.జి విద్యార్థులు ఎక్కువగా వున్నది విశాఖ జిల్లాలో. అలాగే బాలికలు విజయనగం, విశాఖ జిల్లాలలో వున్నారు. ఎక్కువగా బాలికలు 250 వరకు ఒక్కొక్క హాస్టల్‌లో వున్నారు. అదేవిధంగా ఆసిఫాబాద్‌లో 250 మంది విద్యార్థులు యిప్పుడు విద్యను అభ్యసిస్తున్నారు.

## జీరో అవర్

శ్రీ పి.వేణు గోపాల్ రెడ్డి (రాయదుర్గ్):– అధ్యక్షా, అనంతపురం జిల్లాలో పెద్దగోరు మండలాలకు పోయిన నెల ఇన్‌చార్జ్ మినిస్టర్ శ్రీనివాస రెడ్డి, ఇరిగేషన్ మినిస్టర్ మండలి వేంకటేశ్వర రావు పోవడం జరిగింది. అక్కడికి వెళ్లినప్పుడు పెద్దగోరు మండలంలో 6 వేల ఎకరాలలో రైతులు ప్రత్తిని వేసుకున్నారు. వారికి నీరు యిస్తామని మినిస్టర్స్ చెప్పారు. నీళ్లు రిజర్వ్ చేసుకోమని కూడా చెప్పారు. అందువల్ల వారు నీటిని తగ్గించుకుని వాడడం జరిగింది . దాదాపు 6 వేల ఎకరాలలో పంటను వేసుకున్న రైతులలో ఓబులేసు అనే రైతు 5 ఎకరాల భూమిలో ప్రత్తి పంట వేసుకున్నాడు . అతను పంట సాగు రాకపోవడంతో ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఈ విషయం రికార్డు కూడా చేయబడింది. అందరికీ ఈ విషయం తెలుసు. ప్రభుత్వానికీ తెలుసు. అయితే ఈ పరిస్థితులలో పి.ఏ.బి డ్యామ్ వాటర్‌ను ఎమ్.పి.ఆర్ డ్యామ్‌కు వదలి, ప్రతి దడికి 100 క్యూసెక్స్ వాటర్ వదలాలని , ఆ విధంగా రైతులను ఆదుకోక పోయినట్లయితే , రైతులు అతి తీవ్రమైన ఇబ్బందులకు గురి కావలసి వస్తుందని , రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తుందని తెలియజేస్తున్నాను. అందువల్ల ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకోవాల్సి వుంది. అధికారులను అడిగితే వారు త్రాగు నీరు కావాలని అంటున్నారు. అనంతపురం జిల్లాలో వున్న 1.25 టి.ఎమ్.సి ల నీటిలో పట్టణానికి ఒక టి.ఎమ్.సి నీటి ని వదలి, మిగిలిన .25 టి.ఎమ్.సిల నీటిని రైతులకు వదలమని మా డిమాండు. అలా చేయక పోయినట్లయితే రైతులు ఆత్మహత్యలకు గురయ్యే అవకాశం వుంది. ఈ విషయమై చాలా మంది రైతులు పట్టణానికి వచ్చారు. దయచేసి ఈ విషయమై ప్రభుత్వం స్పందించాలి. సంబంధిత మంత్రిగారు సభలో లేనట్లున్నారు. ముఖ్యమంత్రి గారితో మాట్లాడి ఈ విషయం ఇంజనీరుకు చెప్పించడం జరిగింది. అక్కడి ఇంజనీర్ నీళ్లు లేవంటున్నారు. నిజానికి అక్కడ నీరు వుంది. దయచేసి 1.25 టి.ఎమ్.సిల నీటిని అక్కడ ప్రజలకు అందే ఏర్పాట్లు చేసి, రైతులను ఆదుకోవలసిందిగా కోరుకుంటున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు: అధ్యక్షా, వేణుగోపాల రెడ్డి చెప్పిన మాటలను సంబంధిత మంత్రి గారికి చెప్పి తగు చర్యలు తీసుకోమని చెపుతాను.

శ్రీ కె. సత్యనారాయణ(సంగారెడ్డి) :– అధ్యక్షా, నా నియోజక వర్గంలో బి.హెచ్.ఇ.ఎల్, అశోక్‌నగర్ వద్ద నేషనల్ హై వే –9 పై రోడ్డు వేశారు. కానీ యింకా ట్రావెల్ చేయడంలో దగ్గర దగ్గర ఆరు అంగుళాలు , ఒక అడుగు గ్యాప్ వుంది. అందువల్ల స్కూటరిస్టులు, సైకలిస్టులు ప్రయాణించడంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. కనుక ఈ విషయంలో తగు చర్యలు తీసుకునేందుకు గాను ఆర్ అండ్ బి మినిస్టరు గారు సంబంధిత అధికారులతో మాట్లాడాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె. విజయ రామారావు :- గౌరవ సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా తగు చర్యలు తీసుకోవడం
జరుగుతుంది.

جناب سید سجاد- محترمہ اسپیکر صاحبہ شہر حیدر آباد میں حکومت آندھرا پردیش نے clean and green ہر مہینہ میں دو مرتبہ کرتی آرہی ہے - میرے حلقہ اسمبلی میں سات گنمبدیں ہیں جو ایک تاریخی مقامات کی حیثیت رکھتی ہیں - وہاں پر کچرہ لاکر ڈالا جارہا ہے - جس کی وجہہ سے وہاں کے اطراف و اکناف میں ground water بہت ہی خراب آرہا ہے - وہاں پر بہت ہی غریب لوگ رہتے ہیں - جن کی صحت متاثر ہورہی ہے - چیف منسٹر صاحب اور متعلقہ منسٹر صاحب سے میں بارہا نمائیندگی کیا تھا لیکن اس پر کوئی کاروائی نہیں کی گئی - وہاں کے عوام کی صحت متاثر ہوتی جارہی ہے - راتوں میں لوگوں کو نظر نہیں آرہا ہے - میں منسٹر صاحب سے مطالبہ کرتا ہوں کہ وہ میرے ساتھ چلکر وہاں کا معائنہ کریں - وہاں پر انسان رہتے ہیں -clean and green صرف اخبارات کی زینت بنی ہوئی ہے - وہاں کے رہنے والے لوگ بہت ہی غریب ہیں - یہاں کی صفائی کے تعلق سے میں بارہا منسٹر صاحب اور چیف منسٹر صاحب سے نمائیندگی کی اور راستہ روکو احتجاج بھی کیا گیا لیکن آج تک کوئی کاروائی نہیں کی گئی - محترمہ اسپیکر صاحبہ میں آپ کے ذریعہ منسٹر صاحب سے مطالبہ کرتا ہوں کہ وہ میرے ساتھ چلکر معائنہ کرنے کیلئے منسٹر صاحب کو ہدایت دیں - وہاں پر جاکر دیکھیں، انسان کیسی حالت میں رہتے ہیں، وہاں کے عوام کی صحت کیسی ہے - حکومت کی ذمہ داری ہے کہ عوام کی صحت کا خیال رکھیں - میں پھر ایک بار منسٹر صاحب سے درخواست کرتا ہوں کہ وہ میرے ساتھ چلکر وہاں کا معائنہ کریں اور فوری کاروائی کریں -

جناب کے وجے راما راؤ - آپ جو بتائے ہیں میں اس کو نوٹ کرلیا ہوں اور ضرور اس پر کاروائی کرونگا .

శ్రీ టి.జి. వెంకటేష్ (కర్నూల్) :- అధ్యక్షా, రాష్ట్రంలో వక్ఫ్ బోర్డు ప్రాపర్టీలు వందల కోట్ల రూపాయలు విలువ చేసేవి వున్నాయి. అందువల్ల ఈ విషయమై చాలా చోట్ల వక్ఫ్ బోర్డు కమిటీలను వేయడం జరిగింది. అవి సరిగా పనిచేయక పోవడం వల్ల రూ. వందల కోట్ల ఆస్తులు అన్యాక్రాంతం అవుతున్నాయి. అలాగే కర్నూలు నియోజక వర్గంలో కూడా ఈ ఆస్తులు అన్యాక్రాంతం అవుతూ వుంటే మంత్రిగారు కొత్త కమిటీని వేశారు. దానిని పనిచేయనీయకుండా కొంత మంది అడ్డుకుంటున్నారు. డా.ఇస్మాయిల్ చాలా మంచి వారు.
అక్కడ వక్ఫ్‌బోర్డు ఆస్తులను కాపాడటం కోసం ఆయనను వేయడం జరిగింది. కానీ వారికి ఎటువంటి చర్యలూ తీసుకోనీయకుండా కొందరు అడ్డు తగులు తున్నారు. అలా జరగకుండా వుండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అలాగే ముఖ్యమంత్రి గారు షాదీఖానాల నిర్మాణం విషయమై కర్నూల్‌లో బ్యాంకులందు రూ.25 లక్షలు డిపాజిట్ చేశారు.

కానీ కొంతమంది దౌర్జన్యం వల్ల అక్కడ వక్ఫ్ ప్రాపర్టీ అయినప్పటికీ అక్కడ నిర్మాణం జరగడం లేదు. ఈ విషయమై తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. రూ. 100 కోట్ల ఆస్తి చేతులు మారకుండా చూడాలనీ, మైనారిటీ వర్గానికి చెందిన ముస్లిముల ఆస్తులను కాపాడే విధంగా తగు చర్యలు తీసుకోవాలనీ తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- మేడమ్ స్పీకర్ , కన్సర్న్ మినిస్టరుగారికి ఇంటిమేషను యిస్తాను. అదేవిధంగా వక్ఫ్ బోర్డు ఆస్తులను ఏవిధంగా కాపాడుకోవాలో, అందుకు ఏవిధమైన చర్యలు తీసుకోవాలో కూడా చెప్పడం జరుగుతుంది.

శ్రీ ఎస్.భద్రయ్య (మహబూబాబాద్):- అధ్యక్షా, మా వరంగల్ జిల్లాలో ముఖ్యంగా నా నియోజక వర్గంలో మహబూబాబాద్‌లో అట్టడుగు వర్గాలు, బడుగు బలహీన వర్గాలు, పేద ప్రజలు సాగు చేసుకుంటున్నటువంటి భూములను ఫారెస్టు డిపార్ట్‌మెంట్ వారు వచ్చి ఈ భూములు మావి, మీవి కావు అని పంటలను నాశనం చేస్తూ, బావులను పూడ్చి వేస్తూ, అక్కడ వున్న ఇంజనులను పగుల కొట్టడం జరిగింది. ముఖ్యంగా తమరిని కోరేదేమంటే , యిప్పుడు ఈ భూములను రెవిన్యూ వారు ,ఫారెస్టు వారు, ప్రయివేటు వారు అందరూ తమవని అంటున్నారు. కనుక దయచేసి ఈ విషయమై తమరు జాయింట్ సర్వే చేయించాలి. ఎవరి హద్దులు ఏవో నిర్ణయించుకోమనండి అలా నిర్ణయించినట్లయితే , అవి ఫారెస్టు భూములయితే అక్కడ నుంచి గిరిజనులను వెళ్లిపోయేలా చేసే బాధ్యత మాది. కాని అలా కాకుండా దౌర్జన్యంగా 40 సంవత్సరాల నుంచి ఆ భూములలో వుంటున్న వారిని , సాగుచేసుకునే భూమిని ఫారెస్టు డిపార్ట్‌మెంట్ వారు తమది అనడం అన్యాయం . అదే సర్వే నెంబరులో మెడ్ వెస్ట్ అనే గ్రనైట్ కంపెనీ కూడా వుంది . ఈ రోజు వారు కోట్లాది రూపాయలను దాని ద్వారా కొట్టుకు పోతున్నారు. మరి వారిని కూడా గమనించవలసిందిగానూ, అది అలా కొనసాగించడం న్యాయమాని ప్రశ్నిస్తున్నాను. భూములలో ఫలసాయాన్ని పొందే గిరిజన రైతులను ఈ విధంగా వెళ్లిపొమ్మనడం న్యాయమాని అడుగుతున్నాను. అలా చేయడం సమంజసం కాదనీ, కనుక దీనిపై జాయింట్‌గా సర్వే చేయించాలని , ఈ సభ ద్వారా తమును కోరుతున్నాను.
ఉ 9-40

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు: అధ్యక్షా, గౌర వ సభ్యులు చెప్పిన విషయాన్ని జాయింట్ సర్వే చేయించి తగిన చర్యలు తీసుకుంటాము.

శ్రీ నోముల నరసింహయ్య : ఈ రోజు పేపర్లో వచ్చింది . నాగార్జునసాగర్ యూనవర్శిటీ మాజీ వైస్‌చాన్సలర్ శ్రీ భాస్కరరెడ్డిగారి ఇంటి ముందు కారు పార్కింగ్ చేయవద్దు అన్నందుకు ఇంటిమీద దాడిచేసి విపరీతంగా దెబ్బలు కొట్టారు. ఆ కొట్టిన వాళ్లు అందరిని ప్రభుత్వం కావాలని చెప్పి వదిలివేసిందని వార్తలు వస్తున్నాయి. హైదరాబాదు సిటీలో ఇంటలెక్ట్యువల్‌కు కనీసం రక్షణ లేని అటువంటి పరిస్థితి వున్నది. వారి వల్ల అవసరం కోసం కొంతమందిని కావాలని చెప్పి సిటీ బయటకు పంపుతారు. వారి అవసరం లేని వాళ్లు మాత్రమే ఈ రకంగా చేస్తునటువంటి పరిస్థితి ఉన్నది. ఎవరికి రక్షణ లేని పరిస్థితి ఉన్నది. దీని విషయంలో హోం మంత్రిగారు తగిన విధంగా వ్యవహరించి వాస్తవాలు పరిశీలించి వారి మీద తగిన చర్య తీసుకోవాలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, వారు చెప్పింది నోటు చేసుకున్నాను. ఎలాంటివి అక్కడ జరగకుండా చూస్తాను.

డా. కె.రేవతిపతి (టెక్కలి) : అధ్యక్షా, నేచరల్ కెలామిటీస్‌ను ప్రభుత్వం కాని స్వచ్ఛంద సంస్థలు కాని అన్ని రకాలుగా వారిని ఆదుకుంటున్నారు. మ్యాన్‌మేడ్ కలామిటీస్ వారిని కొంచెము ఆదుకొనే పరిస్థితి తక్కువగా వున్నది. మా నియోకవర్గంలో మద్దివలస రిజర్వాయర్‌కు 1976లో ఫౌండేషన్ వేయడం జరిగింది. ఆ రోజు నుంచి అక్కడ రిజిస్ట్రేషన్ జరగనందున అక్కడ

రైతులకు కాంపెన్సే షన్  తక్కువగా అందుతుంది.  గుడివాడ అగ్రహారం గ్రామంలో  రెగ్యులర్ అవార్డు ఇవ్వడానికి కలెక్టర్ కాని జాయింట్ కలెక్టర్ కాని  చూస్తున్నారు.   కన్‌సెంట్ అవార్డు ఇస్తే  వాళ్లకి ఎక్కుగా కాంపెన్సేషన్  వచ్చే అవకాశం ఉంది.  కాబట్టి గుడివాడ అగ్రహారం ఉన్న రైతులందరికి  కన్‌సెంట్ ఇప్పించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె.విజయరామారావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పి విషయం  నోట్ చేసుకున్నాను. రెవెన్యూ మంత్రిగారికి నేను తెలియచేయడం జరుగుతుంది.

## సంతాప ప్రతిపాదన

## మాజీ శాసన సభ్యులు శ్రీమారుతి ఆదయ్య మృతిపట్ల

మేడమ్ స్పీకర్: '' ఆంధ్ర ప్రదేశ్ మాజీ శాసన సభా సభ్యులు  శ్రీ మారుతి ఆదయ్యగారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తంచేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.''

శ్రీ మారుతి ఆదయ్యగారు  1978-83  సంవత్సరములలో  విశాఖపట్టణం జిల్లా  పాయకరావుపేట నియోజకవర్గం శాసన సభా సభ్యునిగా  ప్రాతినిధ్యం వహించారు. వీరు షెడ్యూలు కులాల సంఘానికి ప్రెసిడెంటుగా , అంధ్రాయూనివర్శిటీ  సెనేట్ మెంబరుగా  పనిచేశారు.  వీరు బడుగువర్గాల అభ్యున్నతికై  ఎంతో కృషి చేశారు.    వీరు కొంతకాలంగా అస్వస్థతగా ఉండి 2001, ఫిబ్రవరి 13వ తేదీన మృతి చెందారు.  వీరి వయస్సు 59 సంవత్సరాలు.

వీరి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిముషముల పాటు మౌనం పాటించాలని కోరుతున్నాను.

The motion was adopted nem con all Members standing

MADAM SPEAKER: All the papers are deemed to have been laid on the Table.

## సభాసమాక్షంలో ఉంచిన పత్రములు

1.A copy  of the 22nd Annual Report of A.P. State Irrigation Development Corporation Limited for the year 1995-96 in compliance with Section 619-A of the Companies Act, 1956.

2. A copy of the 17th Annual Report of A.P.State Meat and Poultry Development Corporation Limited for the year 1993-94 in accordance with Section 19(4) of the Companies Act, 1956.

3. A copy of the 29th Annual Report and Accounts of Non-conventional Energy Development Corporation of Andhra Pradesh Limited for the year ended 31st March, 1998 in compliance with Section 619-A(2) of the Companies Act, 1956.

4. A copy of 56th Annual Report of Praga Tools Limited for the year 1999-2000 in compliance with Section 619-A(2) of the Companies Act, 1956.

## 304వ నిబంధన క్రింద ప్రస్తావించబడిన అంశము

## 1) ప్రకాశం మరియు కడప జిల్లాలలోని కొన్ని గ్రామలలో రాజకీయ కార్యకర్తలపై దౌర్జన్యాలను గురించి

శ్రీ జక్కంపూడి రామమోహనరావు(కడియం): అధ్యక్షా, ఎన్నికలలో అక్రమాలు జరుగుతున్నాయి అంటే అది మాట్లాడ కూడదు ఎలక్షన్ కమీషన్ అంగీకరించదు న్యాయ బద్ధంకాదు అన్నారు. కొన్ని ప్రాంతాలలో కాంగ్రేస్ కార్యకర్తల మీద ఇతర పార్టీ నాయకుల మీద ఎట్రాసిటీస్ జరుగుతున్నాయి వాటిని కంట్రోల్ చేసే దానికి మీరు డైరక్షన్ ఇవ్వండి అని అడగవలసిన పరిస్థితి వచ్చింది. ఈ రోజు గట్టిగా చప్పట్లు కొట్టండి కాని సౌండ్ రాకూడదు అన్నట్లుగా ఉన్నది మా పరిస్థితి. అసలు విషయం చెప్పుకొనే దానికి వీలులేని పరిస్థితి. ఏది ఏమైనా కాంగ్రేస్ పార్టీ అధికారంలో ఉన్నటువంటి సందర్భంలో అధికారం దుర్వినియోగం చేస్తుందని కాని తెలుగు దేశం పార్టీ కార్యకర్తలను అన్యాయంగా హింసిస్తుందని చెప్పలేనటువంటి పరిస్థితి, అట్లాంటి పరిపాలన అందివ్వడం జరిగింది. మేము ఎల్లప్పుడు ఇదే ఘోషపెట్టి బాధ పడే పరిస్థితులు ఈ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం కల్పిస్తుంది. ఇవాళ ఎన్నికలు జరుగుతున్న ఆయా నియోజకవర్గాల పరిధి దాటి మిగిలిన ప్రాంతాలలో కొన్ని విషయాలను దృష్టిలో పెట్టుకొని ఇతర ప్రాంతాలలో జరిగినటువంటి కొన్ని ఇన్సిడెంట్సు ఒక ప్రత్యేకమైనటువంటి జులుం అని పోలీస్ డిపార్టుమెంటు ద్వారా అజమాయిషి చేసి అక్కడ కార్యకర్తలకు న్యాయ జరగకుండా చేయడం ద్వారా ఎన్నికలలో ఈ విధంగా ప్రవర్తించినట్లయితే అటువంటి గుణపాఠం జరుగుతుంది అని అర్ధం వచ్చే విధింగా ఆయా ప్రాంతాలలో ఇన్సిడెంట్సు జరుగుతున్నాయి. ఒక ప్రక్కన బై ఎలక్షన్సు వాతావరణం ఉన్నది అది ఎవరూ కాదనలేము. అటువంటి సందర్భంలోనే మంత్రులు జనార్ధనరెడ్డిగారు, కడియం శ్రీహరి గారు ఎన్నికలకు సంబంధించిన నియోజక వర్గాలను ప్రక్కన పెట్టి పులివెందుల నియోజకవర్గంలో డా.రాజశేఖరరెడ్డిగారు చాలా సార్లు రౌడియిజంగా గెలిచారని లేకపోతే చాలా మంది క్రిమినల్సును చాలా చోట్ల నుంచి తెప్పిస్తున్నారని ఈ రకమైన ప్రచారం ఒక బాధ్యతాయుతమైన స్థానాల్లో ఉన్న వాళ్లు చేయడం మాకు బాధ కలిగించింది. తెలుగుదేశం ప్రభుత్వం ఉన్న సందర్భాలలో కూడా చాలా సార్లు అక్కడ గెలవడం జరిగింది. గెలిచిన ప్రతిసారి చాలా మెజారిటీతో గెలవడం జరిగింది. ప్రజల యొక్క మద్దతు లేకుండా దౌర్జ న్యంగా అన్నీసార్లు గెలవడం అనేది సాధ్యం అయ్యే పని కాదని నేను వేరే చెప్పనక్కరలేదు. వారు 1985 అసెంబ్లీ, 1989 అసెంబ్లీ, 1996 పార్లమెంటు, 1998 పార్లమెంటు, 1999 అసెంబ్లీ ఇంచుమించు తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నపుడు ఎన్నికలోనే ఆయన గెలవడం జరిగింది. ప్రభుత్వం ఎందుకు అట్లాంటి అరాచకాలు జరుగుతూవుంటే , క్రిమినల్సును ప్రోత్సహిస్తూవుంటే దౌర్జన్యంగా నెగ్గుతూవుంటే చేతకాని తనం వల్లన అటువంటివి కంట్రోల్ చేయలేకపోతున్నారా? పైగా ప్రకటనలు ఇచ్చినటువంటి వ్యక్తులు, వారు సామాన్యులు కారు, కార్యకర్తలు కాదు, బాధ్యతాయుతంగా ఉన్నటువంటి మంత్రులు. శ్రీ కడియం శ్రీహరి అయితే ఆయన ఒక ఉన్నత స్థానంలో ఉండి మేము మా నియోజకవర్గానికి వెళ్లలేకపోతున్నాము, మాజిల్లాలకు వెళ్లలేకపోతున్నాము, మా పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉన్నది అని గతంలో ప్రకటించారు. అంటే మాచేత కాని ప్రభుత్వం అని చెప్పి అంగీకరించడానికి ప్రకటన ఇచ్చారు. ఇప్పుడు కూడా ఆయన ఉన్నత స్థానంలో ఉండి కూడా రాజశేఖరరె డ్డిగారు రాష్ట్ర వ్యాప్తంగా క్రిమినల్సును గ్యాదర్ చేస్తున్నారు ఒక ముద్రపడే అటువంటి వాతావరణాన్ని కల్పిస్తున్నారు. ఎన్నికలు ఆపే ప్రయత్నం చేస్తున్నారు అంటున్నారు. మీ ప్రభుత్వం ఏమి చేస్తున్నది? మీ ప్రభుత్వ బాధ్యత ఏమిటి? మీరు కంట్రోల్ చేయడానికి తీసుకొన్న చర్యలు ఏమిటి? మాకు చేత కాదు, కేవలం ఒక వ్యక్తి జిల్లాను కంట్రోల్ చేస్తున్నాడు అన్నట్టు మాట్లాడుతున్నారు.

మేడమ్ స్పీకర్: ఇష్యూ పైన మాట్లా డండి.

శ్రీ జక్కంపూడి రామమోహనరావు: అధ్యక్షా, ఇస్యూ మీదకే వస్తున్నాను. లా అండ్ ఆర్డర్‌కు సంబంధించి బాధ్యతాయుతమైన మంత్రుల స్థానాలో ఉండి ఈ రకమైన అసమర్ధ ప్రకటనలు ఇవ్వడం తప్పు దోవ పట్టించడం కాదా?
**ఉ.9.50**

**మేడమ్ స్పీకర్:** నేను ఆల్‌రెడీ రూలింగ్ ఇవ్వడం జరిగింది. మీరు ఇస్యూపైన మాట్లాడండి. ఎలక్షన్స్‌కు సంబంధించి నేను ఆల్‌రెడీ రూలింగ్ ఇచ్చాను.ఒకవేళ దాని పైన మీర ు కాని, లేక ఎవరైనా సరే మాట్లాడితే ఇట్ విల్ నాట్ గో టు రికార్డ్స్. మీరు 304 దేనిమీద ఇచ్చారో దానిపైనే మాట్లాడండి.ప్లీజ్ కో ఆపరేట్

**శ్రీ జక్కంపూడి రామ మోహన రావు:** కాంగ్రెస్ పార్టీ వారుఏ కార్యక్రమంలోనూ పాల్గొనకూడదని, వారి మీద అనేక రకాలైన చట్టాలను ప్రయోగిస్తూ ఎన్నికలను ఏదోవిధంగారద్దు చేయడానికి చేస్తున్న ప్రయత్నాల గురించి మాత్రమే నేను సభ దృష్టికి తీసుకువస్తున్నాను మేడమ్. ఆ నియోజకవర్గాల్లో జరుగుతున్న ఇన్‌సిడెంట్స్ గురించి కోట్ చేయడం లేదు. ఆ గొడవ ఐపోయింది మేడమ్. మేము రిక్వెస్ట్ చేసేది ఏమంటే ............

**మేడమ్ స్పీకర్:** ఇట్ విల్ నాట్ గో టు రికార్డ్స్. ఎలెక్షన్స్‌కు సంబంధించి నేను రూలింగ్ ఇచ్చాను. ఇక ఎలెక్షన్ కమీషన్ వాళ్లే డైరెక్షన్ ఇవ్వాలి.

**శ్రీ జక్కంపూడి రామమోహన్ రావు:** ఎలక్షన్‌కు సంబంధిన విషయం కాదు మేడమ్. ముఖ్యమంత్రి గారు ఒక ప్రకటన చేస్తూ ఈరోజు ...........

**మేడమ్ స్పీకర్** :(కాంగ్రెస్ శాసన సభాపక్ష ఉపనాయకుణ్ణి ఉద్దేశించి) మీ మెంబర్‌కు చెప్పండి దయచేసి.మీరు మాట్లాడండి రామ్మోహన్ గారూ.

శ్రీ జక్కంపూడి రామమోహన్ రావు: ఇంకేమి మాట్లాడగలను మేడమ్ మీరు మాట్లాడవద్దన్నాక.

మేడమ్ స్పీకర్: నేను ఎలక్షన్స్‌కు సంబంధిచిన విషయం మాట్లాడవద్దన్నాను కాని ఇస్యూపైన మాట్లాడవద్దనలేదు కదా.

**శ్రీ జక్కంపూడి రామమోహన్ రావు:** ఎలక్షన్స్ అంటే నేను ఓట్లు వేయమని చెప్పడం లేదు. రామకృష్ణుడు గారు మా జిల్లా వారు. వారు భారత దేశంలోనే మొదటిసారిగా ఎథిక్స్‌ను మన రాష్ట్రంలో అమలు జరిపిన వారు. ఆయన కార్యకర్తలతో కాన్వాయ్‌గా వెడితే పెళ్లి పెళ్లివారి బృందం అందులో పొరపాటున కలిసిందని వారి తరఫున పార్టీ విప్ గారు ప్రకటించారు. అసలు సత్యదూరమైన విశయాలు చెప్పినా అతికినట్లుండాలి. మాకు ఇలాంటివి కూడా మాట్లాడే అవకాశం లేకుంటే ఎలా మేడమ్? ఎప్పుడూ సత్యదూరమైన విశయాలు చెప్పని రామకృష్ణుడు గారు ఇలా పెళ్లి కాన్వాయ్ అన్నారేమిటని అడగడం జరిగింది.

(అంతరాయం)

మేము తప్పులు మాట్లాడడం లేదు మేడమ్.

**మేడమ్ స్పీకర్**ఃఎట్లాగండీ ఇలా మాట్లాడితే మీరు?

**శ్రీ జక్కంపూడి రామమోహన రావు**ః అక్కడున్న వాతావరణం గురించి మాట్లాడతాను మేడమ్.

**శ్రీ వై.రామకృష్ణుడుః** అధ్యక్షా నిన్న మీరు రూలింగ్ ఇచ్చారు.ఏమి చెప్పుకున్నా నాకు అభ్యంతరం లేదు. కాని ఒకటి మీరు అంగీకరించాలి అధ్యక్షా, స్పీకర్ గారు రూలింగ్ ఇచ్చాక శ్రీనివాస్ గారు కమిట్‌మెంట్ ఇచ్చిన తరువాత దానికి వ్యతిరేకంగా మాట్లాడితే అది కంటెంప్ట్ ఆఫ్ ది హౌస్ క్రిందికి వస్తుంది అనేది గుర్తుంచుకోవలసిన అవసరముంది.

శ్రీ డి.శ్రీనివాస్ఃఅధ్యక్షా మీరు రూలింగ్ ఇచ్చారు. దానిలో ఏమాత్రం అనుమానం లేదు. ఒక ఇస్యూపైన డిస్కస్ చేసేటప్పుడు ఆ వాతావరణం, దాని బ్యాక్‌గ్రౌండ్ ఏమిటనేది చెప్పడంలో దానిని తప్పుగా భావించవలసిన అవసరం లేదు.

**(అధికార పక్ష సభ్యుల నుండిఅంతరాయం )**

దయాకర్ రెడ్డి గారూ, మీరు విప్.మీరు హౌస్‌ను కోఆర్డినేట్ చేయాలి. మీరే అరిస్తే ఎలా?అధ్యక్షా, సాధ్యమైనంతవరకు మీకు ఇబ్బంది రాకుండా వుండేవిధంగా మాట్లాడే ప్రయత్నం చేస్తాము. అయితే ఈ సంఘటనలకు సంబంధించిన వాతావరణం, ఆ బ్యాక్‌గ్రౌండ్ చెప్పవద్దా అధ్యక్షా? ఇస్యూ మాట్లాడేటప్పుడు కొన్ని వ్యవహారాలు, బ్యాక్‌గ్రౌండ్ కూడా చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉంది అధ్యక్షా...........

మేడమ్ స్పీకర్ః ఇది రికార్డుల్లోకి పోదు.

శ్రీ డి.శ్రీనివాస్ః ఒక సిట్యుయేషన్ డెవలప్ కావడానికి కారణాలేమిటనే విషయం చెప్పడంలో అభ్యంతరం లేదు అధ్యక్షా అది కూడా అభ్యంతరం అంటే మేమే వద్దంటాము. అటువంటిదేమీ లేదు. ఆయన ఇంకా మాట్లాడనే లేదు అప్పుడే తప్పు పడితే ఎలా?

మేడమ్ స్పీకర్ః శ్రీనివాస్ గారూ కూర్చొండి. మీరు సీనియర్ మెంబర్. నేను నిన్ననే రూలింగ్ ఇచ్చాను. మళ్లీ మీ సభ్యులు మాట్లాడుతూ డైరెక్షన్ ఇవ్వమని చెప్పడం ఎంతవరకు సమంజసం? మీరే చెప్పండి. సబ్జెక్ట్‌పైన మాట్లాడితే నేను అనుమతిస్తాను.

శ్రీ జక్కంపూడి రామమోహన రావుః అధ్యక్షా, దయ్యాలు వేదాలు వల్లించినట్లు మమ్మల్ని అస్తమానం క్రిమినల్స్ అంటూ వాళ్లమీద వున్న వందలాది క్రిమినల్ కేసులను ఎత్తివేసుకున్నారు. మా కేసులు అలాగే పెండింగ్‌లో వుంచేశారు. మమ్మల్ని ఆటోమేటిగ్గా క్రిమినల్స్ అనే ముద్ర వేయడానికి.వందల కేసులను తీసేస్తే ఆటోమేటిగ్గా ఏమవుతుంది?

**(అధికార పక్ష సభ్యుల నుండిఅంతరాయం )**

వాళ్లు రాజశేఖర రెడ్డి గార్ని క్రిమినల్ అంటున్నారు . రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రి గారు ఒకేసారి రాజకీయాల్లోకి వచ్చారు.ఒకేసారి శాసనసభ్యులయ్యారు. వారి రాజకీయ జీవితం ఒకేసారి ప్రారంభమయ్యింది. ఆయన ఎదిగి ఎదిగి ముఖ్యమంత్రిగా ఈ స్థానములో కూర్చొన్నారు. దురదృష్టవశాత్తూ రాజశేఖర రెడ్డిగారు కష్టంలోవున్న పార్టీకి అండగా ఉండడం కోసం కాంగ్రెస్‌లో ఉండిపోయారు. అవసరమైతే మామ గారి మీద పోటీ చేస్తానన్న ఈయన ఈరోజు ముఖ్యమంత్రి అయ్యారు.

ఈయనకు కొన్ని ట్రిక్స్ తెలుసు కాబట్టి నెమ్మది నెమ్మదిగా ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన అమాయకుడు కాబట్టి ఈరోజు అపోజిషన్‌లో ఉన్నారు.

(అంతరాయం )

మేడమ్ స్పీకర్ః ఇది వాళ్లు చూసుకుంటారు. మీరు ఇష్యూ పైన మాట్లాడండి.

శ్రీ జక్కంపూడి రామమోహన్ రావుః ముఖ్యమంత్రి గారిఅదృష్టాన్ని ఎవరూ తీసిపారేయలేము. కాని ఆ స్థానంలో ఉన్నాక ఎథిక్స్ అవీ పాటించకుండా ఆయన అలా అనవచ్చా? ఎంత ఎక్కువమెజారిటీతో గెలిపిస్తే అన్ని ఎక్కువ నిధులిస్తామని అనడం ఏమిటి? ఒకవేళ పొరపాటున ఓడిపోతే ఆ నియోజకవర్గాన్ని అసలు పట్టించుకోరా మేడమ్?రాష్ట్రముఖ్యమంత్రి గారే అలా మాట్లాడితే దానిని కూడా చెప్పకూడదా?

(అంతరాయం )

శ్రీ **ఎస్. చంద్రబాబునాయుడుః**అధ్యక్షా, ఇక్కడ అపోజిషన్ పార్టీస్ అన్నీ వున్నాయి. నాకుఅబ్జెక్షన్ లేదు డిస్కస్ చేయడానికి. నిన్న ఢిల్లీలో ఎర్రన్నాయుడు గారు తెలుగుదేశం పార్టీ తరఫున కాంగ్రెస్ పార్టీ ఏవిధంగా హెరాస్ చేస్తున్నారో ఆ విషయాలు చెప్పారు.ఇక్కడ కూడా ఎన్నికల కమీషన్‌కు చెప్పాము.మీరూ ఆవిధంగానే ఎన్నికల కమీషన్‌కు చెప్పారు.నిన్న కూడా ఈ విషయం రెయిజ్ చేసినప్పుడు మీరు రూలింగ్ ఇచ్చారు. మళ్లీ మళ్లీ ఈ ఇష్యూనే డిస్కస్ చేయాలంటే నాకు అబ్జెక్షన్ లేదు. మీరు మాట్లాడండి. మా వాళ్లు మాట్లాడతారు.మేం సమాధానం చెబుతాము.

**మేడమ్ స్పీకర్ః** నేను అలౌ చేయను.

**శ్రీ ఎస్. చంద్రబాబునాయుడుః** అధ్యక్షా మాకు అలౌచేయనంటున్నారు. వారు మాట్లాడుతున్నప్పుడు లైవ్ వెళ్లిపోయింది. మీరు మమ్మల్ని అలౌ చేయకపోతే ఎలా?అలౌ చేయనన్నది రికార్డుల్లో ఉంది కాని ఇన్‌ఫర్మేషన్ మాత్రం వెళ్లిపోయింది.మీరు అలౌ చేయనని చెప్పింది మాత్రం రికార్డ్స్‌లో ఉంటుంది. మిగతావన్నీ వెళ్లిపోయాయి.వారు డిస్కస్ చేద్దామంటే నాకు అబ్జెక్షన్ లేదు. మేము సమాధానం చెబుతాము. ఫైనల్‌గా ఎలక్షన్ కమీషన్ ఏమి నిర్ణయం తీసుకుంటే దానిప్రకారం చేద్దాము.

శ్రీ జక్కంపూడి రామ మోహన రావుః అధ్యక్షా ముఖ్యమంత్రి గారికి అవకాశం ఇవ్వండి మాకూ ఇవ్వండి. వారు సభానాయకులు కాబట్టి వారు చెప్పినట్లు డిస్కస్ చేద్దాము.
ఉ 10.00

**శ్రీ ఎస్. చంద్రబాబునాయుడుః** అలాగే అధ్యక్షా, మేము కూడా డిస్కస్ చేయడానికి సిద్ధంగా వున్నాము.
ఈరోజు మేమందరమూ ఇక్కడ వుంటే ప్రతిపక్షనాయకుడు ఎన్నికలు జరుగుతున్న నియోజకవర్గాల్లో వున్నారు. ఒక రోజు కాదు, రెండు రోజులు కాదు, వారం రోజుల నుంచి అక్కడే వున్నారు. ఈ అసెంబ్లీని వదలిపెట్టి ప్రతిపక్షనాయకుడు తన పూర్తి కాలాన్ని అక్కడ వినియోగిస్తున్నారంటే దీన్ని బట్టి పరిస్థితిని మనం అర్థం చేసుకోవచ్చు . దానిని నేను తప్పు పట్టడం లేదు.

(కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

నన్ను పూర్తిగా చెప్పనీయండి. ఈవిషయాన్ని మనం డిస్కస్ చేయాలి. నిన్న ఇక్కడ జరిగిందేమంటే, మేమైతే తెల్లవారితేనే ఇక్కడికి వచ్చినపుడు ఇదే విషయం గురించి చెప్పాము.

(కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

ఎన్నికలు కండక్ట్ చేసే అధికారం ఎన్నికల కమిషన్‌కు ఉంది. ఎలక్షన్ కమిషన్ అన్నది ఒక స్టాట్యుటరీ బాడీ, ఒక ఆటానమస్ బాడీ. ఈరోజు ఆ రెండు నియోజకవర్గాల్లో జిల్లా అడ్మినిస్ట్రేషన్ మొత్తం ఎన్నికల కమిషన్ అధీనంలో వుందే తప్ప మా ప్రభుత్వ అధీనంలో కాదు. అందుకని మేము కూడా ఎన్నికల కమిషన్‌కు చెందిన సిఇఒ దగ్గర చెప్పాం, ఢిల్లీలో కూడా చెప్పాం, అదేవిధంగా మీరు కూడా చెప్పారు. వారు కొన్ని నిర్ణయాలు తీసుకొని ఏమి యాక్షన్ తీసుకోవాలో ఆలోచిస్తున్నారు. ఎన్నికల ఇష్యూపై నిన్న కూడా ఒక గంటపాటు చర్చించి మీరు కాలయాపన చేశారు. స్పీకర్‌గారు ఈవిషయానికి సంబంధించి ఒక రూలింగ్‌ను ఇచ్చి హౌస్‌ను అడ్జోర్న్ చేశారు. మేమై విల్లింగ్‌తో మాట్లాడలేదు, మీరే కావాలని మాట్లాడుతున్నారు. నిన్న ఎంతచెప్పినా వినకుండా కావాలనే మాట్లాడారు. ఈరోజు కూడా ఏవిధంగానైనా సరే మాట్లాడాలని, ఎల్లుండి వరకు మాట్లాడాలని మీరు నిర్ణయించుకున్నారు, ఆవిషయం నాకు బాగా తెలుసు . మంగళవారం వరకు మాట్లాడతారు, ఆ తర్వాత అవకాశం వుండదు కాబట్టి ఏమీ మాట్లాడరు, గమ్మున కూర్చుంటారు. ఆవిషయం నాకు బాగా తెలుసు. ఈరోజు, రేపు అసెంబ్లీని ఉపయోగించుకుని ప్రజలను తప్పుదోవ పట్టించాలని మీరు ప్రయత్నం చేస్తున్నారు. ఇది కరెక్ట్ కాదు. మీరు అదే విషయం గురించి మాట్లాడాలనుకుంటే ఆ స్వేచ్ఛ మాకు కూడా వుంది. మేము కూడా చెబుతాం . అన్ని విషయాలను ప్రజలే నిర్ణయించుకుంటారు. ఎవరికీ బాధ లేదు. అధ్యక్షా, మీరు ఈ విషయంలో క్లియర్‌గా వుండాలి. వారు చెప్పిన మాటలు బయటకు వెళుతున్నాయి. వారు మాట్లాడిన తర్వాత వాటిని రికార్డుల నుంచి ఎక్స్‌పంజ్ చేశామని, రికార్డుల్లోకి వెళ్లకుండా చేశామని అంటున్నారు. ఇది కరెక్ట్ కాదు. లైవ్ వుంది కాబట్టి అన్ని మాటలు ప్రజలకు చేరుతున్నాయి . వారిని అనుమతించి మాట్లాడతామంటే మాట్లాడనీయండి, మేము కూడా మా విషయం గురించి చెబుతాము . ప్రజలున్నారు, ఎలక్షన్ కమిషన్ వుంది, అంతా వాళ్లే చూసుకుంటారు.

శ్రీ డి.శ్రీనివాస్‌: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, జిల్లా అడ్మినిస్ట్రేషన్ అంతా ఎలక్షన్ కమిషన్ పర్వ్యూలో వుందని చెప్పారు. ఎలక్షన్ కమిషన్ అంటే మాకు కూడా గౌరవం వుంది. జిల్లా అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించి ఎలక్షన్ కమిషన్ పరిధి ఎంత కాలం వుంటుంది? మంగళవారం వరకు, లేదంటే కౌంటింగ్ వరకు వుంటుంది. నిజానికి అధికారులంతా ఎవరి ఆధీనంలో వుంటారు? వారిని ఎవరు ఇన్‌ఫ్లుయన్స్ చేయగలరు? ప్రభుత్వమే చేయగలదు. సాంప్రదాయం ప్రకారం ఎలక్షన్ వ్యవహారాన్ని జాగ్రత్తగా చూసి, ఒక పద్ధతి ప్రకారం వ్యవహారాన్ని చూడడానికి ఎలక్షన్ కమిషన్‌కు ఆటానమిటీని ఇచ్చారే తప్ప వేరే కాదు. ఏదో రాష్ట్రం నుంచి ఆఫీసర్స్‌ను తీసుకొచ్చి, ఎలక్షన్ కమిషన్ ఇండిపెండెంట్ అని ఆటోనమిటీని ఇచ్చారు. తప్పకుండా దీన్ని మేము గౌరవిస్తాం . ఈరోజు మేము ఎలక్షన్ కమిషన్‌ను గౌరవించం అనే మాట కాదు సుమా. అయితే ఈరోజు అడ్మినిస్ట్రేషన్ అంతా ఎవరి కంట్రోలులో వుంది? అడ్మినిస్ట్రేషన్ అంతా మీ క్రింద పని చేస్తున్నది. నాలుగు రోజుల పాటు ఆటానమిటీని ఇచ్చిన తర్వాత ఏమి జరుగుతోందో ముఖ్యమంత్రిగారికి కనబడడం లేదా? ప్రతిపక్షనాయకుడు పది రోజుల నుంచి ఎన్నికల జరుగుతున్న నియోజకవర్గాల్లో వున్నారని అన్నారు. అందులో ఏమాత్రం సందేహం లేదు. ఆయన అసెంబ్లీకి వచ్చి ఆ తర్వాత అక్కడికి వెళ్లారు. ప్రతిపక్షనాయకుడు అక్కడ వున్నప్పటికీ ఆయనకు అసెంబ్లీలో అసిస్ట్ చేయడానికి మేమంతా ఇక్కడ వున్నాం . అధ్యక్షా, ఈరోజు ఎంతమంది మంత్రులు ఎన్నికలు జరుగుతున్న నియోజకవర్గాల్లో వున్నారు? ఇంతవరకు అసెంబ్లీలో కాలుపెట్టని మంత్రులు ఎంతమంది వున్నారు? కరెంటు ఛార్జీలు పెంచమని అన్నారు. ఈనాటి ఈనాడు దినపత్రికను చదివితే ముఖ్యమంత్రిగారు ఏమి చెప్పారో అర్థం అవుతుంది. బై ఎలక్షన్లు జరుగుతున్న నియోజకవర్గాలకు వెళ్లి ముఖ్యమంత్రిగారు ఈవిధంగా మాట్లాడవచ్చా? గిద్దలూరు నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజవర్గంగా చేస్తామన్నారు. ఈయన ముఖ్యమంత్రిగా అయినప్పటినుంచీ ఎన్ని నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు జరిగాయో, అన్ని నియోజకవర్గాలను

ఆదర్శవంతమైన నియోజవర్గాలుగా చేశారా? ముఖ్యమంత్రిగా వుండి ఎన్నికల సమయంలో ఈవిధమైన కమిట్‌మెంట్స్ ఇవ్వవచ్చా? ముఖ్యమంత్రిగారు ఈరోజు మధ్యాహ్నం బద్వేలుకు వెళుతున్నారు, నిన్న గిద్దలూరుకు వెళ్లి వచ్చారు. ఎవరి పార్టీలు వారికున్నాయి, ఎవరి హద్దులు వారికున్నాయి, ఎవరి బాధ్యతలు వారికి వున్నాయి. ఎవరి పార్టీని వారు గెలిపించుకోవాలని నాయకులు ప్రయత్నం చేస్తారు. అందులో తప్పు లేదు. అయితే మితిమీరిన వ్యవహారం వల్లే సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. ఆ విషయం గురించి చర్చించాలి.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడుః అధ్యక్షా, శ్రీనివాసుగారు మాట్లాడుతూ ఒక మాట అన్నారు. రెగ్యులేటరీ కమిషన్‌కు మేము రెకమెండ్ చేసిన మాట వాస్తవమే . అడిషనల్ రెవెన్యూ కోసం రెగ్యులేటరీ కమిషన్‌కు ట్రాన్స్‌కో రెకమెండ్ చేస్తుందని చెప్పామే తప్ప ఆ విషయంలో మాకు అధికారం వుందని చెప్పలేదు. అదేమాటను నేను పేపర్ల వారికి చెప్పాను, అయితే వారు నేను చెప్పిన దాన్ని షార్ట్‌గా వ్రాసుకున్నారు. కావాలంటే నా ఫుల్ స్పీచ్‌ను తెప్పించుకుని చూడండి. రెగ్యులేటరీ కమిషన్‌కు రెకమండ్ చేసిన దాంట్లో పెద్దవాళ్లకు తప్ప మిగతా వారికి ఛార్జీలను పెంచవద్దని చెప్పడం జరిగింది. అందులో ఎటువంటి తప్పు లేదు. మేము ఎక్కడా కూడా వాయిలేట్ చేసే సమస్యే లేదు. శ్రీనివాస్‌గారూ, మీరు ఈనాడు ఓడిపోతున్నారు కాబట్టి ఆవిధంగా మాట్లాడుతున్నారు. మేము ఎప్పుడూ కూడా వాయిలేట్ చేయలేదు, చేయం, చేసే సమస్యే లేదు. మీరు ఓడిపోతున్నారు కాబట్టి ఏవిధంగా నైనా గవర్నమెంటును బదనాం చేయాలని ప్రయత్నం చేస్తున్నారు. ఆ రెండు నియోజకవర్గాల్లో మేము ఎలక్షన్ కోడ్‌ను ఉల్లంఘించి ఏపనీ చేయలేదు, చేయం, చేయవలసిన పని లేదు. ఇంకా మూడున్నర సంవత్సరాల సమయం ఉంది కాబట్టి ఎపుడైనా చేసుకోవచ్చు.

(కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

మేడమ్ స్పీకర్ః నేను ఎవరినీ అనుమతించను . 304 నిబంధనకు పరిమితమై మాట్లాడితేనే నేను అనుమతిస్తాను. దయచేసి ఎలక్షన్స్ గురించి ఎవ్వరూ కూడా ఏమీ మాట్లాడవద్దు.

శ్రీ డి.శ్రీనివాస్ః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు తాను చేసిన ఎనౌన్స్‌మెంటును సమర్థించికోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇది సమంజసం కాదు. రెగ్యులేటరీ కమిషన్‌ను ఆథరైజ్ చేశామని ముఖ్యమంత్రిగారే స్వయానా చెబుతున్నారు. ఇక్కడ అసెంబ్లీ నడుస్తోంది. ఇక్కడ ఏమీ చెప్పకుండా ఛార్జీల విషయం అంతా కూడా రెగ్యులేటరీ కమిషన్ ఆధీనంలో వుంది, దీనిపై నిర్ణయం తీసుకోవలసింది రెగ్యులేటరీ కమిషనే, గవర్నమెంట్ కేవలం రెకమండేషన్ మాత్రమే చేస్తుందని ఆ రెండు నియోజవర్గాల ప్రజలకు చెబితే, దాన్ని అర్థం చేసుకునే ప్రజలు ఎంతమంది వున్నారు? వాళ్లకు అర్థం అయిన విషయం ఏమంటే, ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచదనే విషయం తప్ప వేరే విషయం అర్థం కాదు.

మేడమ్ స్పీకర్ః 304కు సంబంధించి సభ్యులు ఏదైనా మాట్లాడితే మాట్లాడండి . ఎలక్షన్స్ విషయం గురించి మాట్లాడవద్దు.

శ్రీ డి.నాగేందర్ః మేడమ్, మీరు నిన్న హౌస్‌లో ఈ విషయంపై ఏమి డిసైడ్ చేశారో చెప్పండి. అధికార పార్టీవారు కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలపై అట్రోసిటీస్ చేస్తున్నారు, దానిపై డిస్కస్ చేయాలి.
ఉ. 10.10

(అంతరాయం)

మేడమ్ స్పీకర్ః మీరు కూర్చోండి. 304కు సంబంధించి మాట్లాడండి.

శ్రీ డి.నాగేందర్ః అట్రాసిటీస్ ఆన్ కాంగ్రెస్ వర్కర్స్ అనే దాని మీద మాట్లాడుతున్నాము. ముఖ్యమంత్రిగారు 400 ట్రాన్స్‌ఫార్మర్స్ ఇచ్చారు. ఎందుకిచ్చారో చెప్పండి? అది ఎలక్షన్ పర్వ్యూలోకి రాదా?

మేడమ్ స్పీకర్ః అయామ్ నాట్ అలౌవింగ్ ఎనీబడీ. అది ఎట్రాసిటీ క్రిందకు వస్తుందా? నా పర్మిషన్ లేకుండా ఎవరు మాట్లాడినా రికార్డ్సులోకి వెళ్లదు. అది రికార్డులలోకి వెళ్లదు.

(అంతరాయం)

రామ్‌మోహన్‌రావుగారు , మీరు 304 దేని మీద ఇచ్చారో, దాని మీద కన్ఫైన్ై మాట్లాడండి. ఒకవేళ మీరు మాట్లాడకపోతే, నేను వేరే సబ్జక్ట్ వెళతాను.

శ్రీ జక్కంపూడి రామమోహన్ రావుః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారికి అన్ని విషయాలు మాట్లాడడానికి అవకాశం ఇచ్చారు. మేము కూడా మాట్లాడాలి.

మేడమ్ స్పీకర్ః మీకు కూడా అవకాశం ఇచ్చాను కదండి. అందుకనే సబ్జక్టుపైన కన్‌ఫైన్ అవ్వండి. డీవియేట్ అయితే ఎలా?

శ్రీ జక్కంపూడి రామమోహన్‌రావుః అట్రాసిటీస్ విషయంలో కడప జిల్లాలోని ముండుపల్లి మండలం, గొల్లపల్లి శివారు గంగన్నవారిపాలెం గ్రామంలో ఒక కంప్లైంట్ ఇవ్వబడింది. ఆ కంప్లైంట్ ఇచ్చినవారు కాంగ్రెసువారు.

మేడమ్ స్పీకర్ః విచ్ కాన్‌స్టిట్యుయెన్సీ?

శ్రీ జక్కంపూడి రామమోహన్‌రావుః ముండుపల్లి మండలం, గొల్లపల్లి శివారు గంగన్నవారి పాలెం గ్రామం, రాయచోటి కాన్‌స్టిట్యుయెన్సీ.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడుః మీ పార్టీ వారు చాలా బాధ పెట్టారు. ఎన్ని బాధలు వచ్చాయయ్యా నీకు? రాయచోటి ఎక్కడ ఉందో తెలియదు. పేపరు చదువుకోవాలి. ఎన్ని బాధలు వచ్చాయి?

శ్రీ జక్కంపూడి రామమోహన్‌రావుః మాకు కంప్యూటర్ లేదు గురువుగారు. మీరు ఇచ్చిన సమాచారమే చదువుతున్నాను. మీరు ఇంకా డీటెయిల్డ్‌గా ఇచ్చారు. అది అర్థం కావడానికి చదువుతున్నాను. ముఖ్యమంత్రిగారికి తెలిసినంత ఇన్ఫర్మేషన్ తెలియాలంటే నాకు కూడా చాలా టెక్నిక్స్ తెలియాలి. నాకు చాలా చిత్ర విచిత్రాలు తెలియాలి. కాని ఆ పరిసర ప్రాంతాలన్నీ ఇదే విధంగా కొనసాగుతున్నాయి. ముఖ్యమంత్రిగారు హెలికాప్టర్‌లో వస్తారు, వెళతారు. అక్కడ ఒక గంట ఉండి, ఇటువంటి విషయాల మీద బ్రహ్మాండమైన ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తారు. కాంగ్రెసు వారి కంప్లైంట్ మీద ముద్దాయిలను అరెస్టు చేయలేదు. వారు పరారీలో ఉన్నారని, ఒక్క ముక్కలో చెబుతున్నారు. వారు పూర్తిగా పోలీస్ స్టేషన్‌లోనే కాలక్షేపం చేస్తున్నారు. పోలీస్ స్టేషన్‌కు వస్తున్నారు, వెళుతున్నారు. కాని వారి మీద యాక్షన్ తీసుకోవడం లేదు. ఇప్పుడు కూడా టెలిఫోన్ మెసేజ్ వచ్చింది, వారి మీద ఏరకమైన యాక్షన్ తీసుకోవడం లేదని. దయచేసి దానిని హోమ్‌మంత్రిగారు సీరియస్‌గా తీసుకుంటే

బాగుంటుందని చెబుతున్నాను. ఉదాహరణకు ఒకటి, రెండు చెప్తాము. మొన్న ఈస్ట్‌గోదావరి వచ్చినప్పుడు, ముఖ్యమంత్రిగారు ఇచ్చిన ఇన్‌స్ట్రక్షన్స్ వల్ల, నన్ను ఇరుముడితో సహా నాలుగు రోజులు జైలులో పడేయించారు. ఆయన ఒక రోజు ముందు వచ్చారు. మరునాడు జైలువరకు ఈడ్చుకు వెళ్లి నాలుగు రోజులు జైలులో ఉంచారు. అందులో ముఖ్యమంత్రిగారు స్పెషలిస్టు అని చెబుతున్నాను.............

మేడమ్ స్పీకర్: ఇట్ విల్ నాట్ గో టు రికార్డ్.

శ్రీ జక్కంపూడి రామమోహన్‌రావు: తెలుగుదేశం పార్టీ వారు ఏమి చేసినా వారిని అరెస్టు చేయరు. బై ఎలక్షన్లపై ఆయన చాలా ప్రకటనలు ఇచ్చారు. అసెంబ్లీలో కూడా గగ్గోలు పెట్టారు. అప్పటి స్పీకర్ అలా చేశారేమో, ఇప్పుడు స్పీకర్ అలా చేయడం లేదు.

శ్రీ వై.రామకృష్ణుడు: ఐ హేవ్ వన్ మోర్ పాయింట్ ఆఫ్ ఆర్డర్. కడప, ప్రకాశం జిల్లాలకు సంబంధించిన దాని మీద నోటీసు ఇచ్చారు. కాని ఈస్ట్ గోదావరి గురించి ఎలా మాట్లాడుతారు?

శ్రీ జక్కంపూడి రామమోహన్ రావు: ఏ జిల్లాది మాట్లాడకూడదు. ఏ సబ్జక్టు మాట్లాడకూడదు. ఏమిటండీ ఇది చిత్రంగా ఉంది. ప్రభుత్వ విధానాలు ఇలా ఉన్నాయని చెప్పకూడదు. ఏమి మనస్తత్వమో, ఏమో.

మేడమ్ స్పీకర్: సబ్జక్టు పైన మాట్లాడమంటే, మనస్తత్వాల గురించి మాట్లాడితే ఎలా?

శ్రీ జక్కంపూడి రామమోహన్ రావు: రిలేటెడ్ ఇష్యూస్. ప్రభుత్వ విధానాలు ఇలా ఉన్నాయని చెప్పకుంటే ఎలా? .................

మేడమ్ స్పీకర్: ఇట్ ఈజ్ నాట్ గోయింగ్ టు రికార్డ్. K.Venkat Rao Garu who is going to speak from your party?

శ్రీ జక్కంపూడి రామమోహన్ రావు: బై ఎలక్షన్సు రావాలి. వేరే మార్గం లేదా?

శ్రీ కె.ఆర్.సురేష్‌రెడ్డి: లెట్ హిమ్ కంప్లీట్.

మేడమ్ స్పీకర్: ఎక్కడ కంప్లీట్ చేస్తున్నారు? ఏమి చేయమంటారు? నేను క్లియర్‌గా చెప్పాను, 304 సబ్జక్టు పైన మాట్లాడమని. ఆయన మాట్లాడడం లేదు. కడప జిల్లా అని అన్నారు. ఇటీజ్ నాట్ కరెక్ట్. ఎలా సురేష్‌రెడ్డిగారు? మీరు కూడా ఇలా చేస్తే ఎలా?

SRI K.R.SURESH REDDY: When the Leader of the House himself is provoking what to do Madam? Our Member is just citing the instances.

శ్రీ జక్కంపూడి రామమోహన్ రావుః బాధ్యతారహితంగా పనిచేస్తుందని చెప్పడం కూడా తప్పంటే ఎలా? మైకు రావడం లేదు.

మేడమ్ స్పీకర్ః మైకు రావాలంటే సబ్జక్టు పైన మాట్లాడండి, మైకు వస్తుంది. అదర్‌వైజ్ మైకు రాదు.

శ్రీ జక్కంపూడి రామమోహన్‌రావుః మేడమ్ ప్రభుత్వం తరపున ప్రతి పోలింగ్ బూత్‌లో వీడియో కెమేరాలు ....

మేడమ్ స్పీకర్ః నౌ బైరెడ్డి రాజశేఖర్ రెడ్డిగారు ...... బై రెడ్డి రాజశేఖర్ రెడ్డిగారు

శ్రీ జక్కంపూడి రామమోహన్ రావుః అక్కడ తప్పు జరుగకుండా ఉండడం కోసం .........
నిజాయితీ నిరూపించుకోవడం కోసం రాష్ట్ర ప్రభుత్వాన్ని రిక్వెస్టు చేస్తున్నాను.

మేడమ్ స్పీకర్ః ఎలక్షన్ కమీషన్‌కు వ్రాయండి.

శ్రీ జక్కంపూడి రామమోహన్‌రావుః ఈ ఒక్క దానికి సమాధానం చెప్పమనండి.

మేడమ్ స్పీకర్ః ఐ కాల్డ్ బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి

(అంతరాయం)

శ్రీ బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి(నందికొట్కూర్)ః ఈరోజు ముఖ్యంగా రాయలసీమ ప్రాంతానికి సంబంధించినటువంటి లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ మీద ప్రకాశం జిల్లాలో ఉన్నటువంటి కొన్ని ప్రాంతాలలో ఉన్న పరిస్థితుల మీద 304 అలౌ చేశారు. కొన్ని ప్రాంతాలలో ........

మేడమ్ స్పీకర్ః హి ఈజ్ నాట్ మిస్ యూజింగ్.

శ్రీ బైరెడ్డి రాజశేఖర్ రెడ్డిః ఇది కేవలం బద్వేలు, గిద్దలూరు.....రాయచోటి ఇన్సిడెంట్ గురించి చెప్పారు.

శ్రీ డి.నాగేందర్ః దళితులందరిని ఓటింగ్‌లో అలౌ చేయడం లేదు. పదివేల మంది దళితులను .......

(అంతరాయం)

మేడమ్ స్పీకర్ః సబ్జక్టు మీద కన్‌ఫైన్ అవ్వండి.

శ్రీ బైరెడ్డి రాజశేఖర్ రెడ్డిః ఆ రెండు నియోజక వర్గాల బై ఎలక్షన్ విషయం మాట్లాడను కాని, వీళ్లు ఇచ్చిన 304 ఇచ్చిన దాని మీద మాట్లాడుతాను. అది కేవలం రెండు నియోజక వర్గాలలో అసెంబ్లీని ఒక ........

(అంతరాయం)

కొన్ని విషయాలు కొంత వరకు తీసుకువచ్చి మాట్లాడాలి. నేను కూడా రాయలసీమకు చెందిన వాడిని. నాకు కూడా కొన్ని విషయాలు తెలుసు. నాకు కూడా బ్యాక్‌గ్రౌండ్ గురించి మాట్లాడడానికి అవకాశం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. ఆ రెండు నియోజక వర్గాల గురించి మాట్లాడను. దీనికి ఒక పెద్ద చరిత్ర ఉంది. ఈ చరిత్ర గురించి చెప్పే అవకాశం ఇవ్వమని మనవి చేస్తున్నాను . రాయలసీమ ప్రాంతంలో నాలుగు జిల్లాలు ఉన్నాయి. ఇప్పుడు ప్రకాశం జిల్లాలో బెస్తవారి పేట ప్రాంతం గురించి డిబేటు చేస్తున్నాము.

ఉ. 10 20

ముఖ్యంగా, మేము తెలియచేసేది ఏమిటంటె, రాయలసీమలో ఏ కేసు రిజిస్టరు అయినా, ఏ గ్రామాల్లో ఇన్‌సిడెంటు జరిగినా కూడా వాస్తవంగా ఏదో రెండు పార్టీల మధ్య కాని, తెలుగుదేశం , కాంగ్రెసు అని కాని వుండదు . కాని అవి వ్యక్తిగతమైన కక్షలు మాత్రమే . వ్యక్తిగతమైన , గ్రూపుల మధ్య జరుగుతున్న వ్యవహారం తప్ప – తెలుగుదేశం పార్టీవారు ఒకరి మీద దౌర్జన్యం చేశారని, లేదా కాంగ్రెసువారు ఒకరి మీద దౌర్జన్యం చేశారని గాని చెప్పడం చాలా తప్పు . ముఖ్యంగా కడపలో గతంలో పార్లమెంటు ఎన్నికలు జరిగినప్పుడు కాంగ్రెసు పార్టీ .......

(అంతరాయం )

గతంలో జరిగిన ఇన్‌సిడెంట్లు గురించి చెప్పకపోతే న్యాయం చేసినవారము కాము . నేను బద్వేల్ గురించి మాట్లాడడం లేదు .

(అంతరాయం )

నేను చెప్పేది పార్టీలకు సంబంధించి కాదు . ఏ ఇన్‌సిడెంటు జరిగినా పార్టీలకు సంబంధించిన వ్యవహారం కాదు . వ్యక్తిగత సమస్యలు అని చెప్పుతున్నాను .

శ్రీ జక్కంపూడి రామమోహనరావు:– ఆయన ఎన్నికల గురించి మాట్లాడుతున్నారు .

MADAM SPEAKER: He is not speaking about the elections.

శ్రీ డి . శ్రీనివాస్ :– నోటీసులో లేని విషయాల గురించి మాట్లాడుతున్నారు . ఎప్పుడో జరిగిన ఎలక్షన్స్ గురించి మాట్లాడుతున్నారు .

శ్రీ బైరెడ్డి రాజశేఖరరెడ్డి :– నేను మాట్లాడడం లేదు . నేను మాట్లాడుతున్నది వ్యక్తిగత సంఘటనల గురించి .

శ్రీ డి . శ్రీనివాస్ : ఎన్నికల గురించి మాట్లాడుతున్నారు .

మేడమ్ స్పీకర్ :- మీరు అట్లా మాట్లాడకుండా స్పీకర్ చెప్పింది విన్నట్లయితే అర్థం అవుతుంది . అదే వచ్చింది ప్రాబ్లమ్ . It will not go into the records.

శ్రీ డి . శ్రీనివాస్ : మాకు కూడా అవకాశం ఇవ్వండి మేడమ్ .

మేడమ్ స్పీకర్ : ఆ ఇష్యూ మాట్లాడవద్దు .

శ్రీ బైరెడ్డి రాజశేఖరరెడ్డి : ప్రజాప్రతినిధిగా ఎన్నికైన తరువాత పదవిలోకి వస్తారని, ఒక ఇన్‌సిడెంటుకు అదే పార్టీ వారు ......

శ్రీ జక్కంపూడి రామమోహనరావు : నీవు ఎలా చెప్పగలుగుతున్నావు? కోర్టు డిసైడ్ చేసిందా? ఏ ఆధారంతో మాట్లాడుతున్నారు? ..... రికార్డుల్లోకి వెళ్లకపోతే ప్రజల్లోకి పోతుంది మేడమ్ .....అదే పార్టీ అని మీకు కల వచ్చిందా? ...మాకు కూడా అవకాశం ఇవ్వండి?

మేడమ్ స్పీకర్ : నేను మైకు ఇస్తే ప్రజల్లోకి వెళ్తుంది .

శ్రీ బైరెడ్డి రాజశేఖరరెడ్డి : ఒకే పార్టీకి చెందినవారే ...... నేను చెప్పేది వినండి ..... మీకు తెలియదు .

శ్రీ జక్కం పూడి రామమోహనరావు : నేను కూడా చెపుతాను .

(అంతరాయం )

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి : మేము కూడా మాట్లాడతాము . మేము కూడా 304 ఇచ్చాము . కడప, ఒంగోలులో రాజకీయ కార్యకర్తల మీద జరుగుతున్న అక్రమాల గురించి స్పెసిఫిక్‌గా ఇచ్చాము .

మేడమ్ స్పీకర్ : స్పెసిఫిక్‌గా ఇవ్వలేదు మీరు .

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి : దానికి, దీనికి డిఫరెన్సు ఏమి వుంది చెప్పండి?

మేడమ్ స్పీకర్ : మీరు ఎడ్మిట్ అయిన 304 చదవండి? స్పెసిఫిక్ కేసెస్ వుండాలి .

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి : నిన్న మనం అనుకున్నటువంటి ఎలక్షన్సుకు సంబంధించి రెండు నియోజకవర్గాలు తప్ప మిగతా నియోజకవర్గాల్లో వుండే ఇష్యూస్ రేజ్ చేయడానికి అని అన్నాము . దానికి తగినట్లుగా ఈ రెండు జిల్లాలలో వుండె రాజకీయ కార్యకర్తల మీద జరిగేది అని అన్నాము . ఏ పార్టీకి సంబంధించి రాలేదు . మీరు ఇస్తారని చెప్పారు .

మేడమ్ స్పీకర్ : మీరు కూర్చోండి – అవకాశం ఇస్తాను.

శ్రీ బైరెడ్డి రాజశేఖరరెడ్డి : మేడమ్ స్పీకర్, ఇప్పుడు కొంతమంది గౌరవసభ్యులు కాంగ్రెసు పార్టీ కార్యకర్తల మీద తెలుగుదేశం పార్టీ వారు చేస్తున్నటువంటి దౌర్జన్యాల గురించి చెప్పడం వల్ల నేను ఇవి పార్టీలకు సంబంధించినవి కావు, నాలుగు జిల్లాలలో, మరియు మిగతా ప్రాంతాలలో ఇవి గతంలో జరిగినటువంటివి చరిత్రలో మనం చూస్తే, ఇవి కేవలం వర్గాలుకు, వ్యక్తులకు సంబంధించినవి అని తెలియచేయడానికి నేను కొన్ని ఇన్సిడెంట్సును చెప్పదలచుకున్నాను. ముఖ్యంగా కడప, కర్నూలు, అనంతపూర్, కొన్ని ప్రాంతాలు, ఈ మధ్యకాలంలో ప్రకాశం జిల్లాలో కొన్ని ప్రాంతాలలో కూడా ఈరకమైన లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్‌కు దారి తేసే విధంగా కొంత మంది వ్యక్తులు ప్రవర్తిస్తున్నారు. దీనిని కేవలం ఎన్నికలలో ఒక ఆయుధంగా ఉపయోగించుకుని బురుద చల్లే వ్యవహారరగా తెలుగుదేశం పార్టీ మీద కొన్ని విషయాలు చెప్పడం జరిగింది. అందుకే, నేను కడపలో జరిగినటువంటి ఆ ఇన్సిడెంట్సు గురించి చెప్పాను నేను.

మేడమ్ స్పీకర్ : సబ్జెక్టు మాట్లాడండి? ....

శ్రీ డి. శ్రీనివాస్ : పాయింటు ఆఫ్ ఆర్డర్ –– మేము స్పెసిఫిక్‌గా 304 ఇచ్చాము. అందులో స్పెసిఫిక్ ఇన్సిడెంట్సు ఉన్నాయి. అందులో లేనివి పాత కథలు చెప్పి, అక్కడ పార్టీలకు సంబంధం లేదు, ముఠాతత్వం వల్ల, వ్యక్తిగత కక్షల వల్ల జరుగుతున్నాయని అంటున్నారు. 1983 తరువాత అయిందా? అంతకు ముందు ఎప్పుడూ లేవా? దయచేసి, ఆ స్పెసిఫిక్ ఇన్సిడెంట్సు పై మాట్లాడాలి. లేకుంటె, మాట్లాడలేము. హిస్టరి, జాగ్రఫితో సంబంధం లేదు.

శ్రీ బైరెడ్డి రాజశేఖరరెడ్డి : గౌరవసభ్యులు చెప్పినట్లుగా, రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ప్రావబ్లమ్ విషయాన్ని కూడా ఎలక్షన్స్‌కు లింకు పెట్టుకుని వస్తున్నాయని అర్థం అవుతోంది. దీంట్లో 500 పైచిలుకు నియోజకవర్గాలలో వుంటే,

( అంతరాయం )

MADAM SPEAKER: No, I am not allowing. మళ్లీ ఎలక్షన్సు అంటే ఎట్లా అండి?

శ్రీ బైరెడ్డి రాజశేఖరరెడ్డి : చెప్పనీయండి? 304లో లా అండ్ ఆర్డర్ గురించి వారు చెప్పారు. నా స్పీచ్‌ను వారినే ప్రిపేర్‌చేయమనండి? మేము మాట్లాతాము.
ఉ.10.30

లా అండ్ ప్రాబ్లమ్ ఎందుకు వచ్చింది అనే దానికి దాని మీద చరిత్ర చెప్పకపోతే ఎట్లా న్యాయం చేస్తాము? దానికి సంబంధించిన విషయాలే మేడమ్.

శ్రీ జక్కంపూడి రామమోహన రావుః మద్దూరి సుబ్బారెడ్డి హత్య గురించి కూడా చెప్పండి.

(అంతరాయం)

శ్రీ బైరెడ్డి రాజశేఖర రెడ్డిః అన్నీ చెప్పుకుందాము. పి.వి. నరసింహారావుగారు నంద్యాల నుంచి కంటెస్ట్ చేశారు. ఎందుకు? ఎన్ని ఓట్లు రిగ్గింగ్ చేశారు?

(అంతరాయం)

శ్రీ జక్కంపూడి రామమోహన రావుః ఎన్.టి.రామారావుగారు ఏ రకంగా చనిపోయిందీ కూడా చెప్పండి.

మేడమ్ స్పీకర్ః ఒక దగ్గర ప్రారంభమయి ఒక వద్ద ఎండ్ కావడం లేదు. ఎక్కడ నుంచి ఎక్కడకు వెడుతున్నారో అర్థం కావడం లేదు. రాజశేఖర రెడ్డిగారూ కూర్చోండి. నోముల నర్సింహయ్యగారూ మాట్లాడండి.

(అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్యః మేడమ్, ఈ రోజు ప్రత్యేకంగా కానేపల్లి గ్రామానికి సంబంధించి కొన్ని సర్వే నెంబర్లలో ఎన్‌క్రోచ్ చేశారని 30.12.2000న వచ్చిన కంప్లయింట్ ప్రకారం కొందరిని అరెస్టు చేశామని, కేసులు పెట్టామని అన్నారు. కడప జిల్లాకు సంబంధించి సుండుపల్లి మండలానికి చెందిన కొన్ని భూముల ఆక్రమణ జరిగిందని, కొందరి మీద కేసులు పెట్టామని అన్నారు. ఈ రెండు సంఘటనలలో ఒకటి జనవరి 1 వ తేదీన, మరొకటి డిసెంబరు 30వ తేదీన జరిగినాయి. నేరం జరగగానే వెంటనే యాక్షన్ తీసుకుని ఉంటే ఈ రాద్ధాంతం ఈ రోజున ఇప్పుడు వచ్చేది కాదు. ఈ కేసులు, కంప్లయింట్స్ కావాలని తయారుచేయబడినాయా? దీని విషయంలో పోలీసులు అరెస్టు చేసిన విషయంలో సరైన ప్రాతిపదికగా, అన్‌బయాస్డ్‌గా వ్యవహరించలేదనేది కనిపిస్తోంది. ఇది సరైనది కాదు. ఈ పరిస్థితి చూస్తుంటే, అటువైపు వారు 'మేము మాట్లాడుతాము' అనీ ఇటు వైపు వారు 'మేము మాట్లాడాలి' అనీ అంటున్నారు. '' తిను కూడు, మెతుకు ముట్టకు'' అన్నట్లు ఉంది. ఎలక్షన్స్ పరిధిలో గల విషయాలు, అందుకనే ముఖ్యమంత్రిగారు చాలా విషయాలు చెప్పారు. మేము చెయ్యడం లేదు విద్యుత్ గురించి ప్రకటన అంటే అవాస్తవాన్ని కూడా వాస్తవంగా గోడ పెట్టినట్లు చెప్పగల డైనమిక్ ముఖ్యమంత్రిగారు, కాదనడం లేదు.

( అధికార పక్షం నుండి అంతరాయం)

Madam Speaker ;- It is not correct.

శ్రీ నోముల నర్సింహయ్యః ఇప్పుడు జరుగుతున్న ప్రకాశం, కడప జిల్లాలలో . . ..

శ్రీ ఇ. దయాకర రావు(వరదన్నపేట)ః మేడమ్, ఏం చెబుతున్నారు ఆయన?

Madam Speaker ;- He speaks like that only. ఇంద్రసేనా రెడ్డిగారూ మాట్లాడండి.

శ్రీ నోముల నర్సింహయ్యః మేడమ్, రెండు నిమిషాలు టైం ఇవ్వండి. ఇది ప్రొసీజర్ కాదా చెప్పండి. కాదంటే కూర్చుంటాను. ప్రొసీజర్ గురించి రోజూ చెబుతారే. ఇదేం ప్రొసీజర్? నన్ను పూర్తి చెయ్యనివ్వండి. నేను ప్రత్యేకంగా సిగ్నేచర్ చేసిన వాడిని. నాకు అవకాశం ఉందా లేదా? లేదంటే సి.పి.ఐ (ఎం ) నుంచి మాట్లాడవద్దుఅనిరూలింగ్ఇవ్వండి.నాకుఎట్లాఅవకాశంరావాలి చెప్పండి?

(అధికారపక్షంనుండి అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య: సంఘటన గురించి చెప్పనివ్వండి. మాట్లాడవద్దంటే నేను కూర్చుంటాము.

మేడమ్ స్పీకర్: కూర్చోండి. మీకు అవకాశం ఇచ్చాను. దయచేసి కూర్చోండి. 304 మీద అంటే, ఏది నచ్చితే అది మాట్లాడితే ఎట్లా? అన్ని విషయాలు మాట్లాడేద్దాం అనుకుంటే ఎట్లా? కావాలంటే బడ్జెట్ డిమాండ్స్ మీద మాట్లాడండి.

శ్రీ నోముల నర్సింహయ్య: సభలో మాట్లాడనివ్వము అని ఆదేశాలు ఇవ్వండి.

(అధికారపక్షంనుండి అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య: సంఘటన గురించి చెప్పనివ్వండి. మాట్లాడవద్దంటే నేను కూర్చుంటాము.

మేడమ్ స్పీకర్: కూర్చోండి. మీకు అవకాశం ఇచ్చాను. దయచేసి కూర్చోండి. 304 మీద అంటే, ఏది నచ్చితే అది మాట్లాడితే ఎట్లా? అన్ని విషయాలు మాట్లాడేద్దాం అనుకుంటే ఎట్లా? కావాలంటే బడ్జెట్ డిమాండ్స్ మీద మాట్లాడండి.

శ్రీ నోముల నర్సింహయ్య: సభలో మాట్లాడనివ్వము అని ఆదేశాలు ఇవ్వండి.

శ్రీ నోముల నర్సింహయ్య: సంఘటన గురించి చెప్పనివ్వండి. మాట్లాడవద్దంటే నేను కూర్చుంటాము.

మేడమ్ స్పీకర్: కూర్చోండి. మీకు అవకాశం ఇచ్చాను. దయచేసి కూర్చోండి. 304 మీద అంటే, ఏది నచ్చితే అది మాట్లాడితే ఎట్లా? అన్ని విషయాలు మాట్లాడేద్దాం అనుకుంటే ఎట్లా? కావాలంటే బడ్జెట్ డిమాండ్స్ మీద మాట్లాడండి.

శ్రీ నోముల నర్సింహయ్య: సభలో మాట్లాడనివ్వము అని ఆదేశాలు ఇవ్వండి.

మేడమ్ స్పీకర్: కూర్చోండి. మీకు అవకాశం ఇచ్చాను. దయచేసి కూర్చోండి. 304 మీద అంటే, ఏది నచ్చితే అది మాట్లాడితే ఎట్లా? అన్ని విషయాలు మాట్లాడేద్దాం అనుకుంటే ఎట్లా? కావాలంటే బడ్జెట్ డిమాండ్స్ మీద మాట్లాడండి.

శ్రీ నోముల నర్సింహయ్య: సభలో మాట్లాడనివ్వము అని ఆదేశాలు ఇవ్వండి.

శ్రీ నోముల నర్సింహయ్య: సభలో మాట్లాడనివ్వము అని ఆదేశాలు ఇవ్వండి.

మేడమ్ స్పీకర్: నర్సింహయ్య గారూ నేను మీకు అవకాశం ఇవ్వలేదు. కూర్చోండి. 304 మీద ఇచ్చాను కదా? దేని మీద మీరు మాట్లాడుతున్నారు? ఎలక్ట్రిసిటీ మీద మాట్లాడితే ఎట్లా? హోం మంత్రి గారు ఆన్సర్ ఇవ్వాలి కదా? ఎలక్ట్రిసిటీ మీద మాట్లాడితే ఎట్లా? కావాలంటే డిమాండ్స్‌లో చెప్పండి.

శ్రీ నోముల నర్సింహయ్య: నేను ఎలక్ట్రిసిటీ గురించి మాట్లాడ లేదు. కావాలంటే రికార్డ్ చూడండి.

Madam Speaker ;- I heard. ఇంద్రసేనా రెడ్డిగారూ మాట్లాడండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి: మేడమ్, కడప, ప్రకాశం జిల్లాలలో చాలా సంవత్సరాల నుంచి గ్రూప్ రాజకీయాలు, తగాదాలు నడుస్తున్నాయి. ఒక గ్రూప్ ఒక రాజకీయ పార్టీని ఆశ్రయించుకుని ఉంటుంది. ఆ గ్రూప్ తగాదాలతో కొట్టుకుంటూ ఉంటే, ఆ రాజకీయ పార్టీలో ఉన్నారు కనుక ఇష్టం ఉన్నా, లేకపోయినా వాటిని సమర్ధించుకునే పరిస్థితి ఉంటుంది. మా పార్టీపరంగా నా సజెషన్ ఏమంటే, గ్రూప్ రాజకీయాలు అంతం కావాలంటే, ముందు అక్కడుండే రాజకీయ పార్టీల వారిని పిలిచి, అంతం చెయ్యడానికి ఏ రకంగా చర్యలు తీసుకోవాలి అనేది హోం మంత్రి గారు కూర్చోపెట్టుకుని , నిర్ణయాలు తీసుకుని, వాటిని అమలు చేస్తే, ఈ రకమైన తగాదాలు, గొడవలు ఉండవు అని సూచిస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ బైరెడ్డి రాజశేఖర రెడ్డిః మేడమ్ రెండు నిమిషాలు నాకు అవకాశం ఇవ్వండి. నేను మాట్లాడలేదు.

మేడమ్ స్పీకర్ః డిమాండ్ వచ్చినప్పుడు మాట్లాడవచ్చు. కూర్చోండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః మేడమ్, నిన్న ప్రస్తావించారు. చాలా గొడవ చేశారు. చాలా విషయాలు ప్రస్తావించారు. ఎలక్షన్స్ విషయం కనుక ప్రస్తావించరాదని తమరు నిన్న రూలింగ్ ఇచ్చారు. దానికి కట్టుబడి ఉండాలని మీరు రూలింగ్ ఇచ్చారు. ఆ విధంగానే ఉన్నారు. ఎటొచ్చీ నాకు అవస్థ వచ్చింది. ఉదయం వారికి ఏం మాట్లాడాలో తెలియక జనరల్‌గా కొంత ఇన్ఫర్మేషన్ ఇచ్చారు. దాని మీద రాత్రంతా మా అధికారులు, మేము కూర్చుంటే రాత్రి గం. 2 అయింది. మొత్తం వెతగ్గా, చివరకు రెండు కేసులు మాత్రం దొరికాయి. 15 రోజులుగా సమస్యలే లేవు. వారికీ తెలుసు. ఎలక్షన్స్ జరుగుతున్నాయి కనుక కొంత ప్రస్తావన తెచ్చి, ఈ శాసన సభ ద్వారా చెబితే ప్రచారం వస్తుందని, ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రచారం చేసుకోవచ్చని ప్రయత్నం చేశారు.

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

వారు చేసిన ప్రయత్నం చక్కటి ఎత్తుగడ.

మేడమ్ స్పీకర్ః ఎలక్షన్స్ గురించి ప్రస్తావించకండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః సరే.

శ్రీ డి. నాగేందర్ః మేడమ్, నిన్న మీ ఛేంబర్‌లో మాట్లాడాము.

(అంతరాయం)

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః నాగేందర్, నువ్వు కూడా బాగానే ట్రై చేశావు.

శ్రీ డి. నాగేందర్ః 304లో స్పెసిఫిక్‌గా చెప్పాము. ప్రకాశం, కడప, కంభం, ఒంగోలులలో జరిగిన అట్రాసిటీస్ గురించి చెప్పాము. దానికే ప్రయత్నం చేశాము.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః మేడమ్, మీ ఛేంబర్‌లో అందరం కూర్చున్నాము. ఎలక్షన్స్ విషయం ప్రస్తావించరాదని అన్నారు. 304 క్రింద లా అండ్ ఆర్డర్‌కు సంబంధించి ఏమయినా, ఎలక్షన్స్ ప్రస్తావన లేకుండా చెప్పమని మీరు చెప్పారు. ఆ విధంగా వారు కూడా ఇచ్చారు. కానీ వారికి సమయం లేకనో, ప్రిపరేషన్ లేకనో, అందుబాటులో గల రెండు పేర్లు ఒప్పుకున్నారు కనుక ఇచ్చారు. దాని మీద అవస్థ పడి సమాచారం తెప్పించాను. 15 రోజులుగా చాలా భయానక పరిస్థితి ఉందని, తమ వర్కర్స్ మీద అట్రాసిటీస్ జరుగుతున్నాయని అన్నారు. అందులో ముఖ్యంగా వీకర్ సెక్షన్ మీద అని ఇచ్చారు.

ఉ.10.40

నేను క్లియర్‌కట్‌గా వారు ప్రస్తావన చేసిన గ్రామాలకు సంబంధించిన సమాచారం కుడా గౌరవ......

శ్రీ డి.నాగేందర్:- మేము అడిగిన వాటికి సరయిన సమాధానం రాలేదు.

మేడమ్ స్పీకర్:- నాగేందర్ - ప్లీజ్ కో ఆపరేట్ విత్ ది చైర్.

శ్రీ డి. నాగేందర్:-నేను కామెంటరీ చేయడం లేదు.

మేడమ్ స్పీకర్:- నేను కామెంటరీ అనలేదు. కో ఆపరేట్ విత్ ది చైర్ అన్నాను. మీరు ఈ విధంగా రన్నింగ్ కామెంటరీ చేస్తే ఎట్లా?

శ్రీ డి. నాగేందర్:- అట్రాసిటీస్ ఏ విధంగా జరుగుతున్నాయో చెబుతున్నాను. మేడమ్ స్పీకర్ తెలుగు దేశం పార్టీ కార్యకర్త ఖైరతాబాద్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టి కార్యకర్తను తీసుకు వెళ్లి చితకబాదారు.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్:- మైకు లేకపోయినా నాకు ఫర్వాలేదు అని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఎట్లా?

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- గౌరవ శాసన సభ్యులు రెండు అంశాలు ప్రస్తావనకు తీసుకు వచ్చారు.

(అంతరాయం)

హోం డిమాండ్ ఉంది. అందులో మాట్లాడమనండి. హోం డిపార్టుమెంటుది ఏదో సమస్య వస్తుంది. అప్పుడు మాట్లాడండి.

(అంతరాయం)

శ్రీ డి. నాగేందర్:- మీ తెలుగు దేశం పార్టీ డివిజన్ ప్రెసిడెంటే. ఎందుకు మాట్లాడతారు?

మేడమ్ స్పీకర్:- ఈ మాదిరిగా అయితే ఎలా? కూర్చోండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- కంభం శాసన సభ నియోజక వర్గంలోని బెస్తవారిపేట గ్రామంలో 30.12.2000 తేదీన ఒక కేసు నమోదు అయింది.

(శ్రీ డి. నాగేందర్ నుంచి అంతరాయం)

మేడమ్ స్పీకర్:- If you do like this నిన్ను బయటకు పంపించవలసి ఉంటుంది. ఇది మంచి పద్ధతి కాదు.

శ్రీ డి. నాగేందర్:- వాస్తవాలు చెబుతున్నాము. భరించలేకపోతే ఎలా?

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- వాస్తవాలు ఉంటే కదా. మీరు నేను చెప్పేది వినండి. కొనేపల్లి గ్రామం సర్వే నెం.605, 607, 609, 610 లలో 24 ఎకరాల వ్యవసాయ భూమిని షెడ్యూలు కులాల వారికి కేటాయించడం జరిగింది. వారు ఆ ల్యాండ్‌ను చేసుకుంటున్న సందర్భంలో కొంతమంది ఆ ల్యాండును అన్యాయంగా ఆక్రమించుకోవడానికి కుట్ర పన్నారు అని చెప్పి, వారి పైన కేసు నమోదు చేయడం జరిగింది. వారి పైన దౌర్జన్యం చేయడంతో అట్రాసిటీస్ యాక్ట్ క్రింద కేసు నమోదు చేశాము. కేసు రిజిస్టర్ అయింది. కేసు దర్యాప్తు జరుగుతున్నది.

రెండవది – కడప జిల్లా, టి. సుండుపల్లి మండలం, గొల్లపల్లి శివారు గంగన్న గారి పల్లి గ్రామంలో 1.1.2001 తేదీన రామకృష్ణనాయుడు, వెంకటరమణనాయుడు అనే ఇద్దరు వ్యక్తులు బుక్కెబాబు నాయక్‌కు చెందిన భూములలోనికి దౌర్జన్యంగా ప్రవేశించి ఆ ల్యాండ్‌లో దారి కోసం అని చెప్పి దౌర్జన్యంగా రోడ్డు వేసుకుని బండ్లబాట తయారు చేసుకున్నారు. వారి పైన ఫిర్యాదు రావడంతో వారి పైన కేసు కూడా నమోదు చేశాము. ఆ విధంగా కేసు అట్రాసిటీస్ యాక్ట్ క్రింద చేయడం జరిగింది. ఈ యొక్క రాజకీయాలకు సంబంధం లేదని తేలింది. అక్కడ ఉన్న గ్రామ తగాదాలు, భూమి కేసులకు సంబంధించిన కేసులు అని తెలియజేశారు. ఆ విధంగా వారి పైన కేసులు నమోదు చేయడం జరిగింది. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అదే విధంగా మిగతా గౌరవ శాసన సభ్యులు కడప జిల్లా, ప్రకాశం జిల్లాకు సంబంధించిన కొన్ని కేసుల గురించి ప్రస్తావనకు తెచ్చారు. దానిలో ప్రధానంగా పులివెందులకు చెందిన శ్రీ విశ్వప్రసాదరెడ్డిని, పులివెందుల పట్నం, ఎస్.బి.ఐ . కాలనీలో 9.5.99 తేదీ సాయంత్రం సుమారు 4.45 నిముషాలకు నిందితుడు అయిన వెంకట్రామ రెడ్డి, మరో ముగ్గురు హతమార్చారు. వారిని అందరినీ అరెస్టు చేసి రిమాండుకు పంపించారు. 8.1.2001 తేదీన రాత్రి సుమారు 8.45 నిమిషాలకు హిమకుంట్ల క్రాస్‌రోడ్ వద్ద నిందుతుడు, సింహాద్రిపురం గ్రామానికి చెందిన మూలె వాసుదేవరెడ్డి, మరో ఐదుగురు హిమకుంట్ల గ్రామానికి చెందిన శ్రీ పోరెడ్డి ప్రభాకర రెడ్డి పైన నాటు బాంబు వంటి మారణాయుధాలతో దాడి జరిపి గాయపరచినట్లు తెలిసింది. అది కూడా కేసు రిజిస్టరు చేశారు. వారిని కూడా అరెస్టు చేసి రిమాండుకు పంపడం జరిగింది. ఈ కేసులో ఛార్జిషీట్ చేయడం ఫైల్ జరిగింది.

ప్రకాశం జిల్లా, మార్కాపురం మండలం, కొలభీమునిపాడు గ్రామంలో ఒక హత్య కేసు జరిగినట్లు తెలిసింది. చిన కాశిరెడ్డి కుమారుడు అంబటి పిచ్చిరెడ్డి, ఆయన సోదరుడు రామిరెడ్డి 23-12-2000 తేదీ అర్థ రాత్రి అదే గ్రామానికి చెందిన 26 సంవత్సరాల తెలుగు యువత కార్యకర్త అయిన వెంకటరెడ్డి కుమారుడు వెన్న మోహన రెడ్డి పై గొడ్డళ్లతో దాడి చేసి వారి పైన హత్యా యత్నం జరిగింది. వారిని కూడా అరెస్టు చేసి రిమాండ్‌కు పంపడం జరిగింది. వారు బెయిలు తెచ్చుకున్నారు. ఇది కూడా గ్రామంలోని రాజకీయ వైషమ్యాల వల్లే జరిగింది. ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబరేటరీ రిపోర్టు రావలసి ఉంది. రిపోర్టు రాగానే ఫర్దర్ ఇన్వెస్టిగేషన్ జరుగుతుంది.

అదే విధంగా స్పెసిఫిక్‌గా ఏదైతే గౌరవ శాసన సభ్యులు ఉభయ పార్టీలకు సంబంధించి చెప్పారో అవి రొటీన్‌లో జరుగుతున్న వాటిపైన కొన్ని కేసులు వారు ప్రస్తావన చేశారు. I donot think there is any political rivalry. ఇందులో పొలిటికల్ ఇంటెన్షన్ కాని మరేమీ కాని పెద్దగా ఉన్నట్లు లేదని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఏదయినా సరే పొలిటికల్‌గా ఉంటే అనేక వేదికలు ఉన్నాయి. వారు ఆ వేదికల పైన మాట్లాడుకోవచ్చు. అంతే కాని అనవసరం అయిన విషయాలకు సభా సమయం వృధా చేసుకుని దీని పైన ఇంత చేయడం కొంత బాధగా ఉంది. ఇంకా ఏదైనా ఉంటే అడిగితే తప్పనిసరిగా సమాధానం చెబుతాను.

శ్రీ డి. నాగేందర్:– మేడమ్ స్పీకర్, నిన్న మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చిన తరువాత ......

మేడమ్ స్పీకర్:– క్లారిఫికేషన్ అడగండి.

శ్రీ డి. నాగేందర్:– ఐ యామ్ కమింగ్ టు ది పాయింట్ మేడమ్. మిగతా వారు హిస్టరీ చెబుతుంటారు. మేము కూడా హిస్టరీ చెప్పాలి కదా?

మేడమ్ స్పీకర్:– మీకు అవకాశం ఇచ్చాను. క్లారిఫికేషన్ అడగండి.

శ్రీ డి. నాగేందర్:– హోం మినిస్టర్ గారు చెప్పారు. కాన్ఫిడెన్స్ ఉంది అని. అయితే కొన్ని చోట్ల పోలీసు అధికారులు వెల్లడిస్తున్న ప్రవర్తన – ఒక్క కాంగ్రెస్ కార్యకర్తలు అనే కాదు అన్ని పార్టీలకు సంబంధించిన కార్యకర్తల గురించి చెబుతున్నాను. వారిని చూసినట్లయితే అసలు మనుషులుగా ట్రీట్ చేయకుండా, సాటి మానవుడు అనే ఆలోచన లేకుండా చూస్తున్నారు. అందరినీ మానవతా దృక్పధంతో చూడవలసిన అవసరం ఉంది. ఇవ్వాళ మీరు అధికారంలో ఉండవచ్చు. రేపు ఉండకపోవచ్చు. ఎప్పుడైనా ఎవరైనా అధికారంలో ఉండవచ్చు. దటీజ్ నాట్ క్రైటీరియా. మీకు అధికారం వచ్చింది. కాంగ్రెస్ వర్కర్స్ గురించి, వేరే వర్కర్స్ గురించి ఆవేదన వ్యక్తం చేస్తున్నాము. అలాంటి పరిస్థితిలో ప్రభుత్వం మీద గురుతర బాధ్యత ఉంది. దానిని దృ ష్టిలోఉంచుకుని మేము ప్రభుత్వ దృష్టికి తీసుకు వస్తున్నాము. కొన్ని సందర్భాలలో ముఖ్యమంత్రి గారు అన్నీ కూడా -----

మేడమ్ స్పీకర్:– ఇంద్రసేనా రెడ్డి గారూ, మాట్లాడండి.

శ్రీ డి. నాగేందర్:– మేడమ్, నేను సబ్జక్టుకే రాలేదు.

మేడమ్ స్పీకర్:– రాకపోతే నేను ఏమి చేయాలి? క్లారిఫికేషన్ అడగమంటే అడగకపోతే నేను ఏమి చేయాలి?

శ్రీ డి. నాగేందర్:– మేడమ్ స్పీకర్, నేను హోం మినిస్టర్ గారిని కోరేది ప్రజలలో విశ్వాసం పెంపొందించడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

(మైకు కనక్షన్ తీసి వేయబడినది)

నేను చెప్పడం పూర్తి కాలేదు. మైకు తీసి వేస్తే ఎలా మేడమ్? ప్లీజ్ నన్ను చెప్పనివ్వండి.

మేడమ్ స్పీకర్:– మీరు సిగ్నిటరీ కాదు. నాగేందర్ గారు అడిగారు కదా అని నేను అవకాశం ఇచ్చాను. క్లారిఫికేషన్ అడుగుతారు అని అవకాశం ఇచ్చాను. కాని క్లారిఫికేషన్ అడగడం లేదు.

(అంతరాయం)

శ్రీ గద్దె బాబూరావు:– మేడమ్. 304 కు సంబంధించి హోం మినిస్టర్ గారిని రెండు క్లారిఫికేషన్స్ అడుగుతున్నాను. ఏమి చర్యలు తీసుకున్నారో చెప్పాలి. మార్కాపురం నియోజక వర్గంలో మార్కాపురం మండలం, కొలభీమునిపాడు గ్రామంలో వెన్న

మోహన రెడ్డి, మరో ఇద్దరు కార్యకర్తల పైన గొడ్డళ్లతో దాడి చేసి అతి దారుణంగా చంపడం జరిగింది. దాని మీద ఏమి చర్యలు తీసుకున్నారు? ఎవరు ఆ పని చేశారు? చెప్పాలి. అలాగే ఈ రెండు జిల్లాలలో కనిగిరి నియోజక వర్గంలో, కనిగిరి మండలంలో, ఎడ్లపల్లి గ్రామం లో ఒరికూటి ఓబుల్‌రెడ్డిని కత్తులతో చంపారు. అది ఏ పార్టీ వారు చేశారో, ఎవరు ఆ పని చేశారో చెప్పాలి. వారి పైన ఏమి చర్యలు తీసుకున్నారు?

(అంతరాయం)

304 కు సంబంధించి నేను క్లారిఫికేషన్ అడుగుతున్నాను. పులివెందులలో తెలుగు దేశం అధ్యక్షులను చంపడానికి రెండు సార్లు అటాక్ చేశారు. అది ఏ పార్టీ వారు చేశారు? జొన్నవాగు శివశంకర రెడ్డిని పులివెందుల టౌన్‌లో 60 మంది రౌడీషీటర్స్ దాడి చేసి నరకడం జరిగింది. మీరే చెప్పారు. 60 మంది రౌడీ షీటర్స్ పైన కేసులు బుక్ చేశాము అని. వారి పైన ఏమి చర్యలు తీసుకున్నారు? ఎవరు చేశారు? ఏ పార్టీ వారు చేశారు? ఈ రెండింటికి సంబంధించి క్లారిఫికేషన్ అడుగుతున్నాను.

(కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుల నుంచి అంతరాయం)

మేడమ్ స్పీకర్:– ఇప్పుడు మీ సమస్య ఏమిటి?

శ్రీ టి. దేవేందర్ గౌడ్:– మేడమ్, ఇప్పుడు మేము ఇచ్చిన ఇన్‌ఫర్మేషన్ మళ్లీ వారు చెబుతున్నారు. కొత్తగా ఏమీ చెప్పడం లేదు. డిమాండ్ వచ్చినప్పుడు మాట్లాడమనండి. అందులో చర్చించుకుందాము.

మేడమ్ స్పీకర్:– మీ దగ్గర ఇన్ఫర్మేషన్ ఉంటే చెప్పండి. లేకపోతే పాసాన్ చేయండి. ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్స్.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:– సభ్యుల వద్ద కొత్తగా ఇన్‌ఫర్మేషన్ ఏమీ లేదు. నేను ఇచ్చినదే మళ్లీ చదువుతున్నారు. నాగేందర్ గారు మాత్రం బాగా చేయమని అన్నారు. డిమాండ్ వస్తుంది. అందులో చర్చించుకుని సూచనలు ఇస్తే దానికి సమాధానం చెబుతాను.

శ్రీ డి. శ్రీనివాస్:– నాగేందర్ గారిని క్లారిఫికేషన్ అడగనివ్వండి.

మేడమ్ స్పీకర్:– ఆయన సిగ్నిటరీ కాదు. అయినా అవకాశం ఇచ్చాను.

(అంతరాయం)

ఉ10.50

304 అయిపోయింది. ఇంక మీకు ఏమి కావాలి? ఆల్‌రడీ అవకాశం ఇచ్చాను. ఒకే మాట్లాడండి.

శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి:– అధ్యక్షా, 304 విషయం మీద నిన్న తమరితో చర్చించిన తరువాత కాంగ్రెస్ పార్టీ కోటా క్రింద ఎలాట్ చేసిన 304 ఇది. ఈ 304 మీద నిన్న ఇక్కడ కొంచెము చర్చ జరిగిన తరువాత, తమరు రూలింగ్ ఇచ్చిన తరువాత , అక్కడ ప్రజలు పడుతున్న బాధలను సభ దృష్టికి తీసుకురావాలనే ఉద్దేశ్యంతో మేము మూవ్ చేసిన 304. ఒక ఇష్యూ ఏమో రెండు

నియోజక వర్గాలలో ఎన్నికలు జరుగుతున్నాయి కాబట్టి ఇక్కడ చర్చించడానికి వీలు లేదని తమరు రూలింగ్ ఇచ్చారు. దానికి మేము కట్టుబడి వున్నాము. ..........

మేడమ్ స్పీకర్:- నేను ఏలౌ చేయడం లేదు. ఇది రికార్డులలోకి వెళ్లదు.

(అంతరాయం)

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి:- ఈ పరిస్థితిని సభ దృష్టికి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నాము.

మేడమ్ స్పీకర్:- నా పర్మిషన్ లేకుండా మాట్లాడితే అది రికార్డులలోకి వెళ్లదు. అవకాశం ఇస్తే ఎలక్షన్ల దగ్గరకు వెడితే ఎలా?

(కాంగ్రెస్ పార్టీ నుంచి అంతరాయం)

శ్రీ డి. శ్రీనివాస్:- ప్రొటెస్ట్ తెలుపుతామండీ. మైక్ ఇవ్వండి.

మేడమ్ స్పీకర్:- ప్రొటెస్ట్ తెలుపుతారు, కాదని అనడం లేదు. మాట్లాడుతూ మరల ఎలక్షన్లలోకి వెడతారు.

SRI K.R.SURESH REDDY: Madam, this House has well recognised the rights of its members to discuss the issues that pertain to the rights of the people. ఈ రోజు ఆ ఉద్దేశ్యంతో మేము మూవ్ చేశాము. కడప జిల్లాలో జరుగుతున్న అన్యాయాన్ని ఈ సభ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి అక్కడి ప్రజలను కాపాడండని కోరుతున్నాను.....................

మేడమ్ స్పీకర్:- ఇది రికార్డులలోకి వెళ్లదు. మీరు మరల అదే పంథాలో వెడుతున్నారు. మీరు పాయింట్‌లోకి రావడం లేదు. 304లో ఏమి వున్నది చూడండి. ఏదో మాట్లాడుతూ వుంటే మైకు ఎలా వస్తుంది? మరల మీరు ఎలక్షన్లలోకి వెడుతున్నారు.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి:- నిన్న 304 ఇచ్చాము.

మేడమ్ స్పీకర్:-సురేష్‌రెడ్డిగారు మీరు తిరిగి రిపీట్ చేయవలసిన అవసరం లేదు. 304కు సంబంధించే మాట్లాడండి.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి:- మేము 304 ఏమి ఇచ్చామంటే అట్రాసిటీస్ ఆ రెండు జిల్లాలలో జరుగుతున్నాయి. అలా జరగడానికి కారణాలు ఏమిటి? వాటిని ఆపడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటున్నది? అది కూడా ఈ సభలో చెప్పుకునే అవకాశం మాకు లేకపోతే ఎలా? నేను స్పెసిఫిక్‌గా చెబుతున్నాను..........................

(అధికార పక్షం నుంచి అంతరాయం )

మేడమ్ స్పీకర్:- ఇది కరెక్ట్ కాదు. నేను ఏలౌ చేయడం లేదు.

SRI K.R.SURESH REDDY: Is that not misuse of authority, Madam?

మేడమ్ స్పీకర్:-నేను ఏలౌ చేయడం లేదు. రెండవ 304 తీసుకుంటాను. మీకు నచ్చినట్లు మాట్లాడుతామంటే ఎలా కుదురుతుంది. మరల ఎలక్షన్ల దగ్గరకు వెడతారు. మన పరిధులను గురించి ఎన్ని సార్లు చెప్పాలి. ఈ పద్ధతి సరైనది కాదు. ప్రొటెస్ట్ అని చెప్పి మరల ఎలక్షన్లలోకి వెడతారు.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి:- ప్రొటెస్ట్ చెప్పడానికి కూడా తమరు అవకాశం ఇవ్వకపోతే ఎలా? అక్కడి ప్రజలకు రక్షణ కల్పించే పరిస్థితులు లేవు.

మేడమ్ స్పీకర్:- అవకాశం ఇస్తే స్పీచ్‌లలోకి వెడతారు. ఎలక్షన్లలోకి వెడతారు. నేను ఎలౌ చేయడం లేదు.

శ్రీ డి. శ్రీనివాస్:- మేము ఎందు కొరకు ప్రొటెస్ట్ చేస్తున్నామనేది ఈ సభ ద్వారా ప్రజలకు తెలియాలి.

మేడమ్ స్పీకర్:- ప్రొటెస్ట్ తెలపడానికి పద్ధతి వున్నది. అవకాశం ఇస్తే ఎలక్షన్ల ఇష్యూకు వెడుతున్నారు.

(అంతరాయం)

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి:- అధ్యక్షా, ఈ చర్చ ప్రారంభం అయినప్పటి నుంచీ కూడా ఆ రెండు జిల్లాలలో జరుగుతున్న సంఘటనలను ఈ సభ దృష్టికి తీసుకువచ్చి అక్కడున్న దళితులను, వెనుకబడిన తరగతుల వారిని కాపాడడానికి ప్రభుత్వానికి తమరు డైరక్షన్ ఇవ్వాలని కోరడానికే ఈ 304 మూవ్ చేశాము. దురదృష్టవశాత్తు కడప జిల్లాలో గత 15 రోజులుగా శాంతి భద్రతలు సరిగ్గా నిర్వహించడం లేదు. అక్కడున్న కొన్ని చిన్న, చిన్న గ్రామాల నుంచి పేద ప్రజలు మంచి నీటి సమస్య గురించి ........

మేడమ్ స్పీకర్:- ప్రొటెస్ట్ చెప్పమని అంటే మరల స్పీచ్ ఇస్తే ఏలా?

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి:- అధ్యక్షా, ఆ ప్రాంతాల ప్రజలు మంచి నీటి సౌకర్యం కావాలంటే ఈ ప్రాంతానికి లేదు.......

మేడమ్ స్పీకర్:- ఇది రికార్డులలోకి వెళ్లదు. ప్రొటెస్ట్ తెలపండి. How many times do you want to repeat it? It will not go on record.

SRI K.R.SURESH REDDY: That is what is happening. That is what law and order situation is. ఇదే పరిస్థితులలో ఫైనాన్స్ మినిష్టర్‌గారు ఆ ప్రాంతానికి వెడితే .......

మేడమ్ స్పీకర్:- నేను ఎలౌ చేయడం లేదు. ఇంద్రసేనారెడ్డిగారు మాట్లాడండి.

(అంతరాయం)

మీకు ఇచ్చిన అవకాశాన్ని మిస్ యూజ్ చేస్తున్నారు. మీరు చెప్పదలచుకున్నదేమిటో ఒక్క మాటలో చెప్పండి.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి:- ఆ రెండు జిల్లాలలోని ప్రజలకు న్యాయం జరుగుతుందనే ఆశతో ఈ 304 ను మేము మూవ్ చేశాము. కానీ దురదృష్టం ఏమిటంటే ఈ రోజు ప్రభుత్వ మొండి వైఖరితో అక్కడున్న పేద ప్రజలపైన దౌర్జన్యం చేసే పరిస్థితి వున్నది కాబట్టి దానికి నిరశనగా కాంగ్రెస్ పార్టీ వాకౌట్ చేస్తున్నది.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

ఉ.11. 00

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, కడప,ప్రకాశం జిల్లాలకు సంబంధించి శాంతిభద్రతల విషయంలో ప్రభుత్వం వ్యవహరించవలసినంత బాధ్యతతో వ్యవహరించలేదని మేము భావిస్తున్నాము. ప్రభుత్వం బాధ్యత లేకుండా వ్యవహరిస్తూ దళితుల హక్కులను కాపాడడంలో విఫలమైనందుకు ప్రొటెస్ట్‌గా వాకౌట్ చేస్తున్నాము.

( సిపిఐ (యం) సభ్యులు సభనుండి వాకౌట్ చేశారు)

శ్రీ టి. దేవేందర్ గౌడ్: మేడమ్ స్పీకర్, తమరు కూడా చూస్తున్నారు. నిన్న కూడా వారు ఎలా ప్రవర్తించారనేది తమరు చూశారు. ఏదో ఒక రకంగా శాసనసభను రాజకీయ వేదికగా చేసుకొని, రాబోయే బైఎలక్షన్స్ పైన ప్రభావం చూపే విధంగా యిక్కడ శాసనసభను ప్రచారానికి వాడుకోవడం కోసం నిన్నటి నుండి వారు ప్రయత్నం చేయడాన్ని తాము కూడా గమనిస్తున్నారు. తదుపరి తాము రూల్స్ కోట్ చేసి రూలింగ్ కూడా యిచ్చారు. ఎలక్షన్స్‌కు సంబంధించిన అంశాలను శాసనసభలో ప్రస్తావన చేయరాదని తమరు రూలింగ్ యిచ్చారు. ఎలక్షన్స్‌కు సంబంధించి ఎలక్షన్ కమిషన్ వున్నది. కాంగ్రెస్ పార్టీ వారికి వారి సమస్యలు వారికున్నాయి. అదే రకంగా మా పార్టీ సమస్యలు మాకున్నాయి. మేము కూడా మా సమస్యలను ఎలక్షన్ కమిషన్‌కు చెప్పుకున్నాము. తమరు రూలింగ్ యిచ్చారు. మేము ఎక్కడా తమ రూలింగ్‌ను అధిగమించే ప్రయత్నం చేయలేదు. వారికి ఏ సబ్జెక్టు లేక 304 క్రింద రూలింగ్ యిచ్చి , ఆ రెండు గ్రామాలలో గత 15 రోజుల్లో ఫలానా రకంగా జరిగిందంటూ యాగీ చేస్తున్నారు. అక్కడ ఏమి జరిగిందనేది కేసు నంబర్‌తోసహా యిచ్చాను. అసలు విషయం పక్కకు పెట్టి 304 నిబంధన క్రింద యిచ్చిన నోటీసుతో సంబంధం లేని అంశాలను ప్రస్తావనకు తెచ్చి ప్రభుత్వం పైన లేనిపోని ఎలిగేషన్స్ పెట్టి ప్రచారం కోసం వాకౌట్ చేస్తున్నారు తప్ప మరొకటి కాదని తమ ద్వారా మనవిచేస్తున్నాను. శాసనసభను రాజకీయాలకు, వారి పార్టీ ప్రోగ్రామ్స్‌కు, ప్రచారానికి వేదిక కాకుండా తమరు చూస్తారని ఆశిస్తున్నాను.

## 2. రాష్ట్రంలోని కార్పొరేట్ కళాశాలలలో విద్యార్థుల మరణాలకు సంబంధించి:

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, ఈమధ్య కార్పొరేట్ రెసిడెన్షియల్ కళాశాలలలో రోజు రోజుకు ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. ఈ ఆత్మహత్యలు రెసిడెన్షియల్ కాలేజెస్‌లోనే జరగడం, అదీ ఒకే క్యాంపస్‌లో జరగడం , తొమ్మిది మంది విద్యార్థులు చనిపోవడం, ముఖ్యంగా గత మూడు నెలల్లో ముగ్గురు విద్యార్థులు చనిపోవడం, మరొక విద్యార్థి ఆత్మహత్యకు ప్రయత్నించడం, ఇదంతా చూసినప్పుడు ఈ రాష్ట్రంలో వున్నటువంటి విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు ఆందోళన కలిగించే విషయమని నేను ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. అధ్యక్షా, ప్రభుత్వ రెసిడెన్షియల్ కళాశాలలు కూడా వున్నాయి. గత 25 సంవత్సరాల్లో యస్‌సి, యస్‌టి, బిసి, ఎకనమికల్లీ బ్యాక్‌వార్డ్ క్లాసెస్‌కు సంబంధించిన విద్యార్థుల కోసం రెసిడెన్షియల్ కళాశాలలను

మన రాష్ట్ర ప్రభుత్వం నడిపిస్తోంది. ఈ కళాశాలల్లో చదివిన అనేకమంది విద్యార్థులకు ఒకటి నుండి పది లోపల ర్యాంక్స్ కూడా వచ్చాయి. కానీ ప్రభుత్వ రెసిడెన్షియల్ కళాశాలల్లో ఎక్కడా యిటువంటి సంఘటనలు జరగలేదు. స్ట్రెస్ అండ్ స్ట్రెయిన్ వున్నట్లుగా అక్కడి విద్యార్థులు చెప్పలేదు. ప్రైవేట్, కార్పొరేట్ రెసిడెన్షియల్ కాలేజెస్ కల్చర్ వచ్చిన తరువాత ఈ కాలేజెస్‌లో స్ట్రెస్‌ను పెంచి సరియగు విద్యా వాతావరణం కల్పించకపోవడం వల్ల , వారిలో మానసిక ఒత్తిడిని పెంచడం వల్ల ఈ విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకునే స్థాయికి వస్తున్నారని నేను ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఒకే కాలేజ్‌లో గత మూడు నెలల కాలంలో ముగ్గురు విద్యార్థులు చనిపోవడం, అదే క్యాంపస్‌లో గత రెండు, మూడు సంవత్సరాల కాలంలో తొమ్మిది మంది విద్యార్థులు చనిపోవడం,వారందరు కూడా అమ్మాయిలు కావడం ఆలోచించదగిన అంశమని , తీవ్రంగా పరిగణనలోనికి తీసుకోవలసిన అంశమని మనవి చేస్తున్నాను. గత మూడు నెలల కాలంలో సుహాసిని, వాణీ ప్రియ, కాసర్ల సుమారెడ్డి అనే ముగ్గురు విద్యార్థినులు చనిపోవడం , మరొక విద్యార్థిని ఆత్మహత్యకు ప్రయత్నించడం జరిగింది. ఆత్మహత్యకు ప్రయత్నించిన విషయం మాత్రం బయటకు రాలేదు. కానీ ఈ విషయం అందరూ చెప్పుకుంటున్నారు అధ్యక్షా. ఈ ఆత్మహత్యలకు సంబంధించి విద్యాసంస్థల యాజమాన్యాన్ని ప్రశ్నించినప్పుడు ఆ అంశంతో తమకు సంబంధం లేదని, విద్యార్థుల తల్లిదండ్రులే బాధ్యత వహించాలని చెబుతున్నారు. విద్యార్థులకు ర్యాంక్స్ వచ్చినప్పుడు అదంతా తమ కాలేజ్ ఘనత అని చెప్పుకుంటారు. ఆమేరకు పేపర్లలో ఫుల్ పేజ్ ప్రకటనలు యిస్తుంటారు. కానీ ఆత్మహత్యల విషయంలో విద్యార్థుల పేరెంట్స్‌ను రెస్పాన్సిబుల్ చేయడం సబబు కాదని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. కార్పొరేట్ కల్చర్‌లో ఏరకంగా అక్రమాలు, అన్యాయాలు జరుగుతున్నాయో, సమాజాన్ని పూర్తిగా ఎలా నిస్తేజం చేస్తున్నారో ఆలోచించవలసిన అవసరం ఏర్పడిందని ఈ సందర్భంగా తమ ద్వారా మనవి చేస్తున్నాను.

కార్పొరేట్ కాలేజెస్ వ్యవస్థ వచ్చిన తరువాత ఆ కాలేజెస్‌కు పిల్లలను ఎవరిని తీసుకురావాలనేది, ఎట్లా తీసుకురావాలనేది, మనం ఒక వస్తువును అమ్మినట్లు, మార్కెటింగ్ చేసినట్లు, దీనికి కూడా డెవలప్‌మెంట్ ఆఫీసర్స్, బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్స్ మొదలైన వారిని నియమిస్తున్నారు. చుట్టుపక్కల బాగా చదివే విద్యార్థులుంటే వారిని హైజాక్ చేసి ఈ సంస్థలకు తీసుకురావడం, అక్కడి ప్రిన్సిపాల్స్‌కు గిఫ్ట్స్ యివ్వడం జరుగుతోంది. హైదరాబాదులో లారీ లోడ్ ఆఫ్ టివిలను డిస్ట్రిబ్యూట్ చేసినట్లు విన్నాము. ఇక్కడ వున్నటువంటి హెడ్‌మాస్టర్స్‌కు నాలుగైదు లక్షల రూపాయల వ్యయంతో డిన్నర్స్ యిచ్చినట్లు కూడా విన్నాము. ఇక్కడి లెక్చరర్స్ తెలివైన విద్యార్థులను హైజాక్ చేసి తీసుకువచ్చే విధానం సరియైనది కాదని మనవి చేస్తున్నాను. గవర్నమెంట్ కాలేజెస్, ఎయిడెడ్ కాలేజెస్, అన్‌ఎయిడెడ్ కాలేజెస్‌లో పని చేసే లెక్చరర్స్‌తో బలవంతంగా లీవ్ పెట్టించి, వారికి లక్షలకు లక్షలు ఎర చూపించి, ఎక్కువ యిచ్చి ఈ సంస్థలకు వారిని తీసుకురావడం జరుగుతోంది. దానివల్ల గవర్నమెంట్ కాలేజెస్‌లో టీచింగ్ స్టాఫ్ కొరత ఏర్పడడం, సరియగు లెక్చరర్స్ లేకపోవడం జరుగుతోంది. ఈ లెక్చరర్స్ ప్రైవేట్ కాలేజెస్‌లో, కార్పొరేట్ కాలేజెస్‌లో విద్యాబోధన చేయడం ఎంతవరకు సమంజసమో ఆలోచించవలసిందిగా తమ ద్వారా మనవిచేస్తున్నాను. మరొకవైపు ర్యాంకు వచ్చిన విద్యార్థులను, వారితల్లిదండ్రులను మభ్యపెట్టి, వారికి డబ్బు యిచ్చి తమ విద్యాసంస్థ ద్వారా చదివి ర్యాంక్ తెచ్చుకున్నట్లుగా పేపర్లలో అడ్వర్‌టైజ్‌మెంట్స్ యిచ్చుకోవడం, ప్రచారం చేసుకోవడం దుర్మార్గమైన పనిగా ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఈ సందర్భంగా రెండు, మూడు విషయాలు ప్రస్తావించదలచుకున్నాను. ఈ ర్యాంకుల ప్రకటన వల్ల , ఈ రకమైన అక్రమాలకు, అన్యాయాలకు పాల్పడుతున్నారన్న వుద్దేశంతో గత సంవత్సరమే ప్రభుత్వం ర్యాంకులను ప్రకటించరాదు అని చెప్పింది. అందువల్ల మార్కులను ప్రకటిస్తూ పేపర్లలో అడ్వర్‌టైజ్ చేయడం సరైన విధానం కాదని మనవి చేస్తున్నాను. దొంగ ర్యాంకులను పేపర్లలో ప్రకటించినా దాన్ని కౌంటర్ చేసేవారు ఎవరూ లేకపోవడాన్ని గమనించవలసిందిగా కోరుతున్నాను.

రెసిడెన్షియల్ కాలేజెస్‌లో రకరకాల కోర్సులను పెడుతున్నారు. లాంగ్ టెరం ఎంసెట్, ఎంసెట్ ఓరియంటేషన్ కోర్సెస్ మొదలైనవి పెట్టడమే కాకుండా '' మీకు ఇంజనీరింగ్ , మెడికల్ కాలేజెస్‌లో గ్యారంటీగా సీట్లు వస్తాయి. సీట్లు రాకపోతే కట్టిన

డబ్బు వాపస్ యిస్తాము '' అని అడ్వర్‌టైజ్‌మెంట్స్ యిస్తూ , వివిధ స్కీములను యింట్రడ్యూస్ చేస్తూ పిల్లలకు, పేరెంట్స్‌కు ఆశ చూపుతున్నారని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.
ఉ11 10

అయితే ఒకరిద్దరు విద్యార్థులకు ర్యాంకులు రాగానే మిగతా పిల్లల తల్లిదండ్రులు కూడ అత్యాశ పడి ఈ రెసిడెన్షియల్ కాలేజీల్లో చేర్పించడానికి ముందుకు వస్తున్నారు. దీనిని అరికట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది అని ఈ సందర్భంగా మనవి చేసుకుంటున్నాను.

అధ్యక్షా, ఈనాడు ఈ రెసిడెన్షియల్ కాలేజీలకు సరైనటువంటి ప్రమాణాలు లేవు. ఆట స్థలాలుండవు. అసలు ఆడుకోవడానికే సమయం లేదు. అదే విధంగా ఒక రెసిడెన్షియల్ కాలేజీని ఒక దగ్గర రిజిస్టర్ చేస్తే, మొత్తం రాష్ట్రంలో వేల మంది విద్యార్థుల్ని అందులో అడ్మిట్ చేసుకొంటున్నారు. ఆ విధంగా అడ్మిట్ చేసుకోవడానికి గవర్నమెంట్ పర్మిషన్ ఇవ్వడం లేదు. అయితే పర్మిషన్ ఇవ్వకపోతే, వాళ్లు పెనాల్టీ పే చేస్తున్నారు. కొన్ని సందర్భాల్లో పే చేయడం లేదు. కొన్ని సందర్భాల్లో గవర్నమెంట్‌లో ఉండే కొన్ని లాలూచీ పనుల వల్ల వాళ్లు కోర్టుకు పోయి స్టే తెచ్చుకోవడం లేదా, కోర్టు నుండి పర్మిషన్ తెచ్చుకొని కాలేజీలను నడుపుకుంటున్నారు. గవర్నమెంట్ కూడ కొంత మందికి పర్మిషన్ ఇవ్వడం, కొంత మందికి ఇవ్వకపోవడం వల్ల, పర్మిషన్ రాని వారు హైకోర్టుకు పోయి పర్మిషన్ తెచ్చుకొని, విద్యార్థుల చేత ఎగ్జామ్స్ వ్రాయిస్తున్నారు. దాని వల్ల ప్రభుత్వానికి రావలసిన లక్షలాది రూపాయల ఆదాయాన్ని కోల్పోతున్న విషయాన్ని ప్రభుత్వం ఒకసారి ఆలోచించాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

ఈనాడు మనం ప్రత్యేకంగా శ్రీ చైతన్య రెసిడెన్షియల్ కాలేజీని దృష్టిలో పెట్టుకుని ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. అందులో దాదాపు 27 వేల మంది స్టూడెంట్స్ చదువుతున్నారు. అంత మంది చదువుతున్నారు అంటే, ఎన్ని క్లాసులుండాలి, ఎన్ని సెక్షన్‌లుండాలి. మనం ఎన్ని సెక్షన్‌లకు పర్మిషన్ ఇచ్చాం? పర్మిషన్ ఇవ్వనటువంటి విద్యార్థులు ఏ రకంగా ఎగ్జామ్స్ వ్రాస్తున్నారు? ఇటువంటి కాలేజీల మీద మన చెక్ ఏదైనా ఉందా? ఒక్కొక్క కాలేజీలో ఎంత మంది విద్యార్థులను చేర్చుకోవాలి, ఎన్ని సెక్షన్స్ ఉండాలి అనేటువంటి కండిషన్స్ గాని, రూల్స్ గాని మన దగ్గర ఏమైన ఉన్నాయా? ఒకవేళ ఉన్నట్లయితే వాటిని అమలు చేస్తున్నారా? అమలు చేస్తున్నట్లయితే, ఇన్ని వేల మంది విద్యార్థులు ఏ రకంగా నమోదు అవుతున్నారు, ఏ రకంగా ఎగ్జామ్స్ వ్రాస్తున్నారు? 27 వేల మంది విద్యార్థులు ఆ కాలేజీలో చదువుతుంటే, 500, 600 విద్యార్థుల ర్యాంకుల గురించే చెపుతున్నారు. మిగతా వారి గురించి బయటకు చెప్పడం లేదు. ర్యాంకుల విషయం ప్రక్కకు పెట్టినట్లయితే, ఈ 27 వేల మంది విద్యార్థుల అడ్మిషన్స్‌కు ఏ రకంగా పర్మిషన్ ఇచ్చారని నేను ఈ ప్రభుత్వాన్ని అడగదలచుకున్నాను. ఒకవేళ ఆ రకమైన పర్మిషన్ వాళ్లకు లేకపోతే, ఈ రోజు వాళ్ల మీద ఏమి చర్య తీసుకోబోతున్నారో కూడ ఈ ప్రభుత్వం చెప్పవలసిందిగా నేను మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఈ రోజు ఒక వైపు కాలేజీల్లో కాలేజ్ అట్మాస్ఫియర్ లేదని చెపుతున్నాను, వారేమో ఉందని చెపుతున్నారు. ఇంకొక వైపు రద్దీగా ఉండే ప్లేసెస్‌ల్లో బిల్డింగులను కిరాయికి తీసుకొని నిర్వహిస్తున్నారు. కాలేజీ నుండి బయటకు రాగానే రోడ్డు మీదకు వస్తున్నారు. సౌండ్ పొల్యూషన్, ఏయిర్ పొల్యూషన్ బారిన పడుతున్నారు. అంతేకాకుండా కాలేజీలు వదలగానే మేయిన్ రోడ్ల మీద ట్రాఫిక్ ప్రాబ్లమ్ ఏర్పడుతున్నది.

దీనికి తోడు కొత్తగా ఇప్పుడు రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభమయ్యాయి. ఇప్పటివరకు ఎంసెట్ వ్రాయడానికి గాను ఇంటర్మీడియేట్ చదువుతున్న వారికే అనుమతి లభిస్తూ ఉండగా, ఇప్పుడు 8వతరగతి నుండే ఎంసెట్ కోచింగ్ ఇస్తామని చెప్పి 8,9,10 వ తరగతులతో ప్రత్యేకంగా రెసిడెన్షియల్ స్కూల్స్ స్టార్ట్ చేస్తున్నారు. ఇంటర్మీడియేట్ విద్యార్థులే ఇటువంటి మానసిక ఒత్తిడులకు తట్టుకోలేకపోతుంటే, హైస్కూల్ స్థాయి విద్యార్థులు ఏ రకంగా ఆ ఒత్తిడిని తట్టుకోగల్గుతారు? ఇటువంటి కల్చర్

సరైనటువంటిది కాదు. అందుకని, 8వ తరగతి నుండే విద్యార్థులకు ఎంసెట్ కోచింగ్ ఇస్తామంటూ స్కూల్స్‌ను ఓపెన్ చేయడాన్ని బ్యాన్ చేయాలని , అటువంటి స్కూల్స్ యొక్క రికగ్నిషన్‌ను రద్దు చేయాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

విద్యార్థినుల ఆత్మహత్యల గురించి విచారించేందుకు ఈనాడు ప్రభుత్వం ఒక కమిటీని నియమిం చింది. అయితే, ఆత్మహత్య చేసుకొనే ముందు విద్యార్థినులు వ్రాసినటువంటి కొన్ని లెటర్స్‌ను కనుక మనం చూసినట్లయితే మనకు చాల బాధ వేస్తుంది. గుంటూరులో లక్ష్మీ అనే అమ్మాయి ఆత్మహత్య చేసుకొనే ముందు వ్రాసిన ఉత్తరం చదివి వినిపిస్తాను.

'"నేను ఎక్కువుగా మాట్లాడితే క్షమించండి . నేనుతప్పు చేయలేదు హాస్టల్ వార్డన్లు అంటే మమ్మల్ని తల్లిదండ్రులుగా చూసుకోవాలి దయచేసి మా ఫీలింగ్స్‌ను అర్థం చేసుకోండి. ఇలా ప్రవర్తించకండి. పెద్దవాళ్లు పిల్లల్ని దీవించాలి కాని శాసించకూడదు. హాస్టల్స్‌లో చాల మంది విద్యార్థులుంటారు. అందరికీ మంచి మార్కులు రావు. అంతమాత్రం చేత వారు చెడ్డవారు కాదు. స్టడీలో వీక్ అయినంత మాత్రాన వారికి అదర్ యావగేషన్స్ ఉన్నాయి అని అనుకోవడం తప్పు."

ఆ అమ్మాయి తన తల్లికి వ్రాసిన లేఖలో ఇలా కూడ వ్రాసింది. " వాళ్లను (అన్నయ్యలను) మాత్రం హాస్టల్‌లో జాయిన్ చేయవద్దు, నీవే వెళ్లి ఉండు. లేకపోతే బయట రూమ్‌లో ఉండమని చెప్పు " అని ఆ అమ్మాయి లెటర్ వ్రాసింది. ఆ విధంగా ఈనాడు విద్యార్థుల ఫీలింగ్స్ ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోవాలి.

అదే విధంగా గత నెలలో నేషనల్ వుమెన్స్ కమీషన్ రాష్ట్రాన్ని సందర్శించినపుడు ఇలా వ్యాఖ్యానించింది. ఎంసెట్, ఐ.ఐ.టి పరీక్షల్లో విద్యార్థులకు ర్యాంకులు సాధించపెట్టడం అనే ఏకైక లక్ష్యంతో ఈ కళాశాలలు చిత్రహింసల శిబిరాలుగా మారాయని చెప్పి, వారి యొక్క అభిప్రాయాలను తెలియచేయడం జరిగింది.

ఇవన్నీ ఒకవైపు జరుగుతుంటే, ఈనాడు ప్రభుత్వం విద్యార్థినుల ఆత్మహత్యలపై ఒక కమిటీని వేశామని చెపుతున్నది. ఈ సందర్భంగా నేను ప్రభుత్వాన్ని అడగదలచుకున్నాను. ఈ కమిటీలో ఉన్నటువంటి సభ్యులు ఎవరయితే ఉన్నారో వాళ్ల యొక్క బ్యాక్‌గ్రౌండ్ ఏమిటి? దాని గురించి ఆలోచన చేశామా? ఇప్పుడు ఏ రెసిడెన్షియల్ కాలేజీలో ఆత్మహత్యలు జరుగుతున్నాయో, దానికి ఎవరు బాధ్యులుగా ఉన్నారో, అటువంటి వాళ్లనే కమిటీలో సభ్యులుగా వేసినట్లయితే న్యాయం ఎక్కడ జరుగుతుందని నేను మనవి చేస్తున్నాను. ఉదాహరణకు, ఇంతకు ముందు తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత ఇంటర్మీడియేట్ క్వశ్చన్ పేపర్ లీకేజ్‌కు బాధ్యుడైన రామబ్రహ్మంపై యాక్షన్ తీసుకొంటామని చెప్పారు కాని, ఇంతవరకు ఏమి యాక్షన్ తీసుకున్నారో తెలియదు. ఆ లీకేజ్‌తో సంబంధం ఉన్న వాళ్లనే ఈనాడు ఈ కమిటీలో సభ్యులుగా వేశారు. అది వాస్తవమా, కాదా ఒకసారి ప్రభుత్వం తెలియచేయాలని కోరుతున్నాను. ఈ లీకేజ్ ఇష్యూ సందర్భంగా ఈ యొక్క శ్రీ చైతన్య రెసిడెన్షియల్ అనే కార్పోరేట్ కాలేజ్‌కి సంబంధించినటువంటి పి.ఎస్.రావు అరెస్టు అయిన విషయం వాస్తవమా, కాదా అని అడుగుతున్నాను. ఇటువంటి బ్యాక్‌గ్రౌండ్ నేపథ్యంలో అతని మీద ఎందుకు చర్య తీసుకోలేదని అడుగుతున్నాను.

అధ్యక్షా, ఇటీవలే మరణించిన సుమారెడ్డి వ్రాసిన లేఖ ఏదయితే ఉందో దానిని ఆ అమ్మాయి వ్రాయలేదని , కాలేజీ వాళ్లే క్రియేట్ చేశారని చెప్పి ఆ అమ్మాయి తల్లిదండ్రులు చెప్పడం జరిగింది. అదే రకంగా, అంతకుముందు జరిగినటువంటి ఆత్మహత్యల విషయాల్లో వాళ్ల పేరెంట్స్ వచ్చి, మా అమ్మాయిని ఇక్కడ కావాలని చంపివేశారని చెప్పి కంప్లయింట్స్ ఇచ్చినట్లయితే, ఆ కంప్లయింట్స్ మీద ప్రభుత్వం ఏమి చర్య తీసుకొందని చెప్పి ఈ సందర్భంగా అడుగుతున్నాను.

ఇటీవల నేషనల్ ఉమెన్స్ కమీషన్ వచ్చినపుడు ఈ సుమారెడ్డి కమీషన్ ఎదుట సాక్ష్యం ఇచ్చిన విషయం వాస్తవమేనా? కమీషన్‌ను కలిసి హాస్టల్‌లో జరుగుతున్న విషయాల్ని తెలియచేసిన మాట వాస్తవమేనా? దీనిని కప్పిపుచ్చుకోవడానికే, ఆ అమ్మాయి మీద మానసికంగా ఒత్తిడి తీసుకొని వచ్చి నందువల్లే ఆ అమ్మాయి ఆత్మహత్యకు పాల్పడిందనే విషయం నిజమేనా?నిజమయినట్లయితే ఆ కళాశాల యాజమాన్యం మీద ఏమి యాక్షన్ తీసుకొంటున్నారో తెలియచేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, ఈ సుమారెడ్డి ఆత్మహత్యకు ముందు ఇదే కళాశాలలో కట్టా సుహాసిని అనే అమ్మాయి ఆత్మహత్య చేసుకుంది. ఈ అమ్మాయి చనిపోయే ముందు ఆ అమ్మాయి తండ్రి హాస్టల్‌కు వచ్చి తన కూతురిని కలవాలనుకొంటే, హాస్టల్ వాళ్ల అనుమతిని నిరాకరించారు. ఆ హాస్టల్‌లో పరిస్థితి ఏమిటంటే, అందులో ఉండే విద్యార్థినులు వాళ్ల తల్లిదండ్రులకు ఉత్తరాలు వ్రాయకూడదు. ఒకవేళ వ్రాయాలనుకొంటే, వారి అనుమతి తీసుకొని వ్రాయాలి. వ్రాసిన తరువాత హాస్టల్ సిబ్బంది దానిని చదివిన తరువాతే పోస్ట్ చేస్తారు. ఒకవేళ హెల్త్ ప్రాబ్లమ్ గాని, బయట నుండి తల్లిదండ్రులకు ఇన్‌ఫర్మేషన్ గాని పేరెంట్స్‌కు వెళ్లి, పేరెంట్స్ హాస్టల్‌కు తమ పిల్లల్ని చూడటానికి వచ్చినా వారిని కలవనీయకుండా చేస్తున్నారు అని ఈ సందర్భంగా మనవి చేసుకుంటున్నాను.
ఉ.11.20

ఆ సుహాసిని అనే అమ్మాయి తండ్రి వస్తే, ఆమెను కలవనీయకపోతే, ఆయన హొటల్లో ఉన్నాడు. ఆ రోజు తన తండ్రి రాలేదని, ఆయనను కలవనీయకపోతే ఆ బాధతో ఆమె ఆత్మహత్య చేసుకుంది. ఇది వాస్తవంగా జరిగింది. మరి వాళ్ల మీద చర్య తీసుకుంటామని ఇంతకు ముందు ప్రభుత్వం చెప్పింది. ఇంతవరకూ ఏం చర్య తీసుకున్నారు? ఈ రోజు 27 వేల మంది విద్యార్థులు అక్కడ చదువుతూ వుంటే అక్కడ ఎన్ని సెక్షన్సు ఉన్నాయని అడుగుతున్నాను. హైకోర్టు ఆర్డరుతో ప్రతిసారీ ఎంతమంది ఎగ్జామినేషను రాస్తున్నారు? ఎంతమంది పెనాల్టీ కడుతున్నారో వాటి వివరాలు ఇవ్వండి. ఎన్ని సెంటర్సుకు పర్మిషను వుందో ఆ వివరాలు ఇవ్వమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఈరోజు ఈ యొక్క కార్పొరేట్ రెసిడెన్షియల్ కాలేజీలలో గవర్నమెంటు లెక్చరర్సు ఎంతమంది పని చేస్తున్నారు? వారి మీద ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంది? కార్పొరేట్ కాలేజీలలో పని చేయకుండా వెంటనే వారిని గవర్నమెంటు కాలేజీలకు రప్పించే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? ఎప్పటిలోగా ఈ కార్యక్రమాన్ని చేపడతారు? ఒకవేళ వారు రాకపోతే, లాంగ్ లీవు పెట్టి రాకుండా ఉన్న లెక్చరర్ల సర్వీసులను ఎందుకు టెర్మినేట్ చేయరు? అవసరమైతే దీనిని కంట్రోల్ చేయాలంటే రెసిడెన్షియల్ కాలేజీలకు కండిషన్సు పెట్టండి. ఫాలో కాని వారి రికగ్నిషను క్యాన్సిల్ చేయండి. లిమిట్ కంటే ఎవరు ఎక్కువగా ఎడ్మిట్ చేసుకున్నా, ఎగ్జామినేషను ఇచ్చినా వారి పర్మిషను రద్దు చేయాలని, రికగ్నిషను రద్దు చేయాలని ఈ సందర్భంగా నేను డిమాండు చేస్తున్నాను.

అదే విధంగా ఈ రోజు ఉన్న ర్యాంకింగ్ సిస్టంను కూడా ఎబాలిష్ చేయాలని కోరుతున్నాను. మార్కులను ప్రకటించే పద్ధతి తీసివేయాలి. పేపర్లో మార్కులు ప్రకటించి, పబ్లిసిటీ ఇచ్చే పద్ధతి, లేదా ర్యాంకులు ప్రకటించే పద్ధతి తీసివేయాలని, దానిని బ్యాన్ చేయాలని నేను ఈ సందర్భంగా కోరుతున్నాను.

ఈరోజు ఈ శ్రీ చైతన్య కాలేజీలో ఈ విషయమే కాకుండా మిగిలిన అనేక అక్రమాలు, చనిపోయిన కేసులు ప్రభుత్వ దృష్టికి రాలేదని, వాటిని ' హుషప్' చేశారని వదంతులున్నాయి. వాటి మీద వెంటనే చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

కార్పొరేట్ కాలేజీలలో అవినీతి, అక్రమ పద్ధతులు అవలంభించకుండా, విద్యారంగం కలుషితం కాకుండా చూడాలని, ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తూ , ఆత్మహత్య చేసుకున్న విద్యార్థినీ విద్యార్థుల ఆత్మకు శాంతి కలగాలంటే హైకోర్టు జడ్జి చేత న్యాయవిచారణ జరిపించాలని, తద్వారా ఇకముందైనా ఈ రకమైన ఆత్మహత్యలు జరగకుండా, పిల్లల భవిష్యత్తు పాడైపోకుండా, తల్లితండ్రులు క్షోభకు గురి కాకుండా చూడాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండు చేస్తూ, ప్రభుత్వం ఈ విషయాల మీద పాజిటివ్‌గా స్పందిస్తుందని ఆశిస్తూ, హైస్కూల్సులో 8,9,10 తరగతుల నుంచి ఎంసెట్ కల్చర్ స్ప్రెడ్ కాకుండా చూడాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

( డా.ఎమ్.వి. కృష్ణారావు అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, ప్రైవేటు రెసిడెన్షియల్ కాలేజీలు విద్యార్థులను పెడుతున్న మానసిక ఇబ్బందుల వల్ల విద్యార్థులు గురవుతున్న మానసిక క్షోభ ఒకసారి చెప్పడానికి పదాలు చాలవు. ఈ పరిస్థితి ఎందుకు దాపురిస్తోందని ప్రభుత్వం వైపునుంచి ఒక సరైన విచారణ జరపాల్సిన అవసరం ఉంది. ప్రత్యేకించి ఈమధ్యకాలంలో రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఆత్మహత్యలకు గురవుతున్నారు. పోనీ ఇవి కోఎడ్యుకేషన్ కళాశాలలా అంటే కావు. ప్రత్యేకించి బాలికలకు సంబంధించిన కళాశాల్లోనే ఈ రకమైన సూయిసైడ్సు జరుగుతున్నాయంటే దానికి యాజమాన్యం ఎంత కఠోరంగా, కఠినంగా వ్యవహరిస్తున్నారో నేను స్వయంగా విజయవాడలో చూడటం జరిగింది. నేను మా పాపను 'నలందా ' కాలేజీలో చదివిస్తున్నాను. కొన్ని వస్తువులు ఇచ్చాము. అంతకు ముందున్న వారికి చెప్పాము. హెరాస్‌మెంట్ ఎంత ఉందంటే, నాకళ్ల ముందు జరిగితే, నా పరిధిలో లేకపోయినప్పటికీ తగిన విధంగా నేను మందలించవలసిన పరిస్థితి వచ్చింది. శాసనసభ్యుడనని తెలిసి కూడా ఈ విధంగా చేస్తున్నారంటే, మరి ఇతరుల పిల్లలు ఆత్మహత్యలకు గురికాక ఏమవుతారు? ప్రభుత్వ కళాశాలల్లో తగిన ప్రోత్సాహకాలు లేకపోవడం వల్ల , సదుపాయాలు లేకపోవడం వల్ల, ర్యాంకులు రాకపోవడం వల్ల, సరైన పద్ధతులలో విద్యార్థులు ఉత్తీర్ణులు కాకపోవడం వల్ల ప్రైవేటు కళాశాలలవైపు మొగ్గు చూపిస్తున్నారు. వీరు పేరలల్ ఇంటర్మీడియెట్ బోర్డు నడిపిస్తున్న పరిస్థితి ఉంది. శ్రీ చైతన్య గాని, మరో కళాశాల గాని పేర్లల్ ఇంటర్మీడియెట్ బోర్డు నడిపించే స్ట్రెంగ్త్ కలిగి వుంటే ఈ ప్రభుత్వానికి అసలు ఏమీ పట్టడమే లేదు. వీటి మీద ఏమి చర్యలు తీసుకుంటున్నారు? అసలు తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఏ కాలేజీలలో చదివిస్తున్నారు? వారికిస్తున్న టి.సి.లు మెమోలు ఏ కాలేజీ పేరు మీద ఇస్తున్నారు? ఈ రకంగా చేస్తూ వుంటే, ప్రజల ధనంతో కొందరు కుబేరులవుతూవుంటే ప్రభుత్వం ప్రేక్షక పాత్ర వహిస్తోంది. ఇది ఏ రకంగా న్యాయం? ప్రభుత్వం చేయాల్సిన, నిర్వహించవలసిన బాధ్యతేనా ఇది? ఈ విషయంలో కఠినంగా వ్యవహరించకపోవడం వల్ల ప్రైవేటు కళాశాలలు పెట్రేగిపోతున్నాయి. ఎలక్షన్సు కంటే కూడా ఎక్కువ మితిమీరి ప్రచారాలు చేస్తున్నారు. అడ్మిషనుకు ఇంత ఇస్తామని ప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వానికి పైస చెల్లించే పరిస్థితి లేదు. మెస్ ఛార్జీల పేరు మీద వేలాది రూపాయలు వసూలు చేసి, తల్లిదండ్రులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నారు. తమ పిల్లలు భవిష్యత్తులో ముందుకు పోవాలనుకుని తల్లిదండ్రులు భావిస్తారు. అటువంటి పరిస్థితులలో వారిని ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్న పరిస్థితి ఇది. వీటిని గురించి ఆలోచించవలసిన అవసరం వుంది. శ్రీ చైతన్య కళాశాకు సంబంధించిన వారు పేపరు లీకేజీ కేసులో ఉన్నారని వదంతులున్నాయి. అటువంటి పెద్ద మనుషులు ఉండటం వాస్తవమైతే ఎందుకు ఆ రకంగా స్ట్రెంగ్త్ పెరిగిపోతోంది? దీనివెనుక ఎవరి ప్రోద్బలం లేదా? 25 వేల మంది స్ట్రెంగ్త్ మెయిన్‌టైన్ చేస్తున్నారు. దీని వల్ల విద్యార్థులకు నష్టం జరుగుతుంది. అసలు విద్యార్థుల మానసిక స్థాయికి మించి సిలబసు ఉంటోంది. ఇలా ఉండటం వల్ల కూడా వారు సిలబసు కంప్లీట్ చేయడానికి ఇబ్బందులు పెట్టడం, దానికి రోజువారీ పరీక్షలు పెట్టడం యాజమాన్యం చేస్తున్నారు. మార్కులు తక్కువ వస్తే ఇంటికి రాయడం వంటి చర్యల వల్ల విద్యార్థులు మానసిక క్షోభకు గురవుతున్నారు. అసలు వారి స్థాయికి తగిన సిలబసు ఉందా ఎక్కువ వుందా అనేది ఆలోచించవలసిన అవసరం ఉంది. హైదరాబాదు, రాజమండ్రిలలో కొంతమంది విద్యార్థులు ఎవరికీ చెప్పకుండా అదృశ్యమైపోయారు. మానవహక్కుల వారు నోటీసులు ఇచ్చే పరిస్థితి వచ్చిందంటే ఎంత కఠినమైన పద్ధతులలో ఇబ్బందులకు గురి చేస్తున్నారో ఆలోచించవలసిన పరిస్థితి వుంది.

Comment [R1]: psd/mmg

ఇది నేను నా స్వయంగా చూచిన అనుభవంతో చెబుతున్నాను . శ్రీ చైతన్య కాలేజిలో చదివే విద్యార్థులు నా కానిస్టిట్యుయెన్సీలో 30, 40 మంది ఉన్నారు . వారి తల్లిదండ్రులంతా మా పిల్లలను వెనక్కు తెచ్చుకున్నాము, కాలేజివారి బిహేవియర్ బాగాలేదు . ఉదయం 6 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు వారిని కఠోర పరిశ్రమ పెట్టి మానసికంగా వారిని హింసించే ఉదంతాలు చాలా వుంటాయి అని అంటున్నారు . వీటన్నింటినీ ప్రభుత్వం ఆలోచించాలి . ఆ విధంగా కాకుండా మనం వూరుకుంటే వారు ఒకవైపు నుండి పేట్రేగిపోవడం, ప్రభుత్వరంగం, ప్రభుత్వ కళాశాలలు, పూర్తిగా నిర్వీర్యం అయి, ప్రైవేటు పెద్దలు, వారివలననే అంతా లాభం కలుగుతుందనే విధానం వలన ఈ మోజు పెరిగింది . దీనికి పరోక్షంగా ప్రభుత్వం పూర్తి మద్దతు చేసింది కాబట్టి దీనిని పరిశీలించాలని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను . కళాశాల విద్యార్థులు అనేక రకాల వత్తిడులకు గురవుతున్న విషయం కూడా మనం పత్రికలలో చూస్తూనే వున్నాము . ముఖ్యమంత్రిగారు కూడా దీనిపై రియాక్ట్ అయ్యారు . వారిమీద యాక్షన్ తీసుకోమని అన్నారు . యాజమాన్యంపై ఏదయినా చర్య తీసుకున్నారా, ఇతరుల మీద చర్య తీసుకున్నారా, ఈ విధమయిన సంఘటనలు మళ్లీ ఉత్పన్నం కాకుండా కఠినమైన చర్యలు తీసుకున్నారా లేదా అని ఆలోచించాల్సిన అవసరం ఉంది . పూర్తిగా ప్రైవేటైజేషన్ మోజులో వున్న మన పాలకులు దీనివలన వచ్చిన దుష్పరిణామాలను పూర్తిగా దృష్టిలో వుంచుకోవాలి . ఇది పూర్తిగా లాలూచీ అయి ఇస్తున్నారు . ఇంటర్మీడియట్ బోర్డు పూర్తిగా ఒక మాట చెప్పాలంటే నోరులేకుండా, ఆలోచించకుండా చేసిన కెపాసిటీ ప్రైవేటు యాజమాన్యానికి ఉందని గుర్తు చేస్తున్నాను . ఈ రోజు వున్న పరిస్థితిలో వీటిని ఆలోచించి వీటి యాక్టివిటీస్ పైన ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకున్నామని అంటోంది, కొన్ని తీసుకోబోతున్నామని అంటున్నది . అవి ఏరకమైన చర్యలు ? ఈనాడు చాలామంది తల్లిదండ్రులు , సిపి ఐ (ఎం) డిమాండ్ చేస్తున్నది . ఈ రకమైన, ఆందోళనకరమైన పరిణామం సరైనది కాదు . ప్రైవేటు యాజమాన్యాలను కరక్టు చేయాల్సిన అవసరం ఉంది . ఉత్తరాలు రాస్తే చదవడం, అది ఏమయినా జైలా ? చెరసారా ? తల్లిదండ్రులకు కనీసం విషయాలు రాయడం తప్పా ? తెలియడం తప్పా ? ఏమిటిది ? ఇంత దుర్మార్గమయిన పరిస్థితి వుండడం సభ్యసమాజంలో ఏ రకంగా తగిన విషయం అని అడుగుతున్నాను . ఇప్పుడున్న పరిస్థితిలో, ప్రభుత్వవైఖరి ఖచ్చితంగా ఉండకపోవడం వలన ఇదంతా జరుగుతోంది . ఇప్పుడయినా ప్రభుత్వం ఈ యాజమాన్యాలపై కఠినమైన చర్య తీసుకోవలసిన అవసరం ఉంది . అప్పుడు మాత్రమే విద్యార్థులలో గాని, తల్లిదండ్రులలో గానీ కొంతవరకు మానసిక స్థైర్యం కలగడానికి అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాను .

డా . జి . కుతూహలమ్మ (వేపంజేరి) ః అధ్యక్షా, ఈరోజు విద్యావ్యవస్థ చూస్తే దేవాలయాలుగా వుండాల్సిన కళాశాలలు , ఒక ప్రైవేటు కళాశాలలే కాకుండా గవర్నమెంట్ మేనేజ్డ్ కళాశాలలు కూడా కొన్నిచోట్ల ఈవిధమయిన బలిపీఠాలుగా మారుతున్నాయి . ఇది ఆలోచిస్తే భవిష్యత్తు మీద ఏమాత్రం ఆశ, రక్షణ లేని పరిస్థితి ఉంది . ముఖ్యంగా ఈనాటి బాలలే రేపటి పౌరులు అంటూరు . ఇక్కడ చూస్తే విద్యకు పంపితే వారు శవాలుగా మారి ఇండ్లకు చేరుతున్నారు . ఇవన్నీ చూస్తే ఈ ప్రైవేటు పాఠశాలలు గానీ , కళాశాలలు గానీ వ్యాపారసంస్థలుగా లేకపోతే కొ న్ని అక్రమ కృత్యాలుగానీ ... క్షమించాలి, నేరుగా చెప్పడానికి అభ్యంతరకరంగా వుంటుంది . అక్రమవ్యాపారాలు చేసే అవినీతి నిలయాలుగా మారుతున్నాయి . రోజూ పేపర్లో చూస్తుంటే తల్లిదండ్రులకు భయం వేస్తుంటుంది . మన పిల్లలను చదివించాలా, లేకపోతే విద్యలేకుండా నిరక్షరాస్యులుగా ఉంచాలా అని ఆలోచన చేయడం కూడా సహజం . ఒక రోజు పేపర్లో ' రాలిపోయిన విద్యాసుమం ' ఇంకొకరోజు పేపర్లో 'సుమ మృతికి యాజమాన్యమే కారణం ' ' మరో విద్యార్థిని ఆత్మహత్యా ప్రయత్నం ' ' మా ఫీలింగ్స్‌ను అర్థం చేసుకోండని ఒకరోజు విద్యార్థినులు పేపర్లో ప్రకటన ' ఈవిధంగా ఉన్న పరిస్థితిలో మరణ వాంగ్మూలం రాసి చనిపోతున్నారు . ఈ విద్యా నిలయాల్లో ఇలా వుంటే అనాధ బాలికపై అత్యాచారం, స్వప్న హత్యపై వీడని మిస్టరీ, డిటెక్టివ్ నవలల్లో పుస్తకాల పేర్లు చెప్పుకునేదానికి పనికివచ్చే విధంగా ఉంది . కొన్ని చోట్లయితే హత్యచేసి ఆత్మహత్యలుగా మలుపు తిప్పుతున్నారు . '

మలుపు తిరిగిన లలిత కేసు ' ' ఆత్మహత్య కాదు . హత్య ' కళాశాల నిర్వాహకులు ర్యాంకులు బాగా రావాలని విద్యార్థులను బాధిస్తున్నారు . వారి కాలేజీకి మంచి పేరు రావాలని వారు చేసున్నారు . మరి కొన్ని చోట్ల ' అదృశ్యం అయిన అమ్మాయిల కోసం గాలింపు చర్యలు ' ఈ విధంగా విద్యాసంస్థలు ఉన్నాయి . కాలేజీలు నడిపేవారికి ఏ ప్రాతిపదికన అనుమతి మంజూరు చేస్తున్నారో మాకైతే తెలియదు . వారికి తగు నిబంధనలు పెడితే కొంతవరకు అదుపుచేయడానికి అవకాశం ఉంటుంది . విద్యాసంస్థలలో మంచి రక్షణ వుండేవిధంగా మేనేజ్డు హాస్టల్స్ వున్నాయి . వార్డెన్లు కూడా వారికి కూడా పిల్లలు వుంటారు . వారి మాదిరిగానే హాస్టల్‌మేట్స్‌ను చూసుకోవాలి . వారి పిల్లలు ఏవిధంగా ఉండాలని అనుకుంటారో అదేవిధంగా ఇతరుల పిల్లలు కూడా వారిని నమ్మి పంపినందుకు వారికి ఆప్యాయతానురాగాలు చూపించాలనే పద్ధతి ఉండాలి . ర్యాంకులు రాకపోతే ఆ పిల్లలకు బాగా కోచింగ్ ఇవ్వడం అనే పద్ధతి, వారికి తెలియజేయాల్సిన విధంగా తెలియజేయకుండా , మీకు వేరే యావగేషన్స్ ఉన్నాయి అని వారు బాగా బాధపడేవిధంగా నిందారోపణలు చేస్తున్నారు . అంతే కాకుండా వారు మానసికంగా దెబ్బతినకుండా హెల్త్ చెకప్‌లు కూడా చేయించాలి . ఆ విధంగా కాకుండా వారిని ఒకవిధమయిన మెంటల్ హెరాస్‌మెంట్‌కు గురయ్యేవిధంగా మాట్లాడుతున్నారు . టీనేజి అమ్మాయిలు ఇవన్నీ మానసికంగా తీసుకుని మెంటల్ డిస్ట్రెస్‌కు లోనయి ఆత్మహత్యలు చేసుకునేదానికి ఒకవిధంగా ప్రోత్సహించే విధంగా ఈ పరిస్థితి రూపొందుతుంది . తల్లిదండ్రులు మంచి కాలేజి అని ప్రకటనలు చూచి మోసపోతున్నారు . దూరం అయినా, ఖర్చుతో కూడుకున్నా కూడా ఆర్థిక పరిస్థితి అనుమతించకపోయినా లెక్క చేయకుండా కుటుంబఖర్చులను పరిమితం చేసుకొని అధికఫీజులు కట్టి ఆ కళాశాలకు, హాస్టల్స్‌కు పంపడం జరుగుతోంది . పోయిన బిడ్డ మళ్లీ తిరిగి వస్తారనే నమ్మకం లేని పరిస్థితిలో తల్లిదండ్రులు తమ పిల్లలను కాలేజీకి పంపుతున్నారు . ఇటువంటి పరిస్థితిలో యాజమాన్యం గాని, ప్రభుత్వం గానీ విద్యార్థుల శ్రేయస్సు దృష్ట్యా కొన్ని నిబంధనలను పెడితే కొంతమేరకు ఆగవచ్చు అని నేను భావిస్తున్నాను .

ఇందుకు సంబంధించి ఒక అధ్యయన కమిటీ వేశారని చెప్పడం జరిగింది . కమిటీ 15 రోజులలో తమ రిపోర్టు ఇవ్వాలని కూడా ముఖ్యమంత్రిగారు ఆదేశాలు ఇచ్చారు . ఆ కమిటీలో వున్న సభ్యులు కూడా ఒక మంచి పరిస్థితిలో నిర్దిష్టంగా ఎక్కడా కూడా పక్షపాత ధోరణి లేకుండా , అవినీతికి అవకాశం లేకుండా ఉండేవిధంగా రిపోర్టు ఇస్తే బాగుంటుంది . వారికి కూడా కొన్ని నిబంధనలు గైడ్‌లైన్స్ ఏర్పాటు చేయవలసి ఉంది . ఆ విధంగా కాకుండా తప్పుడు రిపోర్టు ఇస్తే వారిమీద కూడా చర్య తీసుకునేవిధంగా నిబంధనలు ఉండాలని మనవిచేస్తున్నాను .

ఉ.11.40

Comment [R2]: bpr/mmg

కాలేజీలలో చేర్పించినపుడు 'ర్యాగింగ్ సిస్టమ్'ను విద్యార్థులు పాటిస్తారు. ఆ ర్యాగింగ్ సిస్టమ్ కొత్తగా కాలేజీకి వచ్చిన పిల్లలకు, భవిష్యత్తులో ఉన్నత చదువులను చదువుకుని బాగా రాణించాలి, ఉన్నత ప్రమాణాలతో జీవనం గడపాలి అనుకునే వారికి ఒక అశనిపాతంలా పరిణమించింది. వేరే ఊరు నుంచి ఆ ఊరికి వచ్చి చదువుకునే వారు కొంత మానసికంగా 'హోమ్‌సిక్‌నెస్'తో బాధ పడుతుంటారు. అక్కడ ర్యాగింగ్‌ను చూసి వారు మెంటల్‌గా అప్‌సెట్ అయ్యే ప్రమాదం వుంది. అంతే కాకుండా, చదువు వద్దని ఇంటికి వెళ్లిపోతే, ఎంతో డబ్బు ఖర్చు పెట్టి నిన్ను చదివిస్తే, చదువు ఒదిలిపెట్టి ఇంటికి వచ్చేస్తావా అని తల్లితండ్రుల నిందలకు గురి కావలసి వస్తుందని వారు ఆత్మహత్యలు చేసుకునే ప్రమాదం కూడా వుంది. అందుచేత ఈ ర్యాగింగ్ సిస్టమ్‌ను రూపుమాపడానికి ప్రభుత్వం తగిన చర్యలను తీసుకోవాలి.

అదే విధంగా కళాశాలలకు గుర్తింపు ఇచ్చే విధానాన్ని కట్టుదిట్టం చేసి, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వున్న కళాశాలల గుర్తింపును ప్రభుత్వం రద్దు చేయాలి. అలాగే ర్యాంక్ సిస్టమ్ వుంది. ర్యాంక్ సిస్టమ్ వల్ల విద్యార్థులపై మానసిక ఒత్తిడి పెరుగుతోంది. విద్యార్థులలో పోటీ తత్వం బాగా పెరిగి వారు మెంటల్ డిస్ట్రెస్‌కు గురవుతున్నారు. ఒక్కొక్కసారి అందరికన్నా నాకు తక్కువ ర్యాంక్ వచ్చిందనే న్యూనతా భావంతో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. యాజమాన్యాలలో పోటీ తత్వం

పెరిగి వ్యాపార ధోరణులకు పాల్పడుతున్నారు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని అధ్యయన కమిటీ ఒక మంచి రిపోర్ట్‌ను రూపొందిస్తారని నేను ఆశిస్తున్నాను. ఆ రిపోర్ట్ వచ్చిన తరువాత కళాశాలల గుర్తింపు విధానాన్ని కట్టుదిట్టం చేయాలి.

మా పిల్లలకు 'ఎంసెట్' మాత్రమే మంచి భవిష్యత్తును ఇస్తుంది అనే ఆలోచనను తల్లితండ్రులు మార్చుకోవాలి. ఎం.బి.బి.ఎస్.లో కాని, ఇంజనీరింగ్‌లో కాని చేరి, తద్వారా తెచ్చుకున్న ఉద్యోగాలే తమ పిల్లల తెలివి తేటలకు ప్రామాణికం అని అనుకోకుండా పిల్లల మనస్తత్వాన్ని తెలుసుకొని, వారు ఏ సబ్జెక్ట్‌పైన ఆసక్తిని కనబరుస్తున్నారో దానిని గమనించి తల్లితండ్రులు చదివిస్తే, పిల్లలు ఆ సబ్జెక్ట్‌కు సంబంధించిన చదువులలో ముందుకు వచ్చే అవకాశం వుంటుంది. కాబట్టి ఇవన్నీ గుర్తించి, పెరిగే పిల్లల మానసిక పరిస్థితిని గుర్తించి, మంచి వాతావరణంలో విద్యనభ్యసించే వాతావరణాన్ని కల్పించాలి.

కళాశాలలకు ఇచ్చిన గుర్తింపును దుర్వినియోగం చేసుకుని, దొంగ వ్యాపారంలాగ విద్యను మలచుకుని డబ్బు గడించాలనే ఏకైక దురుద్దేశ్యంతో కళాశాలలను నడుపుతున్న యాజమాన్యాలను కఠినంగా శిక్షించాలి. అధ్యయన కమిటీ ఇచ్చిన రిపోర్ట్‌లో పేర్కొన్న సూచనలకు, పరిస్థితులకు భిన్నంగా ఏ కళాశాలలైతే నడుస్తున్నాయో, వాటిని శిక్షించే విధంగా, గుర్తింపును రద్దు చేసే విధంగా నిబంధనలను రూపొందించాలి. దర్యాప్తులో దోషులుగా రుజువైన కళాశాలల యాజమాన్యాలను కఠినంగా శిక్షించే విధానం వుండాలి. ప్రస్తుత పరిస్థితులు ఏ ఒక్క హైదరాబాదు నగరానికో, లేక మరే ఒక్క జిల్లాకో పరిమితం కాదు, రాష్ట్రం మొత్తం మీద అనేక గ్రామీణ ప్రాంతాలలో నడపబడుతున్న ప్రైవేటు కళాశాలలు అవినీతి నిలయాలుగా మారుతున్నాయి.

ప్రతి రోజూ అనేక సంఘటనలు వెలుగులోకివస్తున్నాయి. స్వప్న, కళావతి, పద్మ, సుమ అనే కాకుండా ఎంతోమంది అమ్మాయిలు బలవుతున్నారు. దీనికి ఫుల్‌స్టాప్ పెట్టాలంటే, ఒక హౌజ్ కమిటీని వేసినట్లయితే నిజ నిర్ధారణను చేసి, ఆడపిల్లల ప్రాణాలను బలి తీసుకుంటున్న వారిని శిక్షించి, అనేక మంది విద్యార్థులకు న్యాయం చేయడానికి అవకాశం వుంటుంది కాబట్టి ఒక హౌజ్ కమిటీని వేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కరణం రామచంద్ర రావు : అధ్యక్షా, విద్యార్థినుల ఆత్మహత్యలకు సంబంధించిన ప్రస్తావనపై గౌరవ శాసనసభ్యులు శ్రీ ఇంద్రసేనారెడ్డి గారు, నోముల నర్సింహయ్యగారు, కుతూహలమ్మగారు, వారి ఆవేదనను వ్యక్తం చేస్తూ కొన్ని సూచనలను కూడా చేసారు. ఈ విషయంగా ప్రభుత్వానికి ఎవరిపైనా ఉదాసీన వైఖరి లేనే లేదు. తప్పు చేసిన వారిపైన కఠిన చర్యలను తీసుకోవాలనేదే ప్రభుత్వ లక్ష్యం. దానితోపాటుగా 'నాలెడ్జ్ సొసైటీ'లను తయారు చేయాలి, విద్యా వ్యవస్థకి అనువైన వాతావరణాన్ని సృష్టించాలి, ప్రభుత్వ పరంగా నడపబడుతున్న కళాశాలల ద్వారా, ప్రైవేటు యాజమాన్యాల ద్వారా ఉన్నత విద్యకు విస్తృత అవకాశాలను కల్పించాలి, భావి భారత పౌరుల ఆలోచనా సరళిలో, విజ్ఞానవంతులైన విద్యార్థినీ విద్యార్థులను తయారు చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. ఆ లక్ష్యంతోనే ప్రభుత్వ కార్యక్రమాలు నడుస్తున్నాయి.

ఆ సందర్భంగా ఒకసారి చూసినట్లయితే, మొత్తం మన రాష్ట్రంలో 2300 పైచిలుకు కళాశాలలున్నాయి. 521 ప్రభుత్వ కళాశాలలున్నాయి, 300 పై చిలుకు ఎయిడెడ్ కళాశాలలున్నాయి, 1300 చిల్లర ప్రైవేటు యాజమాన్యాల క్రింద నడిచే కళాశాలలున్నాయి. చైతన్య కళాశాలలో, ఈ 5, 6 మాసాలలో ముగ్గురు అమ్మాయిలు ఆత్మహత్యలు చేసుకోవడం, గుంటూరులోని వికాస్ కళాశాలలో ఒక అమ్మాయి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది అనే మాట వాస్తవం, ఇది చాలా విచారించదగ్గ విషయం. దానిపైన ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటనే ప్రశ్న వెంటనే ఉత్పన్నమవుతుంది.

మొన్నటి సంఘటన జరిగిన వెంటనే కృష్ణా జిల్లా కలెక్టర్ గారితో ఎంక్వైరీ చేయించి, అక్కడ వాస్తవ పరిస్థితులను గురించి ఒక రిపోర్ట్ తెప్పించుకోవడం జరిగింది. అది సరిపోదనే ఉద్దేశ్యంతో వీరారెడ్డిగారి అధ్యక్షతన 11 మంది సభ్యులతో ఒక కమిటీని వేసి,

వివిధ అంశాలతో సమగ్రమైన అధ్యయనం చేసి, ఒక నివేదికను ఇవ్వమని వారిని పంపించడం జరిగింది. ఇదే కాకుండా ముఖ్య మంత్రిగారు -- నాతోపాటు, స్కూల్ ఎడ్యుకేషన్ మినిస్టర్ గారు, టెక్నికల్ ఎడ్యుకేషన్ మినిస్టర్‌గారు సభ్యులుగా గల ఒక కమిటీని వేయడం జరిగింది. ప్రైవేటు కళాశాలలకు సంబంధించి ఒక సమగ్రమైన చర్చను జరిపి, అందరి అభిప్రాయలను తెలుసుకొని సమర్ధవంతంగా అవి పనిచేయడానికి ఒక అనువైన వాతావరణం కల్పించడానికి వీలుగా ఆ కమిటీని వేయడం జరిగింది.

ఈ విషయంగా ఇంద్రసేనారెడ్డిగారు కొన్ని సూచనలను కూడా చేసారు. ముఖ్యంగా ఎక్సెస్ అడ్మిషన్ల వల్ల ఈ ప్రాబ్లమ్స్ వస్తున్నాయని అందరి ఆలోచలలోనుంచి వచ్చింది. చైతన్య కళాశాలలో 25,000 పై చిలుకు విద్యార్థులున్నారని చెప్పారు, అది సరికాదు. 19,400 మంది విద్యార్థులు చైతన్య కళాశాల యాజమాన్యంలోని 5 విద్యా సంస్థలలో చదువుతున్నారు. అందులో జూనియర్ కళాశాలల్లో కొందరు, 'ఎంసెట్' కోచింగ్ సెంటర్లలో కొందరు చదువుతున్నారు. ఈ విధంగా కొన్ని కొన్ని ప్రాంతాలలో ఒకే యాజమాన్యం క్రింద ఎక్కువ మంది విద్యార్థులు చదువుతున్నారు. అడ్మిషన్లను నియంత్రించాలి, విద్యా సంస్థలను సమర్ధవంతంగా నడిపించడానికి అనువైన వాతావరణం కల్పించాలనేది ప్రభుత్వ లక్ష్యం.

అటువైపుగా ప్రభుత్వం ఆలోచన చేసి జి.ఒ.ఎంఎస్.114 ద్వారా ఉత్తర్వులను ఇవ్వడం జరిగింది. అది వచ్చే సంవత్సరం నుంచి అమలులోకి రావడం జరుగుతుంది. గత సంవత్సరం కాని, ఈ సంవత్సరం కాని దానిని ఎందుకు ఇంప్లిమెంట్ చేయలేకపోయారని మీరు అడగవచ్చు. ఎందుకంటే, 1998లో ప్రైవేటు యాజమాన్యాల వారు హైకోర్టులో ఒక రిట్ పిటిషన్ వేసారు. ఆ సందర్భంలో ప్రభుత్వ వాదనను వినిపించడం జరిగింది. లాస్ట్ ఇయర్ కూడా ఎక్సెస్ అడ్మిషన్స్ సమస్య వచ్చింది. అసలు ఎక్సెస్ అడ్మిషన్ అంటే ఏమిటి అనే దాని మీద హైకోర్టులో ఒక చర్చ జరిగింది. ఇంతకు మునుపే ఒక కళాశాల పెట్టినపుడు, గత సంవత్సరం శాంక్షన్ చేసిన సెక్షన్స్ కాకుండా అదనంగా వారు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పెట్టుకుని, ప్రతి సంవత్సరం అఫిలియేషన్స్ తీసుకుని అడిషనల్ సెక్షన్స్ నడిపిస్తున్నారు. లాస్ట్ ఇయర్ వున్నంత స్ట్రెంగ్తే ఈ సంవత్సరం ఇవ్వాలా, అసలు ఎక్సెస్ అడ్మిషన్ ఏది అనేది చర్చ జరిగింది. హైకోర్టులో జడ్జిగారు ఇచ్చిన సూచన మేరకు గత సంవత్సరం వరకు ఎన్ని అడ్మిషన్స్ వున్నాయో చూసి మన రూల్స్ ప్రకారం ఉదాహరణకు 80 మందిని అడ్మిట్ చేసుకోవలసి వస్తే ఓవర్ అండ్ అబవ్ 10 % మంది వుండవచ్చు.

ఉ.11.50

Comment [R3]: snm/bvr

అయితే గత సంవత్సరం వరకూ ఎన్ని సెక్షన్స్ నడుస్తూ ఉన్నాయో, వారిని రెగ్యులరైజ్ అభ్యర్థులుగా ట్రీట్ చేస్తూ, ఓవర్ అండ్ అబౌ పిల్లలకి పెనాల్టీ వేయాలని కోర్ట్ నుండి వచ్చింది. దానిమేరకు, 250 మందికి పెనాల్టీ వేయడం జరిగింది. దీనిని దృష్టిలో పెట్టుకొని ఇక ముందు ఇటువంటి ఇబ్బందులు రాకూడదని విద్యార్థులు మంచి వాతావరణంలో ఉండేలా,కళాశాలల యాజమాన్యాలు ఒక నియంత్రణ క్రింద ఉండాలనే లక్ష్యంతో జి.వో.నెం:104 ఇష్యూ చేయడం జరిగింది. అందువల్ల ఎట్టి పరిస్థితిలోనూ ఎక్కువ విద్యార్థులను తీసుకోవడానికి వీలు లేదని పెట్టడం జరిగింది. ఈ విధంగా కోర్ట్ ఆదేశాలు ఉన్నాయి కాబట్టి వచ్చే అకడమిక్ ఇయర్‌కి దీనిని వర్తింపచేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. అదే విధంగా, అఫిలియేషన్ విషయంలోగాని, ఇతర క్యారికులమ్ విషయంలోనూ ఆలోచనలు నడుస్తున్నాయి. దానిలో వారికి కావలసిన అఫిలియేషన్ కోసం ప్రతిసారి ఇంటర్మీడియట్ బోర్డ్‌కి రాకుండా ఉండడానికి పర్మనెంట్ అఫిలియేషన్ ఇవ్వడానికి కావలసిన సూచనలు జి.వోలో పొందుపరచే విధానాన్ని సరళీకృతం చేయడం జరిగింది.

ఈ మధ్యన ఎన్నో సంఘటనలు జరిగాయి. అటువంటివి పునరావృత్తం కాకుండా ఉండేందుకు, అసలు వీరంతా మానసిక వత్తిళ్ల వల్లనా, సిలబస్ క్యారికులమ్ వల్లనా, అక్కడున్న హైజీనిక్ కండీషన్స్ వల్లనా అనే విషయాలను సమగ్రంగా విచారణ

చేయడానికిగాను ఒక కమిటినివేయడం జరిగింది. ఆ కమిటి సభ్యుల్లో ఒకరు గతంలో ఒక కేసుకి సంబంధించిన వ్యక్తిఅని అన్నారు. అది సరయినది కాదు. రామచంద్రరావుగారు, డి.ఇ.వొ, కరీంనగర్‌గా పని చేస్తున్నారు. ప్రాసిక్యూషన్ పక్షాన వారు సాక్ష్యం చెప్పడానికి ఉన్నారుతప్ప ఆ కేసుకి వారికి ఏ సంబంధం లేదు. ఆ కమిటీలో ఎడ్యుకేషనిస్ట్, సైక్రియాటిస్ట్, న్యూట్రీషనిస్ట్, ముగ్గురు, నలుగురు ప్రైవేట్ విద్యాసంస్థలకు చెందిన వ్యక్తులను పెట్టడం జరిగింది. ఒకరికి రెసిడెన్షియల్ కాలేజ్ ఉంది. మిగతా ముగ్గురికి రెసిడెన్షియల్ కాలేజీలు లేవు. సదరు రంగంలో విద్యావంతులుగా ఉన్నవారు, విద్యా సంస్థలు నడిపేవారు కమిటీలో ఉంటే సరయిన సూచనలు ఇస్తారనీ, తద్వారా ప్రభుత్వం సరయిన చర్యలు తీసుకోవడానికి అనువైన పరిస్థితులు ఏర్పడతాయని వారిని సభ్యులుగా పెట్టడం జరిగిందితప్ప వేరే కాదు. మిగతా వారిని ఆఫీసర్స్ అసిస్టెంట్‌గా పెట్టాము. ఈ విధంగా వివిధ రంగాలలో నిష్ణాతులైన వ్యక్తులతో కమిటీని వేశాము. ఆయా కళాశాలల్లో అన్ హైజీనిక్ కండీషన్స్ ఉన్నా, ఇతరత్రా వాతావరణ సమస్యలున్నా వాటన్నింటి గురించి అధ్యయనం చేసి ప్రభుత్వానికి సూచనలు ఇవ్వాలని వారికి చెప్పడం జరిగింది. ఆ విధంగా కమిటి స్కోప్‌ని విస్తృత పరిచాము. సమగ్ర విచారణ చేయాలని చెప్పాము.

ఇప్పుడు ప్రభుత్వ పరంగా అన్ని ప్రైవేట్ కళాశాలల్లో ఆదేశాలు ఇచ్చాము. అక్కడ విద్యార్థులకు సెలవుల్లో పరీక్షలు పెట్టవద్దనీ, సెలవుల్లో కళాశాలలు నడపవద్దని, టర్మ్ హాలిడేస్ తప్పకుండా ఇవ్వాలనీ, రోజుకు రెండు గంటలు రిక్రియేషన్ కోసం సమయం కేటాయించాలనీ ఈ విధంగా చేసినట్లయితే విద్యార్థులకు మానసిక ఉల్లాసం, ఉత్తేజం పెంచడానికీ, ఒక మంచి వాతావరణంలో వారు ఉండడానికి అనువైన అవకాశాలు కల్పించడానికిగాను నిర్ణయాలు తీసుకొని ప్రభుత్వపరంగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇవన్నీ అమలు జరిగేటట్లుగా మా ఇన్స్‌పెక్టింగ్ అధికారులు చూస్తున్నారు. ప్రైవేట్ కళాశాలలకు ఇంత మంది విద్యార్థులు ఎందుకు వెళుతున్నారనే ఆలోచన చేసినట్లయితే, ప్రతిభావంతులయిన విద్యార్థులను తయారుచేయాలనే కోర్కె తల్లిదండ్రులకు ఉండడం సహజమే. ఆ కళాశాలలకు అనుమతిని ఇచ్చే బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. కాబట్టి ముఖ్యంగా యమ్‌సెట్ కోచింగ్ సెంటర్స్‌ల్లోకి అందరూ వెళుతున్నారు. డబ్బులు ఎక్కువయినా, తల్లిదండ్రులు పిల్లలను పంపుతున్నారు. కాబట్టి ప్రభుత్వ కళాశాలలకు ఈ అవకాశం కల్పిస్తే ఈ ప్రభుత్వ కళాశాలలవైపు కూడా పిల్లలు ఆకర్షితులవుతారని, ఈ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ కళాశాలల్లోకూడా ఈ సంవత్సరం నామినల్ ఫీజు పెట్టి లెక్చరర్లచేత కోచింగ్ ఇవ్వడానికి అనుమతిని ఇవ్వడం జరిగింది. ఇంగ్లీష్ మీడియం మీద కూడి విద్యార్థులు చాలా మంది అట్రాక్ట్ అవుతున్నారు. కాబట్టి ప్రభుత్వ కళాశాలల్లో డిస్ట్రిక్ట్ హెడ్‌క్వార్టర్స్ నుండి డివిజన్ హెడ్‌క్వార్టర్స్ లెవెల్ వరకూ ఇంగ్లీష్ మీడియం ఇంట్రడ్యూజ్ చేయడానికి నిర్ణయాలు తీసుకున్నాము. ఇప్పటికే కొన్ని సిటీ కళాశాలల్లో ఇంగ్లీష్ మీడియం ఉంది. అక్కడ స్పెషల్ క్లాసెస్ పెట్టి ఇంగ్లీష్‌లో కోచింగ్ ఇస్తున్నాము. డిస్ట్రిక్ట్ లెవెల్‌లో అనువయిన వాతావరణం కల్పిస్తే రూరల్ ఏరియాల నుండి వచ్చి ఇంగ్లీష్ మీడియంలో చదువుకోవాలనే పిల్లలకు అవకాశాలు లభిస్తాయి. ఈ విధంగా ప్రభుత్వ కళాశాలల్లో అన్ని విధాలా అనుకూల పరిస్థితులు కల్పించాలని, అన్ని ఫాకల్టీ వేకెన్సీస్‌ని భర్తీ చేయడం జరిగింది.

అన్నింటికన్నా మరొక ముఖ్య విషయం చెప్పడం జరిగింది. ప్రభుత్వ కళాశాలల్లో పని చేసే లెక్చరర్లు లాంగ్ లీవ్ పెట్టి డెప్యూటేషన్ మీద ప్రైవేట్ కళాశాలల్లో ఎక్కువ డబ్బు తీసుకుని పని చేస్తున్నారు. ఇది ప్రభుత్వం గమనించి ఇటువంటివారిపై చర్యతీసుకోవడానికిగాను డెప్యుటేషన్ విధానాన్ని రద్దు చేయాలనే నిర్ణయం తీసుకోవడం జరిగింది. డెప్యుటేషన్ మీద పోకుండా ఉండాలనే తరువాత సంవత్సరం నుండి ఆ కళాశాలలో పని చేయడానికి వీలు లేదనే నిబంధన పెట్టడం జరిగింది. వారికి ఫోటో ఐడెంటిటి కార్డ్స్ ఇవ్వాలనే ఆలోచన చేస్తున్నాము. ఇంతవరకూ ఇచ్చిన డెప్యూటేషన్స్ ఏమయినా ఉన్నట్లయితే, వాటిని క్యాన్సిల్ చేయడానికి సదరు లెక్చరర్స్‌కి నోటీసులు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటున్నాము. డెప్యుటేషన్ ఇవ్వకూడదని ప్రభుత్వం నిర్ణయించుకున్నది.

ప్రైవేట్ కళాశాలల్లో ప్రభుత్వ కళాశాలల్లో ఉండే అవకాశాలకన్నా ఎక్కువుంటే మంచిదే కాని వారు కమర్షియల్‌గా పోకుండా ఉండాలి. అందుకుగాను ప్రభుత్వ పరంగా తీసుకోవలసిన ప్రతి చర్యకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. దేనికీ వెనుకాడే సమస్య లేదు. నవ భారత నిర్మాణానికి అత్యున్నత విలువలతోకూడిన విజ్ఞానవంతులయిన యువతీయువకులను తయారుచేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం . యమ్‌సెట్ కోచింగ్ సెంటర్స్, రెసిడెన్షియల్ హాస్టల్స్‌ని ఏ విధంగా నియంత్రించాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉంది. దానికిగాను కమిటికి సూచనలను ఇవ్వమన్నాము. అదే విధంగా మినిస్టర్స్ కమిటిని వేయడం జరిగింది. వారి అభిప్రాయాలు తీసుకొని ముఖ్యంగా ఈ యమ్‌సెట్ కోచింగ్ సెంటర్స్‌ని కంట్రోల్ చేయాలనేది ప్రభుత్వ ఆలోచన. ఇప్పుడు ఎయిడెడ్ ఎడ్యుకేషన్ ఆక్ట్‌లో కొన్ని నిబంధనలను పెట్టాము, అది ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. యమ్‌సెట్ కోచింగ్ సెంటర్స్‌కీ,కొత్త రెసిడెన్షియల్ హాస్టల్స్‌కి ప్రస్తుతం నిబంధనలు లేవు. పెడితే బాగుంటుంది. 1982లో పెట్టిన రూల్స్‌ని కొన్నింటిని నియంత్రించాలనే ఆలోచన ప్రభుత్వపరంగా ఉంది. ఇప్పటికే కొన్ని రూల్స్ ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. అవసరమయితే చట్టంలో సవరణలు చేయడమో, కొత్తగా చట్టం తేవడమో తప్ప ప్రభుత్వానికి మరొక ఆలోచన లేదు.

ప్రభుత్వ రంగంలో, ప్రైవేట్ రంగంలో ఉన్న కళాశాలలను మంచి వాతావరణంలో చక్కగా నడిపించాలనేదే ప్రభుత్వ ముఖ్యోద్ధేశ్యం . ప్రైవేట్ కళాశాలలన్నీ కమర్షియల్‌గా కాకుండా చూడడానికి ఒక అనువయిన వాతావరణాన్ని నెలకొల్పాలనే ఆలోచనతో ప్రభుత్వం ఇప్పటికే కొన్ని చర్యలు గైకొన్నది. కొన్ని సూచనలు వస్తున్నాయి. ర్యాంకులపేరుతో అడ్వర్‌టైజ్‌మెంట్ ఎక్కువయిపోయింది. ర్యాంకులను రద్దు చేశాము. దాని పరిధిలో విద్యార్థులలోకాంపిటీటివ్ స్పిరిట్ పెంచడానికిగాను ప్రతిభా అవార్డ్స్ ఇస్తున్నాము. వాటిని కంటిన్యూ చేయాలని అనుకుంటున్నాము. గత సంవత్సరం నుండి ర్యాంకులను అనౌన్స్ చేయడం లేదు. స్టేట్ ర్యాంకులు పెట్టి ప్రైవేట్ యాజమాన్యాలు ఎంతో అడ్వర్‌టైజ్‌మెంట్ ఇచ్చి విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ప్రలోభ పెట్టడం వాస్తవమే. ఇది ప్రభుత్వం దృష్టికి వచ్చింది. అడ్వర్‌టైజ్‌మెంట్స్ మీద కూడా నిషద్ధం పెట్టడానికి నిర్ణయాలు తీసుకున్నాము. అడ్మిషన్స్ టైమ్‌లో పేపర్లలోనూ,టి.విలలోనూ అడ్వర్‌టైజ్‌మెంట్స్ చూస్తూనే ఉన్నాము. తల్లిదండ్రులు తమ పిల్లలను అక్కడే చదివించాలని అనుకుంటారు. కొన్ని సంఘటనలు జరుగుతున్నాయి. వాటికి పోలీసు కేసుల ద్వారా దర్యాప్తు జరుగుతోంది. చట్టపరంగా చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం వెనుకాడే సమస్య లేదు.

మ.12.00

ఇప్పటికే ఆదివారాలు,సెలవు రోజుల్లో తరగతులు, పరీక్షలు మున్నగు వాటిని నిర్వహించరాదని, అడ్మిషన్స్‌ని రెగ్యులరైజ్ చేయడానికి, అఫిలియేషన్స్ విషయములో జీ.ఓ.లు జారీ చేశాము. వచ్చే సంవత్సరం నుండి ఎంతమంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాబోతున్నారో చెప్పే స్థితిలో వారు ఉండడానికి కావాల్సిన అనువైన వాతావరణాన్ని సృష్టించడానికి గాను జి.ఓ.లు జారీ చేశాము. ఈ సంవత్సరం నుండే ఎందుకు చేయలేదంటే కోర్టు తీర్పు ఇంతవరకు రాలేదు. ఎక్సెస్ అడ్మిషన్స్ అనేదానికి నిర్వచనం ఏమిటని ప్రభుత్వం తరఫున మన వాదనని వినిపించడం జరిగింది. కోర్టు వారు చెప్పినట్లుగా గత సంవత్సరం విద్యార్థులను రెగ్యులర్ స్టూడెంట్స్‌గా ట్రీట్ చేసి ఓవర్ అండ్ అబౌ ఉన్న వారి వద్ద నుండి రూ. 250లు వసూలు చేసి కోర్టు అనుమతితో రెగ్యులరైజ్ చేశాము. ఈసారి ఆర్గ్యుమెంట్స్ అయిపోయాయి. రిజర్వుడ్ ఫర్ జడ్జిమెంట్ గా ఉంది. జడ్జిమెంటు రాలేదు కాబట్టి విద్యార్థినీ విద్యార్థులకు ఇబ్బంది కలిగించకుండా ఉండడానికి, ముఖ్యంగా తల్లిదండ్రులకు మెంటల్ అగొనీ ఉండకూడదని విద్యార్థులు పరీక్షలకు హాజరు కావడానికి, హాల్ టికెట్స్ ఇవ్వడానికి నిర్ణయం తీసుకొన్నాము. సబ్జెక్ట్ టుది కోర్టు జడ్జిమెంట్ అన్నాము. ఇంటర్మీడియట్ మరియు ఉన్నత విద్యా విధానాన్ని తీర్చిదిద్దాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉంది. సిలబస్ విషయములో కూడా మార్పులు చేస్తున్నాము. పరీక్షా విధానంలో మార్పులు తేవాలని కూడా ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది. అకాడెమిక్ ఎఫిషియన్సీ పెంచడానికి ఇంటర్మీడియట్ సప్లిమెంటరీని మే నెలకే అడ్వాన్స్ చేసి విద్యా సంవత్సరం డిస్టర్బ్ కాకుండా ఉండడానికి అనువైన వాతావరణాన్ని సృష్టించాము. కాలేజీల్లో లెక్చరర్ల కొరత తీర్చాము. + 2 లెవల్లోనే విద్యార్థుల భవిష్యత్తు నిర్ణయమౌతుంది. ప్రధానముగా విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల్ని బాగా చదివించాలని, డాక్టర్లుగానో,ఇంజనీర్లుగానో చేయాలని నిర్ణయించుకోవడం వల్ల 'ఎమ్‌సెట్ ' సెంటర్లను ఎంచుకొంటున్నారు. అందువల్లనే ఆ కోచింగ్ సెంటర్లు ఎక్కువగా వస్తున్నాయి.

వీటిని నియంత్రించడానికి ప్రయత్నం చేస్తున్నాము. హాస్టళ్లను నియంత్రించడానికి కొన్ని నిబంధనలను పెడుతున్నాము. గవర్నమెంటు కళాశాలల్లో విస్తృతమైన అవకాశాలు కల్పించడానికి, లెక్చరర్లు 'ఎమ్సెట్ ' కోచింగ్ చేయడానికి నామినల్గా ఫీజ్ తీసుకొని రూరల్ ఏరియాల్లో విద్యార్థులకు చెప్పడానికి కావాల్సిన వాతావర్ణాన్ని సృష్టించాము. ప్రభుత్వ పరంగా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకొంటున్నాము. ఇంకా, కమిటీ రిపోర్టు వచ్చిన తరువాత , అందరి అభిప్రాయాలు తీసుకొని వాటికనుగుణంగా కొత్త చట్టాన్ని తీసుకురావడానికైన ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియజేస్తున్నాను.

డా. జి.కుతూహలమ్మ :- హౌస్ కమిటీ వేయండి.

శ్రీ కరణం రామచంద్రరావు :- నిపుణులతో కమిటీ వేశాము. రిపోర్టు ఇంకా రాలేదు. ప్రిలిమినరీ యింక్వయిరీ చేసి కలెక్టర్ గారు రిపోర్టు పంపించారు. ప్రభుత్వ పరంగా కొన్ని చర్యలు తీసుకొన్నాము. ఇంకా కొన్ని చర్యలు తీసుకోడానికి సిద్ధంగా ఉన్నాము. ఇవన్నీ ఉండగా హౌజ్ కమిటి వేయడం సరైనది కాదని, కమిటీ నివేదిక వచ్చిన తరువాత సభ్యులు సూచనలిస్తే వాటిని పరిశీలిస్తాము. మంత్రులతో ఉపసంఘాన్ని ముఖ్యమంత్రిగారు వేశారు. దాంట్లో నేను, స్కూల్ ఎడ్యుకేష న్ మరియు టెక్నికల్ ఎడ్యుకేషన్ మంత్రులు సభ్యులుగా ఉన్నాము. అన్ని సూచనలు తీసుకొని వాటిని క్రోడీకరించి సమర్ధవంతముగా పనిచేయడానికి తగు చర్యలు చేపడతాము. కమిటీ రిపోర్టుని 15 రోజులలో ఇవ్వమన్నాము. వారు 19వ తేదీన ప్రిలిమినరీ రిపోర్టుని ఇస్తున్నారు. సమగ్రమైన రిపోర్టుని కూడా ఎక్కువ కాలయాపన చేయకుండా వారు సమర్పిస్తారు. వచ్చే అకాడెమిక్ ఇయర్ నుండి సమర్ధవంతముగా నడపడానికి అనువైన వాతావరణాన్ని సృష్టిస్తున్నాము. కాబట్టి హౌజ్ కమిటీ లేదా, జడ్జీతో యింక్వయిరీ చేయమని అడగడం సరైనది కాదని సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. నిపుణుల కమిటీ రిపోర్టుని, కలెక్టర్ అందించిన సూచనలను దృష్టిలో పెట్టుకొని, తల్లిదండ్రుల మరియు స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రిప్రజంటేటివ్ల అభిప్రాయాలు తీసుకొని సమర్ధవంతమైన విధానాలను యాజమాన్యాలు చేయడానికి అనువైన వాతావరణాన్ని సృష్టించడానికి గాను రూల్స్ తయారు చేస్తున్నాము. వాటిని పరిశీలిస్తాము. అవసరమైతే ఉన్న చట్టానికి అమెండ్మెంట్ తీసుకువచ్చి, లేక కొత్త చట్టాన్నైనా చేసి అనువైన వాతావరణం సృష్టిస్తాము. ప్రయివేటైజేషన్ వైపు కొంత ఆలోచన ఉన్నా, కమర్షియలైజ్ కాకుండా చూడాలన్నది ప్రభుత్వ లక్ష్యం. అందరు విదార్థులకు విస్తృత అవకాశాలు కల్పించి నాలెడ్జ్ సొసైటీని తయారు చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. దీని దిశగా మా సాధనను పరిశీలిస్తే, సౌత్ ఇండియా ఐ.ఐ.టి. ఎగ్జామినేషన్స్ని చూస్తే సదరన్ స్టేట్స్ అన్నింటిలో కలిపి 530 సీట్స్ ఉంటే అందు 350 సీట్స్ ఆంధ్రాకి వచ్చాయి. మన దగ్గర ఉన్న ఐ.ఐ.ఐ.టి లో 50 సీట్లు ఉంటే అధిక భాగం ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకే వచ్చాయి. ఇంజనీరింగ్ విషయంలో చూస్తే మన విద్యార్థులు వేరే రాష్ట్రాలకు వలస పోకుండా ఉండడానికి గాను విస్తృత అవకాశాలు కల్పిస్తున్నాము. గతంలో 35 ఇంజనీరింగ్ కళాశాలలు ఉండగా నేడు 105కి పెంచడం జరిగింది. ఉన్నత విద్యలో విస్తృతమెన అవకాశాలు కల్పించాలి. ప్రతిభా వంతులైన విద్యార్థులకు మంచి విద్యావకాశలను కల్పించాలని నాలెడ్జ్ సొసైటీని తయారు చేయాలని, చైతన్యవంతమైన సమాజాన్ని నిర్మాణం చేయాలనే మంచి ఉద్దేశ్యాలను ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తోంది. కాబట్టి హౌజ్ కమిటీ కానీ, జడ్జి ద్వారా విచారణ కానీ అవసరమని అనుకోవడం లేదు. అక్కడ పోలీసులు కేసు బుక్ చేయడం జరిగింది. వారు యింక్వయిరీ చేస్తున్నారు. అనువైన వాతావరణాన్ని సృష్టించడాని నిపుణులతో కమిటీ వేశాము. కలెక్టర్ నివేదిక తెప్పించుకొన్నాము. అందరి సూచనలు సేకరించి సమగ్రమైన విధానాన్ని అమలు చేయడానికి కృషి చేస్తున్నాము. సరైన చర్యలు తీసుకొని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడడానికి ప్రభుత్వము సిద్ధముగా ఉందని తెలియజేస్తున్నాను. సభ్యులు ఇంకేమైనా సూచనలు చేయదలిస్తే చెప్పాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి :- అధ్యక్ష, మంత్రిగారు వారి విజన్ చెప్పడం జరుగుతోంది. కానీ, వారి విజన్ ప్రాక్టికాలిటీకి తెస్తేనే బాగుంటుంది. ''Sucide is not a permanent solution for a temporary problem.' మానసిక ప్రవర్తన ఎట్లా ఉంటుంది, మానసిక స్థితి ఏమిటి కనిపెట్టాల్సి ఉంటుంది. వివిధ మనుష్యులకు వివిధ ఫోబియాలు ఉంటాయి. కొంత

మందికి ఎత్తైన ప్రాంతాలకు వెళితే భయం. మరి కొంత మందిని నీటిని చూస్తే, కొంత మందికి పుస్తకాలను చూస్తే భయం. అలా వివిధ రూపాల్లో మనుష్యులకు ఇన్‌హరెంట్‌గా ఈ ఫోబియా ఉంటుంది. మంత్రి గారు చెపుతూ ఫిజికల్ హైజీన్ గురించి చెప్పారు. అక్కడ డాక్టర్ ఉన్నారనీ, విద్యార్థుల ఆరోగ్యం పాడైతే చూస్తారని చెప్పారు. మరి మెంటల్ హైజీన్ చూసే డాక్టర్ లేరు. విద్యార్థులను అడ్మిట్ చేసుకొనే ముందు ఫిజికల్ హైజీన్ గురించి ఎట్లాగైతే డాక్టరుతో చూపిస్తున్నారో అలాగే మెంటల్‌గా హైజీన్ చూసే సైకాలజిస్ట్స్ చే చెక్ చేయించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. చాలామంది విద్యార్థులు అడ్మిటైన తరువాత కొన్ని పరిస్థితులను తట్టుకోలేక ఈ సూయిసైడ్స్ చేసుకొనే అవకాశాలు ఏర్పడుతున్నాయి. కమిటీ వేస్తామంటున్నారు కాబట్టి అందులో ఒక సైకాలజిస్ట్‌ని వేయండి.

గతంలో కార్పోరేట్ ఇన్‌స్టిట్యూషన్స్ ఏవైతే ఉన్నాయో అవి ఈనాడు పేపర్‌లో బ్యాక్ పేజీలో ఫుల్ పేజీ అడ్వర్టయిజ్‌మెంట్ ఇచ్చారు. అసెంబ్లీలో అసంబద్ధంగా, అవగాహనారాహిత్యంగా చర్చలు జరుగుతున్నాయని కొంతమంది ఎమ్.ఎల్.ఏ. లకు బుద్ధిలేదన్న విధంగా మాట్లాడారు.

ఉ.12.10

పేపర్లలో ప్రకటన చేయడం జరిగింది . అది చూసిన తరువాత మనం బాధపడాలి. అసలు మనం ఎందుకు వున్నాము. ఈ ప్రకటనలో మొత్తం అసెంబ్లీని, ఎమ్.ఎల్.ఏ.లను అందరినీ కించపరుస్తూ రాశారు. ఈ విధానం మారాలి. మూడవ విషయం, గతంలో ఈ కార్పొరేట్ హాస్టల్స్‌కు సంబంధించిన ఎమ్.డి లు ఎవరయితే వున్నారో వారి పరువుల క్రింద నుంచి రూ. కోట్లాది బయటకు వచ్చాయి. This has become a lucrative business. ఎడ్యుకేషన్ బిజినెస్‌గా అయింది. ఇందులో చాలా మంది హయ్యర్ ఆఫీసర్స్ వున్నారు. Within no time, they are earning crores. Within no time, buildings are coming up. Within no time, they are becoming empires. ఈ మధ్య మంత్రులు కూడా అందులో భాగస్వాములని ఒక మాట అనడం వినపడింది. కనుక దీనిపై ఎంక్వయిరీ చేయవలసిన అవసరం వుంది. అవునా కాదా మీరు చెప్పాలి. సమగ్ర విచారణ జరగాలి. కనుక జ్యుడిషియల్ ఎంక్వయిరీ చేయాలి. ఎందుకంటే సూయిసైడ్స్ జరుగుతున్నవి ఒకటి, రెండు, మూడు కాదు. తెలియనివి యింకా ఎన్నో వున్నాయి. వీటిమీద సమగ్రమైన ఎంక్వయిరీ జరగాలి. ఎమ్.ఎల్.ఏ.లను కించపరచింది ఎవరు? ఎంతమంది కార్పరేట్ హాస్టల్స్ యజమానులకు దీనిలో భాగస్వామ్యం వుందో , ఎంత మంది అధికారులు ఇందులో వున్నారో , మంత్రులు, ఎమ్.ఎల్.ఏ.లు వున్నారో తేలాలి. అలాంటప్పుడు తప్పని సరిగా జ్యుడిషియల్ ఎంక్వయిరీ చేయక తప్పదు. అందుకోసం మంత్రి గారు సంసిద్ధం కావాలి. హౌస్ కమిటీ వేయడానికి వారు ఒప్పుకోవడం లేదు కనుక ఈ ఎంక్వయిరీ మాత్రం తప్పక వేయాలి . నేను చెప్పిన మూడు విషయాలలో, ఒక సజెషను యిచ్చాను. రెండు విషయాలకు సంబంధితులపై ఏ విధమైన చర్యలు తీసుకోబోతున్నారో తెలియజేయవలసిందిగా వారిని మీ ద్వారా కోరుతున్నాను.

SRI KARANAM RAMACHANDRA RAO: No.

శ్రీ ఎమ్.ధర్మారావు(హనుమకొండ) :- అధ్యక్షా, కార్పొరేట్ హాస్టల్స్ ద్వారా ఒక యిబ్బంది వుంది. ఈ కార్పొరేట్ కాలేజెస్ 1980 తరువాత ప్రారంభించినవి. వాటి పరిస్థితిని ఒకసారి మనం గుర్తించాలి. మొత్తం కార్పొరేట్ కళాశాలల పేరుతో విద్యపై వ్యాపారం జరుపబడుతోంది.

CHAIRMAN: Let us not go back.

శ్రీ ఎమ్. ధర్మారావు :- మొత్తం కార్పొరేట్ కళాశాలల పేరుతో విద్యా వ్యాపారం సాగుతున్నది. విద్యను పూర్తిగా వ్యాపారం చేస్తూ, కార్పొరేషన్స్‌ను ప్రయివేట్ చేస్తూ, 20 వేలు, 30 వేలు, 40 వేల మంది విద్యార్థులను పశువులుగా మార్చి , కళాశాలను ఒక

బంజరు దొడ్డిగా చేసి, సంవత్సరం పూర్తి అయినప్పుడు పరీక్షలలో ర్యాంకులు ఏ విధంగా వచ్చాయో చూసి , ఈనాడు, వార్త తదితర పేపర్లలో ఫ్రంట్, బ్యాక్ పేజీలలో రూ. 30, 40 వేలు ఖర్చుతో ప్రకటనలు చేయిస్తున్నారు. అది కూడా, ర్యాంకులు వారంతట వారు తెచ్చుకున్నప్పటికీ, వారి తల్లి తండ్రులను డబ్బుతో కొని తమ సంస్థల ద్వారా ర్యాంకు సంపాదించినట్లుగా ఫొటోలతో సహా ప్రకటనలు చేస్తున్నారు. ఈ విషయాలు ఎంత వాస్తవమో ఒకసారి మంత్రిగారు ఆలోచించాలి. వరంగల్ జిల్లాలో గవర్నమెంటు పాఠశాలలో చదివిన పేద విద్యార్థులు ఇద్దరు ఆర్.ఇ.సి.లో ర్యాంకు సంపాదించుకుంటే, ఒంగోలు ప్రయివేటు కళాశాల వారు ర్యాంకు సంపాదించిన ఆ ఇద్దరి తల్లితండ్రులను వేలాది రూపాయలు డబ్బు కుమ్మరించి కొని, విద్యార్థుల ఫొటోలతో సహా ర్యాంకులను పేపర్లలో ప్రకటించుకోవడం వాస్తవం . ఇది నిజమా కాదా? ఒకసారి మీరు గుర్తించాలి. వరంగల్‌లో ఆర్.ఇ.సిలోను, ఐ.ఐ.టి లోనూ 8 మరియు 16 వ ర్యాంకులను కూడా విజయవాడ, ఒంగోలు కళాశాలల వారు ఫొటోలతో సహా కొన్నారు. ఈనాడు ఈ పరిస్థితి యిలా వుండటం శోచనీయం . ఈనాడు ఈ పరిస్థితే కాకుండా ఆత్మహత్యలు కూడా జరుగుతూ వుండటం దురదృష్టకరం . ఆత్మహత్యలు వరకట్నంతోనో మరోదానితోనో కాకుండా ,చదువుకోసం వెళ్లిన పేద పిల్లలు నూరేళ్లు నిండకుండానే శవాలుగా మారుతున్నారు. నిజానికి పేదలైన విద్యార్థుల తల్లి తండ్రులు తమకున్న రెండు, మూడు ఎకరాల భూములను అమ్ముకొనో, లేక దానిపై అప్పు తెచ్చుకొనో తమ పిల్లలను చదివించుకుంటున్నారు. కాని, ఆ పిల్లలు ఆత్మహత్యలు చేసుకుని శవాలుగా మారడం దురదృష్టకరం . ఈ మధ్య వరంగల్లుకు చెందిన సుమారెడ్డి అనే ఆమె ఆత్మహత్య చేసుకుంది. ఆమె తల్లిదండ్రులకు ఒకతే కుమార్తె. వరంగల్లు పాఠశాలలో కె.జి. నుంచి పదవ తరగతి వరకు చదివింది. ఫస్టు ర్యాంకు సంపాదించుకుంది. ఆమె తండ్రి తన కుమార్తెను ఇంజనీరును చేయాలని విజయవాడలో జాయిన్ చేశారు. చనిపోవడానికి రెండు రోజుల ముందర ఆ అమ్మాయి చిట్యాల నుంచి బయలుదేరి విజయవాడ వెళ్లింది. తరువాత శవంగా తిరిగి వచ్చింది. అసలీ పరిస్థితి ఎందుకు వచ్చింది? ఈ పరిస్థితిని పరిశీలించాలి. మంత్రి కావచ్చు, ఎమ్మెల్యేలు కావచ్చు, అందరి పిల్లలను ఈ కాలేజీలో చదివిస్తున్నారు. ఇందులో సిగ్గు పడవలసిన అవసరం లేదు. ఇప్పుడీ జరిగిన విషయాన్ని లోతుగా పరిశీలించాలి. విద్యావ్యాపారాన్ని అరికట్టకపోతే రాబోయే ప్రమాదాన్ని పెంచి పోషించినట్లవుతుంది. పరీక్ష పేపర్లను లీక్ చేయడంలో ప్రముఖ పాత్ర వహించి, బ్రహ్మయ్య, రామబ్రహ్మం అనే పుణ్యాత్ములు 1997లో కోట్లాది రూపాయలు సంపాదించారు. ఇటువంటివారికి అధ్యయన కమిటీలో స్థానం కల్పించడం మంచిది కాదు. అందులోనుండి వారి పేర్లను తొలగించాలి. స్వచ్ఛమైన మనసు కలిగిన అధికారులు ఎడ్యుకేషను డిపార్టుమెంటులో ఉన్నారు. ఇందులో వారికి స్థానం కల్పించాలి.

జాతీయ పర్వదినాలైన జనవరి 26, ఆగస్టు 15 లకు దేశంలో సెలవులు ప్రకటిస్తారు. మన పిల్లలను హాస్టల్సులో చేరిస్తే ఆ రోజుల్లో కూడా సెలవు ప్రకటించకుండా కనీసం ఈ రోజు జెండా వందనం చేయాలని, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజని కూడా తెలియకుండా పోతున్నది. ఆ రోజుల్లో కూడా వారిని రూముల్లో పడవేసి, బాధలు పెట్టి విద్యలు చెప్పడం ఎందుకు జరుగుతోందని ప్రశ్నిస్తున్నాను. ఈ విధమైన ప్రైవేటు విద్యార్జన లాభం మనకు అవసరం లేదు. ఈ విషయంతో నేను ప్రభుత్వంతో గట్టిగా వ్యతిరేకిస్తున్నాను. ఈ విధంగా మీరు కార్పొరేట్ రంగాన్ని , ఈ విద్యా విధానాన్ని పెంచి పోషిస్తారా అని ప్రశ్నిస్తున్నాను. ఈ విషయం మీద అఖిల భారత విద్యాపరిషత్ ఆందోళన చేస్తున్నది. దేశవ్యాప్తంగా వారు ఆందోళన చేస్తూ, రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్నారు. ఆ విద్యార్థులను మంత్రి గారు సందర్శించి, వారిని ఆందోళన నుండి విరమింపజేశారు. విద్యావ్యాపారాన్ని అరికట్టడానికి రాష్ట్రప్రభుత్వం వెంటనే ఎందుకు చర్యలు తీసుకోలేదు? ఈ విషయమై వెంటనే జుడీషియల్ ఎంక్వయిరీ వేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నాను.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి :- గౌరవ మంత్రి గారు అన్ని చర్యలూ తీసుకుంటున్నామన్నారు. వీరు చర్యలు తీసుకున్నప్పటికీ ఇంకా అనేక సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి. కొన్ని వివరాలిక్కడ చెప్పాలి. 1998లో 36 మంది విద్యార్థులు, 1999లో 42 మంది విద్యార్థులు, 2000లో 30 మంది విద్యార్థులు, ఈ సంవత్సరం సుమారు 19 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారన్న ఇన్‌ఫర్మేషను ఇక్కడ ఉంది. These things are not coming to light for the simple reason

because the Management is very strong. తల్లిదండ్రులు భూముల మీద అప్పులు తెచ్చుకుని చదివిస్తూ, వారిని కోల్పోతున్నప్పటికీ భయపడి బయటకు తీసుకువచ్చే పరిస్థితి లేదు. దానికి కారణం వారంతా అండర్ వరల్డు మాఫియాగా తయారై, ఈ విధంగా కంట్రోల్ చేస్తున్న పరిస్థితి మనం చూస్తున్నాను. For example, Shanta Reddy, Member, National Commission for Women has given a suggestion. ఇటువంటి పరిస్థితులు ఎప్పుడూ ఉన్నాయని వారు చెప్పారు. ఈ ప్రైవేటు కాలేజీల పరిస్థితి చూస్తూ వుంటే అన్నీ కాన్సెంట్రేషను క్యాంపుగా ఉన్నాయని, అట్టి పరిస్థితులలో ఈ సమస్యకు న్యాయం జరగాలంటే ...
మ.12.20

ఈ హౌస్‌ను కాన్ఫిడెన్సులోకి తీసుకోవాలి. ప్రభుత్వం హౌస్ కమిటీ ఏర్పాటు చేస్తే ఈ హౌస్ కమిటీ మీకు సజెషన్సు ఇస్తుంది . రాబోయో రోజుల్లో ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించడానికి సరిగా అవగాహన చేసుకోవడానికి ఈ హౌస్ కమిటీ ఉపయోగం ఉంటుంది. హౌస్ కమిటీ అవసరం లేదు మీరు ఏమైనా సూచనలు ఇవ్వండి అన్నీ చేస్తాను హౌస్ కమిటీ అవసరం లేదు అంటే ఇది సరైన పద్ధతి కాదు. ఇఫ్ The House Committee will be recommendatory. It will be useful in the long run and it will also be helpful for the Government. ఈ ఎడ్యుకేషన్ వ్యవస్థను బాగు చేసే దానిలో శాసన సభ్యులు కూడా సరైన సూచనలు ఇసే రికార్డులో ఉంటుంది. I request the Government to appoint a House Committee. I also request the Government to look into all the aspects of the educational functioning of the private colleges.

శ్రీ కరణం రామచంద్రరావు: అధ్యక్షా, విద్యను వ్యాపారం చేయకూడదు అనేదే ప్రభుత్వంయొక్క లక్ష్యం . ఆ ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం ఇప్పటికే తీసుకొన్న చర్యలు గురించి చెప్పాను. ఇంతకుముందు కొన్ని సంఘటనలు జరిగాయి కాబట్టీ అటువంటివి పునరావృత్తం కాకుండా ఉండడానికి పటిష్టమైన చర్యలు తీసుకోవాలనే ఆలోచనతోటి అందరి అభిప్రాయలు తీసుకోవాలనే అలోచనతోను క్యాబినెట్ సబ్ కమిటీ ఒకటి వేయడం జరిగింది. ఎక్స్‌పర్ట్సు కమిటీ ఒకటి వేయడం జరిగింది. సైకాలజీ విషయంలో బాగా స్టడీ చేయాలని డా.రవీంద్రనాథ్‌రెడ్డిగారు చెప్పారు. ప్రొఫెసర్ రవిచంద్రా అనే సైకాలిజిస్టును ఎక్సపర్ట్సు కమిటీలో వేయడం జరిగింది. కాబట్టి ఆ రిపోర్టు వచ్చిన తరువాత క్యాబినెట్ సబ్ కమిటీ పక్షాన అన్నీ రాజకీయ పక్షాలతోటి, విద్యార్థి సంఘాలతోటి, యాజమాన్యాలతోటి మాట్లాడడానికి అనువైన అవకాశం వుంది. క్యాబినెట్ సబ్ కమిటీని అందరూ కాన్ఫిడెన్సులోకి తీసుకొని అందరియొక్క అభిప్రాయలు తీసుకొని ఎక్స్‌పర్ట్సు కమిటీ యొక్క రిపోర్టును దృష్టిలో పెట్టుకొని కావలసినటువంటి నిబంధనులు ఏర్పాటు చేయడానికి చట్టానికి సవరణలు చేయడానికి అవసరం అయితే కొత్త చట్టాన్ని తేవడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదని ఇదివరకే చెప్పాను. అందువల్ల హౌస్ కమిటీ వేయడానికి లేకపోతే జడ్జీ ద్వారా ఎంక్వైరీ అక్కరలేదు. ఎందుకంటే ఇప్పటికే పోలీస్ కేసు రిజిష్టర్ అయి వాళ్లు ఇండిపెండెంటుగా చేస్తున్నారు. క్యాబినెట్ సబ్ కమిటీ ముఖ్యమంత్రిగారు ఏర్పాటు చేశారు.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, గత 25 సంవత్సరాలుగా ప్రభుత్వం రెసిడెన్షియల్ కాలేజీలు నడుపుతోంది. ఈ కల్చర్ అనేది మన ప్రభుత్వం నడిపిస్తున్న కాలేజీలులో లేనటువంటి ఆత్మహత్యలు ఈ రోజు ప్రయివేటు కాలేజిలలో ఎందుకు వస్తున్నాయి. ప్రభుత్వ కాలేజీలలో ఫస్టు క్లా స్ రాలేదా? ర్యాంకులు రాలేదా? అక్కడ చదువుకోవడం లేదా? ఇంతకంటే పూర్ విద్యార్థులకు మార్కులు వస్తున్నప్పుడు అక్కడ జరగనటువంటివి ఇక్కడ ఎందుకు జరుగుతున్నాయి. పదే,పదే ఇక్కడ ఎందుకు జరుగుతున్నాయి. అమ్మాయిలు ఎందుకు ఆత్మహత్య చేసుకోవాలి. అక్కడ ఉన్నటువంటి అట్మాస్ఫియర్ ఏమిటి? మేము కొన్ని స్పెసిఫిక్‌గా అడుగుతున్నాము, ఎంక్వైరీ వేయండి. ఇక్కడ ఈ రకంగా ఎందుకు జరుగుతున్నాయి, వాటి మీద ఇంతవరకు యాక్షన్ రాలేదు. ఏమి చేసినా నడుస్తుందనే అటువంటి పద్ధతిలో వాళ్లు ఉన్నారు. అధ్యయన క మిటీ సలహాలు ఇవ్వడానికే. కాని వారి మీద ఎందుకు యాక్షన్ తీసుకోలేదు. దాని గురించి మేము అడుగుతున్నాము. ఈ రోజు 27 వేల మంది

విద్యార్థులు ఉన్నారు, హైకోర్టు నుంచి పర్మిషన్ తెచ్చుకున్నారు అంటున్నారు. ప్రభుత్వానికి నష్టం వస్తుంది కదా? ప్రభుత్వానికి కట్టవలసిన ఫీజ్ ఎందుకు రావడం లేదు. మనం ఆలోచన చేస్తూనే ఉన్నాము. వాళ్లకి ఎన్ని సెక్షన్సుకు పర్మిషన్ ఇచ్చినాము. ఒక సెక్షన్ ఉన్నట్లయితే ఇంకో సెక్షన్‌కు పెనాల్టీ వేయమని చెప్పారు. కాని 27 వేల మందిని పెనాల్టీ వేసి తీసుకోమన్నారా? హై కోర్టులో ఎందుకు ఫైల్ అవుతున్నాము. వాళ్లకి అన్నీ తెలుసు. నీళ్లు ఇస్తూనే వుంటారు, మేము పోతానే ఉంటాము పెనాల్టీ కడుతూవుంటాము, పర్మిషన్ తెచ్చుకుంటాము నడుస్తుంది అనే పద్ధతి సరైనది కాదు. ఈ అధ్యయన కమీటీలో 2,3, చీటింగ్ కేసులో సంబంధం ఉన్న వాళ్లు ఉన్నారు. ఈ ప్రభుత్వ కాలేజీలలో పనిచేస్తున్న వాళ్లను సలహాలు ఇవ్వడానికి ఎక్స్‌పర్ట్సు కమిటీలోకి ఇసుకోండి. ప్రయివేటు కాలేజీ వాళ్ల ను సమర్ధించడానికే వాళ్లు ను తీసుకున్నారు. ఆ హాస్టల్‌లో కంటిన్యూ గా జరిగినటువంటి సంఘటనల మీద జుడిషియల్ ఎంక్వైరీ వేయాలని మాపార్టీ గట్టిగా విశ్వసిస్తుంది. ప్రభుతానిదే బాధ్యత అని మేము అంటున్నామా, ప్రయివేటు వాళ్లు చేసేదానికి మీరు ఎందుకు నెత్తిన వేసుకుంటారు. Is the Government is accepting for a judicial enequiry or not. Let them tell.

DR.K.LAKSHMAN: Every year, it will repeat. It will go on.

డా. ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి: అధ్యక్షా, నేను రెండు విషయాలు మాట్లాడినప్పుడు సేఫ్‌గా ఎవాయిడ్ చేశారు. మొత్తం అసెంబ్లీని ఇన్‌సల్టు చేస్తూ వాళ్లు అడ్వర్‌టైజ్‌మెంటు ఇచ్చారు. తలవంపు తెచ్చారు. అసెంబ్లీ అంటే చర్చలు జరగవు అసంబంద్ధంగా నడుస్తున్నాయి అని గతంలో ఫుల్‌పేజీ అడ్వర్‌టైజ్‌మెంటు ఇచ్చారు. ఆ పేపరు తీసుకొని చూడండి మొత్తం ఎంఎల్‌ఏలను, అసెంబ్లీని కించపరుస్తూ వాళ్లు అడ్వర్‌టైజ్‌మెంటు ఇవ్వడం జరిగింది. నీళ్ల మీద చర్య తీసుకున్నారా? కనీసం వాళ్లకి నోటీసు అయినా పంపించారా? వాళ్ల నుంచి ఎక్స్‌ప్లనేషన్ అడిగిన పాపానపోలేదు. ఎడ్యుకేషన్ పెద్ద బిజినెస్ అయిపోయినది. ఇందులో చాలామంది మంత్రులు, ఎంఎల్‌ఏలువరకు భాగస్వాములుగా ఉన్నారని తెలుస్తోంది. వీటి అన్నీటి మీద ఎంక్వైరీ చేయవలసిన అవసరం ఉన్నది. పరిఫెక్టుగా ఇవి అన్నీ బయటకు రావాలంటే జుడిషయల్ ఎంక్వైరీ వేయండి.
అప్పుడు నిజానిజాలు తెలుస్తాయి ఎటువంటి యాక్షన్ తీసుకోవాలో మేము సలహాలు ఇస్తాము అని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ కరణం రామచంద్రరావు: అధ్యక్షా, ర్యాంక్సు రద్దు చేశాము, అడ్వర్‌టైజ్‌మెంట్సు మీద బ్యాన్ పెట్టాము. మంత్రులు , ఎంఎల్‌ఏల సంగతి చెప్పారు స్పెసిఫిక్‌గా ఏమైనా సందర్భాలు చెబితే దాని మీద ఎంక్వైరీ చేయించడానికి వీలుంటుంది. వారి మీద వేగ్‌గా మాట్లాడి దాని మీద విచారణ కావాలంటే సరికాదు. పోయిన సం వత్సరం ఎక్సెస్ అడ్మిషన్స్ అనేదాని మీద చర్చి జరిగింది. ప్రతి సంవత్సరం మిగతా అడిషనల్ సెక్షన్సు అన్నీటికి పర్మిషన్ తీసుకోవలసిన అవసరం ఉన్నది. కోర్టు వ్యూ పోయిన సంవత్సరం ఉన్నటువంటి వాటికి రెగ్యులర్ స్టూడెంట్సుగా భావించి దానికి అదనంగా ఉండే ఎక్సెస్‌గా తీసుకొని వాళ్లకు పర్మిషన్ ఇవ్వడానికే కోర్టు అనుమతి ఇచ్చింది. ఈ సారి వాదనలు అయిపోయాయి, మా వాదనలు మేము వినిపించాము. జడ్జిమెంటు రిజర్వ్డు కాబట్టి దానివల్ల విద్యార్థులకు ఇబ్బంది కలగకూడదు కాబట్టి అందరికి హాల్‌టికెట్సు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము. సబ్జెక్టు టుద హైకోర్టు జడ్జిమెంటు . కోర్టు తీర్పు వస్తే ఆ తీర్పు అమలు చేయడానికి సిద్దంగా ఉన్నాను. కాబట్టి జుడిషయల్ ఎంక్వైరీ అవసరం లేదు. స్పెసిఫిక్‌గా ఎలిగేషన్సు ఏమైనా ఉంటే ఇవ్వండి వాళ్ల ఎంక్వైరీ చేయించి చర్య తీసుకుంటాము.

శ్రీ డి.శ్రీనివాస్: అధ్యక్షా, ఇది చాలా సెన్సిటివ్ మ్యాటర్. కోర్టులో కేసులు ఉన్నాయి. జడ్జిమెంటు ఈజ్ రిజర్వ్డు అనే మాట మంత్రిగారు చెప్పారు. స్పెసిఫిక్‌గా కొన్ని ఇస్యూలు కోర్టులో ఉన్నాయి . దాని మీద జడ్జిమెంటు రావలసివుంది. జడ్జిమెంటు వచ్చే వరకు కావలసిన చర్యలు తీసుకున్నామని హాల్ టికెట్సు ఇచ్చి రాయడానికి అందరికి అనుమతి ఇచ్చాము. Similarly, in the larger interests of the State, ఎడ్యుకేషన్ ను దూరదృష్టితో ఆ లోచనచేసి ఏ రకంగా చేస్తే బాగుంటుంది.

అధ్యక్షా, ఇందులో ప్రభుత్వం యొక్క ఫాల్ట్ ఉందని వేమేమనడం లేదు.ప్రయివేట్ యాజమాన్యంలోని విద్యా సంస్థల్లోనే విద్యార్థినుల ఆత్మహత్యలు ఎక్కువగా జరగడానికి గల కారణాలు వెలుగులోకి రావాలంటే తప్పకుండా హౌస్ కమిటీని వేయాలి అధ్యక్షా.అందరు హౌస్ కమిటీ వేయాలని అడుగుతున్నప్పుడు మంత్రి గారు ఎందుకు హెసిటేట్ చేస్తున్నారో అర్థం కావడం లేదు.ఈ విషయంలోహౌస్‌ను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోవాలి. That will be more effective and involvement of everybody will be there. In the larger interest of the State take the advice of the House.

శ్రీకరణంరామచంద్ర రావుః ఇందులో హౌస్ కమిటీ కాని, జుడీషియల్ ఎంక్వయిరీ కాని అవసరం లేదని నా అభిప్రాయం . ఎందుకంటే ఆల్‌రెడీ దీని మీద ఎక్స్‌పర్ట్ కమిటీని వేశాము. మరియు క్యాబినెట్ సబ్ కమిటీ కూడా వుంది. వాటి రిపోర్టులు రాగానే అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని చట్టం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది.

CHAIRMAN: The data is already here. Only corrective action has to be taken and that is what the Hon'ble Minister is proposing to take.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డిః అధ్యక్షా, మంత్రిగారు ఎక్స్‌పర్ట్ కమిటీ, క్యాబినెట్ సబ్ కమిటీ దాని మీద స్టడీ చేస్తున్నాయి కాబట్టి హౌస్ కమిటీ గానీ, జుడీషియల్ ఎంక్వయిరీ కాని అవసరం లేదనే భావనలో చెబుతున్నారు. కాని గవర్నమెంటు ఇన్‌స్టిట్యూషన్లలో జరగనివి ప్రయివేటు సంస్థలలో ఎందుకు జరుగుతున్నాయో ఆలోచించవలసిన అవసరముంది. ఎందుకంటే అక్కడ డిసిప్లిన్ పేరుతో విద్యార్థులను కాని, విద్యార్థినులను కాని హెరాస్‌మెంట్ చేస్తున్నారు. అటువంటి ఐరన్ డిసిప్లిన్ మనకు అక్కరలేదు. గతంలో డిసిప్లిన్ పేరుతో గేట్ల దగ్గర కుక్కలను కాపలా పెట్టిన సంఘటనలు మన ఓల్డ్ సిటీలో విన్నాము. ఎక్కడో జపాన్ లాంటి దేశాల్లో అమలు చేసే ఐరన్ డిసిప్లిన్‌లు మనకు అవసరం లేదు. దానివల్ల విద్యార్థులకు, తలిదండ్రులకు ఎన్నో ఇబ్బందులు,బాధలు కలుగుతున్నాయి. కాబట్టి వాటిని కంట్రోల్ చేయవలసిన అవసరముంది అందుకే దీని మీద జుడీషియల్ ఎంక్వయిరీ వేస్తేనే నిజానిజాలు బయటకు వస్తాయి.

SRI D. SRINIVAS: What I am trying to tell you is అధ్యక్షా మేము గవర్నమెంట్‌ను తప్పు పట్టడం లేదు. హౌస్ కమిటీని వేయండి. వాస్తవాలు తెలుస్తాయి. దానివల్ల ప్రభుత్వానికి, శాసన సభకు మంచిపేరు వస్తుంది. This is something. In fact, he should welcome the suggestion. ప్రయివేట్ విద్యా సంస్థల్లో జరుగుతున్న హెరాస్‌మెంట్ల గురించి విద్యార్థుల తలిదండ్రులకు ఆందోళనగా ఉంటుంది. అందువల్ల ఎంక్వయిరీ చేయిస్తే దానివల్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉన్నట్లు అందరికీ తెలుస్తుంది కదా.

శ్రీ నోముల .నరసింహయ్యః మంత్రి గారు సీనియర్ అయివుండి కూడా విచారణకు ఎందుకు ముందుకు రావడం లేదో అర్థం కావడం లేదు. దిసీజ్ ఎ ప్రాపర్ ఫొరమ్ ఎంక్వయిరీ చేయిస్తే What is what? What is fact?అనేది తెలుస్తుంది. జుడీషియల్ ఎంక్వయిరీ కాని, హౌస్ కమిటీ ఎంక్వయిరీ కాని వేస్తే దానివల్ల ఎవరి కొంపలూ మునగవు.నిజానిజాలు బయటికి వస్తాయి కదా. వారు సీనియర్ మంత్రి గారు కాబట్టి దానిని యాక్సెప్ట్ చేయమని చెప్పండి అధ్యక్షా.ఒకవైపు గవర్నర్ గారి ప్రసంగంలో ఉన్నత విద్యను ప్రయివేటైజ్ చేస్తామని చెప్పారు. ప్రయివేటైజ్ చేయడానికే ఇటువంటివి జరుగుతున్నా పట్టించుకోవడం లేదని అనుకోవలసివస్తున్నది.

శ్రీ కరణం రామచంద్ర రావుః అధ్యక్షా, ప్రయివేటైజ్ చేస్తామని గవర్నర్ గారి ప్రసంగంలో ఉంది. దానిని కాదనడం లేదు.అయితే కళాశాలలు చాలమటుకు ప్రభుత్వపరంగానే నడుస్తున్నాయి. కొన్ని సహకార రంగంలో నడుస్తున్నాయి. ప్రయివేట్ రంగంలోనూ నడుస్తున్నాయి. విస్తృతమైన అవకాశాలుకల్పించడం కోసం ఆయా రంగాలలో నిర్వహించబడుతున్న విద్యా సంస్థల సమర్థవంతమైన నిర్వహణ కోసం ఎక్స్‌పర్ట్స్ కమిటీ, క్యాబినెట్ సబ్ కమిటీలు ఏర్పాటు చేయబడినవి. ఆయా కమిటీల నివేదికల ఆధారంగా అందరి అభిప్రాయాలను తీసుకున్న తరువాత సమగ్రమైన నిబంధనలతో కూడిన చట్టాన్ని రూపొందించడం జరుగుతుంది

CHAIRMAN: The House is adjourned for ten minutes for Tea.

(The House then adjourned at 12.37 P.M for Tea break.)

**###**

**(టీ బ్రేక్ అనంతరం సభ మధ్యాహ్నం 12 గం.50 ని.లకు తిరిగి సమావేశమైనది. గౌ. సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు.)**

**శ్రీ ఎస్.ఇంద్రసేనారెడ్డిః** అధ్యక్షా, ఈ కార్పోరేట్ కాలేజీలలో పర్టిక్యులర్‌గా శ్రీ చైతన్య కాలేజీలో తొమ్మిది మంది విద్యార్థినులు ఆత్మహత్య చేసుకున్నారు. గత మూడు నెలల్లోనే ముగ్గురు చనిపోయారు. ఈవిధంగా జరిగినప్పటికీ బాధ్యులైన వారిమీద ప్రభుత్వం ఎటువంటి యాక్షన్ తీసుకోవడం జరుగలేదు. అందుకని మాపార్టీ తరఫున ఈవిషయంపై జుడీషియల్ ఎంక్వైరీ అడిగాం . వేరే చోట్ల ఇటువంటి సంఘటనలు జరిగినపుడు వార్డెన్స్ మీద కేసులు పెట్టడం, యాక్షన్ తీసుకోవడం, బాధ్యులైన వారిమీద రెస్పాన్సిబిలిటీ ఫిక్స్ చేయడం జరిగింది. కాని శ్రీ చైతన్య కాలేజీ విషయంలో ఏరకమైన చర్యలు తీసుకోవడం

జరుగలేదు. దీనిపై జుడీషియల్ ఎంక్వైరీ వేయమని మేము అడిగినప్పటికీ సంబంధిత మంత్రిగారు యాక్సెప్ట్ చేయలేదు కాబట్టి అందుకు నిరసనగా మా పార్టీ తరపున మేము ప్రొటెస్ట్ చేస్తూ కూర్చుంటున్నాం .

**శ్రీ కె.ఆర్.సురేష్ రెడ్డిః** అధ్యక్షా, ఈరోజు ప్రైవేటు కాలేజీలలో జరుగుతున్నటువంటి విద్యార్థి, విద్యార్థినుల ఆత్మహత్యలు కాని, అక్కడ ఎదురవుతున్న సమస్యలను గాని పరిష్కరించడానికి ఈ హౌసును కాన్ఫిడెన్స్‌లోకి తీసుకుని, ఒక హౌస్ కమిటీని ఏర్పాటు చేస్తే , దాని ద్వారా ఒక సమగ్ర నివేదికను లేదా రెకమెండేటరీ రిపోర్టును తెప్పించుకుని తగు చర్యలు తీసుకోవడానికి అవకాశం వుంది. అయితే ఇందుకు ప్రభుత్వం ముందుకు రానందుకు మా కాంగ్రెస్ పార్టీ తరపున మేము మా ప్రొటెస్ట్‌ను రిజిష్టర్ చేస్తున్నాం .

**శ్రీ నోముల నర్శింహయ్యః** అధ్యక్షా, ఈ అంశం పూర్తిగా ప్రైవేటు యాజమాన్యానికి సంబంధించినది. ఈ ప్రైవేటు కాలేజీలలో విద్యార్థి, విద్యార్థినులు అన్ని రకాలుగా హరాస్‌మెంటుకు గురవుతున్నారనే మాట వాస్తవం . అయితే ఈవిషయంపై జుడీషియల్ ఎంక్వైరీ వేయడానికి ప్రభుత్వం అంగీకరించడం లేదు. ప్రతిరోజు పారదర్శకత, జవాబుదారీతనం గురించి చెప్పుకునే ప్రభుత్వం ఈవిషయంలో పాజిటివ్‌గా స్పందించడం లేదు. ఉన్నత విద్యాశాఖా మంత్రిగారు ఈవిషయానికి సంబంధించి చెప్పిన దాంట్లో కొంత బాధ్యతారాహిత్యం వున్నట్లు మేము భావిస్తూ మా పార్టీ తరపున ప్రొటెస్ట్ రిజిస్టర్ చేస్తున్నాం .

**MADAM SPEAKER:** First matter of urgent pubic importance under rule 74 regarding construction of Totapalli, Janjavathi, Vegavathi and Tarakaramasagaram Projects in the State is postponed.

Now second matter of urgent public importance regarding allowing the students of the Soldier Scholar's College of Education for B.Ed.Examination.

## ప్రభుత్వ దృష్టికి తెచ్చిన అత్యవసర ప్రజాప్రాముఖ్యం గల విషయము
## సోల్జర్స్ స్కాలర్స్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ విద్యార్థులను బి.ఇడి. పరీక్షకు అనుమతించడానికి సంబంధించి

**శ్రీ కడియం శ్రీహరిః** అధ్యక్షా, 1997-98లో సోల్జర్స్ స్కాలర్స్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ వారు ప్రభుత్వ అనుమతి లేకుండా , ఉస్మానియా యూనివర్సిటీ అఫ్లియేషన్ లేకుండా ఒక బి.ఇడి. కళాశాలను ప్రారంభించడం జరిగింది. కొంతమంది విద్యార్థులు ఈ విషయం గురించి ప్రభుత్వానికి విన్నవించిన పిదప నవంబర్,98లో ఆ కళాశాలకు అనుమతినిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అయితే ఉస్మానియా యూనివర్సిటీ అధికారులు కాలేజి ఇన్‌స్పెక్షన్‌కు వెళ్లి యాజమాన్యం వారు ఎన్‌సిటిఇ గైడ్‌లైన్స్‌ను పాటించడం లేదని, రెగ్యులర్‌గా తరగతులను నిర్వహించడం లేదని భావించి ఆ కళాశాలకు ఇచ్చిన అనుమతిని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. తదనుగుణంగా ప్రభుత్వం ఆ కళాశాలకు అనుమతిని రద్దు చేయడం జరిగింది. అయితే ఆ కళాశాలలో ప్రవేశం పొందిన విద్యార్థులు, కొంత మంది ప్రజాప్రతినిధులు ప్రభుత్వం వారిని కలిసి ఆ విద్యార్థులకు అనుమతి పొందిన కళాశాలల్లో బి.ఇడి. పరీక్షలు వ్రాసుకునే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేసిన పిదప ఆ కళాశాలలో ప్రవేశం పొందిన విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని వారిని ఫర్‌దర్ ఇన్‌స్ట్రక్షన్ కోసం సెప్టెంబర్,2000లో నగరంలోని మూడు కళాశాలలకు పంపిణీ చేసి ప్రవేశం కల్పించడం జరిగింది. ఆ కళాశాలలు ఏవంటే 1. ఎస్.ఎస్.ఆర్ .కాలేజ్ ఆఫ్

ఎడ్యుకేషన్, హైదరాబాదు లో 84 మంది విద్యార్థులు, 2. సెయింట్ ఆల్ఫోన్సాస్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, హైదరాబాదులో 84 మంది , 3. గులాం అహ్మద్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, హైదరాబాదులో 10 మంది , మొత్తం 178 మంది విద్యార్థులకు ఈ మూడు కళాశాలల్లో ప్రవేశం కల్పించి ఫిబ్రవరి 23 నుంచి జరుగబోయే సప్లిమెంటరీ పరీక్షలు వ్రాసుకోవడానికి అవకాశం కల్పించడం జరిగింది. ఆ మేరకు రాష్ట్రం ప్రభుత్వం ఉస్మానియా యూనివర్సిటీకి ఒక లెటర్ వ్రాయడం జరిగింది. ప్రభుత్వం పంపిన లెటర్‌ను బేస్ చేసుకుని ఆ మూడు కళాశాలలు ఎన్‌సిటిఇ నిర్దేశించిన నిబంధనలను నెరవేర్చాయా లేదా అనే అంశాన్ని పరిశీలించడానికి వారు ఒక ఇన్‌స్పెక్షన్ కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటి రిపోర్టు రాగానే అవసరమైన అన్ని చర్యలు ప్రభుత్వపరంగా తీసుకోవడం జరుగుతుందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

**శ్రీ పి.గోవర్ధన్‌రెడ్డి (మన్‌గోడ్):** అధ్యక్షా, ఇపుడు మంత్రిగారు చెప్పిన విషయాలు ఏవైతే వున్నాయో అవి నూటికి నూరు శాతం కరెక్ట్. కాని ఉస్మానియా యూనివర్సిటీ వాళ్లు ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను లెక్క చేయకుండా ఉల్లంఘించినందువల్ల తొమ్మిది నెలల్లో పూర్తి చేయవలసిన కోర్సును విద్యార్థులు గత రెండు సంవత్సరాలనుంచి కొనసాగిస్తూ బాధలు పడుతున్నారు. Government was kind enough to issue orders to admit these boys in three Colleges. The National Council of Teachers' Education, the apex body of teachers' education in India visited the three Colleges and having satisfied with all the norms understood the injustice meted out to the students, permitted for a crash course of B.Ed. క్రాష్ కోర్సు కూడా విద్యార్థులు పూర్తి చేశారు. తదనంతరం గవర్నమెంట్ ఆర్డర్స్ ఇచ్చింది. Based on the report of the Colleges, Government have addressed the Osmania University to permit the students to appear for February,2001 Examination. The National Council for Teachers' Education having satisfied themselves only gave orders to complete the syllabus.

మ.1.00

వీళ్లంతా సిలబస్ కంప్లీట్ చేశారని, ప్రిన్సిపల్‌గారు యూనివర్సిటీకి, గవర్నమెంట్‌కు తెలిపారు. తరువాత మరల ఉస్మానియా యూనివర్సిటీ వారు ఇన్‌స్పెక్షన్ చేయాలంటున్నారు. గవర్నమెంట్ ఆర్డర్సుతో కోర్సు కంప్లీట్ చేస్తున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ వారు, మమ్ములను లెక్కచేయడం లేదని, వీరిని హెరాస్‌మెంట్ చేయడానికి పూనుకున్నారు. నేను, చిన్నారెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డి మేము ముగ్గురం కలిసి ఈ ఇష్యూలో వారిని ఎగ్జామ్స్‌కు పర్మిట్ చేయాలని యూనివర్సిటీకి వెళ్లాము. విసికి టెలిఫోన్ కూడా చేశాము. సిసిగారు రెండు గంటల తరువాతా విసిగారు ఇక్కడే ఉంటారు, అప్పుడు కలుస్తారని చెప్పారు. We were not allowed to see him. మమ్ములను వెయిటింగ్ హాల్‌లో కూర్చోపెట్టారు. అఫిషియేటింగ్ రిజిస్ట్రార్ వచ్చి మాతో ఏమేమో మాట్లాడారు. మేము విజిట్ చేయాలని, మా కమిటీ కూర్చుని డెసెషన్ తీసుకోవాలన్నారు. ఈ రోజు నుంచి మూడు రోజులైతే లేట్ ఫీజ్‌కి కూడా టైమ్ అయిపోతుందని చెప్పాము. మరల లేట్ ఫీజ్‌కు కూడా టైమ్ అయిపోయిందని, వీరిని ఎగ్జామ్స్‌కు అలౌ చేయడానికి అవకాశం ఉండదని చెబుతారని, ఇది పద్ధతి కాదని అన్నాము. ఆల్‌రెడీ వారు కోర్సు కంప్లీట్ అయిందని చెప్పిన తరువాత గవర్నమెంట్ ఆర్డర్ ఇచ్చిన తరువాత ఈ విధంగా ప్రవర్తించడం మంచిదికాదని చెప్పాము. We have also represented to the Ministers. They have also satisfied themselves. అయినప్పటికీ మంత్రిగారు కూడా వీరిని ఖచ్చితంగా ఎగ్జామ్స్‌కు అలౌ చేస్తారని చెప్పలేదు. ఇన్‌స్పెక్ట్ చేయాలన్నారు. మరల ఇన్‌స్పెక్షన్ చేసిన తరువాత tomorrow University will say that they are not satisfied. Convenor, EdCET,1997 certified the rank cards and Osmania University conducted classes in 1998. Now the University wishes to visit the Classes again, which is not necessary. Kindly direct the Osmania Universiity to implement G.O.Rt.No.464, so

that the students could write the B.Ed.Examinations. కాబట్టి మంత్రిగారు దయచేసి ఆ పిల్లలను ఎగ్జామ్స్‌కు అలౌ చేయాలి. వారిని తొమ్మిది నెలల కోర్సును మూడు సంవత్సరాలు చదివించారు. అయామ్ నాట్ డినయింగ్. పర్మిషన్ వస్తుందని చెప్పి, ఆ కాలేజీలో జాయిన్ అయ్యారు. The Hon'ble Chief Minister was kind enough to issue the G.O. to admit these boys and allotted to various Colleges. కోర్సు కంప్లీట్ అయింది. 23 నుంచి జరిగే ఎగ్జామ్స్‌లో పార్టిసిపేట్ అయ్యేలా మంత్రిగారు హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరిః విద్యార్థుల యొక్క శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని వారిని ఎగ్జామ్స్‌కు పర్మిట్ చేసేలా నిర్ణయం తీసుకున్నాము. మేనేజ్‌మెంట్‌వారు, ప్రభుత్వం ద్వారా కాని, యూనివర్సిటీ ద్వారా కాని ఎలాంటి పర్మిషన్ లేకుండా కాలేజీ స్టార్ట్ చేశారు. ఎమ్.ఎల్.ఎ.లు, స్టూడెంట్సు ఇచ్చిన రికమండేషన్‌ను బేస్ చేసుకుని ఎన్‌సిటిఇ వారు పర్మిషన్ ఇచ్చారు. ఉస్మానియా యూనివర్సిటీ వారు, వారికి సిలబస్ కంప్లీట్ అయిందో, లేదో వెరిఫై చేసిన తరువాత, వారు శాటిస్‌ఫై అయినట్లయితే వారికి ఎగ్జామ్స్ కండక్ట్ చేయడానికి అవకాశం ఉంటుంది. వారు ఈ విషయంలో ఇన్‌స్పెక్షన్ కమిటీని కనిస్టిట్యూట్ చేయాలి. 19వ తేది నాడు ఇన్‌స్పెక్షన్ కమిటీ రిపోర్టు సబ్‌మిట్ చేస్తారని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. 20వ తేది నాడు స్టాండింగ్ కమిటీ ఆఫ్ దియూనివర్సిటీ వారు కూర్చుని, ఆ రిపోర్టును స్టడీ చేసిన తరువాత if they satisfy all the N.C.T.E. guidelines, the students will be allowed to write examinations from 23rd February. యూనివర్సిటీ అధికారులకు తప్పకుండా ఆదేశాలు ఇస్తాము. లాస్ట్‌డేట్‌ను ఎక్స్‌టెండ్ చేసి, అన్ని కండిషన్సును శాటిస్‌ఫై చేసినట్లయితే 23 ఫిబ్రవరి నుండి జరిగే ఎగ్జామ్స్ కు వారిని అలౌ చేస్తాము. ఒకవేళ ప్రాక్టికల్ క్లాసెస్ కంప్లీట్ కాకుండా ఉన్నట్లయితే టైమ్‌ను ఎక్స్‌టెండ్ చేసి, ఈ విద్యార్థులకు స్పెషల్ ఎగ్జామినేషన్ వ్రాసే విధంగా చూస్తాము. Special examination schedule for these boys will be announced by the Osmania University. వారియొక్క అకడమిక్ ఇయర్‌ను కాపాడే విధంగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియ చేస్తున్నాను. 180 వర్కింగ్ డేస్‌ను వీరు మూడు సంవత్సరాలుగా చదువుతున్నారని చెబుతున్నారు. అది వాస్తవం కాదు. ఆ రోజు వారికి కాలేజీలో ఇన్‌స్పెక్షన్ జరగలేదు కాబట్టి ప్రభుత్వం ఆ విద్యార్థులను వేరియస్ కాలేజీలకు అలాట్ చేశాము. ఆ విధంగా వారికి సిలబస్ కంప్లీట్ అయితే ఎగ్జామ్స్ కండక్ట్ చేస్తాము. లేనిపక్షంలో సెపరేట్‌గా షెడ్యూల్ కండక్ట్ చేసి ఏప్రిల్ నెలలోపు కండక్ట్ చేస్తామని తెలియచేస్తున్నాను.

శ్రీ పి.గోవర్ధన్‌రెడ్డిః ఏ కాలేజీలకు ఈ పిల్లలను గవర్నమెంట్ అలాట్‌మెంట్ చేసిందో ఆ ప్రిన్సిపల్స్ క్లియర్‌గా వ్రాశారు. సిలబస్ కంప్లీట్ అయిందని, వీరిని ఎగ్జామ్స్‌కు అలౌ చేయవచ్చునని యూనివర్సిటీకి, గవర్నమెంట్‌కు రిపోర్టు పంపారు. ఈ విషయంలో గవర్నమెంట్ జి.ఒ. కూడా ఇష్యూ చేసింది. అందువల్ల యూనివర్సిటీవారు కావాలని చెప్పి ఎగ్జామ్స్‌కు అలౌ చేయడం లేదు. మరల ఈ పిల్లలకు స్పెషల్ ఎగ్జామ్స్ పెట్టిస్తామని చెప్పడం బాగలేదు. యూనివర్సిటీవారు గవర్నమెంట్ చెప్పినా వినే పరిస్థితిలో లేదు. మొండితనంగా బిహేవ్ చేస్తుంది. మేము గతంలో ఉస్మానియా విద్యార్థి నాయకులమని పోతే కూడా విసిగారు సరిగా మాట్లాడ లేదు. He has refused to see the MLAs. This is the sorry state of affairs. This is not first time. We wanted to discuss the students problem. The University has not cared us. They have not given interview also. విసి మీటింగ్‌కు వచ్చి , మీటింగ్ మధ్యలో నుండి లేచి వెళ్లిపోయారు. కాబట్టి దయచేసి స్పెషల్ ఇంట్రస్ట్ తీసుకుని, ఈ పిల్లలను ఎగ్జామ్స్‌లో పార్టిసిపేట్ అయ్యేలా చేయాలి. ఉస్మానియా యూనివర్సిటీ విసి యొక్క మొండి వైఖరి మీద we are strongly protesting. The Government should enquire into the matter and take action against the V.C., who is behaving like a dictator.

SRI KADIAM SRIHARI: The University authorities will be directed by the Government to conduct the examinations for these B.Ed.students if they satisfy all the N.C.T.E. guidelines. If at all they are going to satisfy the guidelines the term will be extended by one more month. The total instruction will be completed and practicals will be completed. Special examination schedule will be

announced by the University and they will be announced by the University. At any cost the students will not be subjected to any type of harassment. Government will definitely take care of the interests of the students.

## గవర్నరుగారి ప్రసంగం పట్ల ధన్యవాదాలు తెలిపే ప్రతిపాదనపై చర్చ

(కొనసాగింపు)

శ్రీ డి.శ్రీనివాస్‌: ఇది పీస్‌మీల్ వ్యవహారం అయింది. ఇప్పుడు టైమ్ 1.10 అయింది.

మేడమ్ స్పీకర్‌: నిన్న ఆఫ్ యాన్ అవర్ మాట్లాడారు. ఇప్పుడు మ.1.30వరకు మాట్లాడండి.

శ్రీ డి.శ్రీనివాస్‌: మెయిన్ అపోజిషన్. మెయిన్ స్పీకర్‌కే అంత తక్కువ సమయమా? నాకు 45 నిమిషాల సమయం కావాలి.

మేడమ్ స్పీకర్‌: మ.1.30 వరకు మాట్లాడండి. మ.1.30కు హౌస్ అడ్జర్న్ చేస్తాను. ఇంకా ఎంత టైమ్ కావాలి?

శ్రీ డి.శ్రీనివాస్‌: నిన్నటి రోజు పవర్ సబ్జెక్ట్ గురించి మాట్లాడే సమయంలో హౌస్ అడ్జర్న్ చేయడం జరిగింది.

మేడమ్ స్పీకర్‌: మనం మ.1.30కి హౌస్ అడ్జర్న్ చేయాలనుకున్నాము. నిన్న మ గం.1.40 ని.లకు హౌస్ అడ్జర్న్ చేశాము.

శ్రీ డి.శ్రీనివాస్‌: మీరు తప్పు చేశారని అనడం లేదు. సబ్జెక్ట్ మీద మాట్లాడడానికి సరైన సమయం రావడం లేదు. పవర్ రిఫార్మ్స్ తెచ్చారు. రిఫార్మ్స్‌ను అభినందిస్తున్నాము. వాటికి సహకరిస్తామని చెప్పాము. రిఫార్మ్స్ ద్వారా ప్రజలకు మేలు జరగాలి.

మ.1 .10

Comment [R4]: dn

అందువల్ల ప్రజలకు మేలు కలుగాలి . క్వాలిటీలో చేంజ్ వచ్చి ఒరిజినల్ రేట్సు మీద తగ్గింపు వుండాలి . ఆ భావంతో రిఫామ్స్ తేవడం జరిగింది . రీఫామ్స్ ఇంకోరకంగా జరిగి, హై టారిఫ్ పెరిగి ప్రజలయొక్క నడ్డి విరిగే రకంగా జరిగినప్పుడు – రాష్ట్రం అంతా అల్లకల్లోలం అయిన మాట తెలిసినవిషయమే . 90 మంది శాసనసభ్యులు హంగర్ స్ట్రయిక్ చేయడం, చలో అసెంబ్లి కార్యక్రమంలో ఫైరింగు జరిగి 3 వ్యక్తులు చనిపోవడం, వేలాది మంది క్షతగాత్రులు కావడం జరిగింది . దాని వల్ల ఏమి లాభం లేకపోయింది . రీఫామ్స్ వల్ల ప్రజలకు నష్టం కలిగింది . మొన్నటిసారి అయినా రైతులకు అన్‌ఇంటరప్టెడ్ పవర్ సప్లయి చేశారా అంటె అదీ లేదు . లోవోల్టేజ్ వల్ల మోటార్లు కాలిపోవడం ఆపగలిగారా? ట్రాన్సుఫార్మర్లు కాలిపోతుంటె, సప్లయి చేసే పరిస్థితిలో వున్నారా? ఎటువంటి చర్యలు లేవు . ఎటువంటి మార్పులు లేవు . అంతేకాకుండా మళ్లీ పెద్దపెద్ద పోస్టర్సులు వేసి ఇల్లీగల్‌గా వున్న కనెక్షన్స్‌ను రెగ్యులరైజ్ చేసుకోకుంటె, జైళ్లకు పోతారు, రు . 10 వేలు, 50 వేలు జరిమానా వేస్తామని అంటె గ్రామాల్లో జనం భయపడి లక్షలాది మంది డబ్బులు కట్టారు . ఈ ప్రభుత్వం ఎన్ని కనెక్షన్లను రెగ్యులరైజ్ చేసిందని అడుగుచున్నాను . మీటర్లు లేకుండా అధికార పూర్వకంగా కొరీలు వేసుకుని నడుపుతున్నారు . ట్రాన్సుఫారమ్‌పై ఎంత లోడు వుందని పరిశీలించేవారు లేరు . దాని వల్ల ఎంతో ఇబ్బంది అవుతున్నది రెగ్యులరైజేషన్‌కు డేట్స్ ఫిక్సు చేశారు . దానిపై జన్మభూమి పెట్టి ఆ కార్యక్రమంలో

రెగ్యులరైజ్ చేసినా కనీసం మీటర్లు సప్లయి చేసే ఇన్‌ఫ్రాస్ట్రక్చరు లేదు . వరల్డు బ్యాంకు అసిస్టెన్సు, రుణాలు, ఛైర్మన్‌గారి పర్యవేక్షణ, ముఖ్యమంత్రిగారి హైటెక్ వ్యవహారాలు వల్ల ఏమి జరుగుతా వున్నది? ఎప్పుడు మీటర్లు ఇస్తారు? అన్‌ఇంటంప్టెడ్‌గా కరెంటు ఎప్పుడు ఇస్తారు? ఈరోజు ప్రైవేటు సెక్టారులో హిందుజాస్‌కు వెయ్యి మెగావాట్లు విజయనగరంలో ఇచ్చారు . సంతకాలు పెట్టి ఎంత కాలం అయింది? మొట్టమొదట ఎగ్రిమెంటు చేసిననాడు రు . 2,250 కోట్లు అయితే ఈరోజు అది కాస్టు ఎస్కలేషన్ రు . 6,600 కోట్లు అయింది . కృష్ణపట్నం జివికె 500 మె . వా . స్పెక్ట్రమ్‌కు 500 మె . వా . బిపిఎల్ రామగుండంకు 500 మె . వా . సంబంధించి ఎన్నో సంవత్సరాల క్రితం ఎగ్రిమెంటు అయింది . ఇంతవరకు వర్కు మొదలు పెట్టలేదు . రానున్న సంవత్సరాలలో వారు జనరేషన్ కు వచ్చే అవకాశం లేనప్పుడు క్యాన్సిల్ ఎందుకు చేయడం లేదు కాని కాస్టు ఎస్కలేషన్ చేస్తున్నారు . అర్థం కాకుండా వుంది . ప్రభుత్వానికి, వారికి మధ్య వున్న లింకు ఏమిటి? అర్థం కాకుండా వుంది . క్యాన్సిలేషన్ క్లాజు వుంది . ఆరు నెలల్లో వర్కు మొదలు పెట్టకపోతే, ఎందుకు క్యాన్సిల్ చేయకురా ఎందుకు ఊరుకుంటున్నది . వరల్డు బ్యాంకు రుణాలు ఇస్తే ఇచ్చారు కాని రాష్ట్రం మీద పెత్తనం చెలాయిస్తున్నారు . వరల్డు బ్యాంకు అధ్యక్షులు వ్రాసిన లెటరు మీద ఇదివరకు చర్చించాము . వరల్డు బ్యాంకు అధికారులు ఈ ప్రభుత్వాన్ని డిక్టేట్ చేస్తున్నారు. ఈ ప్రభుత్వంలో మన ముఖ్యమంత్రిగారు రాష్ట్ర ప్రజలకొరకు పోయినట్లుగా చెపుతున్నారు . కాని, ఎందుకు ఈరకంగా లొంగిపోయారో అర్థం కాకుండా వుంది . నిన్న కూడా డిస్కషన్‌కు వచ్చింది . ఎగ్రికల్చరు మీద మాట్లాడినప్పుడు డబ్లుటిఓ కు అంగీకరిస్తారా అని అడగడం జరిగింది . ఆనాడు తీసుకున్న నిర్ణయం మార్చుకునే అవకాశం వుందా? ఈరోజు ప్రభుత్వం చొరవ తీసుకోవాలని అన్నారు . డైరెక్టరు జనరల్ ఆఫ్ డబ్లుటిఓ, సియోల్ కాన్‌ఫరెన్సు జరిగినప్పుడు, పుట్టపర్తి వచ్చినప్పుడు పత్రికల వారితో చెప్పారు . ఇదే ప్రశ్న అడుగుతున్నాను . ఈరకంగా వుంది . రైతులకు ఇబ్బంది కలిగించే ఎగ్రిమెంటు వుంటె, కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీస్తారని వుంది . సియోల్ కాన్‌ఫరెన్సు కంటె ముందు చాలా క్లియర్‌గా గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు వ్రాయడం జరిగింది . ఎజెండా పంపించారు . రైతుల ఎటువంటి ఇబ్బందులకు గురి అయినా , మార్కెట్ విషయం గాని, సూచింకపోతే ఏమి చేయాలో కూడా మేము చెప్పడం జరిగింది . ఈరోజు ఇంత సన్నిహితరా వున్న పార్టీ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి ఎందుకు తేవడం లేదో అర్థంకావడం లేదు . ఇంపోర్టుపై కస్టమ్సు డ్యూటీస్ హెవీగా వేస్తే, కట్టగలుగుతామా? ముఖ్యమంత్రిగారు స్పందించాలి . నిన్న మాత్రం హౌసులో క్లియర్‌గా చెప్పారు . నాలుగు రాష్ట్రాల్లో పర్యటించి రండి? మేము తప్పకుండా ఏది అయితే అది దానికి ఏక్సెప్టు చేస్తామని అన్నారు . ఆలోచనచేస్తే, నాలుగు రాష్ట్రాలలో కాంగ్రెసు పార్టీ వుంది,. కర్నాటక, రాజస్తాన్, మహరాష్ట్ర , మధ్యప్రదేశ్‌లలో వుంది . నేను ఒక్క విషయం చెపుతున్నాను . మీ ఛాలెంజిని మేము ఏక్సెప్టు చేశాము . మీకు కాంగ్రెసు పార్టీతో పోలిక ఎందుకు? కాంగ్రెసు పార్టీ మీద విశ్వాసం ప్రజలకు లేదు . మీరు ఈ రాష్ట్రాన్ని ఉద్ధరించడానికి అధికారంలోకి వచ్చారు . మేము మంచి వారం అయితే మేము అక్కడ వుంటాము . విశ్వాసం వుంచిన ప్రజలు అడుగుతున్నారు . దానికి జవాబుచెప్పండి? మంచి పరిపాలన ఇవ్వండి? కాని, మా మీద విశ్వాసం వుంటె మేము గెలిచివారము . మమ్మల్ని ఓడించారు . మిమ్మల్ని గెలిపించారు . మాతో కంపేర్ ఎందుకు? వేరే రాష్ట్రాల్లో ఎంక్వయిరి చేయండి? కాంగ్రెసు రాష్ట్రాలు ఎందుకు? కేవలం 24 గంటలు కాంగ్రెసు అంటారు . ఇంకేమీ దొరకడం లేదు . ఇంకోమాట ముఖ్యమంత్రిగారు అన్నారు . కర్నాటక నుంచి పాడీ గద్వాలుకు వస్తుంది,. మహరాష్ట్ర నుంచి పత్తి అదిలాబాదుకు వస్తున్నది అన్నారు . చాలా చమత్కారంగా వుంది . గద్వాలులో సివిల్ సప్లయి మినిష్టరుగారు వున్నారు . అక్కడ పాడీ వస్తున్నది . హోండ్లూమ్ మినిష్టరుగారు జిల్లాలో పత్తి వస్తున్నది అంటె, వేరే రాష్ట్రాల నుంచి వీరి జిల్లాకు, అదిలాబాదుకు వస్తున్నది అన్నారు .

(అంతారాయం )

DR.N.JANARDHAN REDDY: The entire country is one zone. ఎక్కడ అయినా సరె, ఏ రాష్ట్రం నుంచి అయినా సరె లిఫ్టు చేసుకునే అవకాశం వుంది అభ్యంతరం లేదు . At this juncture, we cannot prevent paddy even from Karnataka.

SRI ASADUDDIN OWAISI: The Chief Minister will reply, the Hon'ble Member is not yielding.

డా. ఎన్ . జనార్దన్‌రెడ్డి : అధ్యక్షా, అన్ని న్యూస్‌పేపర్లో వచ్చింది . అక్కడ ధర రావడం లేదు . ఇక్కడ ఖచ్చితంగా మద్దతుధర లభిస్తుందని వేలాది సంచులు ధాన్యం గద్వాలు మార్కెట్‌కు రావడం జరిగింది . దానిని అర్థం చేసుకోవడం లేదు .

శ్రీ డి .శ్రీనివాస్ : ముఖ్యమంత్రిగారిని చెప్పనీయండి? వారు చెప్పినదానికి చెపుతున్నాను . ఇది సర్‌ప్రయిజింగ్‌గా వుంది . సివిల్‌సప్లయిస్ మినిస్టరుగారి జిల్లాకు రావడం, హేండ్లూమ్ మినిస్టరు గారి జిల్లాకు పత్తిరావడం సర్‌ప్రయిజింగ్‌గా వుంది అన్నాను . ముఖ్యమంత్రిగారిని అనలేదు . ముఖ్యమంత్రిగారి మాటను రిపీట్ చేస్తున్నాను . ఇరిగేషన్ గురించి -- గవర్నరుగారి ఎడ్రసులో నార్మల్‌గా మెన్షన్ చేశారు తప్ప దాని గురించి పకడ్బందిగా, ప్రాజెక్టుల గురించి ఏమి చేస్తామనే మాట ఎక్కడా లేదు . ఎన్నో పెండింగు ప్రాజెక్టులు మని రాష్ట్రంలో వున్నాయి . ఎస్‌ఎల్‌బిసి, ఎస్‌ఆర్‌ఎస్‌పి, ఫ్లడ్‌ఫ్లోకెనాల్, సెకండ్ పేజ్ వుంది . కృష్ణాడెల్టా, పులిచింతల, తెలుగుగంగ, హంద్రీ నీవా, గాలేరు నగరి, దిండి, కల్వకుర్తి, రాఘవేంద్ర, వంశధార, తుంగ భద్ర హైలెవెల్ కెనాల్ ఎన్నో వున్నాయి . వాటికి రు . 20 – 25 కోట్లు ఎలాట్‌చేయడం, తిరిగి ఖర్చు చేయకపోవడం, ఎక్కడో డైవర్టు చేరిడం జరుగుతుందో అర్థం కావడం లేదు . ఇటువంటి పరిస్థితుల్లో నిజాంసాగర్ అవస్థను చూసి మేము గొడవ చేస్తే, అదృష్టవశాత్తూ మేజర్ ఇరిగేషన్ మినిస్టరుగారు మా జిల్లాలో వున్నారు . 1999లో లిఫ్టు ఇరిగేషన్‌కు రెండువందల కోట్లతో శంకుస్థాపన చేశారు . కాని ఇంతవరకు ఇన్‌వెస్టిగేషన్ జరుగలేదు .
మ.1.20

Comment [R5]: vgs/kbs

(డా. ఎం . వి. కృష్ణారావు అధ్యక్షస్థానంలో ఉన్నారు)

ఇంత వరకూ ఇన్వెస్టిగేషన్ జరగలేదు అంటే, ముఖ్యమంత్రిగారు స్వయంగా లిఫ్ట్ ఇరిగేషన్‌కు శంకుస్థాపన చేసి రెండు సంవత్సరాలు దగ్గరకు వస్తున్నా, ఇన్వెస్టిగేషన్ జరగలేదు అంటే చాలా శోచనీయం అయిన విషయం. ఎక్కడ సీరియెస్‌నెస్ ఉందో అర్థం కావడం లేదు. యుటిలైజేషన్ ఆఫ్ గోదావరి వాటర్స్ అనేది చాలా ప్రయారిటీ గల విషయం. ఇది చాలా కాలంగా ప్రజలను పీడిస్తున్న సబ్జెక్ట్. ఆ నాడు ఇచ్చంపల్లి టేకప్ చెయ్యాలంటే అది మూడు రాష్ట్రాలకు సంబంధించిన సమస్య వల్ల, టెక్నికల్ ప్రాబ్లమ్స్ వల్ల ఆగింది. ఆ తరువాత 95 మీటర్స్‌తో చేస్తే 30 లక్షల ఎకరాలకు సాగు చేసే అవకాశం ఉందని ఎక్స్‌పర్ట్స్ స్కీమును ఇస్తే, మేము వత్తిడి చేస్తే, ముఖ్యమంత్రిగారు గోదావరి వాటర్స్ యుటిలైజేషన్ అథారిటీ అని వేశారు. కానీ ఇంత వరకూ ఏమీ జరగలేదు. ఇటీవల కాలంలో ముఖ్యమంత్రిగారు ఇచ్చంపల్లి ప్రాజెక్ట్‌కు సంబంధించి ఆల్‌పార్టీ మీటింగ్ పెట్టారు. 112 మీటర్లా, 95 మీటర్లా అని ఇన్‌సిస్ట్ చేశారు. 112 మీటర్లకు కన్సిడర్ చేస్తామన్నారు. సబ్‌మెర్‌జెన్స్ లేకుండా, ఇబ్బందులు లేకుండా ఇంటర్ స్టేట్ ప్రాబ్లమ్స్ రాకుండా ఉండాలంటే 95 మీటర్లకు చేద్దామంటే, ఎందుకు అడ్డంకులు వస్తున్నాయో అర్థం కావడం లేదు. పత్రికలలో చూశాము. ఫౌండేషన్ స్టోన్ ముఖ్యమంత్రిగారు వేస్తున్నారని వచ్చింది. మేము వెల్‌కమ్ చేశాము. అయితే అందుకు ఒక కండిషన్ పెట్టాము. ఫౌండేషన్ వేసినప్పుడు, దయచేసి టైం బౌండ్ షెడ్యూల్ ప్రకటించవలసిన అవసరం ఉంది అన్నాము. ఇన్వెస్టిగేషన్ ఎప్పటికి పూర్తి అవుతుంది, ఎప్పుడు ఎస్టిమేషన్స్ అవుతాయి, రిసోర్సెస్ ఎక్కడ నుంచి వస్తాయి, సి. డబ్ల్యు.సి క్లియరెన్స్, అడ్మినిస్ట్రేటివ్ క్లియరెన్స్ ఎంత కాలంలో వస్తాయి అనే షెడ్యూల్ ప్రకటించాలి. అది లేకుండా ఫౌండేషన్ స్టోన్ వెయ్యడం న్యాయం కాదు. అయినప్పటికీ వారు స్పందనతో, పాజిటివ్‌గా ఫౌండేషన్ స్టోన్ వేస్తామంటున్నారు కనుక ఈ కండిషన్ పెడితే, తరువాత ఏమయిందో కానీ ఆ ఫౌండేషన్ స్టోన్ గాయబ్ అయిపోయింది. వెంటనే 95 మీటర్లకే కావలసిన క్లియరెన్స్‌లు తెచ్చి, వెంటనే ఇన్వెస్టిగేట్ చేయించి, దాని మీద ఈ

ప్రాజెక్ట్ వర్క్ మొదలు పెట్టాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. రాష్ట్ర ప్రజలు హర్షిస్తారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉంది, ప్రజలను పీడిస్తున్న విషయం అని గుర్తు చేసుకోవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్‌కు మార్చి, 2001కి వాటర్ రిలీజ్ చేస్తామని చెప్పడం జరిగింది. దానికి డబ్బు రిలీజ్ చెయ్యలేదు. పని కూడా పూర్తి కాలేదు. దీనిని ఫుల్ ఫిల్ చెయ్యడానికి తగిన చర్యలు తీసుకోవాలి.

ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ. మా సహకారం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డెవలప్‌మెంట్ కోసం పూర్తిగా ఉంటుంది. కాంగ్రెస్ పార్టీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డెవలప్‌మెంట్ కోసం టోటల్‌గా పాజిటివ్‌గా ఉంటుంది. ఈ టెక్నాలజీ దేశంలో తెచ్చి, గ్రామ గ్రామాలకు తెచ్చే ప్రయత్నానికి భారతదేశం దగ్గరగా పోయే విధంగా ఐ.టి టెక్నాలజీని రాజీవ్ గాంధీగారే ప్రవేశపెట్టారు. ఈ విషయంలో మా పార్టీ టోటల్‌గా పాజిటివ్‌గా ఉంటుంది. ఏ పాలసీ అవలంభించినా, డెవలప్‌మెంట్ చేపట్టినా ఒక్క విషయం మాత్రం మరచిపోరాదు. మనది సింగపూర్ కాదు, జపాన్ కాదు. ఈ రోజున మన దేశం, మన దేశ జనాభా ఏమిటి? ఆగ్రో బేస్డ్ ఎకానమీ అనేది గుర్తు ఉంచుకోవాలి. రూరల్ డెవలప్‌మెంట్ ఇరిగేషన్ మీదనే డిపెండ్ అయి ఉందనేది దృష్టిలో పెట్టుకుని, ఇది ఏ విధంగానూ దెబ్బతినకుండా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ద్వారా ఈ రంగంలో కూడా అభివృద్ధి పొందేలా ఐ.టి కి ప్రాధాన్యత ఇవ్వాలి. ఈ మాట నేను కాదు అనడం, హైటెక్ సిటీకి వచ్చినప్పుడు, President Clinton stated that Information Technology is good but minus rural development, it will be of no use. అదే రకంగా వైస్ ప్రెసిడెంట్ కృష్ణకాంత్ గారు వచ్చినప్పుడు ఈ మాటనే చెప్పిన విషయం వాస్తవం కాదా? పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ కండక్ట్ చేశారు. సుమారు 70 ఎం.వొ.యుల మీద సంతకాలు పెట్టారు. We welcome.రు. 60 వేల కోట్లతో 70 ఎం.వొ.యుల మీద సంతకాలు చేసి, ప్రగతి సాధిస్తామని అన్నారు. నేను చదివాను. వాటిలో మంచి స్కీమ్స్ ఉన్నాయి. దురదృష్టవశాత్తు రాష్ట్రంలో ఏం జరుగుతోందంటే, ఎం.వొ.యులు సంతకాలు అవుతున్నాయే కానీ ప్రాక్టికల్‌గా ఇంప్లిమెంట్ కావడం లేదు. కావాలని కోరుతున్నాను. పని జరగకుండా కేవలం పబ్లిసిటీ ఎక్కువ అవుతున్నది. విపరీతంగా పబ్లిసిటీ ఈ రాష్ట్రంలో జరుగుతోంది తప్ప పనులు చాలా తక్కువగా జరుగుతున్నాయి. ఇది నగ్నసత్యంగా గుర్తించాలి. ఈ రోజున అడ్వర్టయిజ్‌మెంట్స్ మీద ఈ ప్రభుత్వం ఎంత ఖర్చు చేస్తోంది? కొన్ని వందల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నది. మీరు పనులు చెయ్యండి. మేము తప్పకుండా వాటిని అభినందిస్తాము. చేయూతనిస్తాము. కానీ పని లేకుండా, కేవలం పబ్లిసిటీ చెయ్యడం మంచి వ్యవహారం కాదు.

పారిశ్రామిక రంగానికి వస్తే, ఆరు సంవత్సరాలుగా ఈ ప్రభుత్వం ఉంది. గత 5 సంవత్సరాలుగా మన ముఖ్యమంత్రిగారు కేంద్ర ప్రభుత్వాన్ని నడపడంలో చాలా గొప్ప రోల్ ప్లే చేస్తున్నారు అనే మాట భారత దేశంలోనే కాదు, ప్రపంచమే గుర్తిస్తోంది. దేవగౌడ గారిని ప్రధానిగా చేయడంలో కానీ, ఐ.కె. గుజ్రాల్‌గారు ప్రధాని కావడంలో కానీ వారి పాత్ర ఉంది. అప్పుడు వారు యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్‌గా ఉన్నారు. అది పోగానే వాజ్‌పాయ్ గారిని ప్రధానిగా చెయ్యడం, తరువాత రెండవ సారి కూడా ప్రధానిని చెయ్యడంలో, రెండవసారి ప్రభుత్వం నిలబడింది అనేదానిలో తెలుగుదేశం పార్టీ సపోర్ట్ ఉందనేది వాస్తవం. ఈ 5 సంవత్సరాలలో కనీసం ఒక గొప్ప ఇండస్ట్రీ అయినా పబ్లిక్ సెక్టార్‌లో వచ్చిందా? దేవగౌడ గారు, ఐ.కె. గుజ్రాల్‌గారు, రెండుసార్లు వాజ్‌పేయ్ గారు ప్రధాన మంత్రులు అయినారే. 5 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ బలంతో కేంద్రంలో ప్రభుత్వం ఉందే, పబ్లిక్ సెక్టార్‌లో కానీ ప్రయివేట్ సెక్టార్‌లో కానీ చెప్పుకోదగ్గ ఇండస్ట్రీ ఒక్కటయినా వచ్చిందా? ప్రగతి, ప్రగతి, ప్రగతి అంటారే. ఏది ప్రగతి? ఎం.వొ.యులు సంతకాలు చేశారు. ఎన్ని వచ్చాయి? మూడు ఎం.వొ.యుల మీద బాబు సంతకాలు చేశారు. రు. 36 కోట్ల బొనాంజా, దుబాయ్‌తో ఒప్పందం, కాకినాడలో ఎల్ అండ్ టి ప్రాజెక్ట్ మీద ఎం.వొ.యు సంతకం చేశారు. చాలా సంతోషం. ఇవన్ని సాధిస్తే, ఘనమైన పని చేసింది ఈ ప్రభుత్వం అని అందరూ హర్షిస్తారు. అంతే కానీ కేవలం పేపర్స్ మీద, పోస్టర్స్ మీద, టీ.వి యాడ్స్ ద్వారా చెప్పుకుంటే ప్రగతి ఏమీ ఉండదు. ఒరిగేదేం ఉండదు అనేది గుర్తు పెట్టుకోవాలి. ముఖ్యమంత్రిగారు ఫారిన్ ఇన్వెస్ట్‌మెంట్స్ ఇన్వైట్ చెయ్యడానికి ఈ ప్రపంచంలో గల గొప్ప దేశాలెన్నో పోయి వచ్చారు. యు.ఎస్., చైనా, జపాన్, దావోస్, స్విట్జర్లాండ్, సింగపూర్, దుబాయ్, లండన్ ఇంకా చాలా దేశాలు వెళ్లివచ్చారు. ప్రతి దేశానికి వెళ్లి రాగానే " నా మెషిన్ సక్సెస్‌ఫుల్,

బ్రహ్మాండం అయిన స్పందన ఉంది, చాలా గొప్ప ఇన్వెస్టిమెంట్స్ వస్తాయి'' అని చెప్పడం, పత్రికలలో బాగా రావడం చూస్తున్నాము. కానీ ఇంత వరకూ ఏ ఒక్క ఇన్వెస్టిమెంట్ రాలేదు. చాలా దురదృష్టం. ఈ రకంగా జరగడం కరెక్ట్ కాదు.

అధ్యక్షా, ఒక విషయం. ప్రతిపక్షం నుండి గవర్నర్ అడ్రస్ మీద మాట్లాడుతున్నారు, ఏం సూచనలు చేస్తారో అనే పట్టింపు రూలింగ్ పార్టీకి లేదు. వారు ముచ్చటిస్తూ కూర్చున్నారు తప్ప గవర్నర్ అడ్రస్ మీద ఏం మాట్లాడుతున్నారు, ఏం సూచనలు చేస్తున్నారు అనేది గమనించడం లేదు. ఈ విధంగా ఉంటే చాలా సంతోషం.

అన్ని దేశాల నుంచి ఇన్వెస్టిమెంట్స్, ఇండస్ట్రీస్ వస్తాయి అంటున్నారు. వస్తాయా? వారెవరూ చెవిలో పూలు పెట్టుకుని లేరు.

మ 1.30

Comment [R6]: saj/mmg

శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డి:- అధ్యక్షా, ఇప్పుడు మెయిన్ అపోజిషన్ పార్టీ నుంచి మా డెప్యూటీ లీడర్ గారు గవర్నరు గారి ప్రసంగం మీద మాట్లాడుతున్నారు. అటువైపు నుంచి మినిస్టర్లు వస్తున్నారు. పోతున్నారు. Who is making a note of it? Somebody should make a note of it. We want all this to be reflected in CM's reply. సీరియస్‌నెస్ లేదా అధ్యక్షా? మీరు డైరెక్షన్ ఇవ్వండి.

ఛైర్మన్:- ఫైనాన్స్ మినిస్టర్ గారు ఉన్నారు. సీరియస్‌గా వింటున్నారు.

శ్రీ వై. రామకృష్ణుడు:- అధ్యక్షా, ఇంచుమించు క్యాబినెట్ మంత్రులు అందరూ ఇక్కడ ఉన్నారు. పారిశ్రామిక ప్రాతినిధ్యం గురించి, ఇరిగేషన్ ప్రాతినిధ్యం గురించి చెబుతున్నారు. మేము నోట్ చేసుకుంటున్నాము. కానీ శ్రీనివాస్ గారు చెప్పిందే చెబుతున్నారు. మొనాటనస్‌గా ఉంది. కొత్త పాయింట్స్ చెబితే నోట్ చేసుకుంటున్నాము. కీన్‌గా అబ్జర్వ్ చేస్తున్నాము.

శ్రీ డి.శ్రీనివాస్:- ఎవరి చిత్తశుద్ధి వారికే. మేము మా కర్తవ్యం నెరవేరుస్తున్నాము.

ఛైర్మన్:- 1.30 అయిపోయింది. ఇంకా ఎంత టైం తీసుకుంటారు? కంప్లీట్ చేయండి.

శ్రీ డి.శ్రీనివాస్:- 15 నిముషాల్లో కంప్లీట్ చేస్తాను. ముఖ్యమంత్రి గారు ఇన్ని దేశాల నుంచి ఇన్వెస్ట్‌మంట్స్ వస్తాయి అంటున్నారు. అసలు వస్తాయా? ఇన్వెస్ట్ చేసే వారు చెవుల్లో పూలు పెట్టుకుంటారా అధ్యక్షా? ఈ రోజు ఈ రాష్ట్రంలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పరిస్థితి ఏమిటి? ఈ రాష్ట్రంలో పవర్ పరిస్థితి ఏమిటి? ప్రెజెంట్ డే ఇక్కడ ఉన్న ఇండస్ట్రీస్‌కు పవర్ పరిస్థితి ఏమిటి? పవర్ ఇచ్చే పరిస్థితి లేక, మీ ట్యారిఫ్‌తో పవర్ తీసుకునే పరిస్థితి లేక వారు క్యాప్టివ్ పవర్ జనరేట్ చేసుకుంటే వారి పైన సర్‌ఛార్జ్ వేస్తున్నారు. పవర్ ప్రాబ్లమ్ ఉన్నప్పుడు, ఇంత చిన్న ఆందోళన జరిగితే వరల్డ్ బ్యాంక్ ఇంటర్‌ఫియర్ అయ్యి తప్పు పడుతున్న తరుణంలో మన కంట్రోలులో మనం లేకుండా పోయినప్పుడు, ఇక్కడకు వచ్చి ఇన్ని అవస్తలు పడుతూ, ఇండస్ట్రీస్ పెట్టడానికి ఎవరు వస్తారు? దయచేసి మీరు ఇండస్ట్రీస్ పెట్టడానికి కావలసిన వాతావరణం చేయండి. ఫస్ట్ కావలసిన వాతావరణం జనరేట్ చేయండి. ప్రైవేట్ పి.పిస్ ఏవైతే ఉన్నాయో వాటిని అన్నిటినీ త్వరగా చేయమని చెప్పండి. ఇవన్నీ లేకుండా కేవలం ముఖ్యమంత్రి గారు 10, 12 దేశాలు పోయి వచ్చి ఇక్కడ నుంచి వస్తున్నాయి, అక్కడ నుంచి వస్తున్నాయి అని చెబుతున్నారు. వారు ఇన్వెస్ట్‌మెంట్స్ ఇన్‌వైట్ చేయడానికి వెళ్లారో, మరి దేనికి వెళ్లారో ప్రపంచానికి తెలియాలి. దేవునికి తెలియాలి. మాకు అర్థం కావడం లేదు. ఇన్వెస్ట్‌మెంట్స్ కొరకు పోతే కొద్దో గొప్పో రావలసి ఉంది. కానీ ఒక్క ఇండస్ట్రీ కూడా రాలేదు. ఈ పరిస్థితిలో వచ్చినా కష్టం.

కనుక వాతావరణం  మార్చ వలసిన అవసరం ఉంది.  ప్రభుత్వం పైన బాధ్యత ఉంది అని మనవి చేస్తున్నాను.  ఎందుచేతనంటే వీరికి సీరియస్‌నెస్ లేదు అని మనవి చేస్తున్నాను.  ఉన్న ఇండస్ట్రీస్ మూతలు పడుతున్నాయి.   ఎఫ్‌సిఐ పోయింది.  సర్‌సిల్క్ పోయింది.  ఆజాంజాహి పోయింది.  నిజాం షుగర్ ఫ్యాక్టరీ మూత పెట్టారు.  కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలు మూత పెట్టారు.   కో ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ మూత పడ్డాయి.   ప్రైవేట్ పరం చేశారు.  నిజాం షుగర్ ఫ్యాక్టరీ సౌత్ ఈస్ట్ ఏషియాలో మొట్టమొదటి షుగర్ ఫ్యాక్టరీ.  షక్కర్‌నగర్‌లో ఉన్న ఫ్యాక్టరీ. That is a mother of six other units.   సిక్స్ అదర్ యూనిట్స్ వచ్చి ఇష్టాను సారంగా పెట్టుకుని ఫ్యాక్టరీకి వచ్చిన నష్టం  వల్ల నిజాం షుగర్ ఫ్యాక్టరీ పైన నష్టం వచ్చింది.  ఆ విధంగా రావడం ఏమాత్రం న్యాయం కాదు.  16 వేల ఎకరాల పైన భూమి నిజాం షుగర్ ఫ్యాక్టరీకి ఉంది.  10 వేల ఎకరాల పైన భూమి అమ్మివేశారు.   ఎవరికి అమ్మారో, ఎందుకు అమ్మారో, ఏ రేటుతో అమ్మారో చెప్పాలి.  ఆ వచ్చిన డబ్బు ఎక్కడకు పోయింది?  ఎవరు దానికి జవాబుదారి?  దానిని మీరు ప్రైవేటుపరం చేయాలి అనే ఆలోచనలో ఉన్నారు.  షక్కర్‌భవన్ బిల్డింగ్ కూడా గవర్నమెంటు తీసుకునే ఆలోచనలో ఉంది. అది మంచి ఆలోచన కాదు.  దానిని ప్రొటెక్టు చేయవలసిన అవసరం ఉంది.  సౌత్ ఈస్ట్ ఏషియాలోనే మొట్టవొదటి షుగర్ ఫ్యాక్టరీ కాబట్టి దానిని నిలబెట్టుకోవలసిన అవసరం ఉంది.

అదే విధంగా ఈరోజు  రాష్ట్రంలో సుమారు 30 వేలు ఎస్.ఎస్.ఐ యూనిట్స్ గత 5 సంవత్సరాలలో క్లోజ్ అయ్యాయి.  ఈ రాష్ట్రంలో స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్‌కు స్థానం లేకుండా పోతున్నది.  హైదరాబాద్ పట్టణంలోనే కాకుండా వివిధ జిల్లాల్లో ప్రభుత్వ భూములు అడ్డగోలుగా అమ్మివేస్తున్నారు.   లిమిట్ లేకుండా అమ్మివేస్తున్నారు.  ఆక్షన్ చేస్తున్నారో, ఎట్లా చేస్తున్నారో అర్థం కావడం లేదు.  ఏ రకంగా అమ్ముతున్నారో, ఎట్లా చేస్తున్నారో తెలియడం లేదు.  ఉదాహరణకు – ఒక చిన్న కుటుంబాన్ని తీసుకోండి.  స్త్రీలు 20, 30, 40 తులాల బంగారం తయారు చేసుకుని దానిని దాచుకుంటున్నారు.  ఇంటి యజమాని కొన్ని వేల రూపాయలు తన సంపాదనలోంచి దాచుకుని ఏదో ఒక రూపంగా సేవ్ చేసుకుని ఉంచుకుంటున్నారు.  కుటుంబానికి సెక్యూరిటీ పెట్టుకుంటున్నారు. కానీ ఈ రాష్ట్రానికి సెక్యూరిటీ లేకుండా చేస్తున్నారు.  స్థిరాస్థులు లేకుండా చేస్తున్నారు.    ఈ రాష్ట్రానికి ప్రొటెక్షన్ లేకుండా చేస్తున్నారు.  ఈ రాష్ట్ర ప్రభుత్వం they feel proud of themselves about it.   దానికి నేను జవాబుదారీ కాదు.

వక్ఫ్ బోర్డుకు ఎన్నో ల్యాండ్స్ ఉన్నాయి.  మనం ఇమాజిన్ చేయలేము.  ఈనాడు వందలాది, వేలాది ఎకరాలు ఉన్నాయి. వాటి పరిస్థితి గురించి ప్రభుత్వం ఎప్పుడైనా ఆలోచన చేసిందా?  గత 10 సంవత్సరాల నుంచి వక్ఫ్ ల్యాండ్స్ గురించి ఎంక్వయిరీ చేయించి వాటిని కాపాడడానికి యాక్షన్ తీసుకోండి.   అదే విధంగా టెంపుల్ ల్యాండ్స్.   ఒకవైపు వక్ఫ్  ల్యాండ్స్ అమ్ముకుంటున్నారు. మసీదులు డెవలప్‌మెంట్ కావడం లేదు.  మసీదులు ఏమీ ఇంప్రూవ్ కావడం లేదు.  ల్యాండ్స్ అమ్ముకుంటున్నారు.  ప్రైవేట్ పరం చేస్తున్నారు.  లావాదేవీలు అవుతున్నాయి.   అంతే కాకుండా హిందూ టెంపుల్ ల్యాండ్స్ అదేవిధంగా ఉన్నాయి.  టెంపుల్స్‌లో ఉండే అర్చకులు వారి ప్రాబ్లమ్స్ గురించి ఎంతో కాలంగా విన్నవించుకుంటున్నారు.  మనకు చాలా చక్కటి దేవాదాయ శాఖమంత్రి గారు ఉన్నారు.  శివరామ రాజు గారు నిజంగా దేవాదాయ శాఖకు సూటి అయిన మంత్రి. ఆయనా పట్టించుకోవడం లేదు.  ముఖ్యమంత్రి పట్టించుకోవడం లేదు.   ఏమాత్రం స్పందన, సీరియస్‌నెస్  లేకుండా కేవలం అది చేస్తున్నాము, ఇది చేస్తున్నాము అని చెబుతున్నారు తప్ప ఏమాత్రం, ఎక్కడా కూడా ప్రోగ్రెస్ లేదు అన్న విషయం మనవి చేస్తున్నాను.

వీకర్‌సెక్షన్ హౌసింగ్ గురించి.   ఎలక్షన్స్ కంటే ముందు 25 లక్షల ఇళ్లు కడతాము అన్నారు.  తరువాత 5 సంవత్సరాలలో 25 లక్షల ఇళ్లు కడతాము అన్నారు.  మళ్లీ తరువాత ప్రతి సంవత్సరం 5 లక్షలు కడతాము అన్నారు.  2000–2001 ఈ సంవత్సరం మా దగ్గర లిస్ట్ తీసుకోవడం తప్ప ఒక్క ఇల్లు కూడా గ్రౌండ్  కాలేదు.  రూరల్ హౌసింగ్ స్కీమ్  ఏమీ కాలేదు.  ఫిబ్రవరి అయిపోతోంది.  మార్చి వస్తే ఫైనాన్షియల్ ఇయర్  ఫినిష్ అవుతుంది.  వీకర్ సెక్షన్‌కు అది చేశాము.  ఇది చేశాము అంటున్నారు. గవర్నరు గారి ప్రసంగంలో ఎస్‌సి., ఎస్‌టి., బిసి., మైనారిటీల అభివృద్ధికి, వారి అభ్యున్నతికి, వారి సంక్షేమ పథకాల గురించి,

గణనీయమైన అభివృద్ధి సాధించడానికి లక్ష్యాలు ఉద్దేశించబడినవి అన్నారు. ఏమిటి ఆ పథకాలు? ఆదరణ, ముందడుగు, చైతన్యం, రోషినీ. అసలు ఇవి ఉన్నాయా? ఈ స్కీములు ఎక్కడైనా అమలు జరుగుతున్నాయా? ఎక్కడా కూడా డబ్బులు రావడం లేదు.

అదే రకంగా యూత్ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ ద్వారా యువకులకు యూత్ అసోసియేషన్స్‌కు స్పోర్ట్స్ కిట్స్ ఇచ్చేవారు. అవీ మాయం అయిపోయాయి. సిఎమ్ ఇపై కూడా ఏదీ కనిపించడం లేదు. ఇవన్నీ మనం మాట్లాడుకోకపోతే ఎలా అధ్యక్షా? ప్రజలకు సౌకర్యం కలిగించి మన ఘనత చాటుకుంటే సంతోషంగా ఉంటుంది కానీ ఊరికే పుస్తకాలలో వ్రాసుకుంటే దాని వల్ల వచ్చేది ఏమీ లేదు. కరణం మల్లీశ్వరి బ్రాంజ్ మెడల్ తెచ్చుకుంటే మన ప్రగతి అని చెప్పుకుంటున్నాము. అది మన అందరి ప్రగతి. తెలుగు జాతి ప్రగతి . ఆమె ఒలింపిక్స్‌కు వెళ్లే ముందు ఆమె ఆవేదన ఏమి ఉండెనో ప్రెస్‌కి చెప్పిన విషయం మీరు గుర్తు చేసుకోండి.

డెవలప్‌మంట్ ఓరియెంటెడ్ ముఖ్యమంత్రి అని చెబుతున్నారు. ఓరియెంటెడ్ ఉండవచ్చు. కానీ ప్రాక్టికల్‌గా కనిపించడం లేదు. మరి మీరు డెవలప్‌మెంట్ ముఖ్యమంత్రి అని చెప్పుకుంటూ ఉంటే మరి ఎమ్‌ఎల్‌ఏల నోటి మీద ఎందుకు కొడుతున్నారు? ఈ పక్షం, ఆ పక్షం అని కాదు. MLAs should we not become a party to the development ? ఎమ్‌ఎల్‌ఏలకు కాన్స్టిట్యుయన్సీ డెవలప్‌మంట్ కొరకు ఇచ్చే రు. 50 లక్షలు ఎందుకు ఆపి వేశారు? చిన్న లెవల్లో ఒక్కో నియోజక వర్గంలో డెవలప్‌మెంట్ చేసుకోవడానికి, అక్కడ ఉన్న పరిస్థితులను బట్టి డబ్బు ఎలాట్ చేసి ఆ పనులు చేసుకునే అర్హత కోల్పోయారు. ఇది చాలా దురదృష్టం. ప్రభుత్వం వీటి గురించి చెప్పవలసిన అవసరం ఉంది.

మ.1. 40

Comment [R7]: ts/mmg

అధ్యక్షా, అన్‌ఎంప్లాయ్‌మెంట్ అండ్ ఎడ్యుకేషన్ గురించి ప్రస్థావించదలచుకున్నాను.

ఒక గౌ. సభ్యుడుః అధ్యక్షా, గం . 1.40 ని. అయినది.

శ్రీ డి. శ్రీనివాస్ః అధ్యక్షా, సోమవారం మాట్లాడడానికి అవకాశం యిస్తే యిప్పుడు ఆపడానికి నాకు అభ్యంతరం లేదు. మేల్ స్పీకర్ చైర్‌లో వుండి కుడా రోజూ పది నిముషాలు మాట్లాడమంటే ఎలా? అధ్యక్షా, అన్‌ఎంప్లాయ్‌మెంట్ అండ్ ఎడ్యుకేషన్ గురించి మాట్లాడదలచుకున్నాను. రాబోయే ఐదు సంవత్సరాల కాలంలో ఐదు కోట్ల ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ చేస్తామని ముఖ్యమంత్రిగారు అన్నారు. ముఖ్యమంత్రిగారు చాలా ఆశాజనకంగా మాట్లాడుతూ వుంటారు. మనం వినగానే సంతోషంగా చప్పట్లు కొడతాము. కానీ ఏ రకంగా జనరేట్ చేస్తారు? ప్రస్థుతం రెండు నుండి మూడు లక్షల వరకు ఎగ్జిస్టింగ్ వేకెన్సీస్ వున్నాయి . యస్‌సి, యస్‌టి, బిసి బ్యాక్‌లాగ్ వేకెన్సీస్ వున్నాయి. వాటిని కూడా ఫిలప్ చేసే పరిస్థితిలో లేము. అలాంటప్పుడు రెండు కోట్ల వేకెన్సీలను ఎలా ఫిలప్ చేయగలరు? రెండు లక్షల పోస్టులను అడ్‌హాక్ బేసిస్ మీద, కాంట్రాక్ట్ బేసిస్ మీద ఫిలప్ చేశారు. విద్యావాలంటీర్స్, లెక్చరర్స్ పోస్టలను ఫిలప్ చేసినప్పుడు రిజర్వేషన్ విధానాన్ని పాటించలేదు. ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌ఛేంజ్ నుండి వచ్చిన వారికి ప్రాధాన్యత యివ్వలేదు. వారి యిష్టానుసారం రిక్రూట్‌మెంట్ చేశారు. తెలుగుదేశం మంత్రులకు బ్యాక్‌వార్డ్ క్లాసెస్ రిజర్వేషన్ గురించి జ్ఞాపకం రాలేదా అని అడుగుతున్నాను.

ఈనాడు ప్రైవేట్ సంస్థలలో బ్యాక్‌వార్డ్ క్లాసెస్ వారికి, యస్‌సి, యస్‌టిలకు , మైనారిటీస్‌కు కొద్దిగా కూడా ప్రాధాన్యత యివ్వడంలేదు. ప్రైవేట్ ఎంప్లాయ్‌మెంట్‌కు సంబంధించి ఒక లెజిస్లేషన్ తేవలసిందిగా గవర్నమెంట్‌కు అప్పీలు చేస్తున్నాను. వీకర్ సెక్షన్స్ ఎంప్లాయ్‌మెంట్ మ్యాన్‌డేటరీ అయ్యే విధంగా లెజిస్లేషన్ చేసే ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను. ప్రభుత్వపరంగా

భర్తీ చేసే పోస్టుల విషయంలోనే రిజర్వేషన్ విధానం అవలంబించకపోతే ప్రైవేట్ సంస్థల మీద ఏవిధంగా ఒత్తిడి తేగలరు? కరెక్ట్ యువర్‌సెల్ఫ్ ఫస్ట్. ప్రభుత్వపరంగా సరిగా చేసిన తరువాత ప్రైవేట్ పరంగా చేయవలసిందిగా ఒత్తిడి తీసుకురండి . That is a social obligation. This country is committed to that constitutionally or otherwise also. దీన్ని జ్ఞాపకం పెట్టుకోవలసిన అవసరం వుంది.

ఇంజనీరింగ్ కాలేజ్‌లకు సంబంధించి 150, అంతకుమించి యింజనీరింగ్ కాలేజెస్‌కు అనుమతి యిచ్చాము. ఇంజనీరింగ్ కాలేజెస్ ఎలా తయారయ్యాయంటే కొన్నిట్లో విద్యార్థులు వుంటే లెక్చరర్స్ వుండరు, మరికొన్ని కాలేజెస్‌లో లెక్చరర్స్ వుంటే విద్యార్థులు వుండరు. క్వాలిటీ ఆఫ్ ఎడ్యుకేషన్ ఎలా వుందనేది దీన్నిబట్టి అవగాహన కావలసిన అవసరం వుంది. కొంత కాలం తరువాత ఆంధ్ర రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీస్ ద్వారా వచ్చిన ఇంజనీరింగ్ స్టూడెంట్స్ '' నాట్ ఎలిజిబుల్ '' అని కండిషన్ పెడతారేమోననే భయం నాకు వుంది.

శ్రీఇ.దయాకరరావు:అధ్యక్షా,నారువాస్తవాలుతెలుసుకోకుండా మాట్లాడుతున్నారు.

శ్రీ డి. శ్రీనివాస్: జవాబు యిచ్చేవారు యిస్తారు. మీరు కూర్చోండి దయాకరరావుగారూ . ఎంసెట్ ఓరియంటెడ్ యింటర్‌మీడియేట్ కాలేజెస్ జోలికి నేను పోదలచుకోలేదు. ఇప్పటికే ఆ టాపిక్ మీద విస్తృతంగా డిస్కషన్ అయింది. 1992లో శ్రీ యన్. జనార్దనరెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు 12 మెడికల్ కాలేజెస్, 6 డెంటల్ కాలేజెస్ పెట్టడానికి అనుమతిస్తే , మహానుభావులు ఇటు అసెంబ్లీలో వుండి నానా యాగీ చేశారు. చంద్రబాబునాయుడు గారు ఇటు వుండి '' విద్యను అమ్ముకుంటున్నారు కాంగ్రెస్‌వారు. వారు దుష్టులు, దుర్మార్గులు '' అనడం జరిగింది. అధ్యక్షా వారు వాడిన భాష నాకు రాదు. ఎన్నో రకాలుగా ఆనాడు క్రిటిసైజ్ చేశారు. విద్యార్థులతో యాజిటేషన్ చేయించారు. కోర్టులో పిటిషన్ వేశారు. మొత్తం 18 కాలేజెస్‌కు సంబంధించి యిలా చేశారు. ఈనాడు వందలాది కాలేజెస్‌కు అడ్డగోలుగా పర్మిషన్ యిచ్చారు. కాలేజ్ ఎడ్యుకేషన్ స్టాండర్డ్ ఎలా వుంటుందనేది కొద్దిగా కూడా ఆలోచన చేయడం లేదు. దీనివల్ల ఏమి అడ్వాంటేజ్ వుందో తెలియదు. కానీ తద్వారా విద్యార్థులకు అన్యాయం జరుగుతోందనేది గ్రహించవలసిందిగా కోరుతున్నాను.

(బెల్)

నేను కంక్లూడ్ చేస్తున్నాను. బ్యాక్‌వార్డ్ ఏరియాస్ డెవలప్‌మెంట్ గురించి ప్రస్తావించదలచుకున్నాను. గవర్నర్‌గారు ప్రతి సంవత్సరం శాసనసభ సమావేశాల్లో చదివినట్లుగా ఈ ప్రభుత్వం కూడా ప్రతి బడ్జెట్ సెషన్‌లో బ్యాక్‌వార్డ్ ఏరియాస్ డెవలప్‌మెంట్ గురించి ఒకరోజో, రెండు రోజులో డిస్కషన్ పెట్టడం, ముఖ్యమంత్రిగారు జవాబు యివ్వడం, ఎస్యూరెన్సెస్ యివ్వడం, తరువాత మర్చిపోవడం ఇదంతా ఏమీ బాగాలేదు. సెప్టెంబర్‌లో ఈ యిస్యూ గురించి డిస్కషన్ జరిగినప్పుడు మేము స్పెసిఫిక్‌గా రీజనల్ డెవలప్‌మెంట్ బోర్డ్స్ వేసి వాటికి స్టాట్యుటరీ పవర్స్ యివ్వవలసిందిగా డిమాండ్ చేశాము. హౌస్‌లో ముఖ్యమంత్రి కమిట్ అయినారు. శాసనసభ సమావేశాల తరువాత వివిధ రాజకీయ పార్టీలతో డిస్కస్ చేసి ఏ విధమైన పవర్స్‌తో బోర్డ్స్ ఏర్పాటు చేయాలో డిస్కస్ చేసి తప్పకుండా వేస్తాము అని ఆనరబుల్ ఛీఫ్‌మినిస్టర్ అన్నారు. అది రికార్డులలో వుంది.

(అంతరాయం )

శ్రీ వై. రామకృష్ణుడు: శ్రీనివాస్‌గారు శాసనసభ ను మాత్రమే కాకుండా ప్రజలను కూడా మిస్‌లీడ్ చేస్తున్నారు. ముఖ్యమంత్రిగారు ఎప్పుడూ రీజనల్ బోర్డ్స్ వేస్తామని అనలేదు. హౌస్‌లోపల, బయట కూడా చెప్పలేదు. దాన్ని వక్రీకరించి

చెప్పడం సమంజసం కాదు. The Government has never said that we constitute Regional Development Boards.

శ్రీ డి. శ్రీనివాస్: నేను వక్రీకరించి చెప్పే సమస్యే లేదు. అది రికార్డులలో వుంది. కావాలంటే మీరు పరిశలించండి. సియం గారి పక్కనే లెజిస్లేటివ్ ఎఫెయిర్స్ మినిస్టర్ గారు వుంటారు. దయచేసి రికార్డులను వెరిఫై చేయమనండి.'' మేము కాన్స్టిట్యూట్ చేస్తాము . ఎలా చేద్దాము? ఏ రూపంలో వుండాలి '' అని ముఖ్యమంత్రిగారు అన్నారు. ప్రభుత్వానికి బ్యాక్వార్డ్ ఏరియాస్‌ను డెవలప్ చేయాలన్న చిత్తశుద్ధి లేనందువల్ల తెలంగాణా ప్రాంతం కానీయండి, రాయలసీమ ప్రాంతం కానీయండి, ఆంధ్రలోని అప్ల్యాండ్ ఏరియాస్ కానీయండి, ఈయొక్క బ్యాక్వార్డ్ ఏరియాస్ డెవలప్మెంట్ పట్ల వారికి శ్రద్ధ లేనట్లయితే ప్రజలకు వారిపై వున్న విశ్వాసం పోతుంది. ప్రత్యేక రాష్ట్రం కావాలనే కోరికలు పెరుగుతాయనే విషయం ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, లా అండ్ ఆర్డర్ విషయం ప్రస్తావించదలచుకున్నాను. రోజూ పేపర్లలో గ్యాంగ్ రేప్స్, లాకప్ డెత్స్ గురించి చూస్తూ, చదువుతూ వున్నాము. మొన్న తిరుపతిలో మెడికల్ విద్యార్థినిని టిటిడి ఎంప్లాయి రేప్ చేయడం జరిగింది. యస్‌సి, యస్‌టి, బిసి, వీకర్ సెక్షన్స్ పైన ఎట్రాసిటీస్ ఈ రాష్ట్రంలో పెరిగాయి. లాకప్ డెత్స్, మానభంగాలు పెరిగాయి. నిన్న రాత్రి డాక్టర్ భాస్కర్‌రెడ్డి, రిటైర్డ్ వైస్‌ఛాన్సలర్, ఉస్మానియా యూనివర్సిటీ, వారి యింటి ముందు వేరే వెహికల్‌ను పార్క్ చేయవద్దని అంటే ఆయనను కొట్టడం జరిగింది. వారి కుమారుడు నాగేశ్వరరెడ్డి, ప్రముఖ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్, కంప్లయింట్ యిచ్చారు. కొట్టిన వ్యక్తిని అరెస్ట్ చేసిన కొద్ది క్షణాలకే ఎక్కడి నుండి వత్తిడి వచ్చిందో తెలియదు గానీ వదలివేశారు. ఈ విషయం హోం మంత్రిగారి దృష్టికి కూడా తీసుకురావడం జరిగింది.

అధ్యక్షా, డైవర్షన్ ఆఫ్ సెంట్రల్ ఫండ్స్ గురించి ప్రస్తావించదలచాను. రెండు, మూడు పర్యాయాలు యూనియన్ రూరల్ డెవలప్మెంట్ మినిస్టర్స్ ప్రభుత్వాన్ని ఈ విషయంలో మందలించిన మాట తమకు తెలియంది కాదు. రూరల్ డెవలప్మెంట్‌కొరకు తెస్తున్న డబ్బును డైవర్ట్ చేస్తున్న విషయం గురించి ఈనాడున్న రూరల్ డెవలప్మెంట్ మినిస్టర్ వెంకయ్యనాయుడు గారు రికార్డ్స్‌లోకి కూడా పోయారు. ఈ విషయం వాస్తవం కాదా అని అడుగుతున్నాను. ప్లానింగ్ కమిషన్ కూడా రాష్ట్ర ప్రభుత్వాన్ని మందలించడం జరిగింది. 11,602 గ్రామాలు కలుషిత మంచినీరు గల గ్రామాలుగా గుర్తించి రు. 572 కోట్లు 4,216 గ్రామాలకు మంచినీటి సరఫరా అందించడం కోసం 56 ప్రాజెక్టుల కొరకు శాంక్షన్ చేస్తే కేవలం 2,117 గ్రామాల్లో మాత్రమే ఈ పని పూర్తి చేశారు. అదేరకంగా 293 డిఫ్లోరిడేషన్ ప్లాంట్స్ శాంక్షన్ చేస్తే అందులో పట్టుమని పది ప్లాంట్స్ కూడా పెట్టలేదు. నిధులు డైవర్ట్ అవుతున్నమాట వాస్తవం కాదా అని అడుగుతున్నాను. అంతకంటే ప్రాధాన్యతగల అంశం ఏముంటుంది అధ్యక్షా.

మ.1.50

Comment [R8]: ts/bvr

ఎందుకు డైవర్ట్ చేస్తున్నారో జవాబు చెప్పితీరాలి.ఇది మంచిది కాదని, తమ యిష్టానుసారం చేస్తే ప్రజలు క్షమించరని మనవి చేస్తున్నాను.

ప్రధానమంత్రిగారు పేదవారికి, బిలో పావర్టీ లైన్ వున్నవారికి కుటుంబానికి 25 కిలోల చొప్పున 6,22,000 మందిని బెనిఫిషరీస్‌గా ఐడెంటిఫై చేసి చేయడం జరిగింది. అది అమలుచేశారా అని అడుగుతున్నాను. ఉన్న వైట్ కార్డ్స్ తగ్గించడం

జరిగింది. వున్న వైట్ కార్డ్స్ తగ్గించి, కేంద్ర ప్రభుత్వ స్కీమును యిలా చేయడం సబబు కాదు. మన రాష్ట్రంలో 80 లక్షల వైట్ కార్డ్స్ వున్నాయి. కానీ యింకా ఎలిజిబుల్ వ్యక్తులు ఎంతోమంది వున్నారు.

అధ్యక్షా, డ్రింకింగ్ వాటర్ విషయం తీసుకుందాము.

చైర్మన్: త్వరగా ముగించండి.

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, పది నిముషాల్లో ముగిస్తాను. లేదా యిప్పుడు ఎడ్జర్న్ చేయదలచుకుంటే సోమవారం సమయం యివ్వండి. డ్రింకింగ్ వాటర్ పరిస్థితి ఫిబ్రవరి నెలలోనే అధ్వాన్నంగా వుంది . గ్రామాల్లో కంప్లయింట్స్ మొదలయ్యాయి. నీరు విపరీతంగా కలుషితంగా వుంది. దాని విషయంలో ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంది? కనీసం ప్రజలకు త్రాగునీరు యివ్వడానికయినా చర్యలు తీసుకుంటారా? ఏరకమైన చర్యలు తీసుకుంటారనేది ప్రజలకు తెలియజేయవలసినఅవసరం వుంది. మునిసిపాలిటీస్‌లో కూడా యిదే సమస్య వుంది. రాష్ట్ర రాజధాని హైదరాబాదు పరిస్థితి కూడా అదే రకంగా వుంది. తెలంగాణా భాషలో " సీపాయి" అనే పదం వుంది. దాని అర్థం అప్పు తీసుకోవడం . సింగూరు ప్రాజెక్టును నిజాంసాగర్‌కు వాటర్‌ను సప్లిమెంట్ చేయడం కోసం కట్టడం జరిగింది. కానీ దాన్ని టోటల్‌గా నెగ్లెక్ట్ చేస్తున్నారు. జంటనగరాల మంచి నీటి అవసరాలను తీర్చడం కోసం కృష్ణా జలాలను తీసుకువస్తామన్నారు. కానీ ఆ ఆలోచనే కనబడడం లేదు.

అధ్యక్షా, కరప్షన్ విషయం ప్రస్తావించదలచాను. కరప్షన్ బ్యూరోక్రసీలోనే కాకుండా అన్ని రంగాల్లో వుంది. హౌసింగ్ బోర్డ్ సి. ఇ. బహదూర్ లాకర్స్ పైన రెయిడ్ చేస్తే రెండు కోట్ల రూపాయల పైచిలుకు క్యాష్ దొరికిన మాట వాస్తవం కాదా? ఆయనపైన కేస్ బుక్ చేస్తే , ఆయన ఒక్క స్ట్రోక్‌తో స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, గన్‌ఫౌండ్రీ నుండి ఒక కోటీ నలుబది లక్షల రూపాయలు డ్రా చేసి ఫ్యామిలీ మెంబర్స్‌కు డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది. దాన్ని గురించి పట్టించుకునే నాథుడే లేడు. వైజాగ్‌లోని టిపివో పైన దాడి చేస్తే కోటి రూపాయలు దొరికాయి. అంతేకాదు " వైద్య ఆరోగ్య శాఖలో కొనుగోల్‌మాల్" " 20 కోట్ల రూపాయల శ్కాం", " వైద్య మంత్రి పేషీకి అవినీతి రోగం" " ఆరోగ్య శాఖలో అవినీతి జాడ్యం, నిజమేనంటూ మంత్రి గారి వ్యాఖ్య" ఈ రకంగా పత్రికల్లో వస్తున్నాయి. " బొబ్బిలి చక్కెర ఫ్యాక్టరీలో అవినీతి గబ్బు" . స్వయంగా మంత్రిగారు తన పేషీలో అవినీతి వున్నట్లుగా యాక్సెప్ట్ చేశారంటే అవినీతి ఏ స్థాయిలో వుందో అర్థం చేసుకోవలసిందిగా కోరుతున్నాను. మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో జరుగుతున్న అవినీతిపై ఎసిబి వారు ప్రభుత్వ దృష్టికి తెచ్చినా ఏమీ చర్య తీసుకోవడం లేదని అంటున్నారు. దానిపైన ఏమి చర్య తీసుకోబోతున్నారు అధ్యక్షా. అలాంటప్పుడు ఏసిబి ఎందుకు? తీసివేయండి. ఎసిబికి గౌరవం లేకుండా పోయింది. కష్టపడి కేసులను పట్టిస్తే ఈజీగా తీసుకుంటున్నారు. వారికి అంతకష్టపడి చేయవలసిన అవసరం ఎందుకు వచ్చింది? రు. 20 కోట్ల విలువగల మందులను బినామీ ఏజన్సీల నుండి కొనుగోలు చేయడం జరిగింది. అన్నపూర్ణ ఎంటర్‌ప్రైజెస్, నల్గొండ, చైతన్య ఏజన్సీస్, హైదరాబాద్, గాయత్రి ఎంటర్‌ప్రైజెస్ , విజయవాడ పేర్లతో ఎగ్జిస్టెన్స్‌లో లేని కంపెనీల పేర్లతో కొనుగోళ్లు చేయడం జరిగింది. బ్రూఫిన్ ట్యాబ్లెట్ తమిళనాడులో రు. 12 రేట్ వుంటే రు. 24, మెట్రోజెన్ రు. 12 రేట్ వుంటే రు. 24, హెపరిన్ సోడియం ఇంజక్షన్ రు. 31 వుంటే రు. 57 ఈ రకంగా కోట్ చేసి, ఈ రకంగా చేస్తూ వుంటే , ఎసిబి వారిని పట్టుకుంటే , పత్రికల్లో కూడా వస్తే దానిలో యిన్‌వాల్వ్ అయిన వారిని రక్షించే ప్రయత్నం జరుగుతోంది. ప్రభుత్వానికి దీనితో ఏమి సంబంధం ? వీరినిరక్షించే అవసరం ఎందుకు వచ్చింది? స్వయంగా తెలుగుదేశం ఎంఎల్‌ఏలే తాము డబ్బు యిస్తే తప్ప పనులు కావడంలేదనే విషయం ముఖ్యమంత్రికి విన్నవించిన విషయం వాస్తవం కాదా అని అడుగుతున్నాను. ఈ రకంగా ఈ రాష్ట్రంలో కరంప్షన్ జరుగుతోంది. దాన్ని అరికట్టడానికి అడ్మినిస్ట్రేషన్ ఏమి చేస్తోంది? అది అడ్మినిస్ట్రేషన్ బాధ్యత, ముఖ్యమంత్రి బాధ్యత కాదా? అది ఈ ప్రభుత్వ బాధ్యత కాదా అని అడుగుతున్నాను.

అధ్యక్షా, లోకల్ బాడీస్ విషయం తీసుకుందాము. లోకల్ బాడీస్ ఎలక్షన్స్ జరపకుండా కన్వీనియెంట్‌గా తప్పించుకుంటున్నారు. మునిసిపల్ ఎలక్షన్స్‌తోబాటు జరిపి వుంటే గొడవే వుండేది కాదు. బ్యాక్‌వార్డ్ క్లాసెస్ ఎన్యుమరేషన్ కొరకు మే 31 వరకు టైమ్ యిచ్చారు. మూడంచెలా, ఐదంచెలా అనే విషయంలో కూడా కొద్దిగా టైమ్ యిచ్చారు. 31 మే లోపల బ్యాక్‌వార్డ్ క్లాసెస్ ఎన్యుమరేషన్ పూర్తి చేసి కోర్టు ఆదేశాల మేరకు ఎలకక్షన్స్ కండక్ట్ చేయడానికి సిద్ధంగా వున్నారా? బిసిలకు సంబంధించి ఎన్యుమరేషన్ పేరుతో జాప్యం చేయనవసరం లేదు. అంతకుముందున్న లాటరీ సిస్టం వల్ల నష్టం లేదు. జనాభా ప్రాతిపదిక మీద 50 శాతం రిజర్వ్ చేస్తామంటే మేము దాన్ని వెల్‌కం చేస్తున్నాము. లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్‌ను రిస్టోర్ చేయవలసిన అవసరం వుంది. ఈ ఎలక్షన్స్‌ను వీలైనంత త్వరగా , కనీసం మే 31 లోపల టేకప్ చేయవలసిన అవసరం వుంది. ఎలక్షన్స్‌కు సంబంధించి వారి షెడ్యూల్ తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

ఈ రాష్ట్రంలో బైఎలక్షన్స్ జరగబోతున్నాయి. ఈనాటి "ఈనాడు" పేపర్‌ను చూస్తే అందులో " మేము ఎంత మెజారిటీతో గెలుస్తామో ఆ రేషియోలో డబ్బు ఖర్చు చేసి ఈ ప్రాంతాన్ని డెవలప్ చేస్తాము " అని ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా వచ్చింది అలా చెప్పడం ఎంతవరకు సబబు? కావలసినన్ని బోర్ వెల్స్, కావలసినన్ని ట్రాన్స్‌ఫార్మర్స్ అక్కడ యిస్తున్నారు. అక్కడ వారి యిష్టానుసారం చేస్తున్నారు. అధ్యక్షా, తమరు సీట్లో వుండగానే రూలింగ్ పార్టీ వారు బైఎలక్షన్స్ గురించి మాట్లాడారు. గవర్నర్స్ అడ్రస్ గురించి మాట్లాడే సందర్భంగా ఈ విషయం గురించి ప్రస్తావించడానికి మాకు రైట్ వుంది. ఎలక్షన్ కమిషన్‌కు స్వయంగా యంపి కరణం బలరాం గారు కంప్లయింట్ చేసిన విషయం నిజం కాదా అని అడుగుతున్నాను. స్వయంగా ముఖ్యమంత్రిగారు, కస్టోడియన్ ఆఫ్ ది స్టేట్, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడవలసిన వ్యక్తి ఈ రకంగా పార్టీ కొరకు, పార్టీ సంక్షేమం కొరకు ఈ రకంగా మాట్లాడడం అనేది కేవలం ఓటర్లను మభ్యపెట్టడం, పవర్ మిస్‌యూజ్ చేయడం కాదా అని అడుగుతున్నాను. ఈ రకంగా పవర్ మిస్‌యూజ్ చేయడం ఏమాత్రం కరెక్ట్ కాదు. వారు పవర్‌లో వున్నారు. 180 మంది వున్నారు. ఇద్దరు గెల్చినా, తగ్గినా డిఫరెన్స్ లేదు. అయినప్పటికీ యింత తాపత్రయంతో వారు వున్నారు. మా నాయకుడు క్యాంపెయిన్‌కు పోతే లీడర్ ఆఫ్ ది అపోజిషన్ వారం రోజులుగా అక్కడే వున్నారని వారంటున్నారు. వారి మంత్రులు ఎంతమంది అక్కడ వున్నారు? యాదవుల సంఖ్య కనబడడమే లేదు యిక్కడ..

ఈ రాష్ట్రంలో బైఎలక్షన్స్ జరగబోతున్నాయి. ఈనాటి "ఈనాడు" పేపర్‌ను చూస్తే అందులో " మేము ఎంత మెజారిటీతో గెలుస్తామో ఆ రేషియోలో డబ్బు ఖర్చు చేసి ఈ ప్రాంతాన్ని డెవలప్ చేస్తాము " అని ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా వచ్చింది అలా చెప్పడం ఎంతవరకు సబబు? కావలసినన్ని బోర్ వెల్స్, కావలసినన్ని ట్రాన్స్‌ఫార్మర్స్ అక్కడ యిస్తున్నారు. అక్కడ వారి యిష్టానుసారం చేస్తున్నారు. అధ్యక్షా, తమరు సీట్లో వుండగానే రూలింగ్ పార్టీ వారు బైఎలక్షన్స్ గురించి మాట్లాడారు. గవర్నర్స్ అడ్రస్ గురించి మాట్లాడే సందర్భంగా ఈ విషయం గురించి ప్రస్తావించడానికి మాకు రైట్ వుంది. ఎలక్షన్ కమిషన్‌కు స్వయంగా యంపి కరణం బలరాం గారు కంప్లయింట్ చేసిన విషయం నిజం కాదా అని అడుగుతున్నాను. స్వయంగా ముఖ్యమంత్రిగారు, కస్టోడియన్ ఆఫ్ ది స్టేట్, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడవలసిన వ్యక్తి ఈ రకంగా పార్టీ కొరకు, పార్టీ సంక్షేమం కొరకు ఈ రకంగా మాట్లాడడం అనేది కేవలం ఓటర్లను మభ్యపెట్టడం, పవర్ మిస్‌యూజ్ చేయడం కాదా అని అడుగుతున్నాను. ఈ రకంగా పవర్ మిస్‌యూజ్ చేయడం ఏమాత్రం కరెక్ట్ కాదు. వారు పవర్‌లో వున్నారు. 180 మంది వున్నారు. ఇద్దరు గెల్చినా, తగ్గినా డిఫరెన్స్ లేదు. అయినప్పటికీ యింత తాపత్రయంతో వారు వున్నారు. మా నాయకుడు క్యాంపెయిన్‌కు పోతే లీడర్ ఆఫ్ ది అపోజిషన్ వారం రోజులుగా అక్కడే వున్నారని వారంటున్నారు. వారి మంత్రులు ఎంతమంది అక్కడ వున్నారు? యాదవుల సంఖ్య కనబడడమే లేదు యిక్కడ..

మ. 2.00

**Comment [R9]:** sdp/bvr

ఇక్కడ చాల మంది మంత్రులు లేరు ఈ రకమైన వ్యవహారం ఉంది కాబట్టి, వారి విజ్ఞతకే వదిలివేస్తున్నాను. రాష్ట్ర ప్రజలు .....

CHAIRMAN: Let us not go into the past.

శ్రీ వై.రామకృష్ణుడు : ఇదే శ్రీ నివాస్‌గారు ఇదే శాసనసభలో నిన్న అస్యూరెన్స్ ఇవ్వడం జరిగింది. ఎలక్షన్స్‌కు సంబంధించిన ఇష్యూ విషయమై నేను గాని, మా పార్టీ గాని ఎవరం మాట్లాడమన్నారు. కాని ఇప్పుడు మళ్లీ ఎలక్షన్స్ గురించి మాట్లాడుతున్నారు. అటు స్పీకర్‌గారి రూలింగ్ ఉంది. ఇటు వీరు ఇచ్చిన అస్యూరెన్స్ ఉంది. ఇప్పుడు మీరు తిరిగి మాట్లాడితే అది కంటెప్ట్ ఆఫ్ ది హౌజ్ క్రిందకు వస్తుంది. ఆ తరువాత చర్యలు తీసుకోవలసి వస్తుంది. అది మంచిది కాదు, మంచి పద్ధతి కాదు. ఇందాక 304 క్రింద వాళ్లు ఏమీ మాట్లాడలేకపోయారు. ఇప్పుడు దీనిని ఆసరాగా తీసుకొని మాట్లాడటం మంచి సాంప్రదాయం కాదు.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, మీరు నిన్న ఛైర్‌లో ఉన్నారు . నేను ఇప్పుడు ఈ ప్రస్తావన తెచ్చే వాడినే కాదు. నిన్న గవర్నర్ స్పీచ్‌ను బలపరుస్తూ మాట్లాడిన నరేంద్రకుమారే ఎలక్షన్స్ గురించి మాట్లాడారు. రాజశేఖర్‌రెడ్డిగారి గురించి మాట్లాడాడు...

CHAIRMAN: Please wind up.

శ్రీ డి. శ్రీనివాస్ : వారికి ఒక రూల్, మాకొక రూలా? సరే అందులోకి నేను ఎక్కువగా పోదలచుకోను. వాళ్ల విజ్ఞతకే వదలివేయదలచుకున్నాను. వారు ఏమి చర్యలు తీసుకొంటారో తీసుకోండి, మేము చేయవలసింది మేము చేస్తాం . I am winding up. అధ్యక్షా, నేను ఒక విషయం అడగదలచుకున్నాను. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగారు అరచేతిలో స్వర్గం చూపిస్తూ, ఎన్నో ఆశాజనకమైన మాటలు చెపుతూ, ఈ రాష్ట్ర ప్రజల్ని ఆయన ఏమి చేయదలచుకున్నారు? దానిని తెలుసుకోవలసిన అవసరం ఉంది. ప్రతిసారి గొప్ప గొప్ప మాటలు చెప్పడం, ఆశాజనకమైన మాటలు చెప్పడం ,ఓవర్ యాంబిషియస్ స్కీమ్స్ తేవడం, మాట్లాడం చేస్తున్నారు కాని, ప్రాక్టికల్‌గా దాని ఇంప్లిమెంటేషన్ వచ్చేసరికి ఏమీ జరగడం లేదు. వాటిని అమలుపరచడానికి మీరు చర్యలు తీసుకొంటే, దానికి సహకరించడానికి మేము సిద్ధంగా ఉన్నాం . కాని కేవలం ప్రజల్ని మభ్యపెట్టడానికే ఈ రకమైన మాటలు మాట్లాడుతున్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయండి, రిజల్ట్సు చూపించండి. ప్రజల యొక్క మన్ననల్ని పొందండి . కాని మోచేతిలో బెల్లం పెట్టి కథలు చెప్పడం మంచిది కాదు. ఇన్ ది లాంగ్ రన్, ఈ రాష్ట్రానికి గొప్ప నష్టం చేసిన వారవుతారు.

అధ్యక్షా, చివరగా నేను ఒక ప్రశ్న అడగదలచుకున్నాను మీ ద్వారా. ముఖ్యమంత్రిగారు లేరు బహుశా బద్వేలులో ఎలక్షన్ క్యాంపేన్‌లో ఉండి ఉంటారు. అధ్యక్షా, ముఖ్యమంత్రిగారి పొలిటికల్ పార్టీ అయిన తెలుగుదేశం పార్టీకి బి.జె.పి.కి మధ్య ఉన్న సంబంధం ఎటువంటి సబంధం అని అడగదలచుకున్నాను. అధ్యక్షా, ఈ ప్రపంచంలో ....

CHAIRMAN: What relation you want between them?

శ్రీ డి.శ్రీనివాస్ : అధ్యక్షా, ఒక పొలిటికల్ పార్టీకి మరో పొలిటికల్ పార్టీకి మధ్య గల సంబంధం గురించి అడగవద్దా? ముఖ్యమంత్రి ఎప్పుడు మాట్లాడినా, మాది సెక్యూలర్ పార్టీ అని గొప్పగా చెపుతూ ఉంటారు. సెక్యులర్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొని రావడానికి కృషి చేశారు. అటువంటి సెక్యూలర్ పార్టీకి బయట నుండి మేము సపోర్ట్ చేస్తూ, ఆ మంత్రుల బరువులను మేము మోసాం. అయితే, ఆ తరువాత ఈ ముఖ్యమంత్రి ప్లేటు ఫిరాయించాడు. ఇప్పుడు వాజ్‌పేయ్‌గారికి సపోర్టు చేస్తున్నారు. చేయండి, మాకేమి అభ్యంతరం లేదు. వాజ్‌పేయ్‌గారిని సపోర్టు చేయాలన్నది వారి స్వంత నిర్ణయం . మీరు ఒక వైపు వాజ్‌పేయ్ ప్రభుత్వాన్ని సపోర్టు చేస్తూ, నేను సెక్యులర్, వాజ్‌పేయ్ గారు కమ్యూనల్ కాదు, బి.జె.పి. మతతత్త్వ పార్టీ కాదు అని మాట్లాడం ఎంతవరకు సబబు అని అడగదలచుకున్నాను. అంటే ఈ రకమైన ద్వంద్వ వైఖరి అవలంభిస్తూ, పరిస్థితులను బట్టి మారడం మంచి పద్ధతి కాదు. మీరు వాజ్‌పేయ్ గవర్నమెంట్‌కు సపోర్టు చేయదలిస్తే, ఓపెన్‌గా చేయండి. దాని గురించి చాల క్లియర్‌గా చెప్పండి. ఇందులో మీరు ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

CHAIRMAN: The House is adjourned to meet again at 8.30 a.m. on Monday, the 19th February, 2001.

(The House then adjourned at 2.05 p.m. to meet again at 8.30 a.m. on Monday, the 19th February, 2001.)

*****